సమావేశము - VIII
వాల్యూము - I
నెం. 6

వెల : రూ. 103.00
07 అక్టోబర్, 2021
గురువారం,
(శక సం. 1943,
ఆశ్వీయుజ శు. - 1)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	**1**
2.	జీరో అవర్	...	**22**
3.	వాయిదా ప్రతిపాదనలు	...	**27**
4.	"పల్లె ప్రగతి–పట్టణ ప్రగతి" పై లఘు చర్చ	...	**27**
5.	ప్రభుత్వ బిల్లు :	...	**76**
	(a) **2021,** భారతీయ స్టాంప్ (తెలంగాణ సవరణ) బిల్లు **(2021** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **11)**		

J. 94 [H]

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము - ఆరవ రోజు)

గురువారము, అక్టోబర్ 07, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR.SPEAKER:- Please resume your seats. గౌరవ సభ్యులందరికీ నమస్కారం. యధావిధిగా కొవిడ్ నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి. There are two announcements.

ANNOUNCEMENTS

1. I am to announce to the House that the Indian Stamp (Telangana Amendment) Bill, 2021 (L.A. Bill No.11 of 2021) will be taken up for consideration and passing by the Assembly today i.e., the 7th October, 2021 and the amendments to the Bill will be received up to 11.00 A.M. today.

2. I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman Pro-tem, Telangana Legislative Council:

"In accordance with Rule - 147 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Telangana Legislative Assembly at its sitting held on 04.10.2021 and transmitted to the Telangana Legislative Council for its consideration and I also state that the Telangana Legislative Council has passed the following Bills on 05.10.2021 without any amendments.

1. The Telangana Goods and Services Tax (Amendment) Bill, 2021 (L.A.Bill No.9 of 2021).

2. The Telangana State Prevention of Touting and Malpractices against Tourists and Travellers Bill, 2021 (L.A.Bill No.10 of 2021)."

Now, I will take up the Question Hour.

ప్రశ్న నెం.879(25)

సర్వశ్రీ ముఠా గోపాల్, రవిశంకర్ సుంకె, కాంతారావు రేగ, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో భారీ స్థాయిలో చేపల పెంపకాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, వాటి వివరాలేమిటి;

(ఇ) ఈ సంవత్సరం మత్స్యకారులకు సరఫరా చేయాలని ప్రణాళికను రూపొందిస్తున్న చేప పిల్లల పరిమాణం ఎంత?

(ఈ) రాష్ట్రంలో ఈ పథకం క్రింద వర్తింపయ్యే రిజర్వాయర్లు, సరస్సులు, చెరువుల సంఖ్య ఎంత?

(ఉ) ఈ సంవత్సరం ఆశించిన చేపల ఉత్పత్తి ఎంత;

(ఊ) రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులు పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):– (అ) అవునండీ. రాష్ట్రంలో భారీ ఎత్తున చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, రాష్ట్రంలో చేపల ఉత్పత్తిని పెంచడానికి, మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి 100 శాతం గ్రాంటుతో చేప పిల్లలు, రొయ్య పిల్లల నిల్వలను చేపట్టడమయింది.

(ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) 2021–22 సంవత్సరానికి 28,704 నీటి వనరులలో 93.00 కోట్ల చేప పిల్లలను, ఎంపిక చేసిన 200 నీటి వనరులలో 10.00 కోట్ల రొయ్య పిల్లలను కూడా నిల్వ చేయాలని ప్రతిపాదించడమయింది.

(ఈ) 81 రిజర్వాయర్లు, 1348 శాశ్వత చెరువులు, 27,275 వానాకాల చెరువులలో 2020–21లో చేప పిల్లలను నిల్వచేయాలని ప్రతిపాదించడమయింది.

(ఉ) 2021–22లో రూ.5600.00 కోట్ల ఆశించిన విలువతో దాదాపు 4.00 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తిని ఆశించడమయింది.

(ఊ) 1. మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా పథకం అమలు:– శాఖలో రిజస్టరు అయిన మత్స్యకారులందరికి గ్రూప్ ప్రమాద బీమా పథకం వర్తింపు అవుతుంది. రూ.97,60,435 మొత్తంతో 3,36,799 మంది మత్స్యారులకు 60: 40 దామాషాపై రూ.72.44 ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చెల్లించడమవుతున్నది. 2021–22 నుండి పిఎంఎంఎస్‌వై క్రింద మత్స్యకారుల బీమా పథకం అమలు కోసం జాతీయ మత్స్యకారుల అభివృద్ధి బోర్డు (ఎన్ఎఫ్‌డిబి) ను నోడల్ ఏజెన్సీగా కేంద్ర ప్రభుత్వం నియమించింది.

2. పొదుపు–కం–సహాయం:– ఈ పథకం క్రింద చేపల వేట నిషేధ కాలంలో జీవనోపాధి అందించడానికి పొదుపు అలవాటును పెంపొందించడానికి మత్స్యకారు లైసెన్సుదారులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమవు తున్నది. 9 నెలల వరకు మత్స్యకారులు రూ.1500 పొదుపు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.3000లను సమకూర్చడమవుతుంది. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ. 4,500ల మొత్తాన్ని చెల్లించడమవుతుంది.

శాసనసభ ప్రశ్న నెం.879(బి) ఖండం సమాధానానికి వివరణ

పథకం ప్రారంభం నుండి అంటే **2016–17** నుండి **2020–21** వరకు సరఫరా చేసిన చేపపిల్లలు, రొయ్యు పిల్లల సంఖ్యను దిగువ పేర్కొనడమయింది :

I. చేప పిల్లలు :

సంవత్సరం	జల వనరుల సంఖ్య	చేప పిల్లల వ్యయం (రూ.కోట్లలో)	నిల్వ చేసిన చేప పిల్లలు (కోట్లలో)	8-10 నెలల తర్వాత చేపల ఉత్పత్తి మెట్రిక్ టన్నులలో	ఉత్పత్తి చేసిన చేపల విలువ (రూ.కోట్లలో)
2016-17	3,939	22.46	27.85	1,93,732	1356.124
2017-18	11,067	44.6	51.08	2,62,252	1993.1152
2018-19	10,776	42.95	49.15	2,84,211	2358.9513
2019-20	15,715	46.63	64.08	2,99,869	2698.821
2020-21	18,335	51.80	66.52	3,37,117	4844.67

II. రొయ్య పిల్లలు :

సంవత్సరం	జల వనరుల సంఖ్య	రొయ్య పిల్లల వ్యయం (రూ.కోట్లలో)	నిల్వ చేసిన రొయ్య పిల్లలు (కోట్లలో)	6 నెలల తర్వాత మెట్రిక్ టన్నులలో ఉత్పత్తి	ఉత్పత్తి చేసిన రొయ్యల విలువ (రూ.కోట్లలో)
2017-18	11	1.38	1.08	7,783	171.226
2018-19	24	6.27	3.19	9,998	234.953
2019-20	70	6.39	3.42	10,453	261.325
2020-21	93	8.61	4.01	11,734	381.176

శ్రీ ముఠా గోపాల్:- నమస్కారం అధ్యక్షా. నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మత్స్యకారులంటేనే చెరువులు, చెరువులంటేనే మత్స్యకారులు. ఉమ్మడి రాష్ట్రంలో కాలువలు, చెరువులు పూర్తిగా కబ్జాలకు గురై, తద్వారా మత్స్యకారుల కుల వృత్తి పూర్తిగా నిర్వీర్యమైపోయింది. మన ముఖ్యమంత్రి గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు వచ్చిన తరువాత మత్స్యకారులను ఆదుకోవడానికి పెద్ద ఎత్తున జల సంపదను పెంచి, మత్స్య సంపదను కూడా పెంచి, మత్స్యకారుల కుల వృత్తిని నిలబెట్టినందుకు మేము సదా వారికి రుణపడి ఉంటామని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు యావత్ భారతదేశంలోనే మన తెలంగాణ ఫిష్‌కి ఉన్న క్రేజ్‌గాని, టేస్ట్‌గాని, మార్కెట్‌గాని దేశంలోనే ఏ ఫిష్‌కి లేదు. తెలంగాణ చేపలు మంచినీటి కుంటలో, చెరువుల్లో పెరుగుతున్నాయి కాబట్టి నాణ్యమైన ఫిష్ ఏది అంటే తెలంగాణ ఫిష్ అంటారు. మన చేప చాలా రుచికరంగా ఉంటుంది కాబట్టి, వెస్ట్ బెంగాల్‌లోగాని, అస్సాంలోగాని, యు.పి. తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు తెలంగాణ ప్రాంతం నుండి చాలా పెద్ద ఎత్తున చేపల ఎగుమతి జరుగుతున్నది.

10.10 ఉ. అక్కడ చాలా పెద్ద మార్కెట్ ఉంది. మంచి ధరతో చేపలను కొనుక్కుంటారు. గతంలో మన వద్ద చిన్న

చిన్న చేపలు పెరిగేవి. చందమామలు, గురికెలు, గంగ రొయ్యలు, ఎర్ర రొయ్యలు, గురిజలు, జల్లలు వంటి చేపలు పెద్ద ఎత్తున పెరిగేవి. ఈ మధ్య కాలంలో ఆ చేపల ఉత్పత్తి కనపడడంలేదు. ఎక్కడ చూసినా రవ్వలు, బొచ్చెలే కనిపిస్తున్నాయి. వీటితోబాటు చిన్న చేపల ఉత్పత్తి కూడా పెంచాలని కోరుతున్నాను. కొర్రమట్ట తెలంగాణ చేపగా పేరు గాంచింది. It is tastiest fish in not only in Telangana- భారతదేశం మొత్తం మీద కొర్ర మట్ట చాలా రుచికరమైన చేప. ప్రస్తుత కాలంలో ఆ చేప పిల్లలను మనం పెంచడంలేదు. ఈ మధ్య కాలంలో రవ్వలు, బొచ్చెలే వేస్తున్నాము. కాబట్టి, కొర్రమీను చేప పిల్లలను కూడా పెంచాలని కోరుతున్నాను. కలకత్తా వంటి నగరాలకు పంపుతున్నప్పుడు ఎక్కువ మొత్తం చేపలు దళారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. వాళ్ల నిర్ణయించిన ధరలకే మత్స్యకారులకు అమ్ముతున్నారు. అసలైన ధరను దళారులు మత్స్యకారులకు ఇవ్వడంలేదు. దీని వలన మత్స్యకారులు చాలా నష్టపోతున్నారు. కాబట్టి, అటువంటి చర్యలు జరగకుండా నివారించాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఔట్‌లెట్స్ ద్వారా చాలా మంది మహిళా సోదరీమణులు, యువకులు పెద్ద ఎత్తున ఉపాధి పొందారు. ఉదయం సమయంలో చేపలను అమ్ముకోవడం, మధ్యాహ్నం సాయంత్రం సమయంలో చేపలతో రుచికరమైన వంటలు వండి అమ్మడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పొందారు.

ఉప్పల్ కలాన్‌లో మత్స్యకారులకు మూడెకరాల స్థలం కేటాయించారు. ఇప్పటి వరకు అక్కడ చాలా కుటుంబాలకు భవనాలు నిర్మించుకోడానికి ప్రభుత్వం సహకరించి భవన నిర్మాణ కార్యక్రమాలను చేపట్టింది. అదే విధంగా అక్కడ ఉన్న మత్స్యకారులకు కేటాయించిన స్థలంలో కూడా కేటాయించి భవన నిర్మాణ కార్యక్రమాలు తొందరగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జిల్లాల వారీగా అన్ని జిల్లాల్లో సొసైటీ మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో చేపల ఉత్పత్తి బాగా పెరిగింది. అమ్మగా మిగిలిన చేపలను ఎండు చేపలుగా మార్చుకుని అమ్మడం వలన తెలంగాణ డ్రై ఫిష్‌కి కూడా మంచి మార్కెటింగ్ ఉంది.

తెలంగాణలో ఉన్న అగ్రికల్చర్ కాలేజీల్లో అగ్రికల్చర్ బి.ఎస్.సి తోబాటు ఫిషరీస్ బి.ఎస్.సి. కోర్స్ కూడా ఉంది. ఫిషరీస్ బి.ఎస్.సి.లో తప్పనిసరిగా మత్స్యకారులకు కూడా రిజర్వేషన్లు కల్పించి మత్స్యకారుల పిల్లలు ఆయా కోర్సుల్లో చేరే విధంగా అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. గతంలో మన రాష్ట్రంలో లక్షా, 57వేల టన్నుల చేపలు వస్తే, ఈరోజు దాదాపు 5లక్షల టన్నుల చేపలు వస్తున్నాయి. దీని వలన వేల కోట్ల నుండి లక్షల కోట్ల వరకు మన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. గతంలో మత్స్యకారులు బయటి ప్రాంతాలైన మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు వెళ్లిపోయిన వాళ్లు కూడా తెలంగాణ రాష్ట్రానికి వచ్చేసి చేపలను పట్టుకుంటూ మంచి జీవితాన్ని గడుపుతునారు. ఇంత చక్కటి దూర దృష్టితో మత్స్య సంపదను పెంచిన మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు వెయ్యేళ్లు బ్రతకాలని మత్స్యకారుల కుటుంబాలన్నీ ఆశీర్వదిస్తున్నాయి. ముఖ్యమంత్రిగారికి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రేగ కాంతారావు:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి కుల వృత్తులన్నీ కనుమరుగయిపోయిన పరిస్థితులు ఉండేవి. ఆనాడు చెరువులు కుంటలు ధ్వంసమయిపోయి వందల చెరువుల్లో నీళ్లు లేని పరిస్థితి ఉండేది. ఆనాడు కుల వృత్తుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచన చేసినట్లు కనిపించలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనతో అడ్వాన్స్‌గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే నిర్వీర్యమయిపోయిన కుల వృత్తులు, చేతి వృత్తుల వారి కుటుంబాలను ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు తీసుకువెళ్లాలనే ముందు చూపుతో, విజనరీ ఉన్న ముఖ్యమంత్రి కాబట్టి, పని మీద చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి కాబట్టి, ఒక మంచి సంకల్పంతో కుల వృత్తులకు పెద్ద పీట వేసిన సందర్భాన్ని మనం చూస్తున్నాము. గతంలో ఉన్న పరిస్థితులకు భిన్నంగా ఈరోజు

పెద్ద ఎత్తున చేపల పెంపకాన్ని చేపడుతున్నాము. ఆనాడు చేపలను దిగుమతి చేసుకునే పరిస్థితి నుండి ఎగుమతి చేసే పరిస్థితికి వెళ్లామంటే, ఆయా వృత్తుల మీద ఆధారపడిన కుటుంబాలు పెద్ద ఎత్తున లాభార్జన పొందుతున్నారంటే ఆ కుటుంబాలకు పెద్ద భరోసా మా నాయకుడు కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను.

గతంలో చేప పిల్లల పెంపకం అనేది అడ్డదిడ్డంగా అశాస్త్రీయంగా ఉండేది. ఆ వివరాల్లోకి నేను వెళ్లడం లేదు. మంత్రిగారు ఆ వివరాలన్నీ చెప్పారు. మిగతా విషయాలన్నీ తోటి శాసనసభ్యులు వివరించారు. ఆ వివరాల్లోకి కూడా నేను వెళ్లడం లేదు. మాది గిరిజన ప్రాంతం. మా గిరిజన ప్రాంతంలో మత్స్య సంపద మీద ప్రత్యేక దృష్టితో పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్న విషయాన్ని అభినందిస్తున్నాను. ఇన్స్యూరెన్స్‌కి సంబంధించి ఎవరైతే గ్రూపులుగా ఏర్పాటు చేసుకున్న సభ్యులకు మాత్రమే ఇన్స్యూరెన్స్ చేసే పరిస్థితి ఉంది. ఆ సొసైటీలే కాకుండా మిగతా సభ్యులకు కూడా ఇన్స్యూరెన్స్ చేయాలని కోరుతున్నాను. మాది గిరిజన ప్రాంతం కాబట్టి, కేవలం గిరిజన సొసైటీలే ఉండే పరిస్థితి ఉంది. కానీ, ఏజెన్సీలో ప్రత్యేక చట్టం ఉండడం వలన ఏమైనా వెసులుబాటు కల్పించి మిగతా వర్గాలైన గంగపుత్ర సోదరులు, ముదిరాజులు, ఎస్సీల్లో వీకర్ సెక్షన్ ప్రజలు కూడా ఈ వృత్తి మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. వారికి కూడా వ్యక్తిగత బీమా కల్పించి లైసెన్స్ ఇచ్చి, గోదావరి నది పరీవాహక ప్రాంత ప్రజలకు చేపలు పట్టుకునే అవకాశం కల్పిస్తున్నారా అనే వివరాలను చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో సుమారు 729 చెరువులు ఉంటే, 152 చెరువుల్లో మాత్రమే చేపలను పెంచుతున్నట్లు చెప్తున్నారు. ఇంకా ఎక్కువ చెరువుల్లో చేప పిల్లలను పెంచాల్సిన అవసరం ఉంది. గిరిజనులు ఆర్థికంగా తోడ్పాటు అందించే చర్యలు తీసుకుంటున్నారా అనే విషయాలను ముఖ్యమంత్రిగారు తెలియజేయాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 2020-21 సంవత్సరానికి గానూ 81 రిజర్వాయర్లు, 1348 శాశ్వత చెరువులు, 27,275 వానాకాల చెరువుల్లో చేపలను నిల్వ చేయాలని ప్రతిపాదించినందుకు నేను స్వాగతిస్తున్నాను. ఇందులో ఒక ప్రధానమైన అంశాన్ని మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచు కున్నాను. రాష్ట్రం ఏర్పడిన తరువాత గంగపుత్రులు, ముదిరాజులను అందరిని దృష్టిలో పెట్టుకున్నారు. సుమారు 14.7 శాతంగా 52 లక్షల మంది ముదిరాజు కులస్తులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. ఇది చాలా పెద్ద సంఖ్య. దీనిని దృష్టిలో పెట్టుకుని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయాలంటే, చాలా ఇబ్బందితో కూడిన పరిస్థితులు ఉండేవి. చెరువులు పెరిగాయి, ట్యాంకులు పెరిగాయని మంత్రిగారి సమాధానంలో చెప్పారు. అప్పుడు కొత్త సొసైటి ఏర్పాటు చేయడానికి 24.03.2016లో జి.ఓ.ఎమ్.ఎస్-6 ను తీసుకొచ్చారు.

10.20 ఉ.

అందులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలోని సభ్యునికి అంటే ఒక ఎకరానికి ఒక సభ్యునిగా అది కూడా కెనాల్ నుంచి వచ్చే చెరువులకు సంబంధించి చెబుతున్నాను. అదేవిధంగా వర్షాధార చెరువులలో రెండు ఎకరాలకు ఒక సభ్యునిగా చేయాలనే మంచి ప్రతిపాదనతో ఈ జి.ఓను తీసుకొనిరావడం జరిగింది. అనేక కారణాల వల్ల ఈ విషయం కోర్టులో ఆగిపోయింది కాబట్టి ఈ విషయంపై మంత్రిగారు సానుకూలంగా ఆలోచన చేయాలి. చాలా మంచి ఆలోచనతో ఈ జి.ఓ.ను తీసుకొని రావడం జరిగింది. మత్స్యకారుల జనాభా ఎక్కువగా ఉన్నందున ఎక్కువ మంది ఇందులో భాగస్వామ్యం అయితే అందరికి లాభం చేకూరుతుంది కాబట్టి ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

నాగార్జునసాగర్ శాసనసభ్యుడు నోముల భగత్‌గారు ఒక ప్రశ్నను మీ దృష్టికి తీసుకొనిరమన్నారు. చెరువుల సెస్ యూనిఫామ్‌గా లేదు. ఒక నియోజకవర్గంలో ఎక్కువ, మరొక

నియోజకవర్గంలో తక్కువగా ఉంటున్నది. ఒక సొసైటీకీ తక్కువ, మరొక సొసైటీకి చెరువుపైన సెస్ ఎక్కువగా వస్తే చెరువులలో కాంపిటీషన్ పెరిగిపోతుందనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. సెస్‌ను శాస్త్రీయ పద్ధతిలో అందరికి లాభం చేకూరే విధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– సభ్యులందరూ దయచేసి ప్రశ్నను అడగండి.

శ్రీ ఎమ్.రఘునందన్ రావు:– అధ్యక్షా, జూలై మాసంలో వేయాల్సిన చేపల కార్యక్రమాన్ని కొన్ని కారణాల వల్ల అక్టోబర్ మాసంలో ప్రారంభించి మూడు నెలలపాటు నియోజకర్గంలోని చెరువులలో వేసేటప్పటికీ డిసెంబర్ మాసం వస్తున్నది. ఆ చెరువులో వేసిన చేపలు పెరిగే లోపే చెరువులు ఎండిపోయి ఇబ్బందవుతున్నది. జూలై మాసంలోనే చేపపిల్లలు వేసే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అక్టోబర్ మాసంలో చేపపిల్లలను వేయడం వల్ల నష్టం వస్తున్నది.

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కొర్రమీను చేపను అధికారికంగా గుర్తించినందున, రవ్వ, బొచ్చల చేపలతోపాటు కొర్ర మీను చేపను కూడా ఎక్కువగా ఉత్పత్తి చేసేలా అదేశాలు జారీ చేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దుబ్బాక చెరువుకు గత సంవత్సరం 5.8లక్షల రూపాయలను ఖర్చు చేసినట్లు లెక్కలు చూపించడం జరిగింది. గతంలో సొసైటీ ఉన్నప్పుడు మూడు లక్షల రూపాయలకే 12రకాలైన చేప పిల్లలను చెరువులో వేసేవారు. మూడు లక్షల రూపాయల నుంచి 5.8లక్షల రూపాయలకు పెరగడం వల్ల కాంట్రాక్టర్లు లబ్ధిపొందుతున్నారేమో అన్న అభిప్రాయం రాకుండా అందుకు సంబంధించిన టెండర్లను మరొకసారి సరిచూడాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దానం నాగేందర్:– అధ్యక్షా, మా నియోజకవర్గంలో లోటస్‌పాండ్, నెక్లెస్ రోడ్డులో ఐమాక్స్ థియేటర్ ముందు లేక్‌వ్యూ పాండ్ ఉన్నది. శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ గారి నియోజకవర్గం నా నియోజకవర్గం పరిధిలో ఒక కొత్త చెరువు, బంజారా హోటల్ పక్కన బంజారా లేక్ ఉన్నది. గతంలో ఈ చెరువులన్నింటిలో మత్స్యకారులు చేపలు పట్టుకునేవారు. మా నియోజకవర్గ చుట్టుపక్కల మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారు. మా చిన్నతనంలో హుస్సేన్‌సాగర్‌లో కూడా చేపలను ఉత్పత్తి చేసేపరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. లోటస్‌పాండ్‌లో చేపలను పెంచుతున్నారు కానీ అక్కడ చేపలు పట్టడానికి అవకాశం లేకపోవడం వల్ల అందులోనే చేపలు పెరిగి చనిపోతున్నాయి. లేక్‌వ్యూ పాండ్‌కు సంబంధించి ఇటీవల అందులో కొత్త ఎస్‌టిపి పెడుతున్నారని గౌరవ మంత్రి కేటీఆర్‌గారు చెప్పారు. అందులో చేపలు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది కాబట్టి మంత్రిగారు ఈ విషయం గురించి ఆలోచించమని కోరుతున్నాను. పి.వి.నరసింహారావుగారి విగ్రహం పక్కన గంగపుత్రులకు సంబంధించి దేవాలయం ఉన్నది. దానిని కట్టడానికి పర్మిషన్ ఇవ్వడం లేదు. మంత్రిగారికి వారు అనేక సందర్భాలలో రెప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ విషయంలో కూడా గౌరవ మంత్రిగారు స్పందిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ముఠాగోపాల్‌గారు, వివేకానందగారు, రేగాకాంతారావుగారు, రఘునందన్ రావుగారు, దానం నాగేందర్‌గారు అనేకమైన విషయాలు చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గంగపుత్రులు ముదిరాజ్‌లు తమరి ప్రాంతంలో గోండ్లు, తెనుగు, బోయ, బెస్త కులాల సంఖ్య సుమారు ముప్పై లక్షల పైగా ఉన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసలు తెలంగాణలో మత్స్యకారులు లేనట్లు ఎన్నడూ ఆ వర్గాల వారిని ఆదుకున్న సంఘటనలు లేవు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడూ కూడా ఎన్నడూ ఈ వర్గాల వారికి మేలు చేసిన దాఖలాలు లేవు. 2014వ సంవత్సరం కేసీఆర్‌గారు గౌరవ ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి, కుల వృత్తుల మీద ఆధారపడిన జీవితాలలో వెలుగునింపాలనే ఉద్దేశంతో ఆ వర్గాల వారిని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేశారు. వారికి ఒక కల్పన ఉన్నది. ముఖ్యమంత్రిగారు

ఉద్యమ నాయకుడు కాబట్టి వారు ముందే కల్పనను రూపకల్పనచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అత్యధిక జనాభాగల ఎస్సీ, బీసీ, మైనారిటీలను వెనుకబడిన తరగతులను ఏ విధంగా ఆదుకోవాలని ఆలోచించి ముఖ్యమంత్రిగారు ఒక సంకల్పంతో వారి కల్పనను బయటకు తీసుకురావడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్న వివిధ కమ్యూనిటీలకు సంబంధించిన వృత్తులు ఏమిటి వాళ్లను ఏ విధంగా ఆదుకోవాలని ఆలోచించారు. కొంతమంది ప్రతిపక్షనాయకులకు ఆ విషయం అర్థం కాదు, ఉద్యోగం అంటే ఇదేనా అని అంటుంటారు. ముప్పై లక్షల మందికి ఉపాధి కల్పిస్తే అది ఉద్యోగం కాదా ? అదేవిధంగా సుమారు ముప్పై నాలుగు లక్షల మంది గొల్ల, కురుమలకు ఉపాధి కల్పిస్తే అది ఉద్యోగం కాదా?

కొంతమంది ఆలోచనే సరిగా ఉండదు. ఎప్పుడు చూసినా గొర్రెలు ,బర్రెలు, చేపలు ఇవ్వడానికా తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అంటున్నారు. సుమారు కోటీ జనాభాకు పైగా ఈ వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీళ్లగురించి కించపరిచే విధంగా మాట్లాడిన సంఘటనలను కూడా చూశాము. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరానికి నీళ్లు రాలేదని కొంతమంది బయట మాట్లాడిన మాటలను మనం చూస్తున్నాము. చేపల పెంపకం విషయంలోనే ఏమి జరుగుతుందనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఈ వర్గాల వాళ్లు చేపలు ఫ్రీగా ఇవ్వాలని ఎన్నడూ అడగలేదు. 2015వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మనసున్న వ్యక్తి కాబట్టి వారికి పేదవారి ఆకలి, కులవృత్తులపై ఆధారపడిన వారి ఆకలి తెలుసు కాబట్టి ఈ కార్యక్రమాన్ని తీసుకునిరావడం జరిగింది. 2015-16వ సంవత్సరంలో తమరు గతంలో వ్యవసాయశాఖమంత్రిగా ఉన్నప్పుడు 598 చెరువులలో చేపలు వేయడం జరిగింది. నీళ్లు ఉండడం వల్లనే కదా చెరువులలో చేపలు వేయడానికి ఆస్కారం ఉంటుంది. నీళ్ల విస్తీర్ణం ఎంత పెరిగిందనే విషయాన్ని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. 2016-17వ సంవత్సరం నాటికి 3939 చెరువులలో, 2017-18వ సంవత్సరం నాటికి 11067 చెరువులలో, 2018-19వ సంవత్సరం నాటికి 12,076 చెరువులలో, 2019-20వ సంవత్సరం నాటికి 15,715 చెరువులలో, గత సంవత్సరం 18,335 చెరువులు ఈ సంవత్సరం 28704 చెరువులలో చేపపిల్లలను వేయడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు, లక్ష్మీ, సరస్వతి బ్యారేజీలు, పార్వతీ బ్యారేజీ, రంగనాయక బ్యారేజీ, కొండపోచమ్మ సాగర్, అనంతగిరి సాగర్ ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తీర్ణం పెరగడమే కాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు నిండు శాసనసభలో వాటర్ స్ప్రెడ్ ఏరియా ఎంత ఉంటే అంత వరకు చేపలు వేయాలని చెప్పడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా చేపల సంపద పెరిగిపోయింది. కోవిడ్ కారణంగా రాష్ట్రంలోని ప్రజలకు ఇమ్యూనిటీ పెరగాలంటే నాన్‌వెజ్ వినియోగం పెరగాలి. సంతోషకరమైన విషయమేమంటే, చికెన్, మటన్ ధరల కంటే చేపల రేటు చాలా తక్కువగా ఉంటుంది.

10.30 ఉ. ఏ డాక్టర్ దగ్గరకి వెళ్లిన చేపలు తింటే మంచిదని సజెషన్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ చేపలు తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ ఆలోచన కూడా ఈ చేపలను ఎలా పెంపొందించుకోవాలనే ఉద్దేశ్యంతో కొంత మార్కెటింగ్ ఫెసిలిటీతోపాటు మొబైల్ అవుట్‌లెట్‌లు ఇస్తున్నది. రాబోయే కాలంలో ప్రపంచంలో ఏ విధంగా ఈ చేపలను మార్కెటింగ్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం కొన్ని ప్రణాళికలు చేస్తున్నది. పోయిన వారమే నేను, మా అధికారులందరం కలిసి యూనియన్ మినిస్టర్ గారి దగ్గరికి వెళ్లి ఈ కార్యక్రమం గురించి ప్రజంటేషన్ చేయడం జరిగింది. మనం లేనటువంటి ఏ మీటింగులో అయిన గాని తెలంగాణ రాష్ట్రంలో చేపల పెంపకం కార్యక్రమాన్ని చాలా బ్రహ్మాండంగా చేస్తున్నారని చెప్పుకునే స్థాయికి వచ్చిందంటే మనందరం గర్వపడవలసిన అవసరముంది.

రెండవది, ఈ సొసైటీని కూడా పెంచుకునే విధంగా మనం ముందుకు వెళుతున్నాం. ఆ చేపల విషయంలో క్వాలిటీ గాని, క్వాంటిటీగాని , సైజు విషయంలో గాని ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా చూడడం వల్ల ఒక్కొక్క చేప 25 కేజిల నుండి 30 కేజిలు వరకు ఉంటుందన్న విషయాన్ని ఈరోజు మనం పేపర్లు, టివిలలో చూస్తున్నాం. కాబట్టి ఈనాడు ఆ

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడి చాలా సంతోషంగా ఉన్నారు. చేపలు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తున్నాయి కాబట్టి ప్రజలు కూడా ఎక్కువగా తింటున్నారు. మూడవది, ఈమధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు మార్కెటింగ్ ఫెసిలిటి పెద్ద ఎత్తున కల్పించాలని కలెక్టర్‌లకు ఆదేశాలివ్వడం జరిగింది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం రాకముందు ఈ దళారీ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు దాన్ని రూపుమాపడం జరిగింది. రాబోయే కాలంలో మా ఫెడరేషన్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బ్రాండింగ్ కూడా చేస్తున్నాం.

జి.ఓ.6 విషయం గురించి సభ్యులు గౌరవ వివేకానంద గారు చెప్పారు. అది కోర్టు పరిధిలో ఉన్నది. ఇంతకుముందు సభ్యులు శ్రీ రఘునందన్‌రావు గారు మాట్లాడారు. ఈ మధ్యన ఎక్కువగా వర్షాలు పడి వరదలు వచ్చాయి. కాబట్టి చెరువులలో చేపలు వేయడానికి వీలుండదు. దానివల్ల డిలే అయింది కాని ఎవరికీ నష్టం జరగలేదు. అలాగే కొర్రమీను చేపల గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. అది పరిశీలనలో ఉంది. సభ్యులు శ్రీ రేగ కాంతారావు గారు ట్రైబల్ ఏరియా గురించి చెప్పారు. ఇప్పటికే కొంత నాన్ ట్రైబల్ ఏరియా ఉన్న ప్రాంతాలలో ఉన్న గంగపుత్రులు, ముదిరాజ్‌లు, ఎస్సీ వారికి కూడా ఇన్సూరెన్స్ ఇచ్చి చేపలు పట్టుకునే విధంగా అవకాశం కల్పించడం జరుగుతుంది. అది కూడా ముఖ్యమంత్రిగారు పోడు భూముల సమస్యను తీర్చిన తరువాత ఆ పనులు జరుగుతాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో కొన్ని పాండ్స్ ఉన్నాయి. ప్రత్యేకించి ఖైరతాబాద్ మరియు లోటస్ పాండ్స్ గురించి సభ్యులు శ్రీ దానం నాగేందర్ గారు చెప్పారు. మనకు ఎస్‌టిపిలు అయిన తరువాత తప్పనిసరిగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్లానింగ్ చేయడం జరుగుతుంది. మన ముఖ్యమంత్రి గారు ఎంతో ఉదార స్వభావంతో ఒక రూ.1000 కోట్లతో మత్స్యకారులకు టూవీలర్, ఫోర్ వీలర్, జాలర్లు, జాకెట్లు ఇవ్వడం జరిగింది. దగ్గర దగ్గర 66 వేల టూ వీలర్స్ మేము ఇవ్వడం జరిగింది. వాళ్లు ఈరోజు ఎంత సంతోషంగా ఉన్నారంటే, అసలు చరిత్రలో కూడా ఊహించలేదు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక కోటి రూపాయలు ఇచ్చారు. కాని కొన్ని వందల కోట్ల రూపాయల సంపద సృష్టించే పరిస్థితికి ఇవ్వాళ రావడం జరిగింది.

సభ్యులు శ్రీ దానం నాగేందర్ గారు చెప్పినట్లు, గంగపుత్రులు గంగమ్మ తల్లిని పూజించుకునే దేవాలయం పి.వి. నరసింహారావు గారి విగ్రహం పక్కన్న ఉన్నది. దాన్ని విస్తరింప చేయాలని చెప్పారు. కచ్చితంగా అక్కడ ఉన్న హెచ్ఎండిఏ మరియు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి, రాబోయే కాలంలో దానిమీద ఆలోచన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ ముఠాగోపాల్ గారు ఒక విషయం అడిగారు. ఈ రాష్ట్రంలో ఏ కులమైనా ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ప్రతి కులానికి సంబంధించి స్థలాలతోపాటు భవనాలు కట్టుకోవడానికి కూడా డబ్బులు ఇవ్వడం మనం చూశాం. దానితోపాటు గంగపుత్రులకు ఒక మూడు ఎకరాల స్థలాన్ని ఉప్పల్ ప్రాంతంలో ఇవ్వడం జరిగింది. దాని ఫౌండేషన్‌కి సంబంధించి మొన్ననే నేను బిసి వెల్ఫేర్ మినిస్టర్ గారితో మాట్లాడాను. మీరు ఎప్పుడు అనుకుంటే అప్పుడు ఫౌండేషన్ వేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నేను కూడా ఈ శాసన సభలో 35 సంవత్సరాల నుంచి ఉన్నాను. ఆనాడు కులానికి ఒక కమ్యూనిటి హాల్ కట్టుకుంటాం, ఒక రూ.5 లక్షల ఇవ్వమంటే, ఎవరూ ఇచ్చిన దాఖలాలు లేవు. కాని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక పెద్ద మనసుతో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు, కులాలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. మొన్న కోకాపేటలో భూమిని వేలం వేస్తే ఎకరానికి రూ.42 కోట్లు వచ్చింది. అంటే, 5 ఎకరాల స్థలం ప్రభుత్వానికి ఇస్తే ఈరోజు అది రూ.200 కోట్ల ధర పలుకుతున్నది. కాబట్టి మనసుంటే మార్గముంటుంది. ఒక నాయకుడు రాష్ట్రాన్ని పరిపాలించేటప్పుడు అందరూ నా బిడ్డలే, అందరూ సంతోషంగా ఉండాలనే ఆలోచనతో పని చేస్తాడు. ఈ విషయాలు ఎందుకు చెబుతున్నాను అంటే, నాకు బాధ అనిపించి చెబుతున్నాను. తెలంగాణ వచ్చింది, చేపలు

ఇచ్చేందుకా, గొర్రెలు ఇచ్చేందుకా అని బయట మాట్లాడుతున్నారు. ఆ బాధతో నేను ఇంత వివరంగా చెప్పాల్సి వస్తుంది. ఉద్యోగమంటే, ప్రభుత్వ ఉద్యోగమే కాదు. ఈరోజు ఆ వర్గాలకు కావలసిన కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా కూడా వారికి మేలు జరుగుతుందని, ఉద్యోగం ఉపాధి క్రిందనే వస్తుంది కాబట్టి తప్పకుండా ఆ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరమున్నది. ఇంకా మాకు కొన్ని కొత్త కొత్త ఆలోచనలు ఉన్నాయి. పిపిపి మోడల్లో కొన్ని ప్రణాళికలు చేసుకుని మేము ముందుకు పోతున్నాం. రిజర్వాయర్లు ఉన్న ప్రాంతాలలో కూడా కొంత సంపద, సీడ్ పెంచే కార్యక్రమాలు చేపట్టడం జరుగుంతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.827 (26)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మోజాం ఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ బిన్ అబ్దుల్లా బలాల, కౌసర్ మొహియుద్దీన్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆహార మరియు పౌర సరఫరాల వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఆహార భద్రత కార్డుల జారీ నిమిత్తం వేలాది దరఖాస్తులు ప్రభుత్వానికి అందిన విషయం వాస్తవమేనా, అయితే, ఆ వివరాలేమిటి;

(ఆ) అర్హమైనవిగా కనుగొన్న దరఖాస్తుల సంఖ్య ఎంత, ఇప్పటి వరకు కొత్తగా జారీ చేసిన కార్డుల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆహార మరియు పౌర సరఫరాల వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):- (అ) అవునండీ. రాష్ట్రంలో తాజా ఆహార భద్రతా కార్డుల నిమిత్తం 9,53,394 దరఖాస్తులు అందాయి.

(ఆ) 6,70,999 దరఖాస్తులు అర్హమైనవిగా కనుగొని, వారికి తాజా కార్డులను జారీ చేయడమయింది.

శ్రీ గంగుల కమలాకర్:- 6,70,999 కొత్త రేషన్‌కార్డులను జారీ చేయడం జరిగింది. నిరుపేదలు ఎవరూ ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం మొత్తం 21,31,190 మంది లబ్ధిదారులకు గత రెండు మాసాల నుంచి రేషన్ బియ్యం కూడా ఇవ్వడం జరుగుతున్నది.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ معلوم کرنا چاہتا ہوں کہ ریاست تلنگانہ میں کتنے قسم کے راشن کارڈس ہیں، 2014ء سے آج تک راشن کارڈس کی کتنی درخواستیں وصول ہوئیں اور کتنی درخواستوں کو مسترد کیا گیا۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ جن درخواستوں کو مسترد کیا گیا اس کی وجہ کیا ہے۔ میں آپ کے ذریعہ یہ بتانا چاہتا ہوں کہ تین مہینے پہلے فوڈ سکیورٹی کارڈس کا جو کام ہوا تھا اس میں حیدرآباد میں ہزاروں درخواستوں کو مسترد کر دیا گیا۔ ہم نے معلوم کیا تو بتایا گیا کہ 368 ڈگری کے تحت ان کو مسترد کیا گیا۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ ایسے کئی لوگ ہیں جو صبح سے شام تک مزدوری کرتے ہیں۔ اسی طرح کئی ٹھیلہ بنڈی والوں کے پاس ٹو وہیلر یا کار بتا کر ان کی درخواستوں کو مسترد کیا گیا۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ 2014ء سے پہلے جو وائٹ راشن کارڈ ہوا کرتا تھا اس میں بی پی ایل غریب عوام کے لئے آروگیہ شری کے تحت مختلف دواخانوں میں علاج کی سہولت تھی۔ مگر آج جو راشن کارڈس دئے جا رہے ہیں، اگر عوام ان کارڈس کو لے جا کر دواخانوں میں علاج کروانا چاہتی ہے تو وہ کارڈس دواخانوں میں علاج کے لئے قبول نہیں کئے جا رہے ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ بھی پوچھنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں راشن کی کتنی دکانیں ہیں اور کتنی دکانیں ایسی ہیں جو خالی پڑی ہوئی ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ بھی پوچھنا چاہتا ہوں کہ 2014ء سے آج تک کتنے راشن کارڈس جاری کئے گئے اور مزید کتنے جاری کرنے کی تجویز ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب کو یہ بھی بتانا چاہتا ہوں کہ راشن کارڈس کے لئے ہزاروں لوگوں نے درخواستیں داخل کی ہیں، ان تمام کو راشن کارڈس دینے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب کو یہ بھی بتانا چاہتا ہوں کہ نئے راشن کارڈس کی درخواستوں کو دوبارہ وصول کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ خاص طور سے یہ بتانا چاہتا ہوں کہ شہر حیدرآباد کی غریب عوام لاک ڈاؤن کے عرصہ میں راشن کی دکانوں کو گئی، مگر دیکھا گیا کہ وہاں سے ان کو راشن حاصل نہیں ہوا۔ میں جاننا چاہتا ہوں کہ راشن کی ایک دکان پر کتنے کارڈس ہیں۔ ان تمام چیزوں کی تفصیلات بتانے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ چیزیں جاننا چاہتا ہوں۔

10.40 ఉ.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! راشن کارڈس کا مسئلہ ایک اہم مسئلہ ہے۔ خصوصاً جب راشن کارڈس کے لئے درخواستیں وصول کی گئیں تو پچھلے تین چار سال سے جو درخواستیں رکی ہوئی تھیں، پہلے ان کو clear کرنے کا اعلان کیا گیا۔ اس کے بعد نئے درخواست گزاروں کی درخواستوں کا کام کیا گیا۔ لیکن اب بھی بہت سارے لوگ اس سے محروم ہیں۔ 30 ستمبر 2021ء کو درخواستیں داخل کرنے کی آخری تاریخ تھی، اس میں مزید

توسیع کی ضرورت ہے کیونکہ کئی مستحق لوگوں کو اس سے محروم رکھا گیا ہے۔ دوسری اہم بات یہ ہے کہ ان راشن کارڈس کے لئے جو بنیاد بتائی گئی ہے اس کی انکوائری میں بے ضابطگیاں بہت ہو گئیں۔ مطلب یہ ہے کہ اگر کوئی کارڈ ہولڈر دو مہینے تک بیمار ہو جس کی وجہ سے وہ اناج نہ لے سکے تو اس کا راشن کارڈ منسوخ کردیا گیا۔ لاک ڈاؤن میں کئی لوگ گاؤں جا کر چار چار مہینہ وہاں پر رہے۔ جب وہ شہر واپس آئے تو ان کا راشن کارڈ منسوخ کردیا گیا۔ ایسے کئی غریب لوگوں کو راشن کارڈ سے محروم رکھا گیا۔ آپ کارڈ پر فی الحال کیا دے رہے ہیں؟ پہلے تو تمام اجناس، تیل، شکر وغیرہ دیئے جاتے تھے، لیکن اب صرف چاول اور اس کے ساتھ ایک اور چیز دی جارہی ہے۔ میں منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ راشن کارڈس میں عوام کو کیا کیا دیا جارہا ہے۔ اس کارڈ کی اہمیت یہ ہے کہ اس کے ذریعہ حکومت کی اسکیمات سے غریبوں کو بہت فائدہ ہوتا ہے۔ ان اسکیمات سے استفادہ کے لئے بھی لوگ یہ کارڈ بناتے ہیں۔ یہ کارڈ علاج کے لئے بھی کام آتا ہے۔ ایسے ہی تعمیراتی کاموں کی اجازت حاصل کرنے کے لئے بھی یہ کارڈ کام آتا ہے۔ تو اس طرح سے اس کارڈ کی بہت اہمیت ہے۔ لیکن بغیر کسی انکوائری کے، لوگوں کی جھوٹی شکایتوں پر کئی لوگوں کے راشن کارڈس کو منسوخ کردیا گیا ہے۔ جو لوگ ان کارڈس سے محروم ہو گئے ہیں، ان کو یہ کارڈس جاری کرنا چاہئے۔ اگر حکومت دوبارہ تاریخ کا اعلان کرکے جتنے محروم لوگ ہیں ان کو راشن کارڈس کی سربراہی کرے تو بہتر ہوگا اور لوگ ان کارڈس سے استفادہ کریں گے۔ آپ نے رورل میں کتنے راشن کارڈس جاری کئے اور اربن میں کتنے جاری کئے، ایسے کئی راشن کارڈس پر کیا کیا دیا جارہا ہے، ان سب کی تفصیلات دیں تو مہربانی ہوگی۔ شکریہ۔

శ్రీ కె. మహేష్‌రెడ్డి:- అధ్యక్ష, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు రేషన్ బియ్యాన్ని రెండు కిలోల నుంచి ఆరు కిలోల వరకు పెంచడమనేది అభినందనీయం. అదేవిధంగా నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. కానీ పాత రేషన్ డీలర్లనే కొనసాగిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు రేషన్ షాపులు మంజూరు ఎప్పటి వరకు చేస్తారు. అదేవిధంగా ఒక్కొక్క గ్రామ పంచాయతీలో వెయ్యి, పదిహేనువందల కార్డులు కూడా ఉన్నాయి. ఆరువందల కార్డులు ఉంటే రేషన్‌షాపును విభజించాలనే ఒక నిబంధన ఉన్నది. దానిని కూడా త్వరగా చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ :- అధ్యక్ష, గౌరవ సభ్యులు కౌసర్ మెయినుద్దీన్ గారు, ఖాద్రీ గార్లు మాట్లాడుతూ, రేషన్‌కార్డు కొన్ని రిజెక్టు అయ్యాయని చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దరఖాస్తుల స్వీకరణ ఏరోజు కూడా ఆగలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పేదలు, నిరుపేదలు ఆకలితో అలమటించకూడదు, ఆకలి చావులు ఉండకూడదన్న ఉద్దేశంతో అర్హులైనవారందరికీ రేషన్ కార్డు(ఆహార భద్రత) ఇవ్వాలని, దాని ద్వారా వచ్చే బియ్యంతో వారి కడుపు నిండాలని గౌరవ ముఖ్యమంత్రిగారు గొప్ప మనసుతో, మానవతాదృక్పథంతో ఆలోచించారు. 2016వ సంవత్సరంలో 94,415 కార్డ్స్ ఇచ్చాము. వాటి ద్వారా 3,30,455 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగింది. 2017వ సంవత్సరంలో 36,039 కార్డులు ఇవ్వడం జరిగింది. వాటి ద్వారా 1,26,136 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగింది. 2018వ సంవత్సరంలో కూడా 1,65,036 కార్డులు జారీ చేశాము. వాటి ద్వారా 5,77,626 మంది లబ్ధి పొందారు. 2019 వ సంవత్సరంలో కూడా 64,471 కార్డులు ఇవ్వడం జరిగింది. వాటి ద్వారా 2,25,649 మందికి లబ్ధి చేకూరింది. ప్రతి సంవత్సరం దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. జూన్, 8వ తారీఖు వరకు వచ్చిన దరఖాస్తులను క్లియర్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. జూన్ 8 2021 వరకు వచ్చిన దరఖాస్తులను క్లియర్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. జూన్, 9వ తారీఖున అన్ని దినపత్రికలలో వచ్చాయి. జూన్ పది వరకు కూడా ఆన్‌లైన్లో దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. 2021లో 3,11,025 ఆహార భద్రత కార్డులను ఇవ్వడం ద్వారా 8,70,285 మంది లబ్ధి పొందారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత దాదాపు 90 లక్షల కార్డులు మన రాష్ట్రంలో ఉన్నాయి. వాటి ద్వారా 2 కోట్ల 81 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. మన జనాభా సుమారు 3 కోట్ల 97 లక్షల జనాభా ఉంటే వారిలో అర్హుల జాబితా ప్రకారం ఈరోజు సమారు రెండు కోట్ల 81 లక్షల మందికి ఆహార భద్రత కార్డులు ఇవ్వడం జరిగింది. ప్రతి నిరుపేద కూడా ఆకలితో అలమటించకూడదని గౌరవ ముఖ్యమంత్రిగారు గొప్ప మనసుతో వారందరికి కార్డులు ఇవ్వడం జరిగింది. ఏ చట్టాలు తయారు చేయాలన్నా కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ చేయాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు, తెలంగాణ రాష్ట్రంలో 1.91 లక్షల కన్నా ఎక్కువ

మంది అర్హులు ఉండకూడదు, 41 శాతం మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇవ్వాలి, అంతకన్నా ఎక్కువ ఇవ్వకూడదు అని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 1.91 లక్షల మంది మాత్రమే అర్హులుగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు అంతకన్న నిరుపేదలు ఉన్నారు కాబట్టి, వారిని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని మిగతా 35 లక్షల కార్డులు ఇవ్వడం వల్ల సుమారు కోటి మంది పేద ప్రజలకు ప్రయోజనం కలిగింది. రాష్ట్ర జనాభాలో 75శాతం ప్రజలకు తెల్లరేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. కొంత మంది రేషన్ కార్డులు ఏ ప్రాతిపదికన తీసేశారని గౌరవ సభ్యులు కౌసర్‌గారు మరొక ప్రశ్న అడిగారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చెక్ చేసుకుని, ఎమ్మార్వో ద్వారా డియస్ఓ లాగిన్‌కి వస్తుంది. దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తికి ఏ ప్రభుత్వం కూడా రేషన్ కార్డు జారీ చేయదు. అర్హులకు మాత్రమే ఇస్తుంది. అనర్హులను తీసేస్తుంది. భూమి ఎక్కవగా ఉన్న వారికి, ఆల్రెడీ కార్డు ఉన్న వారికి, ప్రభుత్వ ఉద్యోగులకి, ప్రభుత్వ పెన్షన్ దారులకి, వార్షిక ఆదాయం ఎక్కువ ఉన్నవారికి, కారు ఉన్నా ఇవ్వలేము. ఈ విధంగా ఏ ఒక్క గైడ్‌లైన్స్ పాటించకున్నా, ఆటోమేటిక్‌గా ఎన్ఐసి ద్వారా 360 డిగ్రీలకు రన్ చేసిన తరువాత ఆటోమేటిక్‌గా తిరస్కరించబడుతుంది. ప్రభుత్వం కావాలని ఎవరి రేషన్ కార్డు రద్దు చేయదు.

మరలా దరఖాస్తులు తీసుకుంటారా అని గౌరవ సభ్యులు కౌసర్ గారు, ఖాద్రీ గార్లు అడిగారు. జూన్ 8 వ తేదిన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించిన తరువాత జూన్ 9 వ తేదిన సుమారు 800 దరఖాస్తులు రావడం జరిగింది. జూన్ 10వ తేది వరకు వచ్చిన దరఖాస్తులను క్లియర్ చేయాలని కటాఫ్ డేట్ పెట్టుకున్నాము. ఫేజ్ వైజ్‌గా వాటి ప్రక్రియ అన్ని పూర్తి చేయాలని ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆటోమేటిక్‌గా డిలిట్ అయిపోతున్నాయని గౌరవ సభ్యులు ఖాద్రీ గారు అడిగారు, 360 డిగ్రీలకు రన్ చేస్తే కారు, వార్షిక ఆదాయం, బంగ్లా తదితరాలు ఉంటే ఆటోమేటిక్‌గా డిలీట్ అయిపోతాయి. పొరపాటున అర్హులైన వారి కార్డులు డిలీట్ అయితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కార్వాన్ నియోజకవర్గంలో సుమారు 15,209 దరఖాస్తులు వస్తే 8,986 దరఖాస్తులకు కార్డులు ఇవ్వడం జరిగింది. 6,223 మందిని అనర్హులుగా గుర్తించాము. 1,67,152 కార్డులు లబ్ధిదారులు కార్వాన్ నియోజకవర్గంలో ఉన్నారు. దానికి గాను 41,733 కార్డులు కార్వాన్ నియోజకవర్గంలో ఉన్నాయి.

10.50 ఉ. తెలంగాణ వచ్చిన తర్వాత యాకుత్‌పుర నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7750 కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. మొత్తం 46,885 కార్డులు యాకుత్‌పుర నియోజకవర్గంలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందే కానీ తగ్గలేదు. అయినప్పటికీ కూడా అర్హులైన వారు ఎవరైనా ఉండి దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుంది. అర్హులైన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం. 816 (27)

శ్రీ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పట్టణ మిషన్ భగీరథ పథకం క్రింద ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని 200 కాలనీలకు త్రాగునీటిని సరఫరా చేయడానికి ఏదైనా చర్యలను చేపట్టడమవుతున్నదా;

(ఆ) సదరు నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో భూగర్భ మురుగు పారుదల వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయడం కోసం ఏదేని ప్రతిపాదన ఉన్నదా;

(ఇ) అయితే, ఎప్పటిలోగా ఈ కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించడమవుతుంది?

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) అవునండీ

హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ద్వారా పట్టణ మిషన్ భగీరథ పథకం క్రింద ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని కాలనీలన్నింటికీ

త్రాగునీటి సరఫరాను సమకూర్చడమవుతుంది. ఇది వరకే రూ.313.26 కోట్ల వ్యయంతో 47.50 ఎం.ఎల్. సామర్థ్యం గల 12 రిజర్వాయర్లను నిర్మించి 384 కి.మీ పొడవు పైపులైనును వేయడం ద్వారా ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని నీటి సరఫరా మెరుగుదల ప్రాజెక్టును అమలు చేయడమయింది. అంతేగాక, 13.11 కి.మీ.పొడవు గల నీటి సరఫరా పైప్‌లైను నెట్‌వర్క్‌ను రూ.5.25 కోట్ల వ్యయంతో త్రాగునీరు అందని కాలనీలకు త్రాగునీరును సమకూర్చాలనే ప్రతిపాదనలను చేపట్టి, పూర్తి చేయడమయింది.

(ఆ) అవునండీ

మెసర్స్ షా టెక్నికల్ కన్సల్టెంట్స్ ముంబాయి, ఎల్.బి.నగర్ నియోజకవర్గంతోబాటుగా ఓఆర్ఆర్ వరకు మొత్తం హైదరాబాద్ పట్టణ పరిధి(హెచ్‌యుఎ) ప్రాంతానికి ఒక మురుగు పారుదల బృహత్తర ప్రణాళికను రూపొందించింది. మురుగు పారుదల బృహత్ ప్రణాళిక అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

మురుగు పారుదల శుద్ధీకరణ ప్లాంట్ల నిర్మాణం (ఎస్‌టిపిలు), శాశ్వత మురుగు పారుదల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి మురుగు సేకరణ నెట్‌వర్క్, ట్రంక్ మురుగు కాలువలు.

నాగోల్ వద్ద 320 ఎంఎల్‌డి సామర్థ్యంతో ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఎస్‌టిపిని ప్రతిపాదించడమయింది.

(ఇ) భూగర్భ మురుగునీటి (మురుగునీరు) డిపిఆర్‌లు కన్సల్టెన్సీ రూపొందిస్తున్నది.

శ్రీ డి. సుధీర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుచూపుతో గ్రామాలలో ఉన్న వారందరికీ మంచినీటి సదుపాయం కల్పించాలని ఒక బృహత్ ప్రణాళికతో మిషన్ భగీరథ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా చేయడం జరుగుతోంది. ప్రతి గ్రామం, ప్రతి తండాకు, ప్రతి ఇంటికీ నల్లా ద్వారా తాగునీరు సరఫరా చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. అలాగే అర్బన్ మిషన్ భగీరథ పేరు మీద హైదరాబాదు చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో అన్ని కాలనీలకు తాగునీరు ఇవ్వాలనే ఒక మంచి లక్ష్యంతో రూ.365 కోట్లతో కార్యక్రమం ఏర్పాటు చేసి మా నియోజకవర్గంలో కూడా చాలా కాలనీలకు మంచినీళ్లను ఇవ్వడం జరిగింది. కానీ సదరు కాలనీలలో సదరు నియోజకవర్గాలలో కొన్ని కాలనీలు మంచినీటి సరఫరా విషయంలో మిస్ అయ్యాయి. హైదరాబాదు చుట్టు ప్రక్కల ఉన్న వివిధ నియోజకవర్గాలలో ఇంకా దాదాపు వెయ్యి కాలనీలకు మంచినీటి సరఫరా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. హైదరాబాదు నగరవాసులు ఏమనుకుంటున్నారంటే, గ్రామాలలో ఉన్న వాళ్లకి నల్లా విప్పగానే మంచినీళ్లు వస్తున్నాయి కానీ జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న మా కాలనీలలో మాత్రం మంచినీటి సదుపాయం లేదని ఫీల్ అవుతున్నారు. బోర్‌వెల్స్ వేసుకుంటే అందులో కలుషిత నీరు వస్తోంది. ఎందుకంటే మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల చెరువులన్నీ నిండిపోయాయి. చెరువులు నిండిపోయి భూగర్భ జలాలు బాగా పెరిగాయి. క్రింద ఊట వస్తోంది. బోరు బావుల్లో ఊట వస్తోంది. మ్యాన్‌హోల్స్‌లో ఊట వస్తోంది, కొన్ని ఇళ్లల్లో ఊట రావడంతో బండలు లేచిపోతున్నాయి. ఆవిధంగా భూగర్భ జలాలు పెరగడం వల్ల ప్రతి వాడలో, ప్రతి వీధిలో అవుట్‌స్కర్ట్స్‌లో సెప్టిక్ ట్యాంకులు నిండిపోయి ఆ మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తోంది. అవే నీళ్లు బోరువెల్స్‌లో కలిసి నీరంతా కలుషితమై స్వచ్ఛమైన నీరు కరువై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి మిగిలిపోయిన కాలనీలకు కూడా మంచినీటి సదుపాయం కల్పిస్తే హైదరాబాదు వాసులు సంతోషపడతారు.

భూగర్భ డ్రెయినేజీ విషయానికి వస్తే, మంచి నీటి సదుపాయం లేదని ఏ కాలనీల గురించైతే నేను ఇంతకు ముందు చెప్పానో ఆ కాలనీలలో భూగర్భ డ్రెయినేజీ కూడా లేదు. మొన్న పడిన వానలకు నీటి ప్రవాహం ఎక్కువై రోడ్లు

కోతకు గుర్రై, భూగర్భ డ్రెయినేజీ లేకపోవడం, మంచినీటి సదుపాయం లేక, రహదారులు కోతకు గుర్రై రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది అయింది. కావున మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను, ఈ అవుట్‌స్కర్ట్స్‌లో ఉండే కాలనీలకు భూగర్భ డ్రెయినేజీ, మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసిన తర్వాతే రోడ్ల నిర్మాణ కార్యక్రమం తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే జిహెచ్ఎంసి లిమిట్స్‌లో ఉండే ప్రజలు మాకు మినిమమ్ మంచినీటి సదుపాయం, డ్రెయినేజీ వ్యవస్థ ఉంటే బాగుంటుందని కోరుకుంటున్నారు. షా కన్సల్టెన్సీ ద్వారా డిపిఆర్‌లు తయారు చేయిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. దీంతోబాటు గతంలో చేసిన కిర్లోస్కర్ రిపోర్టు ఉంది, జెఎన్‌టియు కమిటీ రిపోర్టు కూడా ఉంది. దాని ప్రకారం డిపిఆర్‌లు తయారు చేసి ట్రంక్‌లైన్ నిర్మాణం ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి గారు ఎనౌన్స్ చేసిన రూ.3800 కోట్లతో ఏవైతే ఎస్‌టిపిలు ఇచ్చారో దానికి దీన్ని అనుసంధానం చేస్తే స్వచ్ఛమైన నీరు మూసీ నదిలో వదలిపెట్టే అవకాశం ఉంటుంది, దాంతో మూసీనదిలో దుర్గంధం తగ్గి పరిస్థితులు ఇంకా మెరుగయ్యే అవకాశం ఉంటుందని మీద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధీర్‌రెడ్డి గారు చెప్పినట్లుగా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో అటు పల్లెలు, ఇటు పట్టణాలకు తాగునీటి సమస్య ఉండకూదనే ఉద్దేశంతో చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకున్నాం. అందులో భాగంగానే ఇప్పుడే వారు చెప్పినట్లుగా హైదరాబాదు నగర పరిసర ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, అందులో గతంలో ఉన్న ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ కానీ, రాజేంద్రనగర్, కాప్రా, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి.. వీటన్నింటికీ సంబంధించి పూర్తి స్థాయిలో ఒక సమగ్రమైన ప్రణాళిక రూపొందించి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు సంతృప్తికర స్థాయిలో, అంటే శాచ్యురేషన్ మోడ్‌లో పోయిన టెర్మ్‌లోనే తాగునీటి సదుపాయం కల్పించడం జరిగింది. వారు చెప్పినట్లుగా 90 నుంచి 95 శాతం వరకు సమస్య పరిష్కారమైంది. కాకపోతే అక్కడక్కడ ఐదు నుంచి పదిశాతం వరకు సమస్య ఉంటే ఉండొచ్చు. వారు కొన్ని కాలనీలు ప్రస్తావించారు. అందులో కొత్తగా వచ్చిన కాలనీలు కూడా ఉంటాయి. ఎందుకంటే పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో కొత్తకాలనీలు, కొత్త లేఅవుట్లు వస్తున్నాయి కాబట్టి ఎప్పటికప్పుడు యాడ్ చేయవలసి ఉంటుంది. కొన్ని కాలనీలకు మంచినీటి సదుపాయం లేదని వారన్నారు. రైతు బజారు, వైదేహినగర్, ఆటోనగర్, సచివాలయ నగర్, ప్రశాంతినగర్, సాహెబ్ నగర్, వాసవి నగర్, హయత్ నగర్... వీటన్నింటి చోట్ల ఇప్పటికే 47.5 ఎల్ఎండి సామర్థ్యం గల రిజర్వాయర్లు ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో నిర్మాణం చేశాం. ఇంకా అక్కడక్కడ గ్యాప్స్ ఉన్నాయని చెబుతున్నారు. మాదగ్గర ఉన్న సమాచారం మేరకు దీనికి ఇంకా రూ.170 కోట్లు ఖర్చు అవుతుంది. మొన్న జరిగిన కేబినెట్ మీటింగులో నగరానికి చెందిన శాసనసభ్యులు, హైదరాబాదు నగరానికి సంబంధించిన మంత్రివర్యుల విజ్ఞప్తి మేరకు గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.1200 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా దీన్ని కూడా తప్పకుండా తీసుకుంటామని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సీవరేజ్ నెట్‌వర్క్ విషయం వారు లేవనెత్తారు. నిజానికి ఏవైతే శివారు మున్సిపాలిటీలు జిహెచ్ఎంసిలో విలీనం అయ్యాయో వాటికి గతంలో డ్రింకింగ్ వాటర్ లేదు. అదే విధంగా అండర్‌గ్రౌండ్ సీవరేజ్ వ్యవస్థ కూడా లేదు. డ్రింకింగ్ వాటర్ సమస్యను పోయిన టెర్మ్‌లో పరిష్కారం చేశాం. నిజానికి పోయిన టెర్మ్‌లోనే అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ నెట్‌వర్కును చేద్దామని ఆలోచన చేశాం, కానీ కరోనా వల్ల కొంత జాప్యం జరిగింది. షా కన్సల్టెన్సీ రిపోర్టును ఆధారంగా చేసుకొని మాకున్న ప్రిలిమినరీ ఎస్టిమేట్స్ ప్రకారం, మొత్తం సమగ్రంగా అండర్‌గ్రౌండ్ సీవరేజ్ నెట్‌వర్క్ చేయడానికి రూ.3700 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. కాబట్టివారు చేసిన సూచనలు తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం.

11.00 ఉ. **MR.SPEAKER:-** Question No.874 Minister for Backward Classes.

ప్రశ్న నెం. 874 (28)

శ్రీ ఆరూరి రమేష్, శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, సర్వశ్రీ నోముల భగత్, షకీల్ అమీర్ మొహమ్మద్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఇప్పటి వరకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధిపొందిన వ్యక్తుల సంఖ్య ఎంత;

(ఆ) కేటగిరీ వారీగా ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ప్రయోజనం కోసం ఇప్పటి వరకు ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత;

(ఈ) ఆ వివరాలేమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):- (అ) రాష్ట్రంలో ఇప్పటి వరకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 9,31,316 కుటుంబాలు/వ్యక్తులు లబ్ధిపొందారు.

(ఆ) కేటగిరీ వారీ వివరాలను క్రింద చూపడమయింది.

వరుస సంఖ్య	కేటగిరీ	సంవత్సరం వారీ వివరాలు								
		2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22	మొత్తం
1	వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ	0	0	26796	61475	82573	71428	132504	60589	435365
2	గిరిజన సంక్షేమ శాఖ	2482	17353	13516	16326	16500	24104	17387	4208	111876
3	మైనారిటీ సంక్షేమ శాఖ	5443	27695	23521	24944	34227	36310	29258	14465	195863
4	షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ	5105	30568	22455	25224	30607	34598	30964	8691	188212
	మొత్తం	13030	75616	86288	127969	163907	166440	210113	87953	931316

(ఇ) కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఇప్పటివరకు రూ.7,722.80 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైనది.

(ఈ) కేటగిరీ, సంవత్సరం వారీ వివరాలను ఈ క్రింద చూపడమయింది.

వరుస సంఖ్య	కేటగిరీ	సంవత్సరం వారీ వివరాలు (రూ. కోట్లలో)								
		2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22	మొత్తం
1.	వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ	0	0	136.65	386.83	690.74	694.15	1320.25	606.24	3834.86
2.	గిరిజన సంక్షేమ శాఖ	12.66	88.50	68.93	108.62	146.79	236.72	173.50	42.10	877.82
3.	మైనారిటీ సంక్షేమ శాఖ	27.75	141.24	119.95	162.26	291.70	356.03	291.40	144.20	1534.53
4.	షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ	26.04	155.90	114.52	166.02	274.07	342.22	309.84	86.98	1475.59
	మొత్తం	66.45	385.64	440.05	823.73	1403.30	1629.12	2094.99	879.52	7722.80

శ్రీ నోముల భగత్:– అధ్యక్షా, 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్ గారు దేశంలో ఎక్కడా లేనటువంటి అద్భుతమైన పథకాలను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. "కల్యాణలక్ష్మి షాదీ ముబారక్" లను ప్రవేశపెట్టినందుకు అన్ని వర్గాలకు చెందిన వారు చాలా హర్షిస్తున్నారు. ఎందుకంటే ఒకప్పుడు ఆడపిల్ల పుట్టగానే ఆ అమ్మాయి వివాహం ఎలా చెయ్యాలనే ఆలోచన వచ్చి అమ్మాయికి వడ్ల గింజ వేసి చంపుకునే రోజుల నుంచి ఈ రోజు కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎంతో మేలు చేకూరుతున్నది. రూ.51వేలతో మొదలైన ఈ పథకం ఈరోజు రూ.1 లక్షా 116లు ఇవ్వడమే కాకుండా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత బాల్య వివాహాలు 56 శాతం నుండి 23 శాతానికి తగ్గిపోయినందుకు చాలా సంతోషకరంగా ఉన్నది. కల్యాణలక్ష్మికి సంబంధించి దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న తరువాత మూడు సంవత్సరాలున్నా, ఒక సంవత్సరం ఉన్నా RDO దగ్గర పెండింగు ఉంటాయి లేదంటే MRO దగ్గర పెండింగు ఉన్నట్లుగా చూపిస్తున్నది. దరఖాస్తుకు సంబంధించి ఏదైనా పత్రం కావాలనో లేదంటే ఇంకేదైనా అవసరముంటే ఇంకొంచెం స్పష్టంగా ఉన్నట్లైతే పేదవర్గాలవారు ఆఫీసు చుట్టూ తిరగకుండా అక్కడే స్టేటస్ చెక్ చేసుకునే అవకాశం కల్పిస్తే దరఖాస్తుదారులకు సులభతరమవుతుందని భావిస్తూ, ఈ విషయంలో మంత్రిగారు స్పష్టత ఇవ్వగలిగితే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ 2014ء میں ریاست تلنگانہ بننے کے بعد شادی مبارک اور کلیانہ لکشمی اسکیم جولائی گئی یہ ایک بہت اچھی اسکیم ہے۔ مگر میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ پچھلے دو سال سے درخواستیں داخل کرنے کے بعد کئی منڈلس میں ریونیو آفیسرس کی جانب سے غریب عوام کے شادی مبارک اور کلیانہ لکشمی کے فائلس کو مسترد کیا جارہا ہے اور وجہ یہ بتائی جارہی ہے کہ آپ کا گھر ذاتی ہے، آپ یہاں پر نہیں رہتے وغیرہ۔ اس طرح کی غلط معلومات کے ذریعہ ان کو مسترد کیا جارہا ہے۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہ رہا ہوں کہ آج اس مہنگائی کے دور میں شادی مبارک اور کلیانہ لکشمی اسکیم کے تحت صرف 1,00,116 روپئے دئے جارہے ہیں۔ موجودہ مہنگائی کو دیکھتے ہوئے اس میں اضافہ کرکے اس کو کم سے کم ڈیڑھ لاکھ روپئے کرنے کی ضرورت ہے۔ میں ساتھ ہی ساتھ یہ بھی بتانا چاہ رہا ہوں کہ کئی منڈلس میں بروکرس کی جانب سے ہر فائل پر غریبوں سے چار تا پانچ ہزار روپئے لئے جارہے ہیں۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں۔ شکریہ۔

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు భగత గారు, కౌసర్ మోయినుద్దీన్ గారు మాట్లాడారు. ప్రపంచంలో ఎన్నో దేశాలున్నాయి. ఈ భారత దేశంలో ఎన్నో రాష్ట్రాలున్నాయి. ఈ ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా, భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మీ బిడ్డ పెళ్లికి ఒక మేనమామగా "కళ్యాణలక్ష్మి" "షాదీ ముబారక్" నేరుగా గ్రాంటు రూపంలో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కానుకగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ముఖ్యమంత్రి, మనసున్న మహరాజు కేసీఆర్ గారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఈ పథకాన్ని ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు నేను గర్వపడుతున్నాను. 2014వ సంవత్సరంలో మొట్టమొదట రూ.51వేలతో ప్రారంభించుకుని ఆ తరువాత దానిని రూ.71వేలకు పెంచుకున్నాం, ఆ తదనంతరం రూ.1లక్షా, 116కు పెంచడం జరిగింది.

తొలుసూరు బిడ్డ పెరుగుతుంటే తల్లికి ఉండే ఆరాటమేమంటే తన బిడ్డకు మంచి అబ్బాయితో చాలా ఘనంగా వివాహం చెయ్యాలనుకుంటుంది. చేతిలో చిల్లి గవ్వ లేకున్నా తల్లి తన బిడ్డ పెళ్లి ఘనంగా జరిపించాలని ఆలోచిస్తుంది. అప్పో, సప్పో చేసి లేదంటే ఎకరమో, అర ఎకరమో భూమి ఉంటే దానిని కుదువ పెట్టి తన బిడ్డ పెళ్లి ఘనంగా చేయడం మేం కళ్లారా చూశాము. బిడ్డ పెళ్లి గురించి ఆ కుటుంబాలు అప్పులపాలయ్యేవి. పుట్టింది వారి బిడ్డ కాదు ఆ బిడ్డ మా తెలంగాణ ఆడబిడ్డ, ఆడపిల్లల తల్లులుగా ఎవరూ బాధపడొద్దని రూ.1లక్షా 116 కళ్యాణలక్ష్మి పథకం రూపంలో ఆడపిల్లల పెళ్లికి ఇస్తున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం, మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఈ డబ్బును ఇంకా పెంచాలని అడుగుతున్నారు. ఇది నిరంతర ప్రక్రియ. ఒకసారి కళ్యాణలక్ష్మి డబ్బు కోసం ఎమ్మార్వో ఆఫీసులో దరఖాస్తు చేసుకున్న తరువాత దానిని RDOగారు వెరిఫై చేసిన తరువాత సంబంధిత ఎమ్మెల్యే గారి సంతకం తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు డబ్బులు అందజేయడం జరుగుతుంది. ప్రతిరోజూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ గురించి ప్రతిరోజూ దరఖాస్తులు వస్తూనే ఉంటాయి. ఈరోజు వరకు ఎమ్మార్వో ఆఫీసులో పెండింగు ఉన్నవి కేవలం 58వేలా 281 మాత్రమే. RDO దగ్గర పెండింగులో ఉన్నవి 45వేలు. మొత్తం కలిపితే 1 లక్షా 4వేలు మాత్రమే పెండింగులో ఉన్నాయి. అది ఇమ్మీడియట్‌గా రెక్టిఫై అయి మా డిపార్టుమెంటు ద్వారా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరుగుతుంది. కరోనా సమయంలో ప్రపంచం మొత్తం ఆర్థికంగా ఇబ్బంది పడినప్పటికీ మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కళ్యాణలక్ష్మి పథకాన్ని ఆపకుండా అమలు చేయడం జరిగింది.

సభ్యులు కౌసర్ మోయినుద్దీన్ గారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం దరఖాస్తు చేసుకుంటే కొన్నింటిని రిజెక్టు చేస్తున్నారని అన్నారు. అదే కాకుండా ఇందులో మీడియేటర్స్ డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు. ఈ పథకాన్ని మొదలు పెట్టినప్పుడు మీడియేటర్స్‌గా వ్యవహించిన వాళ్లమీద క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. కాబట్టి అలాంటివి మా దృష్టికొస్తే తప్పనిసరిగా కఠినమైన చర్యలు తీసుకుంటాము. నేరుగా రూ.1లక్షా, 116 సంబంధిత కుటుంబానికి చెందాలి తప్ప

ఒక్క రూపాయి కూడా ఇతరులకు చెందకూడదనేది మా ప్రభుత్వ లక్ష్యం. చాలా మంది సభ్యులు ఫైల్స్ రిజెక్ట్ అవుతున్నాయని చెబుతున్నారు. ఎట్టి పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అందాలని, ఇవి కూడా నిరుపేదలు, అర్హులకే ఇస్తాము. అనర్హులైతే ఫైల్ రిజెక్ట్ చేస్తాము తప్ప అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులు మాత్రం ఎట్టి పరిస్థితులలో రిజెక్ట్ కావు. ఈ పథకంలో డబ్బులు ఇంకా పెంచాలని సభ్యులు చెప్పారు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి తగు చర్యలు తీసుకుంటారు. మేం కూడా బి.సి బిడ్డలమే. కళ్యాణలక్ష్మి పేరుతో రూ.1లక్షా 116లు ఇస్తున్నందుకు మా బి.సి బిడ్డల పక్షాన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

ప్రశ్న నెం.810(29)

సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ముఠా గోపాల్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, వి.ఎం అబ్రహం, మాధవనేని రఘునందన్‌రావు,ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన రవాణాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ (TSRTC) ప్రారంభించిన కార్గో పార్సిల్, కొరియర్ సర్వీసుల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత;

(ఆ) ఈ సర్వీసులపై కష్టమర్ల నుండి వచ్చిన ప్రతిస్పందన స్వభావం ఏమిటి;

(ఇ) ఈ సర్వీసులను విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

రవాణాశాఖా మంత్రి (శ్రీ పువ్వాడ అజయ్ కుమార్):- (అ) టిఎస్ఆర్‌టిసి ప్రారంభించిన కార్గో, పార్సిల్ సర్వీసుల ద్వారా ఇప్పటివరకు వచ్చిన ఆదాయం రూ.62.02 కోట్లు.

(ఆ) టిఎస్ఆర్‌టిసి కార్గో పార్సిల్ సర్వీసులతో కష్టమర్లు చాలా సంతోషంగా ఉన్నారు

(ఇ) అవునండీ

(ఈ) "రాష్ట్రంలో హోం పికప్, హోం డెలివరీ" పార్సిల్ సర్వీసులను ప్రవేశపెట్టాలని టిఎస్ఆర్‌టిసి యోచిస్తున్నది. ప్రస్తుతం టిఎస్ఆర్‌టిసి 105 కార్గో వాహనాలను కలిగి ఉన్నది. సమీప భవిష్యత్తులో మరో 50 కార్గో వాహనాలను (సిటివిలు) అదనంగా చేర్చాలని కూడా యోచిస్తున్నది.

11.10 ఉ. **శ్రీ ఎ. జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ చాలా నష్టాల్లో ఉన్న సందర్భంలో మొన్న ప్యాండమిక్ సిచువేషన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా రవాణా ఆగిపోవడంతో మన ఆర్‌టిసి మళ్లీ నష్టాలకు జారిపోవడం జరిగింది. దాంతో గౌరవ ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో రూ.1500కోట్లు మరియు బడ్జెటేతర నిధులు రూ.1500 కోట్లు కేటాయించి దానిని కాపడడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అలాగే ఆర్‌టిసిలో రవాణే కాకుండా కార్గో మరియు కొరియర్ సర్వీసులు కూడా ప్రారంభించడం జరిగింది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ప్రత్యేక ఆలోచన. దానితో గతంలో ఎన్నడూ లేని విధంగా కార్గో మరియు కొరియర్ ద్వారా రూ.62కోట్లు రావడం జరిగిందని మంత్రివర్యులు ఇప్పుడే చెప్పడం జరిగింది చాలా సంతోషం.

ఈ కార్గో సర్వీసులు ప్రస్తుతం జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుండే నడుస్తున్నాయి. కాబట్టి, వాటిని గ్రామాలకు కూడా విస్తరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏవిధంగానైతే జిఎంఆర్ సంస్థ ఎయిర్ కార్గోతోని లింకప్ చేసినటువంటి కార్గో అండ్ కొరియర్ సర్వీస్ ఉందో అదేవిధంగా ఇ-కామర్స్ లాంటి సంస్థలైన ఆమోజాన్ గానీ, ఫ్లిప్‌కార్ట్ గానీ ఇతరత్రా వాటితో అనుసంధానం చేసి గ్రామాలకు విస్తరించాలని అలాగే ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి సంస్థలన్నింటికీ పార్సిల్ ద్వారా చేరుకోవాల్సిన సరకులు గానీ, ఇతరత్రా వస్తువులు గానీ పంపించేలా చేస్తే బాగుంటుందని కోరుకొంటూ అటువంటి చర్యలు ప్రభుత్వం ఏమైనా తీసుకుందా తెలియజేయాలని కోరుతున్నాను.

ఒకవేళ అటువంటి చర్యలు ఏమైనా తీసుకుంటే దానిద్వారా ఆర్టిసికి ఎంత ఆదాయం వచ్చిందో తెలియజేయాలి. అధ్యక్షా, ఇప్పటికే లీటర్ డీజిల్ ధర వంద రూపాయలు దాటిపోయింది. ఈ చమురు ధరలు రోజు, రోజు పెరుగుతున్నట్లే పెరుగుతున్నాయి. అలాగే కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలన్నింటినీ అమ్మకానికి పెడితే మన దగ్గర నష్టాల్లో ఉన్నటువంటి ఆర్టిసి సంస్థను మాత్రం గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సంస్థని నేను ఆదుకుంటానని రూ.3000కోట్లు అందించడంతో పాటు పార్సిల్ మరియు కార్గో సర్వీసులను ఈ సంస్థ కింద ప్రారంభించడం జరిగింది. ప్యాండమిక్ సిచ్యువేషన్‌లో దాదాపు సంవత్సరం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా బస్‌లన్నీ కూడా బస్ డిపోలకు మాత్రమే పరిమితమయ్యాయి. కాబట్టి, అటు కార్మికులను గానీ, ఇటు సంస్థను కానీ ప్రభుత్వం ఏవిధంగా కాపాడుకుంటుందో తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ముఠా గోపాల్:– అధ్యక్షా, టిఎస్ ఆర్టిసి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించిన కార్గో సర్వీసుల వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు గానీ, రైతులు గానీ వారికి గ్రామాల్లో పండిన పంటలను పట్టణాల్లో చదువుకుంటున్న వారి పిల్లలకు పంపించడానికి ప్రయత్నం చేస్తుంటారు. అలాంటి వారికి గ్రామాల్లో ఆర్టిసి కార్గో ద్వారా ఎలాంటి సర్వీసులు అందిస్తుందో తెలియజేయాలని కోరుతున్నాను.

అలాగే ప్రస్తుత జీవన విధానంలో కొరియర్ గానీ, పార్సిల్ సర్వీసెస్ గానీ గ్రామాల్లో డోర్ డెలివరీ మరియు కలెక్షన్ ఫ్రమ్ డోర్ అనే సర్వీసులు చేస్తున్నాయి. ఆర్టిసి కార్గో సర్వీస్ వారు ఇటువంటి విధానాన్ని ఏమైనా అవలంభిస్తుందా తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే ఈ కార్గో సర్వీసులను మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఏమైనా విస్తరిస్తున్నారా తెలపాలని కోరుతున్నాను.

శ్రీ వి.ఎం. అబ్రహాం:– అధ్యక్షా, నష్టాల్లో ఉన్నటువంటి టిఎస్ ఆర్టిసిని లాభాల్లోకి తీసుకురావాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం చాలా హర్షించదగినది. ఈ కార్గో సర్వీసులను మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఏమైనా విస్తరిస్తున్నారా తెలియజేయాలని అలాగే కార్గో సర్వీసులకు ఉపయోగిస్తున్న పెద్ద బస్సులు, చిన్న బస్సుల వివరాలు మరియు ఏ, ఏ డిపోల నుండి ఎన్నెన్ని బస్‌లు వెళుతున్నాయో వాటి వివరాలు కూడా తెలియజేయాలని మరియు ఈ కార్గో సర్వీసుల ద్వారా రోజుకు ఎంత ఆదాయం వస్తుందో తెలియజేయాలని కోరుతున్నాను.

ఈ ఆర్టిసి సంస్థను ఎఫ్‌సిఐకి గానీ, విత్తన కంపెనీలకు గానీ, వ్యవసాయ శాఖకు గానీ, రామగుండానికి గానీ, సింగరేణి సంస్థకు గానీ విస్తరిస్తున్నటువంటి వార్తలు వస్తున్నాయి, అవి వాస్తవమేనా తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా రాఖీలను కూడా ఈ ఆర్టిసి కొరియర్ ద్వారా అందించడానికి ఏమైనా నిర్ణయం తీసుకున్నారా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘునందన్ రావు:– అధ్యక్షా, ప్యాండమిక్ సిచువేషన్ తరువాత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టిసి బస్‌లు ఇంకా 80శాతం పునరుద్ధరించబడలేదని సంబంధిత డిఎంలు మేము ప్రశ్నించినప్పుడు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా దుబ్బాక నియోజకవర్గంలోని బస్ డిపోలో మొత్తం 32 బస్‌లు ఉంటే అందులో కేవలం 16 బస్‌లు మాత్రమే నడుస్తున్నాయి, ఇంకా 16 బస్‌లను నడపడం లేదు. ఎందుకు నడిపించడం లేదనే కారణాలను డిఎంలతో ఎంక్వైరీ చేసినప్పుడు ప్రైవేట్ వ్యక్తుల వద్ద నుండి ఆర్టిసికి లీజ్‌కి ఇచ్చిన బస్సుల అద్దెలు ప్యాండమిక్ సిచువేషన్ వల్ల చెల్లించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నూటికి 80శాతం బస్సులు పునరుద్ధరణ జరగడం లేదని తెలిసింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఒకవేళ ప్రైవేట్ వ్యక్తుల బస్‌లకు చెల్లించాల్సిన బకాయిలు ఏమైనా ఉంటే వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలియజేయాలని కోరుతున్నారు.

కూరగాయలు, పాలు, పండ్లు మా నియోజకవర్గంతో పాటు పక్కనున్నటువంటి గజ్వేల్ నియోజకవర్గం నుండి కూడా హైదరాబాద్‌కు ఎక్కువ వస్తాయి. సచివాలయం వద్దనున్న కూరగాయల మార్కెట్‌కు కూరగాయలు మా జిల్లానుండే వస్తాయి. డ్రాగెన్ ఫ్రూట్ లాంటివి కూడా దుబ్బాక

నియోజకవర్గంలో ఉత్పత్తి అవుతూ హైదరాబాద్‌కి రవాణా అవుతుంటాయి. కాబట్టి కూరగాయలు, పండ్లు గ్రామాల్లోంచి పట్టణాలకు గానీ, హైదరాబాద్‌కు గానీ రవాణా చేసేటప్పుడు అవి పాడుకాకుండా ఆర్‌టిసి బస్సుల్లో కొన్ని సీట్లు తొలగించి కార్గో సర్వీసులు విస్తరించే పరిస్థితులు ఉంటే పరిశీలించాల్సిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల సరిహద్దుల్లో ఉన్నటువంటిది మా దుబ్బాక నియోజకవర్గం అలాగే దాదాపు నూటికి తొంభైతొమ్మిది శాతం గ్రామీణ ప్రాంతం కలిగిన డిపో మా దుబ్బాక బస్ డిపో. కాబట్టి, మా దుబ్బాక బస్ డిపోకి కొన్ని కొత్త ఎక్స్‌ప్రెస్ బస్‌లను కేటాయించి వాటిని హైదరాబాద్‌కి, కరీంనగర్‌కి, నిజామాబాద్‌కి రవాణా చేసేట్లుగా చూసి దుబ్బాక బస్ డిపోకి ఆదాయం పెంచేవిధంగా చొరవ తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ ٹرانسپورٹ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ دو سال پہلے جو لاک ڈاؤن ہوا تھا اس وقت سے لے کر آج تک شہر حیدرآباد میں چاہے وہ منی بسیں ہوں یا سیٹ ون کی ہوں یا آر ٹی سی کی ہوں، اسکولس اور کالجس کھل جانے کے باوجود میں سمجھتا ہوں کہ ان تمام بسوں میں 50% سے زیادہ بسیں آج بھی بند ہیں جس کی وجہ سے طلبہ کو کافی تکالیف کا سامنا کرنا پڑ رہا ہے۔ اس سلسلہ میں ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے شہر حیدرآباد کے ہر ڈپو چاہے وہ فلک نما ہو یا مہدی پٹنم ہو یا کوکٹ پلی وغیرہ ہوں، ان تمام ڈپوز کے تحت منی بسوں کو چلانے کے لئے گزارش کی تھی کیونکہ شہر حیدرآباد میں سڑکیں اور گلیاں تنگ ہیں۔ بسیں نہ ہونے کی وجہ سے آج عوام کو کافی تکالیف کا سامنا کرنا پڑ رہا ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- అధ్యక్షా, ఈ ప్రశ్న మా ఆర్‌టిసికి సంబంధించినదే. ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు మరియు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు టిఎస్ ఆర్‌టిసి ఎన్ని ఇబ్బందుల్లో ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. దాదాపు 48వేల మంది కార్మికులు, అధికారులు పని చేస్తున్నటువంటి సంస్థ ఇది. రాష్ట్రంలో మొత్తం 97 బస్ డిపోలుండగా, 29 డిపోలు సిటీకి చెందినవి. ఆదాయం జిల్లాల వారీగా కొంత పరవాలేదు. కానీ, సిటీలోని డిపోల ద్వారా ప్రతిరోజు దాదాపు మూడు కోట్ల నష్టం వస్తుంది. గతంలో ప్రతిరోజు దాదాపు రూ.14కోట్ల ఆదాయం వస్తుండేది. ప్యాండమిక్ సీజన్‌లో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు కేంద్ర ప్రభుత్వం కూడా డీజిల్ ధర పెంచడం ద్వారా కేవలం రూ.14కోట్లు ఉన్న ఆదాయం రూ.3కోట్లకు తగ్గిపోవడం జరిగింది. అంటే, దాదాపు రూ.11కోట్లు నష్టాల్లో నడుస్తున్న సంస్థ ఇది. ఇలాంటి పరిస్థితి చూసిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మంచి టీంను పెడితే బాగుంటుందని అనుకున్నారేమో ఎండీగా సజ్జనార్‌ను గానీ, ఛైర్మన్‌గా నన్ను గానీ నియమించిన తరువాత ప్రజలు గమనిస్తున్నారు.

మమ్మల్ని నియమించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే మాతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి గతంలో వారు ఈ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గడించిన అనుభవాలను మాకు పూర్తిగా తెలియజేసి ఈవిధంగా చేస్తే బాగుంటుందని చెప్పడం వల్ల సంస్థ లాభాలబాట పట్టకున్నా, కనీసం నష్టాల్లోకి పోకుండా ఉండేందుకు మా టీం ప్రతిరోజు నిర్విరామ కృషి చేయడం వల్ల కార్గో సర్వీసువల్ల ఈ రెండు సంవత్సరాల్లో రూ.62కోట్లు లాభం వచ్చిందని, ఇంకా విస్తరించే అవకాశం కూడా ఉందని మా మంత్రిగారు ఇప్పుడే తెలియజేయడం జరిగింది.

11.20 ఉ. అయితే ఏ రూట్లల్లో నష్టాలు జరుగుతున్నాయో తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక టీంని ఏర్పాటు చేసి ఆ నష్టాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేయాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు యాదాద్రిని చాలా అద్భుతంగా పునఃనిర్మిస్తున్నారు. అది పూర్తి అయిన తరువాత యాదాద్రికి కొన్ని వేలసంఖ్యలో బస్సులు వెళ్ళే అవకాశం ఉంది. తిరుపతి వెళ్ళే బస్సులకు అదనంగా 300 రూపాయలు చెల్లిస్తే వెంకటేశ్వరస్వామిని నేరుగా దర్శించుకోవచ్చు అనే ఒక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పెట్టారు. తెలంగాణాలో కూడా అలాంటి ఒక పథకాన్ని అమలు చేస్తే చాలా మంది భక్తులు తిరుపతి వెళ్ళి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఒక కాలనీలో 30 మంది ప్రయాణీకులు

ఉంటే బస్సు కాలనీకి కూడా వస్తుందని మంత్రిగారు చెప్పారు. ఆర్‌టిసిలో ప్రయాణం చేస్తే ప్రజలకు సురక్షితంగా ఉంటుంది. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించి తప్పకుండా ఆర్‌టిసిలో ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విమానాశ్రయాలలో ఏవిధంగా అయితే అధునాతన సౌకర్యాలు ఉన్నాయో అవే సౌకర్యాలు పెద్ద బస్టాండ్లలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేసి ఆర్‌టిసిని వృద్ధిలోకి తీసుకువస్తామని తెలియజేస్తు ముగిస్తున్నాను.

శ్రీమతి డి.అనసూయ:- అధ్యక్షా. ములుగు జిల్లాలో ఒక్క బస్‌డిపో కూడా లేదు. ముఖ్యంగా రామప్ప, లక్నవరం, సమ్మక్కసారలమ్మ, బొగతా జలపాతం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఇవన్నీ ములుగు జిల్లాలో సందర్శిత ప్రదేశాలు. ములుగు జిల్లా కేంద్రంలో కనీసం బస్‌స్టాండు కూడా లేదు. దయచేసి రవాణాశాఖ మంత్రిగారు తప్పకుండా బస్‌డిపోను మరియు బస్‌స్టేషన్‌ను నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా. ఆర్‌టిసికి సంబంధించి అదనపు ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశ్యంతోని గౌరవ ముఖ్యమంత్రిగారు కార్గో మరియు పార్శిల్ సేవలని ప్రారంభించమని చెప్పడంతో 2020 సంవత్సరం జూన్ 19వ తేది నుంచి కార్గో మరియు పార్శిల్ సేవలని ప్రారంభించాము. ప్రస్తుతం మన రాష్ట్రంలో కార్గో మరియు పార్శిల్ సేవలు 177 బస్‌స్టేషన్ల నుంచి కొనసాగిస్తున్నాయి. 790 మంది ఏజెంట్లు దీనికి నియమించబడ్డారు. బల్క్ వస్తువుల రవాణా కోసం 12లక్షల కిలోమీటర్లు దాటిన 195 పాత బస్సులను కార్గో బస్సులుగా మార్చాము. ఇందులో 10 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన కార్గో బస్సులు 150 ఉన్నాయి. ఓపెన్ కార్గోలు 10, నాలుగు టన్నుల సామర్థ్యం కలిగిన మిని కార్గోలు 35 బస్సులు ఉన్నాయి. ఇవే కాకుండా ఎగ్జిస్టింగ్ బస్సుల్లో అంటే ఎక్స్‌ప్రెస్‌లు సూపర్ డీలక్స్ బస్సుల డిక్కీలలో, లేదా డ్రైవరు పక్కన బాక్సులు పెట్టి చిన్న చిన్న పార్శిళ్ళు, కొరియర్లు తీసుకువెళుతున్నారు.

జీవన్‌రెడ్డి గారు అమెజాన్, ఈ-కామర్స్ సంస్థలతో బిజినెస్ లింక్ అప్ ఏమైనా చేసుకున్నారా అని అడిగారు. అమెజాన్‌తోని ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. తొందరలోనే ఎం.ఒ.యు పై సంతకం చేసే ప్రయత్నంలో ఉన్నాము.

ఏపి ప్రభుత్వరంగ సంస్థలకు కార్గోసేవలు విస్తరించాము అంటే మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ సెంటర్లకు అందించే బాలామృతం, పప్పులు, బియ్యం లాంటి వస్తువులను కార్గోద్వారానే సరఫరా చేస్తున్నాము. దానితోపాటూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కి మా సర్వీసులను పొడిగించాము. వివిధ జిల్లాలకు పాఠ్యపుస్తకాలను కార్గో సేవల ద్వారానే అందిస్తున్నాము. టి.ఎస్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ తెలుగు అకాడమీతో పాటుగా ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా మా కార్గో సర్వీసులను ఉపయోగించుకుంటున్నాయి.

ముఠా గోపాల్ గారు గ్రామీణ ప్రాంతాలలో కార్గో సర్వీసులను విస్తరించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని అడిగారు. మీరు ప్రసార మాధ్యమాలలో చూసే ఉంటారు. గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయదారుల దగ్గర నుంచి దాదాపు 6000 టన్నుల దాన్యాన్ని, మక్కలను కార్గో బస్సుల ద్వారా రవాణ చేసాము.

డోర్ డెలివరీకి సంబంధించిన విషయాన్ని ఏమైనా పరిశీలించారా అని అడిగారు. ఇప్పటికే ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, హైద్రాబాద్, సికింద్రాబాద్, వరంగల్‌లలో హోం డోర్ డెలివరీ సదుపాయాన్ని తీసుకువచ్చాము. గ్రామీణ ప్రాంతాలకు, ఇతర జిల్లాలకు త్వరలోనే ఈసేవలను విస్తరిస్తాము.

ఇతర రాష్ట్రాలలో కార్గో సేవల విస్తరణ విషయమై, కర్ణాటక, బెంగుళూరు, రాయచూర్, బీదర్ అలాగే మహారాష్ట్రలో షోలాపూర్, షిరిడీ, పూనే, ముంబాయి, నాగ్‌పూర్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని చాలా జిల్లాలకు మన కార్గో సేవలను అందిస్తున్నాము.

గౌరవ సభ్యులు అబ్రహాం గారు కార్గో సేవల ద్వారా వచ్చే ఆదాయం ఎంత అని అడిగారు. గత సంవత్సరం రూ.36 కోట్ల ఆదాయం సాధించాము. ప్రస్తుత సంవత్సరానికి రూ.75 నుంచి 100 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నాము.

ఇప్పటికే ఈ ఆరు నెలల్లో ఆదాయం వంచిగానే సమకూరింది. కార్గో మరియు పార్శిల్ సేవల్లో మేము అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామనే నమ్మకం ఉంది. దానితోపాటుగా ఎఫ్.సి.ఐ, సింగరేణి ఇతర సంస్థలకు కార్గో సేవలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటాము. కొరియర్ ద్వారా రాఖీ సేవలను కూడా అందజేస్తున్నాము.

11.30 ఉ. గౌరవ సభ్యులు శ్రీ రఘునందన్‌రావుగారు మాట్లాడుతూ రెండు,మూడు ప్రశ్నలు అడిగారు. ఒకటి హైర్ బస్సులకు సంబంధించి స్ట్రైక్ తరువాత బస్సులు రెజ్యూమ్ కాలేదు, గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు పునరుద్ధరింపబడలేదని, హైర్ బస్సు యజమానులకు బకాయిలు చెల్లించలేదు అన్నారు. ప్యాండమిక్ సిచ్యుయేషన్‌లో ఆర్టీసీ ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. రోజుకి రూ.13 కోట్లు వచ్చే ఆదాయం, ఒక్కొక్క రోజు కోటి రూపాయలు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. కరోనా వేవ్ 1 మరియు 2 కారణంగా దాదాపు ఆరు నెలల పాటు బస్సులు డిపోలకే పరిమితం అయినాయి. గత ఆర్థిక సంవత్సరంలోనే టికెట్ ఆదాయమే రెండు వేల కోట్ల రూపాయలు కోల్పోయాము. ఆర్టీసికి నాలుగువేల కోట్ల రూపాయలు టికెట్ల మీదనే వస్తుంది. రెండువేల బస్సులు డిపోలకు పరిమితం అవడం వల్ల, ప్రజలు కరోనాకి భయపడి స్వంత వాహనాలలో ప్రయాణం చేయడం వలన ఆదాయం చాలామటుకు తగ్గింది. ఆర్టీసికి మెయిన్‌గా వచ్చేది టికెట్ల ద్వారానే. ప్రజా రవాణా గురించి చాలా మంది సభ్యుల్లో ప్రశ్నలు అడగాలని ఆతృత ఉంది. కాని ఆర్టీసి పరిస్థితిని అర్థం చేసుకుని చాలామంది అడగలేకపోయారు. కాని చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది.

ఇంత ప్యాండమిక్‌లో కూడా మహారాష్ట్రలో ఆర్టీసి సిబ్బందికి నాలుగైదు నెలలు జీతాలు చెల్లించలేదు. కాని గౌరవ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్‌గారు బడ్జెట్‌లో రూ.1500 కోట్లు, బడ్జెటేతర నిధులు మరొక రూ.1500 కోట్లు ఏర్పాటు చేశారు. సిబ్బందికి ఏ నెలకు ఆ నెల కచ్చితంగా జీతాలు ఇచ్చి, ఉద్యోగస్తులను ఆదుకోవడం జరిగింది. దాదాపు 49 వేల మంది ఉద్యోగస్తులున్నారు. అంతా చిన్నచిన్న ఉద్యోగస్తులే. కాబట్టి ఈ ప్రజా రవాణాను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముందు జీతాలకు ఎక్కువ ఇంపార్టెన్సు ఇచ్చాము. తరువాత డీజిలుకి డబ్బులు చెల్లించాలి. కాబట్టి ఆ ప్యాండమిక్ సిచ్యువేషన్‌లో అద్దె బస్సులకు మార్చి, ఏప్రిల్‌లో పే చేయలేకపోయాము. కాని ఇప్పుడు గడచిన నెల తప్ప, మొత్తం బకాయిలు చెల్లించాము. ఆ హైర్ బస్సులు, ఇంక్లూడింగ్ పల్లె వెలుగుతో సహా, గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం రెజ్యూమ్ అయినాయి. అన్ని బస్సులు తిరుగుతున్నాయి. ఈ కూరగాయలు రవాణా చేస్తున్నారా అని సభ్యులు అడిగారు. దీనికి కార్గో పార్సిల్ సర్వీసులే కాకుండా, పల్లె వెలుగు బస్సుల ద్వారా బస్సుల లోపల, పైన కూరగాయలు, ఇతరత్రా అన్నీ కూడా గ్రామీణ ప్రాంతాల నుండి సరుకు రవాణా చేసుకుంటూనే ఉన్నారు. దానికి ప్రత్యేకించి సీట్లు తొలగించడం వంటి ఏర్పాట్లు ఇంకా చేయలేదు. కార్గోకి ఇంకా ఆదరణ పెరిగితే తప్పకుండా దానిని కూడా పరిశీలన చేస్తాము.

అలాగే దుబ్బాక డిపో బలోపేతం చేయాలని గౌరవ సభ్యులు అడిగారు. ముందు ఆర్టీసీని బలోపేతం కానివ్వండి, మీ దుబ్బాక డిపోని బలోపేతం చేస్తాము. మీ బస్టాండ్‌నే కాదు, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ బస్టాండ్‌ని కూడా ఎత్తివేయడం జరగదు. ఎత్తేసే పని మీరు చేస్తారేమో కాని, మేము మాత్రం పెంచే పని చేస్తాము. ఇవ్వాళ చూడండి, కేంద్ర ప్రభుత్వం లాభాల్లో ఉన్న ఎన్ని సంస్థలను అమ్మేస్తుందో. కాని మేము ఇన్ని నష్టాల్లో ఉన్నా కూడా ఆ పని చెయ్యము. మొన్న కేటీఆర్‌గారు చెప్పారు. ఇక్కడంతా స్టార్టప్, రన్నప్‌లు. అక్కడేమో ప్యాకప్ అయితున్నది. కాని ఇక్కడ మేము మాత్రం ప్యాకప్ చేసే ఆలోచనలో లేము. దుబ్బాక డిపో నుండి 33 షెడ్యూల్స్ ఆపరేట్ చేస్తున్నాము. ఒకటి,రెండు షెడ్యూల్స్ వేరే రూట్‌కి డైవర్ట్ చేయడం జరిగింది.

గౌరవ సీనియర్ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారిని ప్రభుత్వం ఛైర్మన్‌గా నియమించింది. అలాగే సజ్జనార్‌గారిని కూడా ఫుల్‌టైం ఎం.డి.గా నియమించడం జరిగింది. కార్పొరేషన్‌కి ఏ రూట్లయితే లాభదాయకంగా ఉంటాయో ఆ రూట్లలో ఎక్కువగా బస్సులను తిప్పాలి, లాంగ్ రూట్లలో ఎక్కువగా బస్సులను తిప్పాలనే ఉద్దేశంతో ప్రాఫిటబుల్ రూట్లకి

కొన్ని బస్సులను డైవర్ట్ చేయడం జరిగింది. దుబ్బాక బస్టాండ్ నుండి బస్సులను తగ్గించే ఆలోచన లేదని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

جناب کوثر محی الدین صاحب نے پرانے شہر میں منی بسیں چلانے کے بارے میں بھی کہا۔ منی بسیں چلانے کے بارے میں ہم ضرور سوچیں گے۔ پرانے شہر میں کئی بسیں بحال ہوئی ہیں۔ ہم کہنا چاہتے ہیں کہ شہر کی بسوں کی وجہ سے ہم نقصان میں چل رہے ہیں۔ City services پورے نقصان میں چل رہے ہیں۔ فی الحال شہر میں 3,000 بسیں چلائی جاری ہیں۔ آر ٹی سی میں زیادہ نقصان ایک تو City services میں ہوتا ہے اور دوسرا پلے ویلگو میں ہوتا ہے۔ پھر بھی ہم long route services کے ذریعہ فائدہ حاصل کرتے ہوئے شہر کی بسیں چلانے کی کوشش کر رہے ہیں۔ آپ نے منی بسوں کے بارے میں جو مشورہ دیا، ہم ضرور اس پر بھی دھیان دیں گے۔

మా ఛైర్మన్‌గారు మాట్లాడుతూ వారు కూడా కొన్ని సూచనలు చేశారు. ఆర్టీసీని పరిరక్షించుకోవాలి. సోదరులు ఆశన్న జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు, మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు డీజిల్ రేట్లు కూడా ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. అసలే ప్యాండమిక్ సిచ్యుఏషన్‌లో నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి, ఈ ఫ్యూయల్ చార్జీలు పెరగడం వల్ల కొంత ఇబ్బందిగా మారింది. అయినా కూడా మా లక్ష్యం ఏమిటంటే ఆర్టీసీని తిరిగి లాభాల బాట పట్టించాలి. సమ్మె తరువాత ఆర్టీసీ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం. తప్పకుండా దాని నుండి బయట పడడానికి ప్రయత్నం చేస్తున్నాము. కొత్త ఛైర్మన్‌గారు, కొత్త ఎం.డి.గారితో పాటుగా, గౌరవ ముఖ్యమంత్రివర్యుల దార్శనికతతో మరిన్ని ఆదాయ వనరులు పెంచుకుంటూ ముందుకు వెళతామని సభ్యులకు తెలియజేసుకుంటూ, మీ అమూల్యమైన సూచనలు, సలహాలతో పాటుగా ఆర్టీసీలో ప్రయాణం చేయండి, చేయించండి అని విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా గౌరవ సభ్యురాలు అనసూయగారు ములుగులో బస్ స్టేషన్ కావాలని అడిగారు. తప్పకుండా దానిని కూడా పరిశీలన చేసి, అక్కడ కూడా బస్ డిపో, బస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటూ, మీ అందరి సహాయ సహకారాలతో ఆర్టీసీ ప్రగతి రథ చక్రాలని పరుగులు పెట్టిస్తాం. ధన్యవాదాలు అధ్యక్షా.

MR. SPEAKER:- Question No. 780 is postponed at the request of Hon'ble Member. Question hour is over. Now, Zero Hour.

జీరో అవర్

శ్రీ డి. సుధీర్ రెడ్డి:- అధ్యక్షా, ఇది రాష్ట్రం అంతటికీ సంబంధించిన అంశం. తెలంగాణ రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల్లో అనేక మంది ప్రజలు రిజిస్ట్రేషన్ల సమస్యతో సతమతం అవుతున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల శివారు ప్రాంతాలకు చెందిన చాలామంది ఎమ్మెల్యేలు గతంలో కేటీఆర్‌గారు మీటింగ్ పెడితే చాలా సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్య యొక్క తీవ్రతను గ్రహించి ముఖ్యమంత్రిగారే స్వయంగా సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో ఈ రిజిస్ట్రేషన్ల సమస్య మీద ఒక నిర్ణయం తీసుకుందామని భావించి, శాసన సభ్యులందరినీ వారివారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలను విపులంగా, ఒక లెటర్ రూపంలో ఇవ్వమని చెప్పడం జరిగింది.

మా నియోజకవర్గంలో చాలా కాలనీలు రిజిస్ట్రేషన్ సమస్యతో సతమతం అవుతున్నాయి. ప్లాట్లు కొన్నారు, వాటికి హుడా పర్మిషన్ కూడా ఇచ్చింది. అప్పట్లో తహసీల్దార్‌గారు కూడా ఈ ప్లాట్లు కొనొచ్చు, పట్టా భూమి అని సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. కొన్ని కాలనీలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వైదేహి నగర్, బిఎన్ రెడ్డి నగర్, ఎస్‌కేడి నగర్, శ్రీరాంనగర్ కాలనీ, సాగర్ కాంప్లెక్స్, సిరిపురం కాలనీ , సాయి నగర్, జనార్ధన్ రెడ్డి నగర్, బాలాజీనగర్ కాలనీ, ఇట్లా కొన్ని వందల కాలనీలు ఉన్నాయి. కొన్ని వందల ఎకరాల భూమిలో, ఎప్పుడో 1980లో హుడా పర్మిషన్ ఇచ్చింది, తహసీల్దార్‌గారు కొనుక్కోమని చెప్పడం జరిగింది. దాన్ని బట్టి ప్రజలు ప్లాట్లు కొనుక్కున్నారు. దానికి లేఔట్ అప్రూవల్ వచ్చింది. అప్పట్లో మున్సిపాలిటీ పర్మిషన్ ఇచ్చింది. ప్రజలు ఇండ్లు కట్టుకున్నాక, అకస్మాత్తుగా 1980ల్లో ఇచ్చిన ORCని 1996లో క్యాన్సిల్ చేశారు. మేము ఓఆర్‌సీని క్యాన్సిల్ చేశాము, మీరు ప్లాట్లు కొనకూడదు, కొంటే ఇబ్బందులు వస్తాయని, ఎటువంటి

నోటీసు లేదు, ఎటువంటి సమాచారం లేదు. అకస్మాత్తుగా 1996లో ఇచ్చిన ఓఆర్‌సీని క్యాన్సిల్ చేసి, 2008లో రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. నిర్మాణ అనుమతులు కూడా బంద్ చేశారు.

దీని వలన ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారంటే అధ్యక్షా, హుడా పర్మిషన్ ఇచ్చిందంటే, హుడా అంటే మంచి ఆర్గనైజేషన్. సాగర్ కాంప్లెక్స్ మరియు సిరిపురం కాలనీల్లో 14.11.1957లో అప్పటి డిప్యూటీ కలెక్టర్‌గారు సెక్షన్ 47 మరియు 48 ప్రకారం ఇచ్చిన అనుమతితో చిట్టారమ్మగారు మీర్జా మహమూద్ అలీ బేగ్ దగ్గర దాదాపు 86 ఎకరాలు కొన్నారు. ఈ సెక్షన్ 47, 48 అంటే ఏమి చెబుతుందంటే క్రయ విక్రయాలు చేయవచ్చు, దీనిని అమ్ముకోవచ్చు, కొనుక్కోవచ్చు అని అర్థం వచ్చే జీ.ఓ. అధ్యక్షా. ఆ కాపీని ఆధారంగా చేసుకుని వీళ్లు ప్లాటింగ్ చేసుకుంటే, నేడు అకస్మాత్తుగా సెక్షన్ 22 ప్రకార ఇది గవర్నమెంట్ ల్యాండ్ అని చెప్పడం చాలా ఇబ్బందికరంగా ఉంది. చాలామంది సఫర్ అవుతున్నారు అధ్యక్షా. దీని గురించి నేను క్వశ్చన్ వేశాను కాని, లాటరీలో అది రాలేదు. అందుకని జీరో అవర్‌లో తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం దీని మీద సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రిగారు గతంలో పెట్టిన మీటింగ్‌ని కంటిన్యూ చేసి, మా సమస్యలన్నీ సానుభూతితో పరిశీలించి, రాష్ట్రం మొత్తంగా ఉన్న ఈ రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించాలని తమరి ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

11.40 ఉ. **మిస్టర్ స్పీకర్ :–** గౌరవ సభ్యులు ఏదో ఒక అంశం మీద మాత్రమే మాట్లాడండి.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:– అధ్యక్షా, నేను మాట్లాడే అంశాన్ని గత శాసనసభలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇది కూడా రాష్ట్రానికి సంబంధించిన అంశమే. అనేక డిపార్ట్‌మెంట్లలో ప్రత్యేకంగా ఆర్టీసి శాఖలోని కొన్ని వందల వేల వాహనాలు తుప్పుపడుతున్నాయి. అంతే కాకుండా స్థలాన్ని కూడా ఆక్రమించుకుని ఉన్నాయి. మొత్తం మెషనరీ నిండిపోవడం వలన ముఖ్యమంత్రిగారి ఆశయమైన మొక్కలను నాటడానికి కూడా స్థలం లేకుండా పోయింది. అన్ని డిపార్ట్‌మెంట్లలో పాడైన ఫర్నిచర్‌ను రూములలో నింపి పెట్టారు. ఆనాటి ఇనుప బీరువాలు వంటివి ఉండడం వలన స్థలం ఆక్రమించడంతోబాటు వస్తువులు తుప్పు పట్టేస్తున్నాయి. ఈ అంశం ఏ శాఖ ఆధ్వర్యంలోకి వస్తుందో ఆ శాఖ తక్షణమే చర్యలు చేపట్టి, వేలం వేసి తుప్పు పట్టిన వాటిని తొలగించినట్లైతే ఆ స్థలం హరితహారం కార్యక్రమానికి, గదులు ఖాళీ అయితే ఆఫీసులకు వాడుకునే విధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకునాను.

మిస్టర్ స్పీకర్:– పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అంశాలపై స్వల్పకాలిక చర్చ మరియు బిల్లు అంశాలు ఉన్నాయని గౌరవ సభ్యులకు ఇంతకు ముందే మనవి చేశాను. దయచేసి సభ్యులు సహకరించండి.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, తరతరాలుగా సామాజిక అణచివేతల నుండి స్వాతంత్ర్యం అనంతరం డా.బి.ఆర్. అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతం పెంచకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రమోషన్లలో అన్యాయం జరుగుతున్నది. ఓపెన్ కేటగిరీకి వచ్చేసరికి ఎస్సీలకు 16 శాతం, ఎస్టీలకు 6 శాతంలోపే ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రమోషన్లను ఓపెన్ కేటగిరీలోనే అడ్జెస్ట్ చేస్తున్నారు. సీనియారిటీ ప్రకారం రిజర్వేషన్లలోనే కాకుండా ఓపెన్ కేటగిరీలో ఎలిజిబిలిటి ఉన్న వాళ్లకు అవకాశం ఇవ్వాలని జి.ఓ.ఎమ్.ఎస్–2 లోని "Adequacy" అనే పదాన్ని రద్దు చేసి, గతంలో ఉన్న జి.ఓ.ఎమ్.ఎస్–5ను యదాతథంగా కొనసాగించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అనసూయగారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు పంపిస్తాము.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! میرا مسئلہ یہ ہے کہ آج شہر حیدرآباد میں ٹرافک پولیس کا ظلم بڑھتا جارہا ہے اور چالانات بہت زیادہ ہورہے ہیں۔ ٹرافک پولیس پہلے ٹرافک کو کنٹرول کرتی تھی، لیکن آج ٹرافک پولیس کا کام یہ ہے کہ کیمرا لینا، کونے میں ٹھہرنا اور کچھ بھی ہوجائے، کچھ نہیں کرنا صرف فوٹو کھینچنا۔ ایسا معلوم ہوتا ہے کہ ان کو سب سے بہترین اگر کوئی ٹریننگ دی گئی ہے تو وہ فوٹوگرافی کی ٹریننگ دی گئی ہے۔ تو میرا آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا ہے کہ ہر گاڑی کو چاہے وہ ٹو وہیلر ہو یا فور وہیلر ہو، چار ہزار، چھ ہزار اور دس ہزار روپئے کے چالانات باقی ہیں۔ اگر کانسٹیبل یا انسپکٹر گاڑی پکڑ لیتا ہے تو جب تک ان چالانات کو clear نہ کردیا جائے، گاڑی نہیں دی جاتی۔ کسی کو اپنے خاندان کے کسی فرد کو دواخانہ لے جانا ہوتا ہے، گاڑی میں سے سب کو اتار دیا جاتا ہے اور گاڑی کو سیز کردیا جاتا ہے۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ پہلے ہیلمٹ نہ پہن کر گاڑی چلانے والوں کو 135 روپئے چالان کیا جاتا تھا، لیکن آج اس چالان کو 235 روپئے کردیا گیا ہے۔ لوگ پہلے ہی سے پریشان ہیں، پھر ان پر اس طرح کا ظلم کیا جارہا ہے، جس کی وجہ سے وہ اور زیادہ پریشان ہورہے ہیں۔ میں آخر میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ جتنے پرانے چالانات ہیں، one time settlement کے لئے آپ 50% discount دے دیجئے۔ جتنے لوگ بھر سکتے ہیں، وہ اپنے چالانات کو clear کرلے سکتے ہیں۔ کم سے کم لوگوں کو کسی اہم کام کے لئے جاتے وقت تکلیف نہ ہوگی۔ آج ایم ایل ایز کو سب سے زیادہ فون کالس آرہے ہیں کہ راستہ میں پولیس والوں نے گاڑی پکڑ لی۔ کوئی کہتا ہے کہ میں اپنی بہن یا بچہ کو اسکول یا کالج کو لے جارہا تھا، لیکن پولیس والوں نے بقایا چالانات کی وجہ سے میری گاڑی کو سیز کرلیا۔ تو میں حکومت سے یہ خواہش کرنا چاہتا ہوں کہ آپ چالانات کے اس مسئلہ پر غور کیجئے اور ٹرافک پولیس کو ٹرافک کنٹرول کرنے کی ہدایت دیجئے۔ اگر ہماری گاڑی بھی روک لی جاتی ہے تو ہمارے گن مین کو گاڑی سے اتر کر ان چالانات کو clear کرنا پڑتا ہے۔ اگر ٹرافک پولیس اپنا رویہ صحیح کرلے تو بہت ہی اچھا ہوگا۔ بہت بہت شکریہ۔

جناب پوواڈا اجے کمار(JANAB PUVVADA AJAY KUMAR): جناب جعفر حسین صاحب نے ٹرافک چالانات کا جو مسئلہ اٹھایا ہے، ہم نے اس کو نوٹ کرلیا ہے۔

శ్రీ ఆత్రం సక్కు :– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న వైద్యపరమైన, ఆరోగ్యపరమైన చర్యల వలన మా ఏజెన్సీ ప్రాంతాలలో అతిసారం, మలేరియా వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లోని గూడేలు, సుదూర ప్రాంతాల్లో ఉంటాయి. కాబట్టి, జనాభా ప్రాతిపదికన కాకుండా అక్కడ ఉండే పరిస్థితులను బట్టి అదనంగా పి.హెచ్.సిలు సబ్–సెంటర్‌లు మంజూరు చేయాలని, ఈ ప్రాంతాల పి.హెచ్.సిలలో పని చేస్తున్న సెకండ్ ఎ.ఎన్.ఎమ్‌లు గడచిన 15 సంవత్సరాలుగా మా ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నారు. వీరికి తోడుగా ఆశ వర్కర్లు కూడా వ్యాధిగ్రస్తులకు చేదోడువాదోడుగా పని చేస్తున్నారు. కాబట్టి, సెకండ్ ఎ.ఎన్.ఎమ్‌లు మరియు ఆశ వర్కర్ల యొక్క ఆర్థిక పరమైన, సర్వీసు పరమైన అంశాలను పరిష్కరించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఆత్రం సక్కు గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. మాణిక్ రావు:– అధ్యక్షా, నా నియోజకవర్గంలో దక్షిణ కాశీగా పిలువబడే సంగమేశ్వర ఆలయం ఉంది. అక్కడ ఒక మహిళా భక్తురాలు బాగా ఇబ్బంది పడడంతో మా వద్ద ఉన్న 6 పడకల ఆసుపత్రికి వెళ్లినప్పుడు అక్కడ పడకలు ఖాళీ లేకపోవడంతో ఆమెను బీదర్‌కు రెఫర్ చేయడం జరిగింది. కాబట్టి, 6 పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాణిక్‌రావు గారు వారి నియోజకవర్గంలోని ఆసుపత్రి సమస్యను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్:– అధ్యక్షా, మహబూబాబాద్ జిల్లా కొరివి మండల కేంద్రం నుండి కోదాడ (వయా ఖమ్మం) 365–ఎ జాతీయ రహదారి ఉంది. ఈ రహదారిని నేషనల్ హైవేగా గుర్తించి 8 సంవత్సరాలు దాటింది. ఈ రహదారి తరువాత చేపట్టిన చాలా రోడ్లను అభివృద్ధి చేశారు. జాతీయ రహదారులన్నీ నాలుగు రోడ్ల లేన్లు అయ్యాయి. కానీ, ఆ రహదారుల మీద ఇంత వరకు రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు మోకాలు లోతు గుంతలు పడి బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఆయా రోడ్ల మీద తిరిగే పరిస్థితి లేదు. చాలా అధ్వాన్నంగా ఉంది. ఈ రోడ్డు మొత్తం చూసినట్లైతే 70 కిలో మీటర్లుగా ఉంది.

365-ఎ జాతీయ రహదారి నుండి అటు 65 జాతీయ రహదారికి లింక్ రోడ్డు ఇది. దీనికి నాగ్‌పూర్ నుండి విజయవాడకు వెళ్లే సౌకర్యం ఉంది. దారి కూడా చాలా దగ్గర అవుతుంది. ఇంత ప్రాముఖ్యత కలిగిన రోడ్డుకు కనీసం ప్యాచ్ వర్క్‌గాని, రెన్యూవల్ గాని, అభివృద్ధి గాని చేయడం లేదు. ఇ.ఎన్.సి. గారిని అడిగితే డి.పి.ఆర్ తయారు చేస్తున్నామని అంటున్నారు. భూసేకరణ కార్యక్రమం చేయాల్సి ఉందని అన్నారు కానీ, ఏ కార్యక్రమాలు జరగడంలేదు. మంత్రి అజయ్ కుమార్ గారికి కూడా ఈ అంశంతో సంబంధం ఉన్నది. వారి జిల్లా కూడా ఇందులో సగం ఉంది. మొన్నీమధ్య నేను తిరుపతి వెళ్లినప్పుడు చూశాను. ఈ రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉంది. దీనిని ఎప్పుడు రెన్యూవల్ చేస్తారోగాని, కనీసం ప్యాచ్ వర్క్ చేసి అభివృద్ధి చేయండి.

11.50 ఉ. నేను పంచాయతీరాజ్ మంత్రిగారికి కూడా మనవి చేస్తున్నాను. గతంలో కేటీఆర్‌గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సిఆర్‌ఆర్, ఎమ్‌ఆర్‌ఆర్ రోడ్లు మంజూరు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ రోడ్లు పూర్తి కాలేదు. ఈ వర్షాలకు రోడ్లు చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. దయచేసి మంత్రిగారు ఈ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు రెడ్యానాయక్‌గారు మహబూబాబాద్ టు విజయవాడ వయా ఖమ్మం నేషనల్ హైవే గురించి, వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను తగు చర్యలు తీసుకోబడుతాయి.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్:- అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గంలోని చెన్నంపేట మండలంలోని కంబాలపల్లి, అచ్చంపేట పట్టి, బొల్లారం పట్టి, రేకుల గడ్డ, పొగిళ్ల గ్రామాలకు సంబంధించిన దాదాపు 83 మంది రైతులకు సంబంధించిన భూములు 826ఎకరాలు ల్యాండ్ రికార్డులు అప్‌డేట్ చేసేటప్పుడు సరిగా నమోదు చేయకపోవడం వల్ల గత నాలుగైదు సంవత్సరాలుగా వారికి రైతుబంధు పథకం వర్తించడం లేదు. గత జూన్ నెలలోనే జిల్లా కలెక్టర్‌గారు కమిషనర్ ఆఫ్ అగ్రికల్చరల్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. వాళ్లంతా గిరిజన పేదరైతులు కాబట్టి 826 ఎకరాలు, 83 మంది రైతులకు సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కారం చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రవీంద్రకుమార్‌గారు వారి నియోజకవర్గంలోని భూసమస్య గురించి ప్రస్తావించారు నోట్ చేసుకున్నాను. సంబంధిత విషయాన్ని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తాము.

جناب ٹی۔راجا سنگھ (JANAB T.RAJA SINGH): شکریہ اسپیکر صاحب! آج ہم یہاں پر اسمبلی چلا رہے ہیں اور سکون سے اے سی میں بیٹھے ہوئے ہیں۔ ہمارے تحفظ کے لئے باہر پولیس بہت ہی اچھے طریقہ سے ہماری حفاظت کررہی ہے۔ ٹرافک کا مسئلہ بھی اچھے طریقہ سے حل کیا جارہا ہے۔ لیکن باہر کھڑی ہوئی پولیس اسمبلی کی طرف دیکھ رہی ہے کہ اندر کوئی ہمارے مسائل پر بات کرے۔ ایسا باہر کھڑی ہوئی پولیس سوچ رہی ہے۔ تو میں آپ کے ذریعہ یہ گزارش کرنا چاہتا ہوں کہ ہمارے جو کانسٹیبل ہیں، 1992ء سے ان کا پرموشن رکا ہوا ہے۔ تلنگانہ ریاست حاصل کرنے کے لئے ان کا بھی ایک اچھا ذہن رہا اور آج کئی لوگوں کا یہی کہنا ہے کہ تلنگانہ بننے کے بعد جیسے دوسروں کے کان خوش ہو رہے ہیں، ہمارے کان بھی خوش ہوں گے، ہمارے پرموشن کے لئے بھی کوئی نہ کوئی چاہے وہ آفیسرس ہوں یا سی ایم صاحب ہوں، بات کریں گے۔ رولس کے حساب سے چھ سال میں ان کا پرموشن آنا چاہئے، لیکن 28 سال ہونے کے باوجود ان کا پرموشن نہیں آیا۔ اسی طرح سے اے آئی آر سیول کا ان کا کچھ مسئلہ ہے۔ وہ لوگ بھی کیس لڑتے لڑتے تھک چکے ہیں اور کہہ رہے ہیں کہ ہم لوگ بات کرکے compromise کرنے تیار ہیں۔ اگر ڈی جی پی یا اعلیٰ عہدیداروں کے ساتھ ایک میٹنگ منعقد کی جائے تو ان کے پرموشن کا جو مسئلہ رکا ہوا ہے، وہ حل ہوسکتا ہے۔ ایسے ہی ان کے ڈی اے کی تین قسطیں رکی ہوئی ہیں۔ اس سے پہلے بھی ہمارے ایکس ہوم منسٹر جناب سری نیواس گوڑ صاحب نے اسمبلی میں ہوم گارڈس اور کانسٹیبلس کے حق میں ایک اچھی سی کوشش کی تھی۔ تو اس مسئلہ میں اگر وہ میرے اس سوال کا جواب دیں گے تو اچھا رہے گا۔ شکریہ۔

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గడిచిన 70 సంవత్సరాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అత్యధిక ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో చెల్లించని అత్యధిక జీతాలను తెలంగాణ రాష్ట్రంలోని హోంగార్డులకు చెల్లించడం జరుగుతున్నది. భారతదేశంలో అత్యధిక జీతాలు కూడా తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. సభ్యులు చెప్పినట్లు కొన్ని నియోజకవర్గాలలో సమస్యలున్నాయి. తప్పకుండా వాటిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళుతాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :– అధ్యక్షా, నా నియోజకవర్గమైన మధిరకు సంబంధించి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రానైట్ పరిశ్రమకు సంబంధించిన సమస్యను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ముదిగొండ మండలంలో 170 నుంచి 200 పరిశ్రమలు ఉన్నాయి. రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాలలో పెద్దఎత్తున పరిశ్రమలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అందులో ప్రధానంగా ఉమ్మడి ప్రభుత్వంలో ఉన్నప్పుడు పన్నులు వేసే విధానానికి స్లాబ్ సిస్టమ్‌ను ప్రారంభించి చేసి 40 శాతం రిబేట్‌ను ఇచ్చేవారు. దాని వల్ల పెద్దఎత్తున ఉపయోగకరంగా ఉండేది. తెలంగాణ ప్రభుత్వం స్లాబ్ సిస్టమ్ కాకుండా టన్నేజ్‌తో అంటే వెయిటేజ్ ప్రకారం పన్ను వేయాలనే ఆలోచన చేస్తున్నదనే వార్తలు వినడం జరిగింది. మీ ద్వారా నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో గ్రానైట్ స్టోన్ బయటకు తీస్తే నాలుగు ముక్కలుగా రాకుండా రౌండ్‌గా వస్తుంది. ఆ స్టోన్ అంతా కటింగ్ చేయడం వల్ల సగం వేస్టేజ్ పోతుంది దానికి కూడా పన్ను కట్టాల్సి వస్తే సదరు పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉన్నది.

చిన్న, మధ్యతరహా పరిశ్రమను ప్రోత్సహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇన్‌సెన్‌టీవ్‌గా ఇచ్చే వంద కోట్ల రూపాయలు ఇప్పటికీ పెండింగులో ఉన్నాయి. ఈ ఇన్‌సెన్‌టివ్స్‌ను వెంటనే రిలీజ్ చేయాల్సిందిగా మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. పరిశ్రమకు సంబంధించి ఐదు హెక్టార్ల లోపు ఉన్న వాటికి పర్యావరణ అనుమతుల నుంచి మినహాయింపు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సభ్యులు జీరో అవర్‌లో లేవనెత్తిన ప్రతి అంశానికి మంత్రులు నోట్ చేసుకుంటున్నారు తప్ప కనీసం,ఇంతవరకు సభ్యులకు వ్రాత పూర్వకంగా సమాధానం పంపిస్తే దీని వల్ల ఉపయోగం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సభ్యులు లేవనెత్తిన అంశాలకు వ్రాతపూర్వకంగా సమాధానాలు పంపించాల్సిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :– అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారు ఖమ్మం జిల్లా మరియు ఇతర ప్రాంతాలలోని గ్రానైట్ పరిశ్రమలకు సంబంధించిన సమస్యను లేవనెత్తారు. ఈ సమస్యను నోట్ చేసుకున్నాము. కానీ, ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా 40 శాతం రిబేట్‌ను తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. జి.ఓ.ను మన రాష్ట్రంలో కూడా ఇచ్చి వాళ్లను ఆదుకోవడం జరిగింది. సభ్యులు చెప్పిన టన్నేజ్ సమస్య కూడా గౌరవ మంత్రి కేటీఆర్‌గారి దృష్టికి తీసుకొస్తాము. సదరు సమస్యను పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– గడచిన 7 సమావేశాల సందర్భాలలో జరిగిన జీరో అవర్‌కు సంబంధించి కొన్ని సమాధానాలు గౌరవ సభ్యులకు అందజేయడం జరిగింది. మిగిలిన సమాధానాలు కూడా త్వరలోనే అందజేసే ప్రయత్నం చేస్తామని భట్టిగారికి తెలియజేస్తున్నాం.

శ్రీ ఎన్.దివాకర్ రావు:– అధ్యక్షా, మంచిర్యాల నియోజకవర్గంలో కొత్తగా రెండు మండలాలు ఏర్పడడం జరిగింది. నస్పూర్ సింగరేణి ప్రాంతం, అక్కడ దాదాపు 80వేల జనాభా ఉంటుంది. అక్కడ ప్రభుత్వపరంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హాజిపూర్ మండంలో కూడా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– గౌరవ శాసనసభ్యులు దివాకర్‌రావుగారు వారి నియోజకవర్గానికి సంబంధించిన కళాశాలకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారు నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

12.00
మ.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! اردو ہندوستان کی ایک زبان ہے جو پوری دنیا میں بولی جاتی ہے اور تمام زبانوں میں اردو کا مقام ایک بلند مرتبہ پر ہے۔ ہمارے پاس کئی سالوں سے اس ریاست تلنگانہ میں اور اس سے پہلے آندھراپردیش میں اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا لیکن افسوس کی بات ہے کہ عمل ندارد ہے۔ اس پر صحیح طریقہ سے عمل آوری نہیں ہو رہی ہے۔ حال ہی میں ہمارے سی ایم صاحب نے 66 اردو داں

حضرات کا اردو کے پوسٹس پر تقرر کرکے یہ اعلان کیا کہ اردو کے ساتھ جو ناانصافی ہورہی تھی، تلنگانہ حکومت اس کے ساتھ انصاف کرے گی۔ چنانچہ انہوں نے 66 لوگوں کا تقرر کرکے اردو دوستی کا ثبوت دیا۔ لیکن آج اس کے باوجود بہت سارے محکمے ہیں جہاں اردو پر عمل آوری نہیں ہورہی ہے۔ رولس کے لحاظ سے طریقہ تو یہ ہے کہ ہر محکمہ میں کم از کم اردو کی درخواستیں لینے کے لئے اردو کا ایک مترجم ہونا چاہئے۔ اسی بنیاد پر نقیب ملت جناب اسدالدین اویسی صاحب صدر مجلس رکن پارلیمنٹ کا ایک مراسلہ تمام سرکاری محکمہ جات کو ہم نے حوالے کرکے انہیں پابند کیا کہ اردو کو اس کا مقام دیا جائے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ اردو کے ساتھ آج بھی ناانصافی ہورہی ہے۔ بہت سارے محکموں جیسا کہ محکمہ پولیس، آر ٹی سی، بلدیہ وغیرہ میں اردو جاننے والوں کا تقرر نہیں کیا گیا۔ تو اسپیکر صاحب! میرا آپ کے ذریعہ یہ مطالبہ ہے کہ اردو کے ساتھ انصاف ہونا چاہئے۔ جس طریقہ سے اردو کو دوسری سرکاری زبان کا موقف دیا گیا، اگر اردو کے ساتھ صحیح معنوں میں انصاف کیا جائے تو اردو کا چلن بھی عام ہوگا اور اردو داں لوگ آگے بڑھ کر اس کی ترقی کے لئے کوشش کریں گے۔ میں امید کرتا ہوں کہ تلنگانہ حکومت اردو کے ساتھ انصاف کرے گی جس کو سابقہ میں تمام حکومتوں نے نظر انداز کیا۔ اب اس حکومت سے توقع ہے کہ وہ انصاف کرکے اردو کی عمل آوری کے لئے ہدایات جاری کرے گی۔ شکریہ۔

جناب ویمولہ پرشانت ریڈی (JANAB VEMULA PRASHANT REDDY): قادری صاحب نے اردو زبان کی عمل آوری کے بارے میں جو کہا، اس کو نوٹ کرلیا گیا ہے۔

శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి :– ధన్యవాదాలు అధ్యక్షా. 2013వ సంవత్సరంలో సంగారెడ్డి జిల్లాకు నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు సదాశివపేట్ పట్టణంలో సిద్దాపూర్ గ్రామం దగ్గర ఒక వంద ఎకరాలు ల్యాండ్ ఎక్వైర్ చేసి 5వేల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి పొసెషన్ ఇవ్వడం జరిగింది. అలాగే సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని అలియాబాద్ దగ్గర ఒక 4000 మంది పేదవారికి సర్టిఫికెట్‌లు ఇచ్చి పొసెషన్ ఇవ్వడం జరిగింది. అక్కడి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పోలీసులు 7 సంవత్సరాల నుంచి అక్కడ ఉంటున్న పేదవారిని బయటికి పంపించేసి, ఇబ్బంది పెడుతున్నారు. ఇండ్ల స్థలాలు ఇచ్చిన వారికి పొసెషన్ ఇవ్వాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జయప్రకాశ్‌రెడ్డి గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రివర్యులకు చేరవేస్తాం.

MR SPEAKER :- Now, Zero Hour is over.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:– వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ కొరకు సిబిఐ, సిఐడి లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని కోరుతూ శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

హైదరాబాద్‌లోని పంజగుట్ట క్రాస్ రోడ్డు వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు తీసుకుంటున్న చర్యల గురించి చర్చించాలని కోరుతూ శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

రాష్ట్రంలో కరోన పరిస్థితి, వ్యాక్సినేషన్ మరియు ప్రజల ఆరోగ్యంపై చర్చించాలని కోరుతూ శ్రీ రాజా సింగ్ గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది. Now, Tea Break.

(టీ విరామం కొరకు సభ మధ్యాహ్నం 12.03 నిమిషాలకు వాయిదా పడింది.)

12.30 మ. (THE HOUSE RE-ASSEMBLED AT 12.38 P.M.,)

(THE HON'BLE SPEKER IN THE CHAIR)

MR. SPEAKER:- Now, I will take up the Short Discussion on " Palle Pragathi – Pattana Pragathi".

శ్రీ చిరుమర్తి లింగయ్య (నకిరేకల్):– అధ్యక్షా, పల్లె ప్రగతి–పట్టణ ప్రగతిపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చిన్న చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమనే విశ్వాసంతో గౌరవ ముఖ్యమంత్రిగారు డా.బిఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. చిన్న జిల్లాలు, చిన్న మండలాలు మరియు నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు మన ముఖ్యమంత్రిగారు. తండాలు, గోండు గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గ్రామాలలో స్వయం పరిపాలన రావాలని కోరుకుని కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను

గౌరవ ముఖ్యమంత్రిగారు పరిష్కరించారు. ఈరోజు పేద వర్గాల వారు కూడా గ్రామాలలో అభివృద్ధి చెందుతున్నారంటే గౌరవ ముఖ్యమంత్రిగారే కారణం అని చెప్పవచ్చు. స్థానిక సంస్థల బలోపేతం కోసం నిధులు, నియామకాల విషయంలో స్వతంత్రం ఇవ్వాలని నిధులకు సంబంధించి నూతన గ్రామ పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

12.40 మ. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం ప్రతి నెలా రూ.330 కోట్లు మంజూరు చేస్తోంది. నేను 1995లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపిటిసి సభ్యునిగా ఎన్నికకావడం జరిగింది. 2001లో జడ్పిటిసిగా కొనసాగాను, 2009లో శాసనసభ్యునిగా ఈ చట్టసభకు రావడం జరిగింది. 1995 మరియు 2001లో స్థానిక సంస్థలలో పని చేసినపుడున్న పరిస్థితి, నేడున్న పరిస్థితి చూస్తే, ఆనాడు గ్రామాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉండేది. గత పాలకుల నిర్లక్ష్యం కావచ్చు, అప్పుడున్న అధికారుల వివక్ష కావచ్చు, గ్రామాలలో ఎక్కడ చూసినా మురికి గుంటలు, పాడుబడ్డ బావులు, సర్కార్ చెట్లతోకూడిన సమస్యలు కోకొల్లలుగా ఉండేవి. కానీ ఈరోజు గ్రామాలు, పట్టణాలలో బ్రహ్మాండమైన ప్రగతి సాధించాలనే విశ్వాసంతో, సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని మనం గొప్పగా చెప్పుకుంటున్నాం. వారి నాయకత్వంలో పని చేస్తూ, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, అక్కడున్న కమిటీలు, అధికారులు చాలా సంతోషంగా కెసిఆర్ గారి నిర్ణయాలను దిక్సూచిగా తీసుకొని పని చేయడంతో గ్రామాలలో హరితహారం కార్యక్రమం బ్రహ్మాండంగా జరుగుతోంది. 2015లో ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన హరితహారం కార్యక్రమం వల్ల అనేక రకాల ఫలితాలు రావడం జరిగింది. 230 కోట్ల మొక్కలను నాటాలని ఏదైతే సంకల్పించారో దాని మీద వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాలు ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకొచ్చిన సంఘటనలు మనం చూశాం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యమ పోరాటం చేసి ఏవిధంగానైతే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారో, అదే విధంగా ఈ హరితహారానికి కూడా ఉద్యమ రూపం తీసుకొచ్చి, ప్రజలందరినీ మమేకం చేసి, అందరినీ ఒక దారిలో పెట్టి ప్రతి గ్రామంలో, ప్రతి రోడ్డు పక్కన మొక్కల నాటే కార్యక్రమం తీసుకోవడమన్నది భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ కార్యక్రమం ఒక మైలు రాయిగా నిలిచిపోయిందని గర్వంగా చెప్పక తప్పదు. రాష్ట్రంలో మొత్తం 12769 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో పాతవి 8690 కాగా కొత్తగా 4079 ఏర్పడ్డాయి. గ్రామ పంచాయతీలకు లింకు రోడ్లు, మంచి నీటి సమస్య లేకుండా, పాడుబడ్డ బావులు లేకుండా చేయడానికి గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇవ్వడం, కేంద్ర ప్రభుత్వం ఎంతైతే తన వాటా క్రింద ఇచ్చిందో దానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి, పరిపాలనలో ఎక్కడా లోపం లేకుండా సవ్యంగా జరిగేలా ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో చాలా బ్రహ్మాండంగా కార్యక్రమం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

గతంలో గ్రామాలలో నర్సరీలుండేవి కావు, ఎక్కడో మొక్కుబడిగా ఒక పెద్ద రైతుకు నర్సరీ ఇచ్చే వారు. 2001లో ఆ పరిస్థితి నేను చూశాను. నర్సరీకి నీళ్లుండేవి కాదు. కాబట్టి ఎక్కడా అది ఉపయోగపడలేదు. గత పాలకుల నిర్లక్ష్యం కావచ్చు, దానికి రూపురేఖలు ఉండేవి కావు. కానీ ఈరోజు ఏ గ్రామానికి వెళ్లినా, ఏ తండాలో చూసినా నర్సరీలు పచ్చదనం వెల్లివిరిసేలా బ్రహ్మాండంగా కనబడుతున్నాయి. గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా, వైకుంఠధామాలు, పాఠశాలలు, హాస్పిటల్స్, ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటుతూ, ప్రజలను చైతన్యవంతులను చేసి, వారిని అందులో భాగస్వాములను చేస్తూ వాళ్ల చేతులతో మొక్కలు నాటించే కార్యక్రమం జరుగుతోంది. ప్రతి ఇంటికీ నాలుగైదు మొక్కలు ఇచ్చి, వాటి సంరక్షణకు వారిని బాధ్యులను చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఒక పిలుపునిస్తే, ప్రజలందరూ అందులో భాగస్వాములై అద్భుతంగా పనుల్లో పాల్గొంటున్నారు. నర్సరీలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. గ్రామాలలో హరితహారం కార్యక్రమాన్ని ఏదైతే పెట్టామో దాని ద్వారానే వరుణ దేవుడు వర్షాలు కురిపిస్తున్న పరిస్థితి ఉంది. గతంలో వర్షాలు లేక రైతులు అలమటించే వాళ్లు. తాగునీరు, సాగునీరు ఉండేది

కాదు. భూగర్భ జలాలు అడుగంటుకుపోయి అనేక రకాల ఇబ్బందులు పడలేక హైదరాబాదుకు వలస వచ్చిన పరిస్థితులను మనం చూశాం. కానీ ఈరోజు దానికి భిన్నంగా, హైదరాబాదులో సెటిల్ అయిన వాళ్లు, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న వాళ్లు .. మళ్లీ గ్రామాలకు పోయి వ్యవసాయ రంగాన్ని మొదలు పెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను మనం చూస్తున్నాం. గ్రామాలలో మంచి వాతావరణం ఏర్పడడం మూలంగా అందరూ మళ్లీ గ్రామాల బాట పట్టడం జరుగుతోంది.

ఇక డంపింగ్ యార్డుల విషయానికొస్తే, గతంలో గ్రామాలలో పారిశుద్ధ్యం చాలా దారుణంగా ఉండేది. ఎక్కడ చెత్త అక్కడే పడేసేవాళ్లం. కానీ ప్రభుత్వం తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని తీసుకొని వాటికి సెపరేటుగా డస్ట్‌బిన్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గ్రామ పంచాయతీల ద్వారా నిధులు సమకూర్చి, పొడి చెత్త, తడి చెత్త వేరు చేసి, కంపోస్ట్ తయారు చేసి ప్రతి గ్రామానికి నెలకు నాలుగు లక్షల ఆదాయం వచ్చే సోర్స్‌ను క్రియేట్ చేయడం జరిగింది. గతంలో గ్రామాలలో వైకుంఠధామాలు ఉండేవి కావు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన వాళ్లు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్థలం లేక చాలా ఇబ్బందులు పడేవారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కావచ్చు, తెలుగుదేశం పార్టీ నాయకులు కావచ్చు, వాళ్లెప్పుడూ గ్రామాల అభివృద్ధి కోసం శ్రమ పడిన దాఖలాలు చూడలేదు. కానీ నేడు గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, ఒక ఉద్యమ నాయకుడిగా ఆలోచించి గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతో, గ్రామాలలో వైకుంఠధామాలను బ్రహ్మాండంగా నిర్మించారు. నా నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడినవి కావచ్చు, చిన్నా, పెద్ద గ్రామపంచాయతీలు కావచ్చు, అన్నీ కలిపి మొత్తం 120 ఉంటాయి, అన్ని గ్రామాలలో బ్రహ్మాండంగా వైకుంఠధామాలను కట్టుకున్నాం. నకిరేకల్ పట్టణంలో దాదాపు 40 వేల జనాభా ఉంటుంది. కోటి రూపాయలతో ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం గజ్వేల్‌లో కట్టిన వైకుంఠధామాన్ని చూసిన తర్వాత, వివిధ రకాల నిధులు సమకూర్చుకొని , మున్సిపల్ శాఖా మంత్రి కెటిఆర్ గారి సహకారం, మా జిల్లా మంత్రి సహకారం తీసుకొని అక్కడ బ్రహ్మాండంగా వైకుంఠధామం కట్టాము. పెద్ద గ్రామాలు కావచ్చు, పట్టణాలు కావచ్చు, జనాభా నిష్పత్తిని బట్టి వివిధ కులాలలో సమస్య ఉండవచ్చు, మరి కొన్ని వైకుంఠధామాలు నిర్మించుకుంటే బాగుంటుంది. వైకుంఠధామాలు మైనారిటీ సోదరులకు, క్రిస్టియన్ సోదరులకు, ఎస్సీ సోదరులకు కావాలి. అన్ని కులాలకు కలిపి ఒకేచోట వైకుంఠధామాలను కట్టాలని అనుకున్నాం కానీ జనాభాను బట్టి డివైడ్ చేసుకుంటే ఇంకా బాగుంటుంది. దానికి నిధులు కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

గతంలో గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ ఉండేది కాదు. హరితహారం కార్యక్రమంలో గ్రామాలలో నర్సరీలు ఏర్పాటు చేశాం, ఆ మొక్కలకు నీళ్లు కావాలంటే తేవడానికి ట్రాక్టర్లు అవసరం. ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చాం. చిన్న చిన్న గ్రామాలకు కొంచెం ఇబ్బంది ఉండొచ్చు, ఎందుకంటే ఇన్‌స్టాల్‌మెంటు కట్టాలంటే వాళ్లకి ఇబ్బంది అవుతుంది. అయినా కూడా ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ గ్రామాలకు కూడా నిధులు సమకూరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారి చొరవతో ఒక్కొక్క గ్రామంలో లక్షల మొక్కలు నాటడం వల్ల ఈరోజు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి మంచి ఆక్సిజన్ అందుతున్న పరిస్థితి కనబడుతోంది. ఈ ఒకటిన్నర సంవత్సరాలుగా కరోనా సమయంలో చాలా భయపడ్డాం, కానీ ముఖ్యమంత్రి గారు తీసుకొన్న హరితహారం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల వల్ల మంచి వాతావరణం ఏర్పడి, ఆక్సిజన్ లభ్యం కావడంతో ఆ ఇబ్బందిని విజయవంతంగా అధిగమించామని చెప్పకతప్పదు.

స్థానికంగా అమలవుతున్న పల్లె ప్రగతి కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు మంత్రులు గ్రామాలకు వెళ్లినపుడు, ఆ సందర్భంగా ప్రజలు చిన్న చిన్న సమస్యలను ఏకరువు పెడితే, వాటిని యుద్ధ ప్రాతిపదికన వెంటనే పరిష్కరించే నిమిత్తం

ముఖ్యమంత్రి గారు గొప్ప మనసుతో రూ.2 కోట్లు కేటాయించడం జరిగింది. గ్రామాలలో ప్రజలు సహకరించనపుడు, అక్కడ పారిశుద్ధ్య లోపం ఉన్నపుడు స్థానికులు సహకరించకపోతే, రాజకీయ దురుద్దేశాలతో ప్రజాప్రతినిధులు సహకరించకపోతే, నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చి, అందరిలో యూనిటీ తీసుకొచ్చి, మన గ్రామం, మన ఊరు, దీన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలనే ఒక సంకల్పంతో ముఖ్యమంత్రి గారు ఏదైతే సూచించారో దానికి అనుకూలంగా ఈరోజు అందరూ సంఘటితంగా పని చేసి పల్లెలను పట్టణాలుగా మార్చివేయడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గారి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకున్నాం. గ్రామ పంచాయతీలకు ఏవైతే నిధులున్నాయో అందులో పది శాతం హరితహారం కార్యక్రమానికి కేటాయించాలని ఒక చట్టం చేశాం. గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, సెక్రటరీ చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీలలో పరిపాలనా దక్షత లేక ఇబ్బందులు వచ్చాయి. కానీ ఈరోజు ప్రతి గ్రామ పంచాయతీలో ఒక సెక్రటరీని పెట్టి, ఆ పైన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి సంబంధించి ఐఏఎస్ హోదా గల జాయింట్ కలెక్టర్‌ను పర్యవేక్షణాధికారిగా పెట్టి, ఆడిట్ పెట్టి, ఒక భయం, భక్తి ఉండే విధంగా బ్రహ్మాండంగా ఆ కార్యక్రమం జరుగుతోంది. గతంలో నేను కాంగ్రెస్ పార్టీ నుంచి శాసనసభ్యునిగా ఉన్నాను. ఆనాడు ఎక్కడా కూడా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. నేను 2009 నుంచి 2014 వరకు గతంలో శాసనసభ్యునిగా పని చేశాను. అప్పటికి ఇప్పటికి పోల్చుకుంటే చాలా తేడా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఎంత ఇస్తోందో దానికి రెట్టింపు నిధులు ఖర్చు పెట్టి పల్లెల్లో మంచి వాతావరణం ఉండాలని ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం మేరకు చాలా బ్రహ్మాండంగా కార్యక్రమం జరుగుతోంది.

12.50 మ.
అదే విధంగా "మిషన్ భగీరథ" పథకం ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా మంచినీటిని గ్రామాలలో అందజేయడమనేది వివిధ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ముక్కుమీద వేలు వేసుకునే విధంగా అమలు జరుగుతున్నది. "మిషన్ భగీరథ" పథకంలో అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలున్నాయి, వాటిని కరెక్టు చేసుకుంటే ఎక్కడా మనకు ఇబ్బంది ఉండదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో మనకు పది జిల్లాలుంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 33 జిల్లాలకు పెంచుకోవడం జరిగింది. ఈ 33 జిల్లాలలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, పరిపాలనా సౌలభ్య లోపం లేకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా చేసుకునే పరిపాలన మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో చేసుకోవడం జరుగుతున్నది. దేశ అభివృద్ధి కోసం పల్లెలు పట్టుగొమ్మల మాదిరిగా ఉండాలని మన ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకొని దాని ప్రకారం గ్రామాలకు నిధులు కేటాయించి, కేటాయించిన నిధులలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా, రెండు టర్మ్‌లు రిజర్వేషన్ అవకాశం కల్పించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరూ జాగ్రత్తగా పనిచేయాలని గతంలో లేని విధంగా రెండు టర్మ్‌లు మంచి గానీ చెడు గానీ దులుపేసుకొని పనిచేసే విధంగా సౌకర్యం కల్పించారు. ఇప్పుడు రెండు టర్మ్‌లు రిజర్వేషన్ పెట్టడంతో చాలా బ్రహ్మాండంగా సర్పంచులందరూ గ్రామాలలో బాధ్యతగా పనిచేస్తున్నారు.

హరితహారం కార్యక్రమం పల్లెలలో గానీ, పట్టణాలలో గానీ కమిటీల ద్వారా చాలా బ్రహ్మాండంగా నిధులిచ్చి పట్టణాలను కూడా అభివృద్ధి చేస్తున్నారు. మా నియోజక వర్గంలో నకిరేకల్, చిట్యాల మునిసిపాలిటీలున్నాయి. అక్కడున్న కమిటీ సభ్యులు కావచ్చు, కార్యవర్గ సభ్యులు కావచ్చు, అధికారులు కావచ్చు ఎక్కడా చెత్తా, చెదారం, మురికి కూపాలు లేకుండా చాలా బ్రహ్మాండంగా గ్రామాలలో పారిశుధ్య పనులు జరిపిస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో 12వేల 609 గ్రామ పంచాయతీలుంటే ప్రతి గ్రామపంచాయతీకి కార్యదర్శిని నియమించడం వల్ల ఆ కార్యదర్శులు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తారు. ఎందుకంటే మూడు, నాలుగు సంవత్సరాలు కరెక్టుగా పనిచేస్తే పర్మినెంట్ అవుతుందని చెప్పి వారికి జీతాలివ్వడం వలన వాళ్లు కూడా చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు. ఇంకా గ్రామ పంచాయతీలలోని కార్యదర్శులు, సెక్రటరీలుగా పనిచేస్తున్న వారికి అన్ని రకాలుగా ముఖ్యమంత్రి గారి సహకారంతో చాలా

బ్రహ్మాండంగా సేవ చేస్తున్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పల్లె ప్రగతి ఈరోజు చాలా బ్రహ్మాండంగా భారతదేశానికి పల్లెలే పట్టుగొమ్మలు, గ్రామ స్వరాజ్యం ద్వారానే రాజ్యం సిద్ధిస్తుందని మహాత్మాగాంధీ గారు కన్న కలలు సాకారం చేసే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో గ్రామ పంచాయతీలు రాజకీయపరంగా వ్యత్యాసం లేకుండా పార్టీలకతీతంగా గ్రామ సర్పంచులందరికీ సమాన పాళ్లలో నిధులిచ్చి ఖర్చుచేసే బాధ్యత కూడా ఈ ప్రభుత్వంలో జరుగుతున్నది. గత పాలకుల హయాంలో గ్రామ సర్పంచులు ఎక్కడైనా ఇతర పార్టీలకు చెందిన వారు ఉంటే వివక్షత జరిగేది. ఈరోజు ఆ వివక్షత లేకుండా పరిపాలన సవ్యంగా జరగాలని రాజకీయ కక్ష సాధింపులు లేకుండా మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో పల్లెలలో, పట్టణాలలో చాలా బ్రహ్మాండంగా పరిపాలనా నిధుల విషయంలో ఎక్కడా లోపం జరగకుండా అమలవుతున్నదని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.రోహిత్ రెడ్డి(తాండూర్):– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పట్టణాల సర్వోత్తమ వికాసం కోసం చేపట్టిన వినూత్న చట్టబద్ధమైన విధానం పట్టణ ప్రగతి. ఈ అంశంపై మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ముందుగా మీకు, మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వినూత్న కార్యక్రమం అని కాకుండా వినూత్న చట్టబద్ధ విధానమని నేను ఎందుకు చెబుతున్నానంటే మన ప్రభుత్వం ఏది కూడా తూతూ మంత్రంగా చెయ్యడమనేది ఉండదు. ముఖలో పుట్టి పుబ్బలో నమసిపోయే పథకాలు, స్కీములు అస్సలుండవు. అన్నీ పక్కా చట్టబద్ధ ప్రజా శ్రేయస్కర విధానాలే ఉంటాయని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ పట్టణ ప్రాంతాలు అభివృద్ధికి వెనుకబడి ఉండటం చాలా బాధాకరం. దీనికి ప్రధాన కారణం గత పాలకుల నిర్లక్ష్య వైఖరే. ఈ నిర్లక్ష్యానికి కారణం దార్శనికత లేకపోవడం, రోజువారీ రాజకీయాలలో అనాదిగా ఈ పార్టీలు బిజీగా ఉండి ప్రజలను గాలికి వదిలేయడమే. ఎప్పుడో 1969లో శ్రీమతి ఇందిరాగాంధీ గారు గరీబీ హఠావో నినాదమిచ్చారు. కూడు, గూడు, గుడ్డ విధానాన్ని కూడా ప్రకటించారు. కానీ ఇన్ని సంవత్సరాలైనా పేదరికం పోలేదు. జీవన ప్రమాణాలైన కూడు, గూడు, గుడ్డ దగ్గరే ఆగిపోయాయి. ఇది విశ్వగురు కావాలని తహతహలాడే భారతదేశానికి ప్రపంచ కుబేరుల లిస్టులో పేరు సంపాదించుకున్న భారతదేశానికి శ్రేయస్కరం కాదు.

రాష్ట్రం ఏర్పాటైన తరువాత దేశ అభివృద్ధిలో మొదటి మూడు, నాలుగు స్థానాలలో ఉంటూ తలమానికంగా నిలిచిన తెలంగాణకు కూడా ఈ పరిస్థితి గౌరవం కాదు. ఈ అన్యాయాన్ని సరిదిద్దడానికి పట్టణ ప్రాంతాలలో జీవకళ ఉట్టిపడే జీవన ప్రమాణాలు మెరుగుగా ఉండే ఆవాసాలుగా మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో ముందుచూపుతో పట్టణ ప్రగతి లాంటి ప్రతిష్ట విధానానికి శ్రీకారం చుట్టారు. 2019లో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఇప్పటివరకు నాలుగు విడతలు పూర్తిచేసుకున్నది. పరిశుభ్రత, పచ్చదనమే ప్రధాన లక్ష్యం, వీధుల శుభ్రత, పారిశుధ్యం, భవన నిర్మాణాలు, వ్యర్థాల తొలగింపు, వరదనీరు సాఫీగా వెళ్లేటట్లుగా చేయడం, శిథిల భవనాల కూల్చివేతతోబాటు హరితహారంలో భాగంగా లక్షలాది మొక్కలకు ఈ ప్రగతి యజ్ఞం ప్రాణం పోస్తున్నది. నాలాల పూడికతీత, వరదనీటి కాలువల అభివృద్ధి, వర్షం నీరు నిలువకుండా చర్యలు, గుంతలను పూడ్చివేయడం, లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించడం, ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో నీరు నిల్వకుండా చర్యలు చేపడుతున్నాం. దోమల బెడద లేకుండా ఆయిల్ బాల్స్ చల్లడం, ఫాగింగ్ పనులు, స్మశానాలు, పార్కులు శుభ్రం చేయడం జరుగుతున్నది.

నాటిన మొక్కల సంరక్షణ, పారిశుధ్యం, రోడ్డు పక్కన పొదలు, నిర్మాణ వ్యర్థాల తొలగింపులు జరుగుతున్నాయి. పట్టణ ప్రగతి లాంటి బృహత్తర కార్యక్రమం అవసరం. వాటి అమలు పట్ల బయటి సమాజంతోబాటు ఈ సభలోని గౌరవ సభ్యులు రాజకీయ నాయకుల మద్దతు, భాగస్వామ్యం అతి ముఖ్యమైన విషయం. పట్టణీకరణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అయిదవ స్థానంలో ఉన్నది. హైదరాబాదు నగరంలో

జనాభా చాలా వేగవంతంగా పెరుగుతున్నది. దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న నగరం మన హైదరాబాదే. మన రాష్ట్రంలో 42.6 శాతం జనాభా పట్టణాలలో నివశిస్తున్నారు. మరో అయిదు సంవత్సరాలలో ఇది యాభై శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నాను. ఉద్యోగాలలో అవకాశం, ఉపాధి కోసం, విద్యావకాశాల కోసం, మెరుగైన జీవితం కోసం ప్రజలు పల్లెల నుంచి పట్టణాలకు వలస వస్తున్నారు. ఆర్థిక రంగ కార్యకలాపాలన్నీ నగరాలే కేంద్రంగా సాగుతున్నాయి. పట్టణాలు, నగరాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, వ్యాపార సముదాయాలు ఉంటాయి, కాబట్టి నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నాము. పట్టణాలలో నివసించే ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడం కోసం మిషన్ భగీరథ పథకానికి అనుసంధానం చేస్తున్నాం. పట్టణాలలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడానికి కృషి జరుగుతోంది. హైదరాబాదు నగరం విశ్వ నగరంగా వృద్ధి చెందడంతోబాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం లాంటి ద్వితీయ శ్రేణి నగరాలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. 1920 నుంచి మొదలు పెడితే 2008 వరకు పట్టణాల అభివృద్ధి కోసం ఎన్నో చట్టాలు వచ్చాయి. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ చట్టం 1920, GHMC యాక్టు 1955, తెలంగాణ మునిసిపల్ చట్టం,1965, అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ చట్టం,1975, తెలంగాణ మునిసిపల్ కార్పోరేషన్ చట్టం1994, HMDA యాక్టు,2008 వంటి చట్టాలు చాలా సంవత్సరాల క్రిందట అప్పటి అవసరాలకు తగినట్లుగా తయారు చేసినవే. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది, అవసరాలు మారాయి, జనాభా పెరిగింది, కొత్త, కొత్త వసతులు అవసరమవుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పాత చట్టాలలో మార్పులు చేయాల్సిన పరిస్థితిని గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్త చట్టానికి రూపకల్పన చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు, కంపెనీలు వస్తున్నాయి. వాటి స్థాపనకు నిబంధనలు అడ్డు కాకుండా చూసుకోవాలి. గౌరవ మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారు పరిశ్రమల శాఖను కూడా నిర్వహిస్తుండటంతో మెటిక్యులస్ ప్లానింగ్ అండ్ ఎగ్జిక్యూషన్ సాధ్యమవుతున్నది. నగరాలు, పట్టణాలు, ఎటు పడితే అటు కాకుండా ఎట్ల పడితే అట్ల కాకుండా ప్రణాళికా ప్రకారంగా, పద్ధతి ప్రకారంగా అభివృద్ధి కావాలి. సరైన ప్రణాళిక లేకుండా ముందుచూపుతో వ్యవహరించకుంటే ఎంత పెద్ద నగరాలైనా చెత్త కుప్పలుగా, దుర్భరంగా మారుతాయని మనందరికీ తెలుసు.

1.00 మ. అధ్యక్షా, దానికి ఉదాహరణ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు నగరాలే అని చెప్పి నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, ఐటి శాఖ మంత్రి శ్రీ కె. తారక రామారావు గారి చొరవ, పటిష్ట అమలు, పర్యవేక్షణ, ఐటి సేవల ద్వారా పై లక్ష్యాలు చేరుకోవడం అతి సులభమైంది. కాంగ్రెస్ ఎంపి–పార్లమెంటరీ స్థాయి సంఘం(ఐటి) ఛైర్మన్ గారు తెలంగాణ ఐటి రంగ పురోగతిని మెచ్చుకోవడం జగమంతా కళ్ళు విప్పార్చుకొని చూసింది. నీతి ఆయోగ్, ఆర్‌బిఐ, పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు, మంత్రులు తెలంగాణ అభివృద్ధి గురించి విమర్శలు చేయకపోవడమే కాదుకదా మెచ్చుకోకుండా ఒక్కరోజు కూడా లేరు. ఇది మనందరికీ గర్వకారణం. తెలంగాణ బిడ్డలుగా ఈ సభలోని ప్రతిపక్షాలు కూడా హర్షం ప్రకటించాలని కోరుతున్నాను.

పట్టణ ప్రగతి కార్యక్రమంలో నగరాల, పట్టణాల రూపు రేఖల్లో వచ్చిన మార్పులను స్పష్టంగా గమనించవచ్చు. పట్టణాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ సంకల్పంతో పల్లెలు మురుస్తున్నాయి, పట్టణాలు మెరుస్తున్నాయి. తెలంగాణలోని మున్సిపాలిటీలను మనందరం కూడా బల్దియా అని అంటాం. బల్దియా అంటే ఆయా, పీయా, కాయా, చల్దియా అనే నానుడి గతంలో ఉండేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కొత్త మున్సిపల్ చట్టంతో గౌరవ ముఖ్యమంత్రి గారు పాత నానుడి తొలగించాలని మమ్మల్ని అందరినీ ఆదేశించారు. పౌర సేవలు సక్రమంగా అందిస్తేనే పట్టణాల్లో సమస్యలను అధిగమించవచ్చని గౌరవ ముఖ్యమంత్రి గారు ముందు చూపుతో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి చేపట్టారు.

పట్టణాల అభివృద్ధికి తెచ్చిన సంస్కరణలతో దేశంలోనే తెలంగాణ మూడవ స్థానం దక్కించుకుంది. కేంద్రం ప్రశంసించకుండా ఉండలేకపోయింది. కానీ, మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం రూ.2,000 కోట్లు కేటాయించాలని గౌరవ మంత్రి శ్రీ కెటిఆర్ గారు పలుమార్లు కోరినా కేంద్రం మాత్రం మొండిచేయే చూపిస్తోంది. అధ్యక్షా, ఏ పథకానికైనా నిధులు ముఖ్యం. గత ప్రభుత్వాలు కేవలం పథకాలు ప్రకటించేవి, నిధులు మాత్రం ఇచ్చేవి కాదు. దీంతో ఆరంభ శూరత్వంగానే ఉండేవి. కానీ, మన గౌరవ ముఖ్యమంత్రి గారు వినూత్నంగా ఆలోచించి బడ్జెట్‌లోనే నిధులు కేటాయించారు. ఆర్థిక సంఘానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది. కరోనా కష్టకాలంలోనూ స్థానిక సంస్థలకు నిధుల ఇబ్బంది లేకుండా చూసింది. పురపాలక శాఖా మాత్యులు శ్రీ కె. తారక రామారావు గారు క్రియేటివ్‌గా ఆలోచిస్తున్నారు. దేశ, విదేశాల్లో ఉన్న ఉత్తమ విధానాలను ఇక్కడ అమలు చేస్తున్నారు.

పట్టణాలన్నీ కాంక్రీట్ జంగల్‌గా మారుతున్న తరుణంలో ప్రభుత్వం పచ్చదనం పెంపునకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. హరితహారం కార్యక్రమంతోపాటు పట్టణ ప్రగతిలో చెట్ల పెంపకం, సంరక్షణను పెంచింది. నిధులలో కూడా పది శాతం బడ్జెట్‌ను గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయించాలని చట్టంలోనే పొందుపరిచారు. మొక్కలు కూడా 85శాతం కంటే తక్కువగా బ్రతికితే ఆ కౌన్సిలర్, అధికారుల పదవులు, ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో పట్టణాల్లో పచ్చదనం పరిస్థితి బాగా పెరిగింది. మొన్న అసెంబ్లీ వేదికగా మాన్య ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఇవి శిక్షలుగా భావించవద్దని స్టేక్‌హోల్డర్స్ అందరితో సవినయంగా తెలియజేస్తున్నాను. దీనిని పార్టిసిపేషన్, కాంట్రిబ్యూషన్‌గా చూడాలని కోరుతున్నాను.

వీధి వ్యాపారులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వీధి వ్యాపారులకు రుణాలు ఇప్పించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వమే స్పష్టంగా ప్రకటించింది. అధ్యక్షా, మనందరికీ తెలుసు, 2020 మార్చిలో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ మహమ్మారి విజృంభించి అభివృద్ధి చెందిన దేశాలను కూడా అతలాకుతలం చేసేసింది. అలాంటి మహా విపత్తు మన రాష్ట్రంలో మాత్రం పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీనికి అతి ముఖ్యమైన కారణం మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, చిత్తశుద్ధితో అమలుపరుస్తున్న పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి కార్యక్రమాలని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. కొవిడ్ మహమ్మారి మాత్రమే కాదు, సీజనల్ వ్యాధులు సైతం రాష్ట్రంలో అదుపులో ఉన్నాయి. మన రాష్ట్రంలో కొవిడ్ ప్రభావం పెద్దగా లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుండి ప్రజలు మన రాష్ట్రంలోకి వచ్చేందుకు మన సరిహద్దుల వద్ద క్యూ కట్టిన ఘటనలను మనమంతా చూసిన విషయాన్ని మీద్వారా సభా గమనంలో ఉంచుతున్నాను.

అధ్యక్షా, పట్టణాల అభివృద్ధికి కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం శాటిలైట్ టౌన్‌షిప్ పేరుతో కొంత హడావుడి చేసింది. ఈ పథకం కింద మా జిల్లాలోని వికారాబాద్ పట్టణాన్ని ఎంపిక చేశారు. శాటిలైట్ టౌన్‌షిప్ పనుల పేరుతో ఉన్న రోడ్లన్నీ, మురుగు కాలువలను తొలగించే పథకాన్ని అటకెక్కించారు. ప్రజలు నరకం అనుభవించారు. కాబట్టి, గత పాలకుల పాపాలు కడిగేందుకే మన గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రివర్యులు శ్రీ కె. తారక రామారావు గారు వికారాబాద్ మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులిచ్చి అభివృద్ధి చేశారు. వికారాబాద్ జిల్లా ప్రజల తరఫున ఈ సభాముఖంగా నా సవినయ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

గతం అట్లా ఉంటే, కేంద్రంలోని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం తీరు చూస్తే నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా ఉంది. పథకాలకు ఆడంబరమైన పేర్లు పెట్టడంలో బిజెపి ప్రభుత్వాన్ని మించిన వారు లేరని చెప్పవచ్చు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సంరక్షణ్, స్మార్ట్ సిటీ, అమృత్ అంటూ పలు పథకాలు ప్రవేశపెట్టారు. వీటిలో ఏ ఒక్కటి కూడా పట్టణాల అభివృద్ధికి దోహదపడటం లేదు. పేర్లతో కనికట్టు చేయడం తప్ప, నిధులు విడుదల చేయడం లేదు. వారికి తెలంగాణ సహా దక్షిణ భారతదేశం కండ్లకు కనిపించడం లేదని చెప్పి మనందరికీ

తెలిసిన విషయమే. మన రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లు మాత్రమే స్మార్ట్‌సిటీ పథకం కింద ఎంపిక చేశారు. పేరుకు మాత్రమే వాటిని జాబితాలో చేర్చి ఒక్కపైసా నిధులు కూడా ఇవ్వడం లేదు. అమృత్ పథకంలోనూ ఇదే వివక్ష ధోరణి. అమృత్ కింద మన రాష్ట్రంలోని తొమ్మిది నగరాలను ఎంపిక చేశారు. నిజామాబాద్, రామగుండం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, మిర్యాలగూడ, సూర్యాపేట్, సిద్దిపేట పట్టణాలున్నాయి. నిధుల లేమి వల్ల ఈ పట్టణాల అభివృద్ధి కూడా అటక ఎక్కింది. పలుమార్లు మన గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు శ్రీ కె. తారక రామారావు గారు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం పెద్దలకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా లాభం లేకపోయింది.

అధ్యక్షా, ఇటీవల నా నియోజకవర్గం తాండూరులో, తాండూరు మున్సిపాలిటీలో గల్లీగల్లీకి ఎమ్మెల్యే అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. నా దగ్గరున్న 36 వార్డులల్లో కూడా పాదయాత్ర చేసి ప్రతి గల్లీలో ఉన్న సమస్యలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రగతి కార్యక్రమం ఫలితాలను ప్రత్యక్షంగా చూడడం జరిగింది. పట్టణ ప్రగతి కార్యక్రమ ఫలితాలను చూసి చాలా సంతోషం అనిపించింది. ఇంతకు ముందున్న తాండూరు ఇప్పుడున్న తాండూరుకు రూపురేఖలు ఎంతో మారాయి.

అధ్యక్షా, ఏ చట్టాలైనా దార్శనిక పాలకులు ఉంటేనే వాటి ఫలాలు ప్రజల వద్దకు చేరుతాయి. దీనికి అందరి భాగస్వామ్యం అవసరం. చట్టాల అమలులో కొంచెం కటువుగా ఉండాల్సి వస్తుంది ఒక్కొక్కసారి. ఈ సభలో ప్రతిపక్ష సభ్యులతోపాటు మొత్తం తెలంగాణ సమాజానికి అంతా కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అభివృద్ధి, సంక్షేమాల్లో నిర్మాణాత్మక పాత్ర పోషించండి. అందరి క్షేమం కోసం, చట్టాల పటిష్ట అమలు కోసం జరిమానాలు విధిస్తే అర్థం చేసుకొని సహకరించండి. మొన్న గౌరవ మంత్రి వర్యులు శ్రీ కె. తారక రామారావు గారి వాహనానికి చలాన్ వేసిన పోలీసులకు వారు సన్మానం చేసినట్లు, మనమే ఏర్పాటు చేసుకున్న విధానాలను మనందరం గౌరవించాలని, లక్ష్యాలను సాధించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే, ప్రతిపక్షాలు కూడా కలిసివస్తే తెలంగాణలో ప్రతి పల్లె గంగదేవి పల్లె అవుతుంది, ప్రతి పట్టణం హైదరాబాద్ అవుతుంది అందులో ఏమి సందేహం లేదు.

అధ్యక్షా, పట్టణ ప్రగతిపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి, మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీ కె. తారక రామారావు గారికి వినయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ, జై కెసిఆర్, జైహింద్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి అనే కార్యక్రమంపై గత రెండు సంవత్సరాల నుండి నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రచారాన్ని చాలా స్పష్టంగా చూస్తున్నాం. పేర్లు చాలా గొప్పగా ఉన్నాయి. గతంలో కూడా గ్రామ జ్యోతి, మన ఊరు-మన ప్రణాళిక లాంటివి కూడా ఈ ప్రభుత్వం ప్రకటించి గ్రామాల్లో పెద్దఎత్తున సభలు, సమావేశాలు పెట్టి ఆ గ్రామాల అభివృద్ధికి కావాల్సిన బడ్జెట్ ఎస్టిమేషన్స్ తయారుచేసి పంపించండి నిధులు విడుదల చేస్తామని చెప్పిన సంఘటనలున్నాయి.

పల్లె ప్రగతికి సంబంధించి, నేను పల్లెల్లో తిరగడం లేదని చెబుతున్నారు. నా నియోజకవర్గం కూడా గ్రామీణ ప్రాంతానికి సంబంధించినదే, నేను విరివిగా గ్రామాల్లో తిరుగుతూనే ఉంటాను. మా దగ్గర ఉన్నటువంటి సర్పంచ్‌లంతా కూడా చెప్పేది ఏమిటంటే ప్రభుత్వం చెప్పేటువంటి నినాదాలు, విధానాలు బాగానే ఉన్నాయి. కానీ, ఆచరణకు వచ్చేసరికి నిధులు ఏమీ లేవ్వని చెబుతున్నారు. పల్లె ప్రగతి పేరుమీద ప్రతి ఊర్లో నర్సరీలను ఏర్పాటు చేయండి, చెట్లు నాటండి, వనాలను పెంచండి, వైకుంఠ ధామాలు కట్టండి, డంపింగ్ యార్డ్స్ కట్టండి, రైతు సమన్వయ వేదికలు పెట్టండని చెబుతున్నారు, చేపిస్తున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి మాత్రం నిధులు ఏమీ ఇవ్వడం లేదు.

1.10 మ. ఇప్పటి వరకు చేసిన పనులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఇజిఎస్ పథకం ద్వారా వచ్చిన నిధులనే వాడుతున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన నిధులు ప్రత్యేకంగా ఏమీ లేవు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో పనులు చేసిన తరువాత ఆ పనులకు రాష్ట్రప్రభుత్వం నుంచి బిల్లులు రాక మేము చాలా ఇబ్బంది పడుతున్నాము అని సర్పంచులు చెపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది బలహీన వర్గాలు, దళిత, గిరిజనులు, ఆర్థికంగా వెనుకబడినటు వంటి వారు సర్పంచులుగా ఉంటే ... ..

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా. మిత్రులు భట్టివిక్రమార్కగారు చాలా సీనియర్ సభ్యులు, వారంటే నాకు గౌరవం వుంది. But unfortunately he is trying to mislead the House. ఇది వారి యొక్క అవగాహన లోపం అయి ఉండాలి. లేదా అపార్థం అయినా చేసుకుని ఉండాలి. రాష్ట్రంలో పంచాయతీరాజ్ అని, కేంద్రంలో రూరల్ డెవలప్‌మెంట్ అని అంటారు. కేంద్రం నుంచి వచ్చే నిధులలో ఇవి ఉండవు. This is the basic point. మొన్న చాలా స్పష్టంగా చెప్పాను. అయినా గానీ ఆయనకు అర్థం కాకపోతే అది ఆయన దురదృష్టం.

ఈ దేశాన్ని నడిపే క్రమంలో రాజ్యాంగం సూచించే పద్ధతులలో కొన్ని వ్యవస్థలు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. అందులో కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది. ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా అని ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి ఈ కమిషన్‌ను నియమిస్తారు. ఇది విమర్శ కోసం చెప్పడం లేదు. అందరికీ పనికివచ్చే అంశం ఇది. ఆ ఫైనాన్స్ కమిషన్ అన్ని రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, బేరీజు, అంచనాలను వేసుకుని స్థానిక స్వపరిపాలనా సంస్థలు కూడా చక్కగా పనిచేయాలి కాబట్టి ప్రతి సంవత్సరం ప్రతి రాష్ట్రానికీ ఇంత ఇవ్వాలి అని ఐదు సంవత్సరాలకి ఒకటేసారి సిఫారసులు ఇస్తారు. అవి ఫైనాన్స్ కమిషన్ కేటాయింపులు. కేంద్రప్రభుత్వ కేటాయింపులు కావు. పన్ను వసూలు విషయంలో కూడా భిన్నమైన పన్నులను, భిన్నమైన ప్రభుత్వాలు వసూలు చేస్తాయి. కొన్నింటిని రాష్ట్రం వసూలు చేస్తుంది. కొన్నింటిని కేంద్రం వసూలు చేస్తుంది. ఈ ఫైనాన్స్ కమిషన్ వారు ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్రం వసూలు చేసే పన్నులలోనుంచి క్రమానుగతంగా నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి. కేంద్రప్రభుత్వం పోస్టుమ్యాన్‌లాగానే వ్యవహరిస్తుంది తప్ప ఇందులో కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులు ఏమీ ఉండవు. కేంద్రం మాత్రమే నిధులు ఇస్తున్నారు అనేది సరియైనది కాదు. ఆ భావమే కరెక్టు కాదు.

ప్రభుత్వ నిర్వహణలో, సమాజ నిర్వహణలో పంచుకోబడ్డ బాధ్యతలల్లో కొన్ని పనులు రాష్ట్రాలు, కొన్ని పనులు కేంద్రాలు చేస్తాయి. భట్టిగారు అన్నదానికి చాలా అద్భుతమైన సమాధానం నా దగ్గర కూడా ఉంది. కేంద్రం ఎన్ని ఇచ్చింది, రాష్ట్రం ఎన్ని ఇచ్చింది. వారి హయాంలో వారు ఏమి ఇచ్చారు, మా ప్రభుత్వంలో మేము ఏమి ఇచ్చాము ఇవన్నీ చెపుతాను. ఈ చర్చ సభ రికార్డులలోకి పోతుంది కాబట్టి పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి ఫైనాన్స్ కమిషన్ కేటాయింపులు అవి. అందులో కేంద్రం ఇచ్చేది ఏమీ ఉండదు. అవి ఒక రాష్ట్రానికి ఇచ్చి, ఇంకొక రాష్ట్రానికి ఇవ్వకుండా ఉండలేరు. మొత్తం సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఇస్తారు అందులో మనకు కూడా ఆ కేటాయింపులు వస్తాయి. వారు దానిని సవరించుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ఫైనాన్స్ కమిషన్ గురించి చెప్పారు. కానీ ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే నిధులదాకా నేను ఇంకా వెళ్ళలేదు. నేను మాట్లాంది ఇజియస్ గురించి.

దేశంలో ఉన్నటువంటి కూలీల కోసం ప్రత్యేకంగా ఆనాడు సోనియాగాంధీగారి నాయకత్వంలో పెట్టినటువంటి ఈ పథకం ద్వారా పేదలకు ఖర్చు పెట్టాల్సిన నిధుల నుంచి పెద్ద మొత్తంలో శ్మశాన వాటికలకి, రైతు సమన్వయ వేదికలకి, డంపింగు యార్డులకి, పల్లె ప్రకృతి వనాలకి వాడుతున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత నిధులను పల్లె ప్రగతి కార్యక్రమానికి ఇచ్చివున్నట్లయితే కొన్ని గ్రామాలకి ఉపయోగపడేది అనేది నా ఉద్దేశ్యం.

పల్లె ప్రగతి పథకం గురించి మాత్రం చాలా పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ పథకంకోసం ప్రత్యేకంగా ఏ నిధులూ రావడం లేదని సర్పంచులు చెపుతున్నారు. పల్లె ప్రగతి అంటే శ్మశానవాటికలు , రైతు సమన్వయ వేదికలు, డంపింగు యార్డులతోపాటూ ఆయా గ్రామాల్లోని పాఠశాలలూ, వైద్యశాలలు అలాగే అక్కడ రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలు కూడా వచ్చే విధంగా ఏదైనా ప్రణాళిక తయారు చేయడం. అలా చేసి ఉంటే నిజంగా పల్లె ప్రగతి సాధించేది. కేవలం చెట్లు పెట్టడం వల్లనో లేదా డంపింగుయార్డులు పెట్టడం వల్లనో పల్లెప్రగతి సాధిస్తామని నేను అనుకోవడం లేదు. విద్య, వైద్యం, ఆరోగ్యంతోపాటూ వారు పండించిన పంటలకు మద్దతు ధరని కూడా ఇచ్చే అంశాన్ని ప్రణాళికలో పొందుపరచాలని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సుమారు 300 మంది జనాభా కలిగిన ఒక గ్రామాన్ని తీసుకుంటే, ఆ గ్రామానికి సంవత్సరానికి దాదాపు రూ.42 వేలు ఆదాయం వస్తుందని లెక్కచెపుతున్నారు. ఒకవేళ నేను తప్పుగా చెప్పి ఉంటే, వారు మాట్లాడేటప్పుడు దానిని సరిచేయమని ముఖ్యమంత్రిగారికి చెపుతున్నాను. ఆ రూ.42వేలలో నుంచే వారిని ట్రాక్టర్లు కూడా కొనుక్కోండి అని చెప్పారు. ట్రాక్టర్ల గురించి నేను తరువాత మాట్లాడతాను. సర్పంచులకి సంబంధించి వచ్చే రూ.42 వేలలో రూ.8 నుంచి 10 వేలు వీధిదీపాల కరెంటు బిల్లులు చెల్లించడానికి, రూ.1500లు ట్రాక్టరు కట్టే వాయిదాలకు, మల్టీపర్పస్ వర్కర్లకు సంబంధించి రూ.17,000లు ఖర్చు అవుతున్నాయని, గ్రామాలలో మిగతా పనులకు డ్రైనేజీ, శానిటేషన్ లాంటి ఇతరత్రా పనులకు ఏమీ మిగలడం లేదని సర్పంచులు అంటున్నారు. మిగలడంలేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొన్ని నిధులను కేటాయిస్తే చిన్న గ్రామపంచాయతీలకు ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతీ ఊరికీ ట్రాక్టరు ఇచ్చాము అని చెపుతున్నారు. చాలా సంతోషం. కానీ ట్రాక్టరుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకమైన నిధులు ఏమీ ఇవ్వడంలేదు. గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులతోనే వాళ్ళు ట్రాక్టర్లు కొనుక్కున్నారు. ఈ విషయాన్ని సర్పంచులే చెప్పారు. ఒకవేళ ఇదే వాస్తవమైతే, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఇచ్చాము అని వారు చెప్పకూడదు. గ్రామపంచాయతీలచేత, వాళ్ళకు వచ్చిన డబ్బులతోనే కొనిపిచ్చాము అని చెప్పాలి. మీరు అదనంగా ఏమైనా ఇచ్చి ఉంటే లేదా ట్రాక్టరు కొనుక్కోడానికి ప్రత్యేకంగా డబ్బులు ఏమైనా ఇచ్చి ఉంటే అప్పుడు చెప్పొచ్చు. అలాగే నేను కొన్ని సూచనలు కూడా చేయదలచుకున్నాను.

1.20 మ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-** అధ్యక్షా, ఒక విషయం రికార్డులోకి రావాలి సార్. భట్టిగారూ, ఏమంటున్నారంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు నెలనెలా డబ్బులు రావడం లేదు అనంటున్నారు. వారిని రికార్డుల్లోకి రమ్మనండి సార్. ఇదే మాటను వారిని రికార్డుల్లోకి రమ్మనండి. ఇది నా విజ్ఞప్తి. వారిని అలా చెప్పమనండి సార్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఈ ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్ ఎవరు కడుతున్నారనే సంగతి నేను కనుక్కున్నాను. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మరియు సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నుండి వచ్చే డబ్బులు రెండు నెలలకు ఒకసారో, మూడు నెలలకు ఒకసారో వస్తున్నాయి. ఒక్కొక్కసారి సెంట్రల్ ఫైనాన్స్ నుండి డబ్బులు వచ్చినప్పుడు స్టేట్ డబ్బులు రెండు,మూడు నెలల పాటు ఆపుతున్నారు. ఒక్కొక్కసారి స్టేట్ రిలీజ్ చేసినప్పుడు సెంట్రల్ వాళ్లు డబ్బులు రిలీజ్ చేయడం ఆపుతున్నారు. డబ్బులు సకాలంలో రావడం లేదనే చెబుతున్నాను. ఏ నెలకానెల రావడం లేదు. నేను తీసుకున్న సమాచారం మేరకే చెబుతున్నాను. అధ్యక్షా, ఈ విధంగా డబ్బులు రిలీజ్ లేట్ చేయడం వల్ల ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్ కట్టేటప్పుడు ఆ ఇన్‌స్టాల్‌మెంట్ కట్టేటప్పుడు గ్రామ పంచాయతీ సర్పంచి వ్యక్తిగత గ్యారెంటీ

ఇవ్వడం వల్ల, చివరకు బ్యాంకర్స్ ఆయన మీద వత్తిడి తీసుకువచ్చి, సర్పంచ్ చేత డబ్బులు కట్టించే ఏర్పాటు చేస్తున్నారు. ఇది వాస్తవం కాబట్టి దీనిని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. కరెక్ట్ చేయండి. నాకు తెలిసి ఇవ్వటం లేదు. ఇస్తుంటే కరెక్ట్ చేయండి.

పల్లె ప్రగతికి సంబంధించి చాలా చోట్ల కరెంటు స్తంభాలు, మిడిల్ పోల్స్ కావాలని అడుగుతున్నారు. చాలా గ్రామాల్లో సభలు, సమావేశాలు పెట్టి అడుగుతున్నప్పుడు మా సమస్య పరిష్కారం కావడం లేదు, సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయించమని ప్రజలు ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేశారు. అలాగే ఈ స్మశాన వాటికలు అన్ని గ్రామాల్లో కట్టారు. ఇవి దహన కార్యక్రమాలకు ఉపయోగపడుతున్నాయి. మిగతా శాసన సభ్యులకు కూడా ఈ విషయంలో రిప్రజంటేషన్స్ వచ్చి ఉండాలి, నాకు కూడా వచ్చాయి. ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్న విషయం ఏమిటంటే చాలా కులాల్లో దహనం చేయకుండా, గుంట తీసి, పూడ్చి పెట్టే విధానం ఉంది మాకు, కాబట్టి ఈ కట్టిన వైకుంఠధామాల వల్ల మాకు ఉపయోగకరంగా ఉండడం లేదు, మా గురించి కూడా ముఖ్యంగా దళితులు, ముస్లింలు దహన సంస్కారాలు చెయ్యరు. కాబట్టి మా గురించి కూడా ప్రత్యేకంగా ఇటువంటి వెసులుబాటు కార్యక్రమం చేపట్టినట్లయితే బాగుంటుంది, మేము ఇప్పటికే చాలా ఇబ్బంది పడుతున్నాం, మా గురించి ఆలోచన చెయ్యండని అడుగుతున్నారు.

అలాగే మొక్కలు నాటే కార్యక్రమం గురించి మొన్న మనం మాట్లాడుకున్నప్పుడు కొన్ని కోట్ల మొక్కలు నాటాం అని చెప్పారు. ప్రతి గ్రామంలో పది రోజులకి ఒకసారి కార్యక్రమం పెట్టించి, మొక్కలు నాటిస్తున్నాము కాని, నాటిన మొక్కలు బతికి ఉన్నాయా, లేదా అని లెక్కతీసే వ్యవస్థ మనం ఇంతవరకు చేపట్టలేదు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మొక్కలకు జియో ట్యాగింగ్ చేస్తామని చెప్పారు కాని ఇంతవరకు చేయలేదు. నాకు తెలిసి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటితే 140 మొక్కలు ఉన్నట్లు నిన్న నాకు లెక్క తీస్తే తెలిసింది. మరి మిగతా గ్రామాల్లో ఎలా ఉందో నాకు తెలియదు. మనం కోట్ల మొక్కలు నాటే క్రమంలో అవి బతికి ఉన్నాయా, లేదా, బతకడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి అనేది వాస్తవ సమాచారం తెలుసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. గతంలో నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. పల్లె ప్రగతితో పాటు గ్రామజ్యోతి కార్యక్రమం క్రింద లెక్కలు వేసి, పంపించమని చెప్పిన తరువాత ఆయా గ్రామాలకి ఎన్ని పనులకు ఎన్ని నిధులు అవసరమవుతాయనేది అంచనా వేసి పంపించారు. ఆ మేరకు నిధులు సమకూర్చడానికి మీరేమైనా ఆలోచన చేస్తున్నారా, లేదా, చేసి, నిధులు రిలీజ్ చేస్తే బాగుంటుందని నేను తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే పట్టణ ప్రగతికి సంబంధించి గతంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం యాభై వేల కోట్ల రూపాయలను సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయల చొప్పున రిలీజ్ చేసి, అభివృద్ధి చేస్తాం అన్నారు. కాని ఈ హైదరాబాద్ నగరానికి ఆ రకంగా పదివేల కోట్ల రూపాయలు రిలీజ్ కావడం లేదు. మంత్రిగారు గతంలో ఇచ్చిన మాట ప్రకారం పదివేల కోట్ల రూపాయలను విడుదల చేసే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. మన హైదరాబాద్ నగరం రాష్ట్రానికే తలమానికం. అనేక దశాబ్దాలుగా, అనేక ప్రభుత్వాలు చేసిన అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఈరోజు హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా మారింది. ఇది వాస్తవం. దీనికి కావలసిన మౌలిక వసతులుగాని, ఇక్కడున్న ప్రజానీకం ఉద్యోగ అవకాశాలు పొంది బతకడానికి కావలసిన పరిశ్రమలుగాని, సర్వీస్ సెక్టార్‌గాని ఇవన్నీ గత ప్రభుత్వాలు చాలా చేశాయి. ఉదాహరణకి హైదరాబాద్ చుట్టూ ఏర్పాటు చేసిన ఔటర్ రింగ్‌రోడ్‌గాని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగాని, లేకపోతే ఇక్కడ మనం ఏర్పాటుచేసుకున్న బిహెచ్ఇఎల్‌గాని, బిడిఎల్‌గాని, ఇసిఐఎల్‌గాని లేకపోతే ఇక్కడి విద్యా అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీగాని, ట్రిపుల్ ఐటిగాని, ఐఐటిగాని ఇవన్నీ కూడా హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ నగరంగా మార్చడానికి ఉపయోగపడ్డాయి. గత ఏడు సంవత్సరాలుగా మీరు ప్రత్యేకంగా ఒక మాన్యుమెంట్‌గా ఈ

నగర అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసింది ఏమన్నా ఉందా అంటే నాకు తెలిసి పెద్దగా ఏమీ లేదు అని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

(అంతరాయం)

సార్, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల కోసం హైటెక్ సిటీకి మేము పునాదులు వేశాము. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగరం గుర్తించబడిందంటే అది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలో లేదా ఇతర ప్రభుత్వాలో చేసిన కార్యకలాపాల వల్ల తప్ప, ప్రత్యేకంగా మనం చేసింది ఉందని నేను అనుకోవడం లేదు. ఉంటే చాలా సంతోషం. I welcome it. అది మీరు మాట్లాడేటప్పుడు చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే మన హైదరాబాద్ నగరం బాగా అభివృద్ధి చెందాలని, ఇంటర్నేషనల్ సిటీగా ఉండాలని మేము కూడా బలంగా కోరుకుంటున్నాము. కొద్దిపాటి వర్షాలు రాగానే హైదరాబాద్‌లో మనం చూస్తున్నాము. కార్లు, మోటర్ సైకిళ్లు, చివరికి మనుషులు కూడా ఆ వరదకి కొట్టుకొని పోతున్నారు. చిన్న పిల్లలు నీటిలో పడి చనిపోతున్నారు. మన మున్సిపల్ మంత్రిగారు చెప్పారు నాది బాధ్యత అని. మణికొండ పరిసర ప్రాంతంలో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అందులో పడి కొట్టుకొని పోయి, చనిపోయాడు. ఆ కుటుంబానికి సంబంధించి ఆయన మీద ఆధారపడిన వాళ్లు ఈ రోజు రిప్రజంటేషన్లు ఇచ్చుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో కూడా చిన్నచిన్న పిల్లలు చెరువులో పడి కొట్టుకుపోయి చనిపోయారు. ఈ రకంగా హైదరాబాద్ వార్తలు ఉండకూడదనే మా ఆలోచన, అభీష్టం కూడా. అలాగే వరంగల్ నగరం కాని, ఖమ్మం పట్టణం కాని, నిజామాబాద్, మహబూబ్‌నగర్ ఇత్యాది నగరాలకు సంబంధించి ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అనేకం ఉన్నాయి. హైదరాబాద్ పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తాం అన్నారు, కరీంనగర్‌ని డల్లాస్ చేస్తాం అన్నారు, వరంగల్‌ని ఇంకేదో చేస్తాం అన్నారు. కాని ఇంతవరకు అటువంటి కార్యకలాపాలు సాగట్లేదు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అని పేర్లు చెప్పుకుని, ముందుకు పోతున్నారు కాని, అందుకు ప్రణాళికతో కూడిన నిధుల కేటాయింపులు మాత్రం ఉండడం లేదని నేను చాలా స్పష్టంగా మీ ద్వారా వారికి చెబుతున్నాను.

అలాగే నేను పల్లె ప్రగతికి సంబంధించి ఆయా గ్రామాల్లో డ్రెయిన్స్‌కి సెపరేట్‌గా, సీసీ రోడ్లకి, స్కూల్స్‌కి, హాస్పిటల్స్‌కి, పండిన పంటలకు మద్దతు ధరలకు ప్రత్యేకంగా ఒక ప్రణాళికను ప్రకటించవలసిందిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే పట్టణ అభివృద్ధికి సంబంధించి కూడా చెప్పిన వాటికి నిధులు కేటాయించవలసిందిగా నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఇవన్నీ చేయకుండా, వట్టిగా ప్రచారపు ఆర్భాటాలకు పోయినంత మాత్రాన వాస్తవంలో ఫలితాలు పెద్ద గొప్పగా ఉండవని నేను చాలా స్పష్టంగా మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇవన్నీ చూస్తుంటే, ఉదాహరణకు గ్రామ పంచాయతీలో వాళ్ల డబ్బులు ఖర్చుపెట్టుకుని పనులు చేసుకుంటుంటే మేము చేస్తున్నామని చెప్పుకునే ప్రచార కార్యక్రమం సొమ్మొకడిది, సోకొకడిది అన్నట్లు ఉంది అధ్యక్షా. అలా కాకుండా మీరు నిధులు కేటాయించవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

1.30 - 1.40 మ. **SRI MOZAM KHAN (BAHADUR PURA):-** Janab Deputy Speaker Sir, I take the opportunity to participate in the Short Discussion on the Palle Pragathi and Pattana Pragathi. As Municipal Administration Minister Mr. K Taraka Rama Rao saheb has pointed out in the note on Pattana Pragathi, there has been rapid growth of urban areas since the formation of the Telangana State in 2014.

As per 2011 Census, 41 per cent of the State's population lives in urban areas and this proportion is touching 50 per cent now. At the time of the formation of Telangana State, there were only 62 Municipalities and 6 Municipal Corporations. Today, there are 13 municipal corporations and 129 municipalities spread across the State. Telangana Government has created 21 new municipalities and 7 new municipal corporations in Rangareddy, Medchal-Malkajgiri districts on the periphery of the GHMC. The string of the municipal

corporations around Hyderabad include Badangpet, Meerpet, Boduppal, Bandlaguda Jagir, Jawaharnagar, Nizampet and Peerzadiguda.

Sir, the newly formed municipalities include Jalpally, Kothur, Narsingi, Shamshabad, Shankarpalle, Tukkuguda, Manikonda, Dundigul, Kompally, Madhapur and Thumkunta. We welcome the formation of these new municipalities and municipal corporations and on the periphery of GHMC area.

I would like to point out that most of the newly formed municipal corporations and municipalities are fast growing urban areas but in terms of civic infrastructure and facilities for the residents they are only like overgrown villages.

They lack infrastructure such as sewerage lines, storm water drains, internal roads, street lighting, civic offices and other facilities. Sir, under Mission Bhagiratha, areas in these newly formed municipal bodies have been provided with small reservoirs and pipelines for the provision of water supply. Some areas under these municipalities within the Outer Ring Road have been provided water supply network by the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board.

Elections have been conducted for these municipalities and corporations and the elected bodies are functioning but they lack adequate financial income to take up the civic infrastructure works in the sprawling areas which are brought under their purview.

To ensure planned development of the urban areas, the Telangana Government has State taken up Pattana Pragathi programme. I would like to know what is the progress achieved under various schemes during the four rounds of Pattana Pragathi programme. We welcome the plans of Municipal Administration Department for construction of integrated vegetable and non-veg markets, garbage dump yards, plant nurseries, public toilets, cremations, and burial grounds and development of parks and nurseries in all urban local bodies other than the GHMC.

صاحب! آپ کو خود بھی معلوم ہے کیونکہ آپ حیدرآباد میں رہتے ہیں، کہ اطراف کے جتنے بھی municipalities اور municipal corporations بنائے گئے ہیں، حکومت کی جانب سے یہ ایک اچھا کام کیا جارہا ہے۔ جس میں گاؤوں میں شمشانوں کے لئے بھی زمین دی جارہی ہے۔ صاحب، اسی گاؤں میں مسلمان بھی رہتے ہیں۔ آپ شمشان گھاٹ کے ساتھ قبرستان کے لئے بھی جگہ دیجئے۔ آج کسی کے گھر میں موت ہوجاتی ہے تو چھوٹے چھوٹے گاؤوں میں لوگ پریشان ہوجارہے ہیں۔ ان کو دفن کرنے کے لئے قبرستان نہیں ہے۔ اسی طرح شہر میں بھی کئی جگہ تدفین کے لئے بہت تکلیف ہورہی ہے۔ ہمارے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب کی نمائندگی پر شہر کے مضافات میں 150 ایکڑ زمین دی گئی تھی۔ حالیہ عرصہ میں کووڈ کی وجہ سے 400 سے زائد افراد کا انتقال ہوگیا تھا تو قبرستان کی وہ جگہ کام آئی اور میتوں کو وہاں پر دفن کیا گیا۔ اس کے علاوہ آپ نے جو municipal corporations بنائے ہیں، وہاں حکومت کی کافی زمینات ہیں۔

کتہ پیٹ فروٹ مارکٹ کو اچانک بند کردیا گیا ہے۔ ان تاجروں کا مال اور سامان وہاں پر رکھا ہوا تھا جس سے ان کا لاکھوں روپے کا نقصان ہوا اور کئی لوگ بے روزگار ہوگئے ہیں۔ میں آپ کے ذریعہ بلدیہ کے منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ آپ اچانک وہاں جا کر قفل لگادیں تو یہ کیسے ہوسکتا ہے؟ آپ ان کو چھ مہینے کا وقت دیجئے۔ وہ ایک مارکٹ ہے۔ حیدرآباد شہر چھوٹا شہر نہیں ہے۔ یہ ایک بہت بڑا شہر ہے اور سارے شہر کا فروٹ وہاں سے نکلتا ہے۔ آپ کا اچانک وہاں جا کر اس مارکٹ کو لاک کرکے یہ کہنا کہ آپ لوگ 28 کلومیٹر دور چلے جائیے اور وہاں فروٹ مارکٹ بنائیے، ایسا نہیں ہوسکتا۔ وہاں سے 16 کلومیٹر آگے کوہیڑا ہے۔ ہمارے جعفر حسین معراج صاحب نے وقفہ صفر میں اس فروٹ مارکٹ کو وہاں پر منتقل کرنے کی بات کی تھی۔ آپ ان کو وہاں پر منتقل کیجئے اور ان کو چھ مہینے کا وقت دیجئے۔ آپ بولئے کہ آپ کو جو بھی تعمیرات کرنا ہے اور شیڈس ڈالنا ہے، آپ برابر وہ کام کیجئے ہم چھ مہینے کے بعد اس مارکٹ کو منتقل کرنے والے ہیں، فروٹ مارکٹ کے جتنے associations ہیں اور جتنے تاجر ہیں آپ ان کیلئے ایسا اعلان کیجئے۔ ہزاروں غریب لوگوں کا روزگار اس پر منحصر ہے۔ وہ لوگ اپنی پوری تیاری کرکے منتقل ہونا چاہتے ہیں۔ یہ حکومت کے لئے بھی اچھا ہے اور وہاں کے تاجروں کے لئے بھی اچھا ہے۔

صاحب! میں بیس سال سے یہاں اسمبلی میں ایم ایل اے ہوں۔ ہمارے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب ہر سیشن میں یہاں پر کھڑے ہوکر اوقافی جائیدادوں کے تحفظ کی بات کرتے آئے ہیں۔ چاہے وہ حکومت آندھراپردیش ہو یا موجودہ حکومت تلنگانہ ہو، ہمارے اکبرالدین اویسی صاحب بار بار یہ کہتے آئے ہیں کہ نہ صرف شہر کی حد تک بلکہ اطراف کے جو municipalities and municipal corporations ہیں، وہاں پر کروڑوں روپے کی اوقافی جائیدادوں پر قبضہ کیا جارہا ہے کیونکہ وہاں پر نگرانی برابر نہیں ہورہی ہے۔ میں آپ کے ذریعہ بلدیہ کے منسٹر صاحب سے اور حکومت سے کہنا چاہتا ہوں کہ آپ اوقافی جائیدادوں کی حفاظت کیجئے۔

In this backdrop, I would like to request the Municipal Administration Minister saheb that there should be a closer coordination among all these peripheral municipal corporations and municipalities so that the entire HMDA area inside and outside the Outer Ring Road gets orderly and systematic development of all civic amenities.

صاحب! آپ بھی شہر کے ایم ایل اے ہیں، آپ واقف ہیں کہ آپ کے حلقہ اسمبلی میں کس طریقہ سے عوام کو پانی کی تکلیف ہو رہی ہے۔ حکومت نے اعلان کیا ہے کہ ہر گھر کے لئے بیس ہزار لیٹر پانی مفت دیا جائے گا۔ ایم آئی ایم اس اعلان کا خیر مقدم کرتی ہے۔ ہم اس کی تائید کرتے ہیں۔ تلنگانہ کی عوام کے لئے حکومت ایک بہترین کام کر رہی ہے۔ عوام کو مفت پانی دینے حکومت کی نیک نیتی ہے مگر انتظامیہ کی یہاں پر خامیاں ہیں۔ جیسے میرے حلقہ اسمبلی میں مثال کے طور پر گنٹہ شاہ بابا درگاہ ہے، فاطمہ نگر ہے، فاروق نگر ہے اور اچھی ریڈی نگر وغیرہ ہے۔ اسی طرح دیگر حلقے جیسے ملک پیٹ، چندرائن گٹہ، یاقوت پورہ، آصف نگر، کاروان وغیرہ ہیں اور آپ کا حلقہ اسمبلی بھی ہے، وہاں پر محکمہ واٹر ورکس والے جا رہے ہیں اور کہہ رہے ہیں کہ آپ کے گھر کے دستاویزات دیجئے۔ پرانے شہر میں تقریباً 80% دستاویزات notarized documents ہیں۔ ہمارے سی ایم صاحب یہاں پر تشریف فرما ہیں۔ جناب اکبر الدین اویسی صاحب نے اسی ایوان میں سی ایم صاحب سے گزارش کی تھی کہ آپ notarized documents کو registered documents کی طرح treat کیجئے۔ سی ایم صاحب نے ایک اچھی بات کہی تھی کہ ان شاء اللہ تعالیٰ میں برابر اس چیز پر غور کروں گا اور یہ کام برابر کرواؤں گا۔ محکمہ واٹر ورکس والے جا کر کہہ رہے ہیں کہ ہم آپ کے notarized documents کو نہیں مانتے، ہمیں registered documents چاہئے، عوام یہ سب چیزیں کہاں سے کرے گی؟ حکومت چاہ رہی ہے کہ ہر گھر کو بیس ہزار لیٹر مفت پانی ملے، مگر عہدیدار عوام کو وہ فائدہ حاصل کرنے سے روک رہے ہیں۔ آؤٹر رنگ روڈ کے پاس multi storeyed buildings ہیں، وہاں ایک اپارٹمنٹ 5-6 کروڑ روپے میں فروخت ہو رہا ہے۔ ایک اپارٹمنٹ جیسا کہ ایوان ہے، آپ دیکھیں گے کہ وہاں پر 400 اپارٹمنٹس ہیں۔ محکمہ واٹر ورکس کے عہدیدار 400 اپارٹمنٹس کو counting میں لا کر فی اپارٹمنٹ بیس ہزار لیٹر کے حساب سے پانی سربراہ کر رہے ہیں۔ ایک چھوٹے گھر والا جس کے پاس notarized document ہے، اس کو یہ کہہ کر پانی دینے سے انکار کر دیا جا رہا ہے کہ تمہارے پاس registered document نہیں ہے۔ حکومت چاہ رہی ہے کہ عوام کو فائدہ ہو، وہ فائدہ عوام تک برابر پہنچنا چاہئے، ہماری یہ خواہش ہے۔

Sir, the State budget for 2021-22 has allocated Rs.15,030 crores for Municipal Administration and the Urban Development.

Coming to Palle Pragathi I would like to state that the State has taken up reforms by creating 23 new districts, 30 new revenue divisions, 132 new mandals and 4061 gram panchayats. New Panchayat Raj Act has been enacted to address the problems faced by the people in rural areas and to ensure corruption free administration.

1.40 మ. Sir, the State Government has decided to provide matching grants to the rural local bodies on par with the Central Finance Commission Grants.

We welcome the Palle Pragathi initiative of the Government to provide all basic amenities in the villages, including a Dump yard, a Tractor to transport the garbage, a park and cremation ground or graveyard.

I request the Government to allot lands for graveyards in the villages where the muslim minority population is substantial.

I would like to raise the issues, which many citizens are facing in the GHMC area and other towns and cities in the State.

In GHMC area, we have almost 20-22 lakh properties out of which only about 15 lakh properties are assessed for property tax.

صاحب! ایم آئی ایم کی جانب سے میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ بی آر ایس کے لئے عوام آگے بڑھ کر درخواستیں دے چکی ہے اور لاکھوں کی تعداد میں بی آر ایس کی درخواستیں وصول ہوئی ہیں۔ اس سے حکومت اور بلدیہ کو فائدہ ہو سکتا ہے۔ آپ بی آر ایس کھول کر ایک time limit رکھئے۔ آپ بولئے کہ جتنی درخواستیں آئی ہیں، ہم یہ time limit دے رہے ہیں اور ایک مرتبہ موقع دے کر ختم کر دیں گے۔ اس سے حکومت اور بلدیہ کو revenue حاصل ہوگی۔ آج بلدیہ میں جو مالی مشکلات ہو رہے ہیں اور فنڈس کا جو problem ہو رہا ہے، اس سے بھی آپ کو تھوڑی راحت مل سکتی ہے اور تھوڑا فائدہ ہو سکتا ہے۔

The assessed properties include 12 lakh residential premises, 2.5 lakh non- residential (commercial) properties and 50 thousand mixed properties. This means that there are almost 5 lakhs to 7 lakhs properties, which are still un-assessed. Most of the un-assessed properties include properties, which may have been

constructed by not following legal parameters and do not have sanctioned layouts and the building permissions. Some of these do not have titles and registered sale deeds. Such properties, which have been constructed without obtaining building permissions or layout permissions from the municipal or local authorities, also notarized titles or sale deeds.

I am sure that apart from the GHMC area, all the municipalities and municipal corporations across the State may have lakhs of such un-assessed properties, which are constructed without the building permissions and layout permissions from the concerned authorities or whose titles or sale deeds may be based on notarized titles or sale deeds.

The municipal corporations and the municipalities in the State have to take up surveys of properties to identity the un-assessed properties, under-assessed properties and properties with actual change of land use (commercial properties shown as residential premises) to bring them into property tax net, to reassess the tax of under-assessed properties and to check the change of land use etc.

A number of properties in the GHMC area also do not have proper land records or link documents and they have been built on the encroached private or Government lands. They have also not been regularized under G.Os. No. 58 and 59 for land regularization issued by Telangana Government in December 2014.

When the new revenue bill, Panchayat Raj and Municipal amendment bills were discussed in this House last year, we had requested the Hon'ble Chief Minister, KCR saheb to come up with a comprehensive scheme for land regularization, layout regularization, building regularization for properties in the urban areas of the State including GHMC at nominal rates as a one-time opportunity. We had also requested KCR saheb to announce another comprehensive scheme for the registration of all the notarized and unregistered properties in the urban areas of the State including the GHMC, at nominal rates on the lines of Saada Bainama.

I would like to point out that in these turbulent times when COVID-19 pandemic has affected the financial status of almost everyone- the poorest of the poor, labourers, daily wage earners, hawkers, businessmen, entrepreneurs, the salaried class and the middle and upper class no one has the resources to shell out large sums of money for regularization of their properties under LRS, BRS, land regularization and registration of their properties.

The new Revenue legislation has been welcomed by the masses in the villages but the urban residents have their apprehensions of its fall-out on them and their properties.

I would, therefore, request the Hon'ble Chief Minister saheb to once again reassure the urban residents and remove their apprehensions by announcing these two comprehensive schemes, which I have suggested.

صاحب! سی ایم صاحب اور متعلقہ منسٹر صاحب یہاں موجود ہیں۔ میں آخر میں یہی کہوں گا جو ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے کہا تھا کہ اوقافی جائیدادوں کے سلسلہ میں سی بی آئی یا سی آئی ڈی یا ہائی کورٹ کے سٹنگ جج کے ذریعہ انکوائری کی جانی چاہئے۔ یہ ایک بہت اہم مسئلہ ہے۔ میری حکومت سے خاص طور پر گزارش ہے کہ وہ فوری اس چیز کو کروائے۔ شکریہ صاحب۔

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎమ్. రఘునందన్ రావు (దుబ్బాక):- అధ్యక్షా, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత మూడు రోజుల క్రితం జరిగిన సభలో కానీ, నేటి సభలో కానీ కేంద్రం ఇచ్చే నిధులు, రాష్ట్రాలు ఇచ్చే నిధులంటూ ప్రత్యేకంగా ఏమి ఉండవు. దీని పట్ల సభ్యులకు కొంత అవగాహన ఉండాలని ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. బయట కొన్ని సందర్భాలలో రాష్ట్రప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల పైచిలుకు కడుతున్నది, లక్షా యాభై కోట్ల రూపాయలు మాత్రమే కేంద్రం నుంచి తిరిగి వస్తున్నదని

అంటే, కేంద్రం నుంచి నిధులు రావడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి. ముఖ్యమంత్రిగారు వారికి ఉన్న సుదీర్ఘ అనుభవంతో డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్ విషయంలో గతంలో యు.పి.ఏ ప్రభుత్వం ఉన్నప్పుడు కేవలం 30శాతం నిధులను మాత్రమే రాష్ట్రాలకు ఇస్తే వాటిని 42శాతానికి పెంచి రాష్ట్రాలకు వచ్చే పన్నుల వాటాను పెంచింది నరేంద్రమోదిగారి ఎన్‌డిఏ ప్రభుత్వమని గతంలో ఒక సభలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు నేను విన్నాను. వివిధ పథకాల క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కానీ, ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పిన ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే వాటా విషయంలో నాకంటే ముందు మాట్లాడిన కొంతమంది గౌరవ సభ్యులు గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న నర్సరీల విషయంలో, గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న పనులకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా మాత్రమే పనులు జరుగుతున్నాయని గ్రౌండ్ లెవల్‌లో మాకు సర్పంచులు చెబుతున్నారు. కేంద్రం ఫైనాన్స్ కమిషన్ ద్వారా ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు కలుపుతున్నదనే వార్తను ఈ మధ్య కొన్ని దినపత్రికలలో చూశాము. రాష్ట్రంలో ఉన్న 12769 పంచాయతీలకు గానూ ప్రతి నెలా రూ.339కోట్లు టంఛన్‌గా పడుతున్నాయని చెబుతున్నారు. ఇందులో నుంచి 15వ ఫైనాన్స్ కమిషన్ క్రింద నుంచి రూ.220కోట్ల నిధులు వస్తున్నాయి. దానికి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ రూ.119కోట్లు ఇస్తున్నదని కొన్ని దినపత్రికలలో కొందరు మంత్రుల స్టేట్‌మెంట్లను సభ బయట చూడడం జరిగింది. ఈ విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు క్లారిటీ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అంశానికి వస్తే భారతీయ జనతా పార్టీ తరఫున కొన్ని సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేయాలనుకుంటున్నాను. మిషన్ భగీరథ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. గ్రామాలలో గ్రామపంచాయతీలు కష్టపడి ఏదో రకంగా వేసుకున్న సి.సి.రోడ్లు మరియు ఇతరత్రా రోడ్లను సంబంధిత కాంట్రాక్టరు వచ్చి రోడ్డును త్రవ్వి పైపులైను వేసి రోడ్డును పూర్తి చేయకుండా అలానే వెళ్లిపోయారు. ఆ రోడ్ల నిర్వహణ ఎవరు చేస్తారు, త్రవ్విన సిమెంటు పోర్షన్‌ను మళ్లీ తిరిగి ఎవరు వేయాలని కాంట్రాక్టర్లను అడిగితే వారి నుంచి తగిన సమాధానం రావడం లేదు. ఇందుకు అసలు కారణం ఏమిటని సంబంధిత అధికారులను అడిగాను. గత సభలో ముఖ్యమంత్రిగారు ఒక సూచన చెప్పారు. మీరు కొత్తగా వచ్చిన సభ్యులు కాబట్టి, చదివి నేర్చుకుని రమ్మని చెప్పారు. అధికారులు ఏమి చెప్పారంటే, operation and maintenance rules దీనికి సంబంధించి గైడ్‌లైన్స్ ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం నుంచి రాని కారణంగా త్రవ్విన సి.సి రోడ్లను కాంట్రాక్టర్ వేయాలా, గ్రామ పంచాయతీ నిధులతో వేయాలా అనే అంశంలో మాకు ఇంకా క్లారిటీ రానందున అవస్థలు పడుతున్నాము. నిధులు ఇచ్చి ఉంటే సంతోషం. ఒక వేళ నిధులు ఇవ్వకపోతే మిషన్ భగీరథకు సంబంధించిన operation and maintenance rules కి సంబంధించిన గైడ్ లైన్స్‌ను సాధ్యమైనంత త్వరగా ఇప్పించి గ్రామాలలో కాంట్రాక్టర్లు త్రవ్విన సి.సి. రోడ్లను వారిచేతనే వేయిస్తే బాగుంటుందని రాష్ట్రప్రభుత్వానికి సూచిస్తున్నాను.

1.50 మ. రెండవది, ఉజాల పథకంలో భాగంగా ప్రతి స్థంభానికి ఒక ఎల్ఇడి బల్బు ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసింది. తర్వాత రాష్ట్రప్రభుత్వం ప్రతి జిల్లాను ఒకటి, రెండు సంస్థల ద్వారా టెండర్లు పిలిచి ఆయా సంస్థలతో అగ్రిమెంట్‌లు చేసుకోవడం జరిగింది. పోయిన డిసెంబర్ 2020 వరకు మా సిద్దిపేట, మెదక్ జిల్లాలు ఆ కాంట్రాక్టింగ్ ఏజెన్సీతో అగ్రిమెంట్‌ను పూర్తి చేసుకున్నప్పటికీ ఈరోజు వరకు ఆ సంస్థలు గ్రామ పంచాయతీలకు ఎల్ఇడి బల్బులను ఇవ్వడం లేదు. ఏ ఏ సంస్థలైతే సంబంధిత జిల్లా జిపిలతో సంతకాలు చేసుకుని, అగ్రిమెంట్‌లు ఎంటరైనాయో, ఆయా సంస్థలతో ఎల్ఇడి బల్బులు వెంటనే గ్రామ పంచాయతీలకు ఇప్పించవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకో విషయం ఏమిటంటే, సర్పంచులతోపాటు నిధులు దుర్వినియోగం కాకూడదనే ఒక మంచి ఆలోచనతో రాష్ట్రప్రభుత్వం ఉప సర్పంచులకు కూడా చెక్ పవర్‌ను ఇవ్వడం

జరిగింది. ఉప సర్పంచ్‌కి చెక్ అనే హక్కును కల్పించారు గాని వారికి ఉన్న బాధ్యతలు ఏంటి, వారు ఎన్ని రోజులకు చెక్ మీద సంతకం పెట్టాలి, ఒకవేళ సంతకం పెట్టకపోతే మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు సర్పంచ్ గారు వేరు వేరు చోట్ల నుంచి తీసుకువచ్చి చేసిన ఈ పనులకు బిల్లులు రాక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ ఉప సర్పంచులకు ఇచ్చిన హక్కులతోపాటు, వారి బాధ్యతలను కూడా క్యాటగిరి వైజ్‌గా డివైడ్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ చెక్ ఉప సర్పంచ్ గారి దగ్గరికి వచ్చినట్లయితే గ్రామ సభలోనో లేక గ్రామ పంచాయతీలో చర్చించిన తర్వాత బిల్లు పాస్ చేయవలసిన సందర్భంలో వారు చెక్ మీద సంతకం పెట్టకపోతే, ఎన్నిరోజులలో పెట్టాలనే విషయంలో స్పెసిఫిక్‌గా పంచాయతీరాజ్ చట్టంలో ఎక్కడా కూడా గైడ్‌లైన్స్ లేవు. దానికి కూడా ఒక టైమ్ ఫ్రేమ్ ఫిక్స్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వం గొప్పగా చెబుతున్న ప్రతి పంచాయతీకి వచ్చిన ట్రాక్టర్ విషయంలో నా కంటే ముందు ఒకరిద్దరు గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఎక్కడైతే ఇంటి పన్నులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతరత్రా పన్నులు వచ్చేటివి పొటెన్షియాలిటి ఉన్న గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్ కట్టడం సులభతరమవుతుంది. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పోతుంది. కాని చిన్న పంచాయతీలలో ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్ విషయంలో సర్పంచులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీని విషయంలో రాష్ట్రప్రభుత్వం 3,146 తండాలను కొత్తగా పంచాయతీలు చేయడం జరిగింది. కొత్తగా ఏర్పాటైన ఈ పంచాయతీలలో అక్కడి సర్పంచులు 500లు లేదా 700 మంది జనాభా కలిగిన తండాలలో ఆ ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్‌ను కట్టడం, ట్రాక్టర్‌ను మెయిన్‌టెనెన్స్ చేయడమనేది ఆ పంచాయతీలకు ఇబ్బందవుతోంది. కాబట్టి కొత్తగా పంచాయతీలు చేసిన 3,146 తండాలకు రాష్ట్రప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులలో నుంచి ప్రతి నెలా కొంత ప్రత్యేకంగా ఈ ట్రైబల్ సర్పంచులు ఉన్న ప్రాంతాలకు ఇవ్వడానికి అవకాశముంటే, పరిశీలించి చిన్న పంచాయతీలు ఉన్న సర్పంచులను ఆదుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శానిటేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ క్రింద వచ్చిన టాయిలెట్‌ల నిర్మాణంలో గాని ఇతరత్రా విషయంలో కొంత పురోగతి గ్రామాలలో కనిపించినప్పటికీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విషయంలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో అది NREGS నిధులా, లేక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందా తరువాత ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేస్తానని చెప్పారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విషయంలో కొంత ప్రణాళిక మన దగ్గర కనబడుతుంది. కాని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అసలు సమస్య లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్. ఊరిలో ఉన్న చివరి ఇంటి వరకు మోరీలు కట్టి, వాటిని వదిలివేస్తున్నాము. ఆ నీళ్లు ఎటు పోవాలి? ఊరు దాటినంక ఊరికి రెండు సైడ్‌లలో పెద్ద మురికి గుంతలు ఏర్పాటై, వాటి నుంచే రోగాలు ప్రబలడానికి ఆస్కారముంది. Community Soak Pit ఏర్పాటు చేసినా ఒక 30 % of the Liquid Water మాత్రమే ఆ Community Soak Pit లోపల స్టోర్ చేసి, దానిని కాపాడటానికి అవకాశముంటుంది. గ్రామ పంచాయతీల నుండి వచ్చిన మిగతా 70% of the drain waterకి ఒక శాశ్వత పరిష్కారాన్ని కల్పించడానికి ఆలోచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మున్సిపాలిటీలలో అయితే ఎస్‌టిపిలు పెడుతున్నారు. మురుగు నీటిని శుద్ధి చేసే కార్యక్రమం చేస్తున్నారు. 2000 నుంచి 5000 వరకు జనాభా ఉన్న గ్రామ పంచాయతీల విషయంలో మురుగు నీటి విషయంలో మనకు ఒక మేనేజ్‌మెంట్ సిస్టం లేకపోవడం వలన అనేక రోగాలు ప్రబలడానికి ఆస్కారముంది. మండల కేంద్రాలలో ఈ పరిస్థితి ఇంకా ఎక్కువ అవుతోంది. ఆ మురుగు కాలువలన్నీ కలిసి ఒక చిన్న చెరువులాగా తయారవుతోంది. లేకపోతే సమీపంలో ఉన్న చెరువులోకి ఈ మురికి కాలువలన్నింటినీ మళ్లించడం వల్ల ఆ చెరువులు కూడా పాడై పోవడానికి ఆస్కారముంది. కాబట్టి ఏ రకంగా మున్సిపాలిటీలలో ఎస్‌టిపిల వ్యవస్థ గురించి మున్సిపల్ అధికారులు ఆలోచిస్తున్నారో, ఎక్కువ మంది

జనాభా ఉన్న మండల కేంద్రాలలో ఎస్‌టిపికి సంబంధించిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ఏమైనా అవకాశముంటే, పంచాయతీరాజ్ చట్టంలో ఎస్‌టిపిల కోసం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రతి మండల కేంద్రంలోని ఒక్కొక్క ఊరిలో ఒకసారి సోమవారమని , ఒకసారి మంగళవారమని వారాంతపు సంతలు జరుగుతూ ఉంటుంది. వివిధ గ్రామాల నుంచి ఆ సంతలో దొరికే వివిధ వస్తువులను కొనుగోలు చేయడానికి వచ్చిన స్త్రీ, పురుషులందరికీ జరుగుతున్న ఇబ్బందుల గురించి మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. పబ్లిక్ యూజ్ కోసం ఉన్న టాయిలెట్‌లు అనేవి మండల కేంద్రంలో లేవు. దీనికి బేసిక్ ప్రాబ్లమ్ ఏమి వస్తుందంటే, టాయిలెట్ నిర్మాణానికి కావలసిన స్థలం లేదు. పల్లె ప్రకతి వనాల కోసం, ఇతరత్రా వాటికోసం స్థలాలను మనం కష్టపడి సమీకరిస్తున్నాం. 2000, 3000 జనాభా ఉన్న చిన్న చిన్న గ్రామ పంచాయతీలలో ఎక్కడ స్థలం అందుబాటులో ఉంటే, అక్కడ మేము village huts కడుతున్నాం. మండల కేంద్రంలో స్థల సేకరణ అనేది సమస్య అవుతుంది కాబట్టి, సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించి, ప్రతి మండల కేంద్రంలో ఒక 30 షాప్స్‌తో వచ్చే village hut నిర్మాణానికి స్థల సేకరణ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మండల కేంద్రంలో వారాంతపు సంత జరిగే ప్రదేశంలో స్త్రీ, పురుషులకు వేరు వేరుగా టాయిలెట్‌లు కట్టిస్తే బాగుంటుందనేది నా సూచన. ఎందుకంటే అక్టోబర్ 02, 2018 నాటికే ODFగా (Open Defecation Free) లేనటువంటి రాష్ట్రంగా డిక్లేర్ చేశాం. కాని 2000, 3000, 5000 జనాభా ఉన్న గ్రామాలలో ఎవరైన షుగర్ పేషెంట్స్‌గాని, ఇతరత్రా వ్యక్తులు గాని గ్రామాలలో తిరిగినా, లేదా మండల కేంద్రంలోని బహిరంగ ప్రదేశాలలో తిరిగినా గాని, పేరుకేమో 'బహిరంగ మల విసర్జన లేనటువంటి గ్రామాలు మావి' అని ఊరి బయట బోర్డు పెడుతున్నాం. కాని 2000, 3000, మంది ఉన్న జనాభా షాపులు, మార్కెట్లకి, సంతలకు వచ్చినప్పుడు టాయిలెట్‌లు లేకపోవడం వల్ల ఇబ్బందవుతుంది. కాబట్టి ODFగా గుర్తించిన గ్రామ పంచాయతీలలో వెంటనే వారాంతపు సంతలకు స్థలం, అలాగే village hutలు మరియు టాయిలెట్‌ల నిర్మాణాలు జరిగే విధంగా చూడాలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వీటి మెయిన్‌టెనెన్స్‌కోసం వారాంతపు సంతలో Tai Bazaar అని వేలం వేస్తారు. గ్రామ పంచాయతీ Tai Bazaar వసూలు చేస్తుంటుంది. ఇక్కడ వారాంతపు సంతలో కట్టిన టాయిలెట్స్ నిర్వహణ కోసం ఎవరినైన ఒకరిని పర్మినెంట్‌గా పెట్టి, వారికి ఈ Tai Bazaar ద్వారా వస్తున్న డబ్బులలో కొంత డబ్బును వారికి ఇచ్చి ఉపయోగిస్తే బాగుంటుందని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. దీని విషయంలో చిన్న అనుమానం, క్లారిటీ కావాలని చాలా మంది జిల్లా అధికారులను నేను మాట్లాడుతున్న సందర్భంగా చెప్పడం జరిగింది. మార్చి 31, 2021 వరకు అది Fifteenth Finance Commission నిధులా, State Finance Commission నిధులా పక్కన పెడితే యావరేజ్ పర్ హెడ్‌కి వచ్చిన నిధులు రూ.134/-లు గ్రామ పంచాయతీకి రీచ్ అయినాయి. కాని ఏప్రిల్ 01, 2021 నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల గ్రామ పంచాయతీలలో జమ అయిన నిధులలో రూ.134/-లను రూ.99/-లకు తగ్గించిన మాట వాస్తవమేనా? ఒకసారి దయయుంచి గౌరవ మంత్రి గారు చెప్పవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి కార్యక్రమానికి సంబంధించి చాలా చోట్ల వేలాడుతున్న కరెంటు వైర్లు, వంగిపోయిన స్తంభాలు, 20 సంవత్సరాల అయినా కొత్తగా వేయని తీగల వల్ల గ్రామాలలో ఇబ్బందులు వస్తున్నాయి. మొన్న మా దుబ్బాక నియోజక వర్గంలో వినాయక చవితి పండుగ రోజు వేలాడుతున్న విద్యుత్తు తీగల వల్ల ఒక ట్రాక్టర్‌లో తీసుకువెళుతున్న వినాయకుడి విగ్రహానికి షాక్ తగలడం వల్ల పక్కనే ఉన్న 23 సంవత్సరాల వయసు ఉన్న ఒక ఇంజనీరింగ్ విద్యార్థి చనిపోవడం జరిగింది. పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వం చాలా స్పష్టంగా కొత్త స్తంభాలు, మిడిల్ పోల్స్‌ను ఏర్పాటు చేయండి, లూపింగ్ ఉన్న లైన్స్‌ని

రెక్టిఫై చేయండి, అవసరమున్న చోట కొత్త వైర్లను మార్చండని చెప్పడం జరిగింది. కాని ఈ ఎలక్ట్రిసిటీ సంస్థని డివైడ్ చేసి మనం జెన్‌కో, ట్రాన్స్‌కోలుగా విభజించిన తర్వాత అక్కడ ఉన్న అధికారులు కేవలం సూపర్‌వైజింగ్ అథారిటిగా మాత్రమే పని చేస్తున్నారు. మిగతాదంతా పోల్స్ వేయాలన్నా, కరెంటు వైర్లు లాగాలన్నా ఆ పనులు కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల వాళ్లు సార్, మాకు 100 స్తంభాలు కావాలని డిమాండ్ వస్తే, కేవలం మాకు 10 స్తంభాలు మాత్రమే వచ్చాయి, దీనివల్ల మేము రీప్లేస్ చేయలేకపోతున్నామని చెబుతున్నారు.

2.00 మ. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో భాగంగా గ్రామాలలో ఎన్ని పోల్స్ కావాలని వచ్చిన డిమాండ్‌ను బట్టి వాటన్నింటిని వెంటనే మంజూరు చేయాలని, అలాగే లూపింగ్ ఆఫ్ లైన్స్ తొందరగా పూర్తి చేసినట్లైతే గ్రామాలలో విద్యుత్తు షాక్‌తో చనిపోయారనే అపవాదు రాకుండా ఉంటుందని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తగా ఏర్పాటైన 3,146 గ్రామ పంచాయతీలలో ఒక్క సైడ్ డ్రైన్ కూడా నూతనంగా నిర్మించలేని పరిస్థితి ఉంది. గ్రామ పంచాయతీలకి నిధుల కొరత వల్ల వారు నిర్మించలేకపోతున్నారు. ఈ 3,146 తండాల గ్రామ పంచాయతీలలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను డైవర్ట్ చేసి, ప్రతి తండాలో అవసరమైన డ్రైన్స్‌తోపాటు, ప్రతి తండాకి పది లక్షల రూపాయలు విలువ చేసే సిసి రోడ్లను, ఆయా గ్రామ పంచాయతీల అవసరాల దృష్ట్యా వాడుకునే విధంగా తండాల పంచాయతీలకు అనుమతించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకటి రెండు సందర్భాలలో గ్రామీణ ప్రాంతాలను సందర్శించినప్పుడు పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి కంటే ముందు మన ఊరు మన ప్రణాళిక గురించి చెబుతూ, ఒక సందర్భంలో గంగదేవిపల్లికి గౌరవ ముఖ్యమంత్రిగారు విజిట్ చేశారు. ఆ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలను మరియు అధికారులను ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు అడ్రస్ చేశారు. ఆ సందర్భంగా నాకు గుర్తున్నంత వరకు if I am wrong, I may be corrected అధ్యక్షా. ఆ రోజు గ్రామస్తుల నుంచి గౌరవ ముఖ్యమంత్రిగారికి వచ్చిన వినతి పత్రాలు వాటి విలువను లెక్కించినప్పుడు సుమారు ఏడు కోట్ల రూపాయల అంచనా గా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి గ్రామ సభలో అక్కడి గ్రామస్తులు తీసుకువచ్చారు. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు – మీరు అడిగిన డబ్బులు కాక అదనంగా ఇస్తాను అని ప్రకటించారు. సుమారు పది కోట్ల రూపాయలతో గంగదేవిపల్లె గ్రామాన్ని నేను అభివృద్ధి చేస్తానని ఆ గ్రామ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు నాకు గుర్తుకు ఉంది. ఒకవేళ అది నిజమైతే, లేదా వారు ప్రకటించింది, పది లక్షల రూపాయలా, ఏడు లక్షల రూపాయలా? Subject to correction అధ్యక్ష, వారు ప్రకటించిన నిధులను ఆ గ్రామ పంచాయతీలకు పంపించారా, పంపించినట్లైతే అక్కడ జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేస్తే మేము కూడా కొన్ని గ్రామాలని దత్తత తీసుకుని ఆ విధంగా అభివృద్ధి పరచుకోవడానికి అస్కారం ఉంటుందని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(Hon'ble Speaker in the Chair)

గ్రామ పంచాయతీలకి ప్రత్యేక నిధుల వ్యవస్థ ఉందా, లేదా అనే అంశం గురించి, స్థానిక స్వపరిపాలన సుపరిపాలన బాగుండాలి. పంచాయతీలు బాగుండాలని అనుకున్నప్పుడు చివరగా ఒక మాట తమరి ద్వారా తెలియజేస్తాను, గ్రామ పంచాయతీలో ఆబాదీ స్థలాలు, కొన్ని గ్రామ కంఠాల స్థలాలు ఉన్నాయి. వీటి విషయంలో రిజిస్ట్రేషన్, ధరణి చట్టం వల్ల లేదా ఇతరత్ర కారణాల చేత ఈ ఆబాదీ స్థలాలు, గ్రామ కంఠాలలో ఉన్న స్థలాల రిజిస్ట్రేషన్ గురించి గ్రామ కార్యదర్శిలు, సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారు.

MR. SPEAKER:- Please conclude.

శ్రీ ఎం. రఘునందన్ రావు:- అధ్యక్ష, ఈ ఆబాదీలు, గ్రామ కంఠాలకి సంబంధించి స్థలాల విషయంలో గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు ఇచ్చి వీటిని రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం ఉంటే దానికి ధరణి చట్టంలో వెసులుబాటు కల్పించాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇల్లు పథకాన్ని ఈ సంవత్సరం ఆపి వచ్చే సంవత్సరం నుంచి ఎవరి స్థలాలలో వారికి ఇల్లు నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని బడ్జెట్ సమావేశాల నుంచి జరుగుతున్నాయి. ఆ పథకం త్వరలోనే ప్రారంభమవుతుందని మేము ఆశపడుతున్నాం. పల్లెటూళ్లలో ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేని వారు అనేక మంది నిరుపేదలు ఉన్నారు. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి అప్పీల్ చేస్తున్నాను, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వమే భూములు కొనుగోలు చేసి సుమారు నలభై లక్షల మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చినట్లు పేపర్లలో చూశాము. కాబట్టి, ఈ ఆబాదీ, గ్రామ కంఠ భూములను ప్లాట్లుగా విభజించి ఆయా గ్రామాల్లో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకి ఇవ్వడానికి అవకాశం ఉంటే దయచేసి వాటిని పేద ప్రజలకు ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని అప్పీల్ చేస్తున్నాను. ఒక వేళ అలా సాధ్యం కాకపోతే రాష్ట్ర ప్రభుత్వమే స్వయాన ఏ గ్రామంలో వీలైతే ఆ గ్రామంలో ఎంత మందికి అవసరమైతే అంత మందికి ఇండ్ల స్థలాల కోసం ప్లాట్లు కొనిచ్చి ఇచ్చినట్లైతే భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రకటించబోయే ఎవరి స్థలాలలో వారు ఇల్లు నిర్మించుకునే పథకానికి ఇది పునాదిగా ఉపయోగపడుతుంది కాబట్టి, సుమారు నలభై లక్షల మంది నిరుపేదలు ఉన్నారు. వీరందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ, వారాంతపు సంతలు, పల్లెటూర్లలో ఎస్టీపీలు అంటే ద్రవ పదార్థాల నిర్వహణకు సంబంధించి వారాంతపు సంతల దగ్గర టాయిలెట్లకు సంబంధించి, తండాలలో తీసుకోవాల్సిన నిర్మాణపు పనులకి సంబంధించి, అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి సంబంధించి నిధుల పంచాయతీ విషయంలో సభలో అనేక గౌరవ మంత్రులు మమ్ముల్ని విమర్శిస్తున్నారు అధ్యక్షా. కేంద్రం ఏం ఇస్తుందని అని? వీటన్నింటి విషయాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు సవివరంగా సభ్యులకి అవగాహన పెరిగే రీతిలో what is 15th Finance Commission fund and what is State Finance Commission fund విషయంలో కొంత క్లారిటీ ఇస్తే సభ్యులందరికీ అవగాహన పెరుగుతుంది. ఎందుకంటే నాకంటే ముందు మాట్లాడిన అధికార సభ్యులు కేంద్ర పథకాల పేర్లు బాగున్నాయి కానీ, పైసలు ఇవ్వడం లేదని విమర్శించారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

MR.SPEAKER:- Discussion is over. Now, reply to the Short Discussion on Pattana Pragathi will be given by K.Taraka Rama Rao, Minister for Municipal Administration.

శ్రీ కె.తారక రామారావు(సిరిసిల్ల):– అధ్యక్ష, అత్యంత కీలకమైన పల్లె ప్రగతి మరియు పట్టణ ప్రగతి అంశం చర్చలో సభ్యులు చిరుమర్తి లింగయ్య గారు, రోహిత్ రెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు, మోజం ఖాన్ గారు, రఘునందన్ రావు గారు పాల్గొన్నందుకు ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో గత ఏడు సంవత్సరాలుగా ఒక సమతుల్యమైన, సమ్మిళితమైన సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిగురించి నేను క్లుప్తంగా వివరించే ప్రయత్నం చేస్తాను.

సర్వసాధారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారి ఆలోచన విధానాన్ని బట్టి పట్టణాభివృద్ధికో లేదా గ్రామీణాభివృద్ధికో పెద్ద పీట వేసే ప్రయత్నం చేస్తాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భై ఐదు సంవత్సరాలు కావస్తుంది. బహుశా మొట్టమొదటిసారిగా స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో అటు గ్రామీణాభివృద్ధికి ఇటు పట్టణాభివృద్ధికి, ఇటు వ్యవసాయానికి, ఇటు పరిశ్రమలకి అదేమాదిరిగా అటు కుటీర పరిశ్రమలకి, ఇటు ఐటీ రంగానికి ఏకకాలంలో సమతుల్యమైన అభివృద్ధిని సాధించే దిశగా ఒక కొత్త ఆలోచనా విధానానికి శ్రీకారం చుట్టిన దార్శనికుడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు అనే మాట స్పష్టంగా చెప్పక తప్పదు. మాట్లాడిన వక్తలు ఏ పార్టీకి సంబంధించిన వారైనా ఒప్పుకోక తప్పని వాస్తవం. ఒకనాడు మహాత్మాగాంధీగారు అన్న ఒక మాట దేశానికి పట్టుగొమ్మలు పల్లెలు అన్నారు. అది వాస్తవం. ఒకవైపు పల్లెలకు ప్రాధాన్యత ఇస్తూనే, పట్టణాలు కూడా ఈరోజు ఆర్థికంగా ఆలోచించినప్పుడు పట్టణాలు ఈరోజు ఆర్థిక చోదక

శక్తులుగా మారాయి. తెలంగాణ యొక్క డెమోగ్రాఫ్ చూస్తే భూభాగం లక్షా పన్నెండువేల చదరపు కిలోమీటర్లు. అందులో కేవలం పట్టణాలు విస్తరించి ఉన్న ప్రాంతం మూడు శాతం మాత్రమే. 675 చదరపు కిలోమీటర్లు హైదరాబాదు నగరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని 141 మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లు 2000వేల పై చిలుకు చదరపు కిలోమీటర్లు ఉంది. అంటే లక్షా పన్నెండువేల చదరపు కిలోమీటర్లలో కేవలం పట్టణాల యొక్క విస్తీర్ణం దాదాపు 2,700 చదరపు కిలోమీటర్లు మాత్రమే. కానీ జనాభా పరంగా చూస్తే 45 నుంచి 50శాతం జనాభా పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. 65 నుంచి 75 శాతం జియస్‌డిపి పట్టణాల నుంచి వస్తున్నది. ఆ కారణం చేత పట్టణాలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వాలనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి పెద్దపీట వేసి ముందుకు పోతోంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన జిల్లాలు, నూతన గ్రామ పంచాయతీలు, నూతన మండలాలు, నూతన రెవెన్యూ డివిజన్‌లు ఏర్పాటయ్యాయి, పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ప్రజలకు పరిపాలన ఫలాలు, సంక్షేమ ఫలాలు, అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశ్యంతో కొత్తగా మున్సిపాలిటీలు కూడా ఏర్పాటు చేసుకున్నాము. గతంలో 68 ఉన్న మున్సిపాలిటీలు లేదా కార్పోరేషన్‌లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 142కు పెరిగాయి. దానితోపాటు కొత్త ఆలోచనా విధానాన్ని తీసుకువచ్చి పౌరుడి కేంద్రంగా పురపాలన అనే పథంలోనే పౌరుడి భాగస్వామ్యంతో కూడిన పాలన అనే ఇమిడి ఉంది. ఆ ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం మేరకు కొత్త మున్సిపల్ చట్టాని కూడా తీసుకువచ్చాము. కొత్త మున్సిపల్ చట్టంలో పౌరుడికి కేంద్ర బిందువుగా పెట్టుకుని, ఆ పౌరుడి సమస్యలు పురపాలనలో మనకు ప్రధాన ఇతివృత్తంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ కొత్త ఆలోచనను తీసుకువచ్చాము. అందులో ముఖ్యంగా ప్రతి మున్సిపాలిటీలో వార్డు కమిటీలు, దాదాపు రాష్ట్రంలో ఉన్న 3600 పైచిలుకు వార్డులలో యువత మహిళలు, వయోవృద్ధులు, సుప్రసిద్ధ వ్యక్తులు వారందర్నీ భాగస్వాములు చేస్తు రెండు లక్షల నాలుగువేల నాలుగు వందల నలభై ఎనిమిది మందిని వార్డు కమిటీల్లో సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. దానితోపాటు భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా గతంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా – పట్టణం అనగానే కాంక్రిట్ జంగల్ అనే ఒక ఆలోచన వస్తుంది. కానీ పట్టణం అంటే కాంక్రీట్ జంగలే కాదు పట్టణంలో పచ్చదనం కూడా పెరగాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు పది శాతం బడ్జెట్‌ను గ్రీన్ బడ్జెట్‌గా పెట్టుకున్నాము.

2.10 మ. దీంతోబాటు ప్రతి పట్టణానికి సంబంధించి హరిత ప్రణాళిక రూపొందించి బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం. బిల్డింగు అనుమతి కావాలంటే చేతులు తడపనిదే అనుమతి రాదనే పరిస్థితి ఉండేది గతంలో. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో టిఎస్‌బిపాస్.. బిల్డింగు అనుమతుల చట్టాన్ని ఇదే శాసనసభలో తీసుకొని వచ్చి పౌరులకు మెరుగైన సేవలందించాలనే ప్రయత్నం చేస్తున్నాం. పౌరుడి నెత్తిమీదే బాధ్యత పెడుతూ సెల్ఫ్ అసెస్‌మెంటు అంటే స్వీయ మదింపు అనే కార్యక్రమాన్ని కూడా తీసుకొచ్చాం. పట్టణాలంటే కేవలం నిధులు, విధులు కాదని, ఆ పట్టణాలలో పని చేసే వేలాది మంది పారిశుద్ధ్య కార్మికుల బాగోగులు కూడా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. నేను కూడా గతంలో శాసనసభ్యునిగా ఉన్నాను. మూడు, నాలుగు నెలలపాటు ఆ కార్మికులకు జీతాలు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. మున్సిపాలిటీల ముందు మూడు, నాలుగు నెలలకొకసారి ఖచ్చితంగా ఆ మున్సిపాలిటీలలో పని చేసే కార్మికుల నిరసన ప్రదర్శనలు విరివిగా జరిగేవి. ఆ పరిస్థితికి ఈరోజు చరమగీతం పాడుతూ, దానికి పూర్తి స్థాయిలో స్వస్తి చెబుతూ బ్రహ్మాండంగా వారి వేతనాలు పెంచి, ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్‌తో సహా అన్నీ సకాలంలో అందిస్తూ బ్రహ్మాండంగా పెద్ద పీట వేస్తూ ముందుకు పోతున్నాం. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న విలీన గ్రామాలకు తెలంగాణ కొత్త మున్సిపల్ చట్టం ప్రకారం మూడో వంతు

నిధులు ఖర్చు పెడుతూ వాళ్లను కూడా అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ, మమేకం చేస్తూ ముందుకు పోతున్నాం. ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ్యులు మాట్లాడితే.. మంచి జరిగితే మంచి జరిగిందని, బాగా జరగకపోతే జరగలేదని చెబుతారని అనుకుంటాం. కానీ మా మిత్రులు నిద్రపోతే లేపవచ్చు, కానీ నిద్ర నటించే వాళ్లను, అభివృద్ధిని చూడదలచుకోని వాళ్ల గురించి పెద్దగా చెప్పేది లేదు. కాకపోతే కొన్ని వాస్తవాలను సభ ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మామీద ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణాలలో visible face-lift రావాలనే ఆలోచనతో ఏవైతే కార్యక్రమాలు చేశామో దానికి అనుగుణంగా ఒకవైపు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు కానీ, రాష్ట్రప్రభుత్వం నుంచి డైరెక్టుగా బడ్జెట్లో కేటాయించే నిధులు కానీ, వాటికి అదనంగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (TUFIDC) ను ఏర్పాటు చేశాం. దాని ద్వారా రూ.2వేల కోట్ల పైచిలుకు మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే, జనరల్‌గా ఇంజినీరింగ్ విభాగం ఎక్కడైనా మల్టిపుల్ ప్రకారం తీసుకుంటుంది, మేము 1.5 టైమ్స్ తీసుకొని ఒక రూ.3వేల కోట్లతో పట్టణాల విజిబుల్ ఫేస్‌లిఫ్ట్ కోసం కార్యక్రమాలు చేపడుతున్నాం. తెలంగాణ వచ్చిన తర్వాత మా పట్టణం బాగుపడింది, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెసిఆర్ గారి నాయకత్వంలో మెరుగయ్యాయనే ఆలోచన ప్రజల్లో కలగాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకున్నాం. అందులో రహదారులు, మురుగునీటి కాలువలు, సెంట్రల్ మీడియన్స్, సెంట్రల్ లైటింగ్, ఆర్వోబిలు, ఆర్‌యుబిలు, ఫ్లైఓవర్స్, నాలా పనులు, పార్కులు, ఇలా చాలా చేశాం. నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు , ప్రజలకు జరిగిన అభివృద్ధిని చూపెట్టాలని ఆశపడుతున్నాను. అందులో నేను కొన్నింటిని ప్రత్యేకంగా ప్రస్తావించదలుచుకున్నాను. (తన దగ్గర ఉన్న లామినేటెడ్ ఫోటోలను చూపిస్తూ).. ఇది భట్టి విక్రమార్క గారి జిల్లా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్‌లో ఈ రకంగా రహదారులు వేశాం, ఫుట్‌పాత్‌లు, సెంట్రల్ మీడియన్స్, వాటిలో పచ్చదనం ఈ రకంగా తీసుకొచ్చాం. ఇది రామ్‌దేవ్‌గూడకు సంబంధించినది.. ఇక్కడ కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సెంట్రల్ మీడియన్ ఏర్పాటు చేయడం, చక్కటి రోడ్లు, చక్కటి సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఎల్ఇడి ల్యాంపులు ఇందులో చూడవచ్చు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా కార్యక్రమాలు తీసుకున్నాం. ఇంతకు ముందు చెప్పినట్లుగా టియుఎఫ్ఐడిసి ద్వారా ఇప్పటికే పెద్ద ఎత్తున ఇన్‌క్లూడింగ్ విపక్షశాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర, మంథని, మునుగోడు, దుబ్బాక, ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారనే వ్యత్యాసం లేకుండా, భేద భావం లేకుండా ప్రతి నియోజక వర్గంలో ఎక్కడ మున్సిపాలిటీలో సమస్య ఉంటే అక్కడ కార్యక్రమాలు తీసుకొని ముందుకు పోతున్నాం.

మిత్రులు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, పదివేల కోట్లు ఖర్చు పెడతామన్నారు కదా, ఏమైందని అడిగారు. పదివేల కోట్లు కాదు, పోయిన అక్టోబర్‌లోనే మున్సిపల్ శాఖ మంత్రిగా నేనే ఒకశ్వేతపత్రం విడుదల చేశాను. రూ.67500 కోట్లతో పోయిన ఐదు సంవత్సరాలలోనే హైదరాబాదు మహానగర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. నేను ఇంకా ఈ సంవత్సరం లెక్కలు చెప్పడం లేదు, పోయిన అక్టోబర్ నాటికి రూ.67500 కోట్లు ఖర్చు పెట్టాం. ఈ సంవత్సరం లెక్కలు కూడా రాబోవు బడ్జెట్ సమావేశాలలో వారికి పద్దుల్లో భాగంగా సావధానంగా చెబుతాను. పదివేల కోట్లు కాదు, దానికంటె ఎక్కువే ఖర్చు పెడుతున్నాం కానీ తక్కువ ఖర్చు పెట్టడం లేదనే మాట గుర్తించాలని నేను కోరుతున్నాను. వారు ఇంతకు ముందు మాట్లాడుతూ ఏమీ కనబడడం లేదన్నారు. చూడదలుచుకుంటే కనబడుతుంది కానీ నేను చూడను, చూడనే చూడను అభివృద్ధిని అంటే నేను చెప్పగలిగిందేమీ లేదు. ఈరోజు హైదరాబాదులో ఎక్కడ పోయినా అండర్‌పాసులు కనబడుతున్నాయి. ఫ్లైఓవర్స్, లింకు రోడ్లు కనబడుతున్నాయి, వాళ్లకు కనబడకపోతే నేను చేయగలిగిందేమీ లేదు. వాళ్ల విధానం, వాళ్లఆలోచన విధానం తెలుసు కాబట్టి చెబుతున్నాను. ఎక్కడ పెట్టారు రూ.67500కోట్లు అనే మాట అంటారు. (తన చేతిలో ఉన్న పత్రాలను చూపిస్తూ) తమరి ద్వారా వీటిని వారికి పంపిస్తాను.

వాళ్లు దాన్ని చూసి చదువుకొని మళ్లీ వస్తే, మీరు ఇంకొక రోజు హైదరాబాదు డెవలప్‌మెంటు మీద ప్రత్యేకంగా చర్చకు అనుమతిస్తే , ఆరోజు ఇంకా సాకల్యంగా చెప్పడానికి మాకు కూడా అవకాశం ఉంటుంది. ఇది వాళ్లకు పంపించండి అధ్యక్షా(పత్రాలను గౌరవ సభాపతికి సమర్పించారు). ఒక్క ఎస్ఆర్‌డిపి ద్వారా ఇప్పటికే రూ.6వేల కోట్ల పైచిలుకు ఖర్చు పెట్టి బాలానగర్, ఇతర ప్రాంతాలలో 24 అండర్‌పాసులు పూర్తి చేశాం. Comprehensive Road Maintenace Programme లో మన అసెంబ్లీ ముందున్న రోడ్డుతో సహా 724 కిలోమీటర్ల రోడ్లు తీసుకొని రూ.1829 కోట్లతో బ్రహ్మాండంగా ఆ నిర్వహణ కార్యక్రమాలు చేస్తున్నాం. హైదరాబాదు రోడ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్ పేరిట గతంలో మీరు ఏనాడు పట్టించుకొని మిస్సింగ్ రోడ్లు, లింక్ రోడ్లలో ఒక 132 కొత్త రోడ్లను తీసుకొని, ఈ మాదిరిగా (తన చేతిలో ఉన్న ఫోటోలను చూపిస్తూ) కొండాపూర్ ప్రాంతంలో కూడా బ్రహ్మాండంగా 24 చక్కటి కొత్త రోడ్లు ఇప్పటికే పూర్తి చేశాం. ఇంకొక 108 రోడ్లు నిర్మాణంలో ఉన్నాయి. వాటిని కూడా పూర్తి హైదరాబాదు నగర ప్రజలకు అందజేస్తాం.

ఈరోజు కేవలం రోడ్లు మాత్రమే కాదు, నాలాలు, మన చెరువులు బాగు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ మాదిరిగా (సభలో ఫోటోలను ప్రదర్శిస్తూ) హైదరాబాదులో ఉన్న మల్కం చెరువును బాగు చేశాం. కొన్ని వీళ్లకు చెప్పకు తప్పదు. ఎందుకంటే, one picture is worth thousand words అంటారు. కనీసం చూసిన తర్వాతైనా వాళ్లు మారుతారేమో, వాళ్లఆలోచన విధానం మారుతుందేమో, ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకుంటారేమో, జరుగుతున్న అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనబడుతుందేమోననే ఉద్దేశంతో ఇవి తెచ్చాను. మా దగ్గర ఇంకా చాలా వున్నాయి, కానీ సమయాభావం వల్ల వాటిని చూపడం లేదు. రహదారుల మీద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కనబడాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్రం ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో హైదరాబాదుతో సహా, ఇన్‌క్లూడింగ్ మధిర ఈ రకంగా (ఫోటోలను ప్రదరిస్తూ) ఎల్ఇడి ల్యాంప్స్ పెట్టాం. లక్షల సంఖ్యలో పెట్టాం, మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అన్ని మున్సిపాలిటీలలో చూస్తే 9 లక్షల పైచిలుకు ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేశాం. ఒక్క హైదరాబాదులో ఐదు లక్షల ఎల్ఇడి బల్బులు పెట్టాం. దాని వల్ల ప్రతిపక్ష సభ్యుల కంటి చూపు బాగు పడాలి, అభివృద్ధి కనబడాలనే ఆలోచన మేము చేస్తున్నాం.

హెచ్ఎండిఏ పరిధిలో చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నాం. దాని గురించి కూడా నేను క్లుప్తంగా చెబుతాను. హైదరాబాదులో నాలాల గురించి వారు ప్రస్తావించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రెండు సెంటీమీటర్ల కన్నా ఎక్కువ వర్షాన్ని హైదరాబాదులోని storm water drain తట్టుకునే పరిస్థితి లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏవిధంగానైతే రోడ్ల అభివృద్ధి కోసం ఎస్ఆర్‌డిపి తీసుకున్నామో అదే పద్ధతిలో నాలాల అభివృద్ధి కోసం Strategic Nala Development Programme ను కూడా తీసుకోబోతున్నాం. రూ.858 కోట్లతో మొదటి దశ కార్యక్రమాలు తీసుకున్నాం. మిగతా దశలు కూడా తప్పకుండా తీసుకుంటాం. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదంతో హైదరాబాదులో నాలాలను పటిష్టపరుస్తామని నేను మిత్రులకు తెలియజేస్తున్నాను. హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో బాలానగర్ ఫ్లైఓవర్ లాంటి కార్యక్రమం పూర్తి చేశాం, అలాగే కోకాపేటలో ఒకకొత్తసిటీని సృష్టించబోతున్నాం. ఏవిధంగానైతే హైదరాబాదుకి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వచ్చిందో అదే మాదిరిగా కోకాపేటలో 530 ఎకరాలలో బ్రహ్మాండంగా ఒక కొత్త సిటీని సృష్టించబోతున్నాం. దానికి సంబంధించి హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ఇప్పటికే రూ. 265 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం. హైదరాబాదు నగర విస్తరణ, ఇక్కడ జరుగుతున్న పారిశ్రామికీకరణ అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు లాజిస్టిక్స్‌పార్కులను కూడా తీసుకొచ్చాం. వాటిని మంగళ్‌పల్లి, బాటసింగారంలో ఏర్పాటు చేశాం. ఇంకొక పది, పన్నెండు లాజిస్టిక్ పార్కులను కూడా తీసుకురాబోతున్నాం.

హైదరాబాదులో చెరువుల సుందరీకరణ గురించి కూడా నేను క్లుప్తంగా చెబుతాను. Hyderabad lakes development కోసం ఒక స్పెషల్ కమిషనర్‌ని అపాయింట్

చేస్తున్నాం. వారి ఆధ్వర్యంలో ప్రతి చెరువుకీ మాస్టర్ ప్లాన్ తయారు చేసి ముందుకుపోతున్నాం. హైదరాబాదుకు ఒక మంచి నీటి వనరు గండిపేట చెరువు. హైదరాబాదులో ఎవరైనా కొత్తగా కనబడితే, హైదరాబాదుకి వచ్చిన నాలుగు రోజుల తర్వాత తెల్లబడితే, ఈయనకి గండిపేట నీళ్లు పడ్డాయని అనే వాళ్లు. ఆ గండిపేట చెరువు కట్టి వందేళ్లు పూర్తి అయింది కాబట్టి ఆ ప్రాంతాన్ని డెవలప్ చేసే క్రమంలో రూ.36.5 కోట్లతో గండిపేట దగ్గర హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ఒక బ్రహ్మాండమైన ప్రాజెక్టు చేస్తున్నాం.

2.20 మ. అధ్యక్షా, దీంతోబాటు ఇందాక నేను చెప్పినట్లుగా హైదరాబాదు అవుటర్ రింగురోడ్డులో మొత్తం ఎల్ఇడి లైట్లు పెడుతున్నాం, రాష్ట్ర వ్యాప్తంగా కూడా పెడుతున్నాం, ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న సర్వీస్ రోడ్లను కూడా విస్తరిస్తున్నాం, 387 కోట్ల రూపాయలతో ఎక్స్‌ప్యాన్షన్ చేస్తున్నాం, దీంతోబాటు హైదరాబాదు మెట్రో రైలు గురించి కూడా మొన్ననే నేను వివరించి చెప్పాను. ఇప్పటికే అరవై తొమ్మిదిన్నర కిలోమీటర్లు పూర్తి చేసుకున్నాం, ఇంకా మిగిలిన అయిదు కిలోమీటర్ల విషయానికి సంబంధించి మెట్రో ఈరోజు కొంత నష్టాలలో ఉన్నందున ఒక కమిటీ కూడా వేశారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత మిగతా విస్తరణ కార్యక్రమాలు కూడా చూస్తాం. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వాస్తవమేమంటే భారతదేశంలో ఏ నాయకుడూ ఆలోచించని విధంగా ఇంటింటికి త్రాగునీరు అందించాలనే ఒక బృహత్ సంకల్పాన్ని తీసుకున్న నాయకుడు కేసీఆర్ గారు. వారి నాయకత్వంలో వారి ఆలోచనలకు అనుగుణంగా అటు పల్లెలు గానీ ఇటు పట్టణాలు గానీ.........పల్లెల గురించి మంత్రి గారు చెబుతారు, నేను చెప్పను.

పట్టణాలకు సంబంధించి హైదరాబాదును మినహాయిస్తే 5వేల 378 కోట్ల రూపాయలతో పట్టణ ప్రాంతాలలో ఈ మిషన్ భగీరథ అర్బన్ కార్యక్రమాన్ని తీసుకున్నాం. హైదరాబాదులో విలీనమైన శివారు మునిసిపాలిటీలు రాజేందర్‌నగర్, ఉప్పల్, కాప్రా, మల్కాజిగిరి, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి వంటి వాటిల్లో 3వేల 285 కోట్ల రూపాయలతో కార్యక్రమాన్ని తీసుకుని అక్కడ ఇంటింటికి తాగునీటి కార్యక్రమాన్ని పూర్తి చేశాం.

ఈరోజు ఉదయం సభ్యులు సుధీర్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఇంకా కొంత మిగిలిపోయిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ అవసరాలు పెరుగుతుంటాయి. కాబట్టి వాటి కోసం కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే కేబినెట్‌లో 1200 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దానిని కూడా పూర్తి స్థాయిలో పరిపూర్ణం చేస్తాము. దీంతోబాటు హైదరాబాదు భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయమేమంటే 4వేల 700 కోట్ల రూపాయలతో కేశవాపురం అనే చోట ఒక రిజర్వాయర్‌ను నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. దానిని కూడా ముందుకు తీసుకొని పోతాం. దీంతోబాటు సుంకిశాల నుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి మన భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని 1450 కోట్ల రూపాయలతో మరొక పైప్‌లైను నిర్మాణం చేయబోతున్నాము. దానివల్ల అల్టిమేట్‌గా జరిగేదేమంటే హైదరాబాదు నగరానికి సంబంధించి, రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఇంటింటికి నల్లా నీళ్లు అందించే క్రమంలో జరిగింది, జరిగేదేమంటే గడచిన 65, 66 సంవత్సరాలలో గత పాలకులు అంటే రెండు ప్రభుత్వాలు ఇచ్చింది 11 లక్షల 40వేల కనెక్షన్‌లు. దాని నుంచి ఈరోజు జరిగేదేమంటే మొత్తం పట్టణ ప్రాంతాలలో కొత్తగా 13 లక్షల 45వేల కొత్త కనెక్షన్‌లను ఈ ప్రభుత్వం ఇవ్వబోతున్నది. ఇందులో కూడా పేదవారైతే ఒక రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తున్నాము, కొంత సంపన్నులైతే APL(above poverty line) అయితే వంద రూపాయలకు ఒక కనెక్షన్ ఇచ్చి ఈ రకంగా రాష్ట్ర వ్యాప్తంగా మంచినీటి కార్యక్రమాన్ని పట్టణ ప్రాంతాలలో కూడా పూర్తి చేయబోతున్నాం. నేను హైదరాబాదు నగరంలోని ఎర్రమంజిల్ కాలనీలో ఉండేవాడిని, ప్రతిరోజు 135 నెంబరు బస్సు ఎక్కి స్కూలుకు గానీ కాలేజీకి గానీ వెళ్లేటప్పుడు ఖైరతాబాదులోని జల మండలి నుంచే వెళ్లేవాడిని. ప్రతి సంవత్సరం ఎండాకాలం వచ్చిందంటే చాలు

ఖాళీ కుండలు, ఖాళీ బిందెలు పట్టుకొని నానా యుద్ధం జరిగేది. వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం విరివిగా ఖాళీ కుండలు, ఖాళీ బిందెల ప్రదర్శలు ఈ శాసనసభలో ఉండేవి. కానీ మా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేం ఏం చేశామని ప్రతిపక్ష సభ్యులు అడిగారు, వాటర్ పైపులు కనబడవు, భూగర్భంలో వాటర్‌పైపులు ఉంటాయి. ఆనాడు వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు 348 ఎమ్‌జిపిడిల నీళ్లు మాత్రమే హైదరాబాదు నగరానికి సరఫరా జరిగేది. కొన్ని శివారు ప్రాంతాలలోనైతే 15 రోజులకొకసారి కూడా నీళ్లు సరఫరా అయ్యేవి కావు. అలాంటి పరిస్థితి నుంచి ఈరోజు 340 మిలియన్ గ్యాలన్స్ పర్ డే నుంచి ఈరోజు హైదరాబాదులో 602 మిలియన్ గ్యాలన్స్ పర్ డే తీసుకొచ్చింది టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలో అనే మాట వారు గుర్తించాలని కోరుతున్నాను. 340 మిలియన్ గ్యాలన్స్ పర్ డే నుంచి 602 అంటే 77 శాతం పెరుగుదల ఉన్నది. పదిహేను రోజులకొకసారి నీటి సరఫరా చేసే ప్రక్రియను కనీసం ఆల్టర్‌నేట్‌గా నీటి సరఫరా చేయగల్గుతున్నాం, భవిష్యత్తులో ప్రతిరోజూ మంచి నీటి సరఫరా చేయగలగాలని, ఇంకా 24/7 రావాలని ప్రభుత్వానికున్నది. కానీ దానికి సమయం పడుతుంది, డబ్బులు కూడా ఖర్చు అవుతాయి. కాబట్టి దాని గురించి కూడా ఒక స్ట్రాటజీ ప్రకారం వ్యూహాత్మకంగా ముందుకు పోతాం.

ముఖ్యమంత్రి గారు మాకు పదే పదే చెప్పే మాట ఏమిటంటే మీరు నేల విడిచి సాము చేయకండి, పేదవారి గురించి ఆలోచన చేయాలని చెబుతారు. ఆ ఆలోచనలో భాగంగానే ముఖ్యమంత్రి గారి నిర్ణయం మేరకు 20వేల లీటర్ల వరకు GHMC పరిధిలో పేదవారికి ఉచితంగా తాగు నీరు అందించాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. ఇందాక సభ్యులు మౌజంఖాన్ గారు మాట్లాడుతూ అక్కడక్కడ అమలులో చిన్న చిన్న లోపాలున్నాయని చెప్పారు. ఇప్పటికే 4 లక్షల 80వేల కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల లాభం జరుగుతున్నది. ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే తప్పకుండా వాటిని కూడా సవరించి మిగతా మిత్రులకు కూడా అందజేస్తాము. వారి హయాంలో పట్టపగలే ప్రజలకు తాగునీటి కోసం చుక్కలు చూపెట్టారు. కానీ ఈ ప్రభుత్వం ఈరోజు ప్రతి ఎండిన గొంతును పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అందరికీ బ్రహ్మాండంగా తాగు నీటిని అందజేస్తున్నాం. మంచినీటి యుద్ధాలు గత పాలకుల హయాంలో జరిగేవి. ట్యాంకర్ వస్తే ముష్టియుద్ధాలు జరిగే పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.

పారిశుధ్యం విషయానికొస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి మునిసిపాలిటీలో టాయిలెట్ల నిర్మాణాలు ఒకటి రెండు కాదు ప్రతి వెయ్యి మందికి ఒక టాయిలెట్ సీటు ఉండాలనే ఉద్ధేశంతో రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదు మరియు పట్టణాలలో 10వేల పైచిలుకు టాయిలెట్ల నిర్మాణాలు చేయించడమే కాకుండా వాటి మెయింటెనెన్స్ కూడా సవ్యంగా చేస్తూ బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం. దీంతోబాటు వివిధ పట్టణాలలో 37 లక్షల చెత్తబుట్టలను పంపిణీ చేశాం, 44 లక్షల చెత్త బుట్టల పంపిణీ హైదరాబాదు నగరంలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం కోసం పంపిణీ చేశాం, ఆధునికమైన స్వచ్ఛ ఆటో టిప్పర్‌లను కేవలం హైదరాబాదుకే కాకుండా డబ్బులున్న మునిసిపాలిటీలు, డబ్బులు లేని మునిసిపాలిటీలు అనే తేడా లేకుండా పంపిణీ చేశాం.

బెంజ్ కార్ల గురించి చెప్పుకుంటారు. బెంజ్ కార్లంటే బాగా డబ్బు ఉన్నవాళ్లే వాడుతారని అంటారు. కానీ హైదరాబాదులో చెత్త రవాణా కోసం బెంజ్ ట్రక్కులను కూడా తీసుకొచ్చాం(సంబంధిత ఫోటోలను సభలో చూపించారు) . ఈ ట్రక్కులలో రెఫ్యూజ్ కాంప్యాక్ట్ అనే ఒక కొత్త విధానాన్ని తీసుకొచ్చి చెత్త రోడ్డు మీద ఎక్కడా పడిపోకుండా 82 కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చాం. మరొక 70 వాహనాలను తేవాల్సి ఉన్నది, వాటిని కూడా తీసుకొస్తాము.

ఇది రామగుండం యొక్క స్వచ్ఛ ఆటో టిప్పర్‌లు (సంబంధిత ఫోటోను సభలో చూపించారు). ఎందుకంటే మిత్రులకు అనుమానాలు చాలా ఎక్కువ కాబట్టే అన్ని

పట్టణాలలో ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పడానికే ఫోటోలు చూపిస్తున్నాను. (నిర్మల్, నిజామాబాద్ పట్టణాలకు సంబంధించిన స్వచ్ఛ ఆటో టిప్పర్ల ఫోటోలను సభకు చూపెడుతూ) అదే తరహాలో ప్రతి పట్టణంలో చిన్న, పెద్ద అనే వ్యత్యాసం లేకుండా అంతటా వీటిని అమలులోకి తీసుకొచ్చాం. చెత్త కలెక్షన్ ఎఫిషియెన్సీ కూడా పెరగాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హైదరాబాదు నగరంలో 3వేల 400 టన్నుల చెత్త సేకరణ జరిగేది. కానీ ఇప్పుడు 6వేల 500 టన్నుల చెత్త సేకరణ పెరిగింది. ఎందుకు పెరిగిందంటే నగరం పెరుగుతున్నది, ఉత్పత్తి పెరిగింది, ఎదుకు పెరిగిందంటే ఈ రకంగా డీ సెంట్రలైజ్ సెంటర్స్ పెట్టాం, సెకండరీ ట్రాన్స్‌ఫర్ పాయింట్స్, సెకండరీ కలెక్షన్ పాయింట్ల వంటివి 150 పెడుతున్నాం, దానివల్ల ఎఫీషియెన్సీ పెరిగింది, ఆ ఆటోలు ఏవైతే రవాణా చేయాల్సి ఉంటుందో వారు కూడా దూరం పోవాల్సిన అవసరం లేదు.

ఇది కేవలం హైదరాబాదులో మాత్రమే కాకుండా పారిశుధ్య వాహనాలు గతంలో 2వేల 628 ఉంటే ఈరోజు 4వేల 841 అయ్యాయి. అంటే 2వేల 200 ఆటోలు పెరిగాయి. దీంతోబాటు హైదరాబాదులో 3వేల 150 యాడ్ చేశాం, మరొక 1500 కూడా యాడ్ చేయబోతున్నాం. ప్రతి మునిసిపాలిటీలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు కొత్త మునిసిపల్ చట్టం మేరకు ప్రతి మునిసిపాలిటీలో ఒక డ్రై రిసోర్స్ సెంటర్‌ను పెట్టాం, అంటే మునిసిపాలిటీకి ఒకటే కాదు, గతంలో 61 ఉంటే ఈ రోజు ఈ డ్రై రిసోర్స్ సెంటర్లు 206కు పెరిగాయి. దీంతోబాటు కాంపోస్టు పెడ్లను కూడా ప్రతి మునిసిపాలిటీలో ఏర్పాటు చేసినట్లుగా (ఫోటోను సభలో చూపించారు). ఇవి గతంలో కేవలం 40 ఉంటే ఈరోజు 224కు పెంచడం జరిగింది. భువనగిరిలో ఉండే బయో మైనింగ్ ప్రాజెక్టు, (అక్కడ ఉండే కంపోస్టు పెడ్డు ఫోటోను సభలో చూపించారు) (సూర్యాపేటలోని కాంపోస్టు పెడ్ల ఫోటోను సభకు చూపిస్తూ) ఇలాంటి పెడ్లలోనే మనం ఎరువును తయారు చేసి ఆ ఎరువును రైతులకు అమ్ముతున్నాం. దీనివల్ల అక్కడ పనిచేసే మహిళా సంఘాలకు డబ్బులొస్తున్నాయి, అక్కడుండే DRC సెంటర్ నిర్వాహకులకు డబ్బులొస్తున్నాయి, మునిసిపాలిటీకి కూడా ఆదాయం పెరిగింది. వేస్టు నుంచి వెల్త్ క్రియేట్ చేయొచ్చని తెలంగాణ దేశానికే చూపెడుతున్నది. తెలంగాణ రాష్ట్రం ODF Plus అని బీజేపీ సభ్యులు రఘునందన్ గారు అన్నారు. ODF plus కాదు కొన్ని పట్టణాలు ODF plus, plus అయ్యాయి. ఎందుకయ్యాయంటే ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు మాదిరిగా భారత దేశంలో ఎక్కడా చేయడం లేదు. 71 మునిసిపాలిటీలలో ఇప్పటికే ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు అనుమతినిచ్చాం, పదహారు చోట్ల పూర్తయ్యాయి. మిగతా చోట్ల కూడా పూర్తి చేస్తాము. మిగతా మునిసిపాలిటీలలో కూడా ఈ కార్యక్రమాన్ని తీసుకుంటాం. వేస్ట్ అంటే కేవలం సాలిడ్ వేస్ట్ మాత్రమే కాదు లిక్విడ్ వేస్ట్ ఉంటుంది, సీవరేజ్ వేస్ట్ ఉంటుంది, సీవరేజ్‌కు సంబంధించి భారతదేశంలో ఏ రాష్ట్రప్రభుత్వం చేయని విధంగా వంద శాతం సీవరేజ్ ట్రీట్‌మెంటు కోసం హైదరాబాదు నగరంలో ఉత్పత్తి అయ్యే 1600 MLDల మురికినీటి నిర్వహణ కోసం మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు కేబినెట్‌లో స్వయంగా 3వేల 866 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. వంద శాతం సీవరేజ్ ట్రీట్‌మెంటు చేస్తున్న నగరంగా హైదరాబాదు నగరం మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలవబోతున్నది.

2.30 మ. అధ్యక్షా, వేస్ట్ అంటే కేవలం సాలిడ్ వేస్ట్ లిక్విడ్ వేస్టే కాదు. కన్‌స్ట్రక్షన్ మరియు డెమాలిషన్ వేస్ట్ కూడా ఉంటుంది. కన్‌స్ట్రక్షన్ మరియు డెమాలిషన్ వేస్ట్‌కు సంబంధించి 500 సామర్థ్యం కలిగిన రెండు ప్లాంట్లు ఫతుల్‌గూడాలో ఒకటి, జీడిమెట్లలో ఒకటి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏవైతే మన భవన నిర్మాణ వ్యర్థాలుంటాయో, వాటిని మళ్లీ ట్రీట్‌మెంట్ చేస్తే వాటినుండి మళ్లీ టైల్స్ తయారు చేయవచ్చు, కంకర తయారు చేయవచ్చు, ఇసుక తయారు చేయవచ్చు. దీనివల్ల హైదరాబాద్‌లోని నిర్మాణ రంగం కూడా సంతోషంగా ఉంది. అధ్యక్షా, వేస్ట్‌నుండి ఎనర్జీ తయారు చేసే అతి పెద్దదైన 20 మెగావాట్ల ప్లాంట్‌ను దక్షిణ భారతదేశంలోనే

మొట్టమొదటిదిగా జవహర్‌నగర్‌లో పెట్టాం. మరొక 20 మెగావాట్లకు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అది కూడా ప్రారంభం చేయబోతున్నాం. పక్కనే దిండిగల్‌లో మరొక 15 మెగావాట్ల ప్లాంట్‌ను కూడా ప్రారంభించబోతున్నాం. తద్వారా హైదరాబాద్‌లో ఉత్పత్తి అయ్యే తడి చెత్త నుండి ఎరువును ఉత్పత్తి చేస్తాం, పొడి చెత్త నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసి హైదరాబాద్‌లో వేస్ట్‌ను జీరోడౌన్ చేసే ప్రయత్నం కూడా చేస్తున్నాం.

అధ్యక్షా, కేవలం ప్లాంట్లు పెట్టడం, డబ్బులు ఖర్చు పెట్టడమే కాదు. మన కోసం పని చేసే కార్మికులను బ్రహ్మాండంగా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనమీద ఉంటుంది. కొవిడ్ సమయంలో మున్సిపల్ సిబ్బంది ఎంత గొప్పగా పని చేశారో మనందరం చూశాం. మనందరం ఇండ్లల్లో ఉన్నప్పుడు వారు అన్నింటిని ఎదుర్కొని ధైర్యంగా బయటకు వచ్చారు. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా వారికోసం జిహెచ్ఎంసి పరిధిలో రూ.7,500/– చొప్పున, ఇతర పురపాలక సంఘాల్లో రూ.5,000/– చొప్పున మొత్తం రూ.71.38కోట్లు ప్రత్యేక ప్రోత్సాహం క్రింద 54,776 మంది కార్మికులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. కేవలం కొవిడ్ సమయంలోనే కాదు. భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఈరోజు ఒక్కొక కార్మికునికి రూ.4,800/– విలువ గల వర్కర్స్ వెల్ఫేర్ కిట్‌ను (సభలో ప్రదర్శించడం జరిగింది) అందజేయడం జరుగుతోంది. అందులో బూట్లు వారికి సంబంధించిన అన్ని పరికరాలు ఉంటాయి. మొత్తం జిహెచ్ఎంసిలో రూ.11కోట్లు, బయట మరో ఏడెనిమిది కోట్ల రూపాయలతో ఈ రకంగా వర్కర్స్ వెల్ఫేర్ కోసం మేము శ్రద్ధ తీసుకుంటున్నాం.

టంచన్‌గా నెలకు రూ.12,000/–లకు తగ్గకుండా, మున్సిపాలిటీల్లో అందజేస్తున్నాం. రూ.7,000/–లు, రూ.8,000/– వారి ప్రభుత్వంలో ఇచ్చేది. ఇదివరకు శ్రమదోపిడీ జరుగుతుండేది. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికుల శ్రమ దోపిడి తగ్గాలనే ఉద్దేశ్యంతో రూ.12,000/–లకు తగ్గకుండా ప్రతి మున్సిపాలిటీల్లో పని చేస్తున్న వారికి చిన్నదైనా, పెద్దదైనా తేడా లేకుండా టంచన్‌గా అందజేస్తున్నాం. వారికి ఈఎస్ఐ, పిఎఫ్‌లు కట్టుకొంటూ వారిని చక్కగా చూసుకొంటున్నాం. కాబట్టే, వారు కూడా సంతోషంగా ఉన్నారు, కార్మికసంఘాలకు కూడా పని లేకుండా పోయింది.

అలాగే ఎల్ఈడి లైట్స్, మొత్తం ఒక హైదరాబాద్‌లోనే కాకుండా ఖమ్మం జిల్లాలోని వైరా మున్సిపాలిటీలో ఎల్ఈడి లైట్స్ (ఫొటోలు చూపించడం జరిగింది) పెట్టాం. తద్వారా ఈరోజు విద్యుత్ బిల్లుల్లో సంవత్సరానికి 130కోట్లు హైదరాబాద్‌లో ఆదా అవుతున్నాయి. అదేవిధంగా ఇతర మున్సిపాలిటీల్లో సంవత్సరానికి రూ.81కోట్లు ఆదా చేస్తున్నాం. మొత్తంగా 9,11,000 బల్బులు మున్సిపాలిటీలో పెట్టాం, హైదరాబాద్‌లో 4,90,000 పెట్టాం.

ప్రజలకు ఏమి కావాలో అవి చేయండి కానీ, మీరు ఎక్స్‌ట్రాలు చేయకండని, నేల విడిచి సాము చేయకండని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చెబుతుంటారు. ఆ కోణంలోనే ప్రతి మున్సిపాలిటీల్లో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు కట్టాలని నిర్ణయించాం. అధ్యక్షా, ఇది ఖమ్మం జిల్లాలోని ఖమ్మంలోని వెజ్, నాన్‌వెజ్ (ఫొటోలు చూపించడం జరిగింది) మార్కెట్. ఇదేవిధంగా రూ.500కోట్లతో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీల్లో రెండు ఎకరాలకు తగ్గకుండా స్థలం తీసుకొని వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మరొకటి ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) తూఫ్రాన్‌లోని వెజ్, నాన్‌వెజ్ మార్కెట్.

అదే మాదిరిగా ప్రతి మున్సిపాలిటీల్లో, ప్రతి పట్టణంలో ఒక వ్యక్తి చనిపోతే అంతిమ సంస్కారమన్నా సంస్కారవంతంగా జరగాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని మొత్తం 141 మున్సిపాలిటీల్లో (ఫొటోలు చూపించడం జరిగింది) ఈ రకంగా ఇది భైంసా మున్సిపాలిటీ, ఇలా వైకుంఠధామాలు కడుతున్నాం. దీనికోసం కూడా రూ.200కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండే ఇస్తున్నాం. వారికి అనుమానం ఎక్కువ కాబట్టి ముందే చెబుతున్నాను, అవి మున్సిపాలిటీ నిధులు

కావు. మున్సిపాలిటీ డబ్బులు, రాష్ట్రప్రభుత్వ డబ్బులు అని వేరువేరుగా ఉండవు. అన్నీ ఒకటే అయినప్పటికీ, బడ్జెట్‌నుండే నేరుగా ఈ రకంగా ఇస్తున్నాం. ఇది మల్లాపూర్‌లోని (ఫొటోలు చూపించడం జరిగింది) వైకుంఠధామం. కేవలం వైకుంఠధామాలే కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత సునిశితంగా ఆలోచిస్తారు అంటే, చనిపోయిన డెడ్‌బాడీని ఏవైతే తీసుకొని పోతాయో వాటిని వైకుంఠ రథాలు అంటారు. వాటి కొరకు కూడా నిధులు కేటాయించాం. ఇది పోచారం మున్సిపాలిటీ (ఫొటోలు చూపించడం జరిగింది) ఇదిగో ఇక్కడ కూడా వైకుంఠ రథాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ పోచారం మున్సిపాలిటీ మన హైదరాబాద్ పక్కనే ఉంటుంది. అంటే ఈ ప్రభుత్వానికి ప్రజలపట్ల ఉండే ఆలోచనకి ఒక నిదర్శనం అని నేను చెబుతున్నాను. దాంతోపాటు ప్రజల కోసం, ముఖ్యంగా యువకుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఓపెన్ జిమ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. వాటిని ఇప్పటికే హైదరాబాద్‌లో 74, మిగతా మున్సిపాలిటీ పరిధిలో 369 ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా హరితహారం – అధ్యక్షా, మీకు తెలుసు గౌరవ ముఖ్యమంత్రి గారిని మించిన పర్యావరణ ప్రేమికుడు రాజకీయ నాయకుల్లో బహుశా భారతదేశంలో ఎవరూ లేరు. కాబట్టే పల్లె అయినా, పట్టణం అయినా బడ్జెట్‌లో పది శాతం నిధులు కేటాయించి ఏ రకంగా అభివృద్ధి చేస్తున్నామో మీకు తెలుసు. ఇదిగోండి భారతదేశంలోనే ఇది అతి పెద్ద అర్బన్ ఎకో పార్క్ (ఫొటోలు చూపించడం జరిగింది) ఇది. మహబూబ్‌నగర్‌లో మన మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి నేతృత్వంలో 2,087ఎకరాల్లో కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్‌ల పేరిట పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నాం. అధ్యక్షా, ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) మునుగోడు నియోజకవర్గం చండూర్‌లోనిది ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ ఇలా పట్టణ ప్రకృతి వనం. ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షా. ఒకటే చోట పట్టణ ప్రకృతి వనాలు. వీటన్నింటినీ చూడదలచుకుంటే చూడవచ్చు. నేను చూడను నిద్ర నటిస్తాను అంటే, నేను చేయగలిగింది ఏమీ లేదు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వ పనితీరుకి, వారికి చిన్న తేడా. ఒక్కటే మాటలో చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడకముందు మొత్తం రాష్ట్రంలోనే 68మున్సిపాలిటీలు. 68 మున్సిపాలిటీల్లో ఆనాడు వీరు పెట్టినవి ఎన్ని నర్సరీలు ఉన్నాయని నేను లెక్కతీస్తే, మొత్తం 67 ఏండ్లల్లో వీరందరూ కలిసి, రెండు ప్రభుత్వాలు కలిపి 67మున్సిపాలిటీల్లో పెట్టిన నర్సరీలు హైదరాబాద్‌ను కలుపుకొని కేవలం 21 నర్సరీలు మాత్రమే. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత భవిష్యత్ పట్ల మాకున్న కమిట్‌మెంట్, మా ముఖ్యమంత్రి గారి దార్శనికత వల్ల ఈరోజు కేవలం గత మూడేళ్లలోనే మొత్తం 141 పట్టణాలు మరియు హైదరాబాద్‌లో కలుపుకొని 1602 నర్సరీలు ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వం. ఇది జనగామ మున్సిపాలిటీలోని (ఫొటోలు చూపించడం జరిగింది) నర్సరీ, వారు చూసుకోవచ్చు. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రీ పార్క్స్ ఏర్పాటు చేయాలని, పట్టణాలంటే కాంక్రీట్ జంగల్లు కాదు హరితహారం పెంచాలనే ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా ట్రీ ప్లాంటేషన్‌ను పెద్దఎత్తున టేకప్ చేసి యాదాద్రి మోడల్లో (ఫొటోలు చూపించడం జరిగింది) డెన్స్ ప్లాంటేషన్లను ప్రమోట్ చేస్తున్నాం. ఒక చోట కాదు, ప్రతి మున్సిపాలిటీలో చేస్తున్నాం. దాంతోపాటు అర్బన్ ఫారెస్ట్ బ్లాక్స్ – భవిష్యత్తులో ఆక్సిజన్ కొనుక్కోవలసి వస్తుందని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఎప్పటికప్పుడు చెబుతుంటారు. కొన్ని, కొన్ని చోట్ల మీరు భవనాలు కూలగొట్టి చెట్లు పెట్టే పరిస్థితి వస్తుందని చెబుతుంటారు. ఆ పరిస్థితి రాకుండా నివారించండని చెబుతుంటారు. అందుకే మొత్తం హైదరాబాద్ చుట్టూతా ఉండే ప్రాంతాల్లో అర్బన్ లంగ్ స్పేసెస్ అని అర్బన్ పార్కులను అభివృద్ధి చేసే దిశగా అటవీ శాఖతో కలిపి సంయుక్తంగా హెచ్ఎండిఏ క్రింద 1,66,000 ఎకరాల్లో ఫారెస్ట్ అర్బన్ స్పేసెస్‌ని మేము చేస్తున్నాం.

కావాలంటే, వారు చూసుకోవచ్చు, అక్కడికి పోతే వారి ఆరోగ్యం కూడా బాగుపడుతుంది. ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) అంబర్‌పేట్ కలాన్, ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో మొన్ననే నేను ప్రారంభించాను. అదేమాదిరిగా అవుటర్ రింగ్ రోడ్డు 159కిలోమీటర్లు.

అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ పచ్చగా ఉండాలి, పచ్చబడాలని ఒకసారి కాదు అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాకు పలుమార్లు చెప్పారు. అవన్నీ కూడా ఈరోజు ఈ రకంగా (ఫొటోలు చూపించడం జరిగింది) విదేశీయులు కీర్తించే విధంగా చేస్తున్నాం. బ్రహ్మాండంగా పచ్చదనాన్ని పెంచుతున్నాం. ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) ఇంకోటి.

అధ్యక్షా, కేవలం పచ్చదనమే కాదు. చిరు వ్యాపారులని స్ట్రీట్ వెండార్స్ ఉంటారు. వారి కోసం కూడా ఈ ప్రభుత్వం ఒక ఆలోచన చేసి బ్రహ్మాండంగా వారిని కూడా బాగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో వారందరి కోసం స్ట్రీట్ వెండింగ్ జోన్స్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) భువనగిరి మున్సిపాలిటీలో. ఈ రకంగా చిరు వ్యాపారులు రోడ్డున పడకూడదు, తోపుడుబండ్లు వేసుకొని తిరగకూడదని భువనగిరిలో స్ట్రీట్ వెండింగ్ జోన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇది (ఫొటోలు చూపించడం జరిగింది)కామారెడ్డి, అదేవిధంగా ఇది (ఫొటోలు చూపించడం జరిగింది) ఖమ్మం. ఈ రకంగా చెబుతూపోతే ఇంకా చాలా ఉన్నాయి. ఇంకా నేను వాటిజోలికి పోను. కాకపోతే చిరువ్యాపారులకు కూడా వెనువెంటనే నిధులివ్వాలని ఈ ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్. వారి జీవనోపాధి దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత మనమీద ఉంటుంది. కాబట్టి, పిఎం స్వనిధి అని కేంద్ర ప్రభుత్వం ఒక పథకం తీసుకువస్తే, పథకం అంటే కేవలం ఋణం మాత్రమే. రూ.10,000/-లు అది ఇంట్రెస్ట్‌ఫ్రీ లోన్. దానికి సంబంధించి కూడా భారతదేశంలోనే అగ్రభాగాన నిలబడ్డది తెలంగాణ అని గర్వంగా చెబుతున్నాను. మా మున్సిపల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మొత్తం 6,02,000 మందికి మొత్తంగా దాదాపు రూ.338కోట్లు వెచ్చించింది తెలంగాణ అని గర్వంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పేదవాడికి నాణ్యమైన భోజనం పెట్టాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్‌లోనే కాదు ఇంకా ఈ మాదిరిగా (ఫొటోలు చూపించడం జరిగింది) ఇతర ప్రాంతాల్లో కూడా అన్నపూర్ణ సెంటర్స్ పెట్టడం జరిగింది. అందులో రూ.5/-కే నాణ్యమైన భోజనం పెట్టడం జరిగింది. గతంలో వారి స్థానంలోనే కూర్చున్న శ్రీ జానారెడ్డి గారు కూడా అన్నపూర్ణ భోజనం తిని బాగుందని కితాబిచ్చారు. బ్రహ్మాండంగా ముందుకుపొమ్మని ఆశీర్వాదం కూడా ఇచ్చారు. అన్నపూర్ణ క్యాంటిన్స్‌లో బయట నిలుచొని తినడం బాగుండదని, కనీసం వారికి నీడ ఉండాలనే ఉద్దేశ్యంతో కొత్తగా ఈ రకంగా (ఫొటోలు చూపించడం జరిగింది) నీడలో ఉండి భోజనం చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే ఇతర మున్సిపాలిటీల్లో కూడా అన్నపూర్ణ సెంటర్స్ 17 చోట్ల పెట్టాం. కొత్తగూడెంలో, కరీంనగర్‌లో, ఖమ్మంలో, వేములవాడ, మహబూబ్‌నగర్, వరంగల్ ఇంకా ఇలాగే భవిష్యత్తులో విస్తరించాలనే ఆలోచన కూడా చేస్తున్నాం.

అధ్యక్షా, ఇంకా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం గురించి మాది మేము చెప్పుకోవడం కాదు. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పిలిచి కితాబులిచ్చింది. హడ్కో, కేంద్ర ప్రభుత్వం ఎక్సలెన్సీ అవార్డ్స్ వచ్చాయి, పిఎంఏవై ఎక్సలెన్సీ అవార్డ్స్ కూడా వచ్చాయి. ఎందుకంటే ఇంత చక్కటి ఇండ్లను, భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఒక్కొక్క ఇల్లు 560 ఎస్ఎఫ్‌టితో పట్టణ ప్రాంతాల్లో నిర్మాణం చేస్తున్నాం. ఇవన్నీ దాదాపు హైదరాబాద్‌లో లక్ష, మిగతా పట్టణాలన్ని కలిపి 67,000 ఇండ్లను నిర్మాణం చేస్తున్నాం.

2.40 మ. అధ్యక్షా, ఇది మాత్రమే కాకుండా మాది మానవీయ ప్రభుత్వం కాబట్టి కరోనా వచ్చిన సమయంలో ఎవరూ అడగలేదు, ఎవరూ డిమాండు చేయలేదు అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా నిర్ణయం తీసుకుని జి.హెచ్.ఎం.సిలో ఆస్తి పన్నును మినహాయించాము. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలలో 50% ఆస్తి పన్ను మినహాయింపు ఇచ్చాము. దానివల్ల హైద్రాబాదులో 13,073 వేల మందికి రూ.204 కోట్ల రిలీఫ్ వచ్చింది. మిగతా అన్నిమునిసిపాలిటీలలో రూ.142 కోట్లతో 18 లక్షల మందికి లాభం జరిగింది. ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు ఆదుకోవాలి కాబట్టే ఈ కార్యక్రమం

తీసుకున్నాము. Hyderabad Metro Water Supply and Sewerages Board లో దాదాపు రూ.297 కోట్లతో మూడు లక్షల మందికి లాభం జరిగేలా పన్నును, వడ్డీని మాఫీ చేస్తూ ప్రజలకి ఉపశమనాన్ని ఇచ్చాము.

ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చాము. Collector for Local Bodies అనే ఒక కొత్త కార్యక్రమాన్ని తీసుకువచ్చాము. భారతదేశంలో ఈ వ్యవస్థ ఎక్కడా లేదు. సునిశితంగా, సూక్ష్మంగా అటు rural local body or urban local body, transferrable development rights పేరిట జి.హెచ్.ఎం.సిలో రూ.3750 కోట్లు ఆదా చేయగలిగాము. టిడిఆర్ బ్యాంకు ఏర్పాటు చేశాము. తద్వారా ప్రాపర్టీ ఓనర్‌కి, జి.హెచ్.ఎం.సికి ఉపశమనం ఇచ్చే విధంగా ఒక కార్యక్రమం తీసుకువచ్చాము.

కొత్తగా disaster response force తెచ్చాము. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి ఫోర్స్ లేదు. ఢిల్లీకి, బొంబాయికి, చెన్నైకి, కలకత్తాకి, బెంగుళూరుకి ఎక్కడా లేదు, దేశంలో ఒక్క హైదరాబాద్‌కి మాత్రమే ఉంది. దీనిని హైదరాబాదుకి మాత్రమే పరిమితం చేయకుండా ఖమ్మం, వరంగల్, కరీంనగర్ ఇలా అన్ని ప్రాంతాలకీ విస్తరించాము. టిడిఆర్‌ని నీతిఆయోగ్ సభ్యులు కూడా ప్రశంసించారు. ఇది అనుసరనీయం అని ఇతర రాష్ట్రాలకు కూడా చెప్పింది. ఈ రకంగా ఒకటి, రెండు కాదు ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నాము.

గౌరవ ముఖ్యమంత్రిగారికి పేదలపట్ల ఉండే బాధ్యతతో బస్తీ దవాఖానాలను మా ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈరోజు హైదరాబాదులో పేదవాళ్ళకి సుస్తీ చేస్తే ఎంతో దూరం వెళ్ళవలసిన అవసరం లేదు. ఇప్పటికే 226 బస్తీ దవాఖానాలు పనిచేస్తున్నాయి. మరొక 32 ప్రారంభానికిసిద్ధంగా ఉన్నాయి. మొత్తానికి ఈ సంవత్సరం చివరలో ఈ నెంబరుని 300 కి తీసుకుపోతాము. 150 డివిజన్లకు గానూ, ప్రతి డివిజన్‌కు అందాజుగా ఒక రెండు బస్తీ దవాఖానాలు పనిచేయ బోతున్నాయి. లక్షలాది పేద ప్రజలు ఈరోజు సంతోషంగా ఉన్నారు. బస్తీ దవాఖానాలు ఉన్న ప్రాంతాలలో కొన్ని ప్రైవేటు క్లినిక్‌లు మూసుకున్నారు. భారతదేశంలో ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చింది కేసీఆర్‌గారు కాదా అని నేను అడుగుతున్నాను. ఈమధ్య మాకు మేనకాగాంధీగారు ఫోను చేసి చాలా చక్కటి కార్యక్రమం చేస్తున్నారు చాలా సంతోషం, దీనిని అన్ని మునిసిపాలిటీలలో చేయండి అన్నారు.

ఖమ్మం పట్టణంలో యానిమల్ కేర్ సెంటర్లు పెట్టాము. దేశంలో ఎక్కడా ఇలాంటిది లేదు. విశ్వనగరాలు కావాలంటే పశువులను కూడా చూసుకోవాలి. ఆ ఉద్దేశంతోనే ఈ సెంటరు పెట్టి స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేస్తున్నాము. ఈ రకంగా ఒక సమగ్రమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతుంది.

గౌరవ సభ్యులు నిధుల గురించి అడిగారు. నేను క్లుప్తంగా చెపుతాను. పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఇప్పటికే ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.2734 కోట్ల 86 లక్షలను అన్ని మునిసిపాలిటీలకు విడుదల చేసింది. ప్రతి నెల మొదటివారంలో వారి ఖాతాలలో డబ్బులు పడుతున్నాయి. 75% నిధులను ఇప్పటికే ఖర్చు పెట్టాము. పిఎం స్వనిధి కార్యక్రమంలో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. లక్ష కంటే తక్కువ జనాభా కలిగిన నగరాల కేటగిరీలో దేశంలోనే మొదటి పది స్థానాలలో మొత్తం తెలంగాణ పట్టణాలే ఉన్నాయి. ప్రధాన నగరాల కేటగిరీలో మొదటి పది స్థానాలలో మూడవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. మెజారిటీ అంటే 40 లక్షల పైన జనాభా ఉన్న కేటగిరీలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో జి.హెచ్.ఎం.సి ఉంది.

మీరు ఒడిఎఫ్ ++ ఏ కాదు ఈ మధ్యలోనే హైదరాబాదు నగరాన్ని వాటర్ ప్లస్ సిటీగా గుర్తించినారు అని ప్రపంచ బ్యాంకే స్వయంగా చెప్పింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ అవార్డు ఇచ్చింది. ప్రధాన మంత్రి ఆవాస యోజన, అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2020 అవార్డులు వచ్చాయి. ఇక్కడ ఇళ్ళు కాలేదని విమర్శిస్తుంటారు, ప్రధాన మంత్రిగారేమో అవార్డులు ఇస్తుంటారు. హడ్కో అవార్డును వరుసగా 2018, 2020 సంవత్సరాలలో ఇచ్చారు. యుఎన్‌ఏ (యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీ) వారు మొత్తం భారతదేశంలోనే హరితహారం కార్యక్రమం వల్ల Hyderabad has been

adjudged as the only tree city in the entire Country of India. దానితోపాటూ మర్సర్ అనే ఒక సంస్థ వారు కూడా గత ఐదు సంవత్సరాలుగా వరుసగా క్వాలిటీ ఆఫ్ లివింగ్‌లో హైదరాబాద్ ఈజ్ ద బెస్ట్ సిటీ అని చెప్పారు.

అధ్యక్షా, మొత్తం అయిపోయింది ఇంకా ఏమీ లేదు అని నేను చెప్పను. పట్టణాలలో ఇంకా పని ఏమీ లేదు, మొత్తం పని అయిపోయింది, హైదరాబాదు మొత్తం శుభ్రం అయిపోయింది అని నేను ఎప్పుడూ తప్పుడు మాటలు చెప్పను. శరవేగంగా పట్టణీకరణ జరుగుతున్నది. మూడు శాతం భౌగోళిక విస్తీర్ణంలో 45 నుంచి 50 శాతం జనాభా ఉన్నప్పుడు సహజంగానే మౌలిక సదుపాయాలమీద తాకిడి, ఒత్తిడి పడుతుంది. అలాంటప్పుడు మన ఆలోచనలని ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకువెళుతూ ఉండవలసిందే. ఆ క్రమంలో ముందుకు పోతున్న ఈ ప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వాన్ని ప్రతిపక్షాలు అర్థం చేసుకున్నా చేసుకోకపోయినా ప్రజలు అర్థం చేసుకుని మా ప్రభుత్వాన్ని దీవిస్తూ, పురోగమించాల్సిందిగా దీవించాలని కోరుకుంటూ ధన్యవాదాలు.

MR.SPEAKER:- Now, reply to the short discussion on Palle Pragati by Hon'ble Chief Minister.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా. పట్టణ ప్రగతి గురించి ఇప్పటిదాకా మంత్రిగారు చెప్పారు. పల్లె ప్రగతిని తమరు రెండవ అంశంగా తీసుకుని నాకు అవకాశం ఇచ్చారు. ధన్యవాదాలు. మోజంఖాన్ గారు కొన్ని విషయాలు చెప్పారు. వాటన్నిటినీ కూడా ప్రభుత్వం పరిశీలిస్తావుంది. ఎందుకంటే పనిచేసే వారు ఉన్నప్పుడే ప్రశ్నించేవారు ఉంటారు. పేదవారికి న్యాయం చేయమని వారు కోరారు. తప్పకుండా సానుభూతితోని వారిని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

రెండవ అంశం వక్ఫ్‌బోర్డు భూముల మీద విచారణ జరిపించాలి అన్నారు. మాకేమీ అభ్యంతరం లేదు. ఇప్పటివరకు మేము చేసిన చర్య ఏంటంటే దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు గానీ, వక్ఫ్‌బోర్డు భూములు గానీ గత ప్రభుత్వాల హయాంలో చాలా దారుణానికి గురి అయ్యాయి. ఇదే సభలో ఆ విషయమ్మై చాలా చర్చ జరిగింది. ధరణి వచ్చినపుడు ఎంతైతే భూమి ఉందో దానిని అంతా ఫ్రీజ్ చేయమని చెప్పాము. ఇప్పుడు అది ఫ్రోజన్ అయింది. ప్రభుత్వంలో, వక్ఫ్‌బోర్డులో ఉన్నటువంటి రికార్డుల ఆధారంగా ఇటు దేవాదాయ భూములు గావచ్చు, అటు వక్ఫ్‌బోర్డు భూములు కావచ్చు, ప్రభుత్వ పరంగా వాటిని ఎట్టిపరిస్థితులలో రిజిస్ట్రేషన్లు చేయడం గానీ ఇతరత్రా అనుమతులు ఇవ్వడం గానీ జరగదు అని తెలియజేస్తున్నాను. కానీ కొన్ని సందర్భాలలో న్యాయస్థానాలలో వాటిని సరిగా వాదించడం లేదని అక్బరుద్దీన్ గారు అన్నారు. ఏదిఏమయినప్పటికీ వక్ఫ్‌బోర్డు భూములలో జరిగిన దుర్మార్గాలమీద

وقف بورڈ کے سلسلہ میں آپ سی بی۔سی آئی ڈی انکوائری کا مطالبہ کر رہے تھے۔ ہم ضرور آج ہی احکامات جاری کر دیں گے۔ اوقافی جائیدادوں کے ساتھ جو ناانصافی ہوئی ہے، ان کو محفوظ رکھنے کے لئے اور کھوج کر نکالنے کے لئے سی بی۔سی آئی ڈی انکوائری کا آج ہی ہم حکم دے دیتے ہیں۔ اس میں کوئی شک نہیں ہے۔

دوسری بات کتہ پیٹ فروٹ مارکٹ کے بارے میں ہے جیسا کہ ہمارے معظم خاں صاحب کہہ رہے تھے۔ میں آپ سے ایک گزارش کرتا ہوں۔ آج ایک ایسا زمانہ آیا ہے کہ health infrastructure کو بہت زیادہ بڑھاوا دینے کی ضرورت ہے۔ حیدرآباد میں پرانے ہی ہاسپٹلس ہیں، نیا کوئی نہیں بنایا گیا۔ عثمانیہ ہاسپٹل، گاندھی ہاسپٹل، نیلوفر ہاسپٹل اور نظام آرتھوپیڈک ہاسپٹل نظام کے زمانہ ہی کے بنائے ہوئے ہیں۔ ان کے علاوہ چھوٹے موٹے دواخانے بنائے گئے لیکن اچھے دواخانے نہیں بنائے گئے۔ 6,000-8,000 بستروں پر مشتمل بھرپور infrastructure کے ساتھ اور ہر بستر کو آکسیجن بستر بناتے ہوئے چار نئے multi tower hospitals قائم کرنے کا حکومت نے فیصلہ لیا ہے۔ اس کے لئے Telangana Institute of Medical Sciences کے نام سے ایک دواخانہ آچکا ہے جو ایشین گیمس کے وقت بنایا گیا تھا۔ وہ 14 منزلہ عمارت ہے جو ہیلتھ ڈپارٹمنٹ کو دے دی گئی۔ اسی کے تحت چار دواخانے بنائے جائیں گے۔ اس میں ٹمس نے کام کرنا شروع کر دیا۔ باقی تین مقامات پر ہم جگہ ڈھونڈ رہے تھے۔ اچھا ہوا کہ ہمیں تین جگہیں مل گئی ہیں۔ ہمارا جو مینٹل اور چیسٹ ہاسپٹل تھا، وہاں پر 161 ایکڑ زمین ہے، وہاں ایک ہاسپٹل آئے گا۔ ٹمس اگر جنوب میں آئے تو یہ مغربی جانب آجائے گا۔ دوسرا دواخانہ مشرقی جانب بھارتیہ ودیا بھون جو الوال ریلوے اسٹیشن سے متصل ہے اور جو حلقہ اسمبلی ملکاجگری میں آتا ہے، وہاں پر ہم نے 128 ایکڑ زمین ان سے حاصل کر لی ہے اور معاوضہ میں ان کو ایک دوسری زمین

بھی دے دی ہے۔اس زمین کا رجسٹریشن بھی ہو گیا ہے۔وہ جنوبی جانب ہے۔اب مشرقی جانب گڈی انارم ایک ایسی جگہ ہے،آپ جانتے ہیں کہ حیدرآباد میں 25-20 ایکڑ زمین ملنا بہت مشکل ہے۔باٹا سنگارم میں جو مارکٹ بنایا جا رہا ہے وہاں بھرپور infrastructure بنایا جائے گا اور ہر چیز کی سہولت دی جائے گی۔جیسے جیسے ہمارا شہر بڑھتا ہے،ہمارا فروٹ مارکٹ بھی بڑھتا ہے۔شہر کی آبادی بڑھ رہی ہے۔اسی لئے وہاں سے اس کو منتقل کر کے ہم باٹا سنگارم میں بنا رہے ہیں۔میں آپ سے واضح کرنا چاہتا ہوں کہ کسی چھوٹے یا بڑے فروٹ وینڈر کے ساتھ ناانصافی کرنا حکومت کا منشا نہیں ہے۔لیکن وہاں پر ایک اچھا دواخانہ بنے،یہ حکومت کا منشا ہے۔وہ معاملہ کورٹ میں زیر دوران ہے۔اس لئے میں اس کے بارے میں زیادہ نہیں بول سکتا as the matter is sub judice.۔پھر بھی اس میں کسی بھی تاجر کو تکلیف نہ دیتے ہوئے ہم انہیں باٹا سنگارم بھیجیں گے۔حکومت وہاں پر مکمل infrastructure کو create کر چکی ہے۔ہمارے زراعت کے وزیر نرنجن ریڈی صاحب اس کو دیکھ رہے ہیں اور روزانہ اس کا جائزہ لے رہے ہیں۔اس میں اگر کسی تاجر کو کوئی تکلیف ہے تو اس کو بھی ہم دور کریں گے۔وہاں ایک ہاسپٹل آرہا ہے۔میں آپ سے گزارش کرتا ہوں کہ آپ اس میں تعاون کریں۔میں آپ کو بلا کر اس سلسلہ میں تفصیل سے بات کروں گا۔آپ نے کل بھی پرانے شہر کی ترقی کے موضوع پر بات کی ہے۔اس کے بارے میں جو بھی کرنا ہے،ہم سوچیں گے اور ایک فیصلہ لیں گے۔

2.50
మ.

وقف بورڈ کے سلسلہ میں آپ سی بی۔سی آئی ڈی انکوائری کا مطالبہ کر رہے تھے۔ہم ضرور آج ہی احکامات جاری کر دیں گے۔اوقافی جائیدادوں کے ساتھ جو ناانصافی ہوئی ہے،ان کو محفوظ رکھنے کے لئے اور کھوج کر نکالنے کے لئے سی بی۔سی آئی ڈی انکوائری کا آج ہی ہم حکم دے دیتے ہیں۔اس میں کوئی شک نہیں ہے۔

دوسری بات کتہ پیٹ فروٹ مارکٹ کے بارے میں ہے جیسا کہ ہمارے معظم خاں صاحب کہہ رہے تھے۔میں آپ سے ایک گزارش کرتا ہوں۔آج ایک ایسا زمانہ آیا ہے کہ health infrastructure کو بہت زیادہ بڑھاوا دینے کی ضرورت ہے۔حیدرآباد میں پرانے ہی ہاسپٹلس ہیں،نیا کوئی نہیں بنایا گیا۔عثمانیہ ہاسپٹل،گاندھی ہاسپٹل،نیلوفر ہاسپٹل اور نظام آرتھوپیڈک ہاسپٹل نظام کے زمانہ ہی کے بنائے ہوئے ہیں۔ان کے علاوہ چھوٹے موٹے دواخانے بنائے گئے لیکن اچھے دواخانے نہیں بنائے گئے۔6,000-8,000 بستروں پر مشتمل بھرپور infrastructure کے ساتھ اور ہر بستر کو آکسیجن بستر بناتے ہوئے چار نئے multi tower hospitals قائم کرنے کا حکومت نے فیصلہ لیا ہے۔اس کے لئے Telangana Institute of Medical Sciences کے نام سے ایک دواخانہ آچکا ہے جو ایشین گیمس کے وقت بنایا گیا تھا۔وہ 14 منزلہ عمارت ہے جو ہیلتھ ڈپارٹمنٹ کو دے دی گئی۔اسی کے تحت چار دواخانے بنائے جائیں گے۔اس میں ٹمس نے کام کرنا شروع کر دیا۔باقی تین مقامات پر ہم جگہ ڈھونڈ رہے تھے۔اچھا ہوا کہ ہمیں تین جگہیں مل گئی ہیں۔ہمارا جو مغل اور چیسٹ ہاسپٹل تھا،وہاں پر 161 ایکڑ زمین ہے،وہاں ایک ہاسپٹل آئے گا۔ٹمس اگر جنوب میں آئے تو یہ مغربی جانب آجائے گا۔دوسرا دواخانہ مشرقی جانب بھارتیہ ودیا بھون جوالوال ریلوے اسٹیشن سے متصل ہے اور جو حلقہ اسمبلی ملکاجگری میں آتا ہے،وہاں پر ہم نے 128 ایکڑ زمین ان سے حاصل کر لی ہے اور معاوضہ میں ان کو ایک دوسری زمین

بھی دے دی ہے۔اس زمین کا رجسٹریشن بھی ہو گیا ہے۔وہ جنوبی جانب ہے۔اب مشرقی جانب گڈی انارم ایک ایسی جگہ ہے،آپ جانتے ہیں کہ حیدرآباد میں 25-20 ایکڑ زمین ملنا بہت مشکل ہے۔باٹا سنگارم میں جو مارکٹ بنایا جا رہا ہے وہاں بھرپور infrastructure بنایا جائے گا اور ہر چیز کی سہولت دی جائے گی۔جیسے جیسے ہمارا شہر بڑھتا ہے،ہمارا فروٹ مارکٹ بھی بڑھتا ہے۔شہر کی آبادی بڑھ رہی ہے۔اسی لئے وہاں سے اس کو منتقل کر کے ہم باٹا سنگارم میں بنا رہے ہیں۔میں آپ سے واضح کرنا چاہتا ہوں کہ کسی چھوٹے یا بڑے فروٹ وینڈر کے ساتھ ناانصافی کرنا حکومت کا منشا نہیں ہے۔لیکن وہاں پر ایک اچھا دواخانہ بنے،یہ حکومت کا منشا ہے۔وہ معاملہ کورٹ میں زیر دوران ہے۔اس لئے میں اس کے بارے میں زیادہ نہیں بول سکتا as the matter is sub judice.۔پھر بھی اس میں کسی بھی تاجر کو تکلیف نہ دیتے ہوئے ہم انہیں باٹا سنگارم بھیجیں گے۔حکومت وہاں پر مکمل infrastructure کو create کر چکی ہے۔ہمارے زراعت کے وزیر نرنجن ریڈی صاحب اس کو دیکھ رہے ہیں اور روزانہ اس کا جائزہ لے رہے ہیں۔اس میں اگر کسی تاجر کو کوئی تکلیف ہے تو اس کو بھی ہم دور کریں گے۔وہاں ایک ہاسپٹل آرہا ہے۔میں آپ سے گزارش کرتا ہوں کہ آپ اس میں تعاون کریں۔میں آپ کو بلا کر اس سلسلہ میں تفصیل سے بات کروں گا۔آپ نے کل بھی پرانے شہر کی ترقی کے موضوع پر بات کی ہے۔اس کے بارے میں جو بھی کرنا ہے،ہم سوچیں گے اور ایک فیصلہ لیں گے۔

ఉర్దూ అయిపోయింది. తెలుగులోకి, తెలంగాణ భాషలోకి వస్తే, భట్టి విక్రమార్కగారు చాలా అద్భుతంగా చెప్పారు. మేము స్వాగతిస్తున్నాము. మంచి జరగాలని ఆశించడంలో తప్పు లేదు. సభ్యులు డిమాండ్ చేయవలసిందే, బాధ్యతగల ప్రభుత్వంగా మేము అంగీకరించవలసిందే. మంచి సలహాలు స్వీకరించవలసిందే. It is bounden duty of the Government. అధ్యక్షా, అయితే మాకు ఒక ఆశ ఉండేది. జరిగిన మంచిని కొంచెం ప్రశంసిస్తారనుకున్నాం. మా సంగతి పక్కకు పెట్టండి. ప్రశంసిస్తే ఏమవుతుంది? వేల సర్పంచ్‌లుగాని, జడ్‌పిటిసీలుగాని, మున్సిపల్ కౌన్సిలర్లుగాని, ఛైర్మెన్లుగాని, మేయర్లుగాని, కార్పొరేటర్లుగాని సంతోషిస్తారు. పంచాయతీ సిబ్బంది ఇంకింత ఉత్సాహపడతారు. పట్టణ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉత్సాహపడతారు. అది మేము

ఆశించాము. అది వారి సహజసిద్ధ గుణం. అందుకని వారు అట్లా చెప్పారు. కాకపోతే వారు గతాన్ని విస్మరించారు. అది వారి ప్రాబ్లం.

అధ్యక్షా, నట్‌షెల్‌లో ఒక మాట చెప్పాలి. రఘునందన్‌రావుగారు కూడా చాలా అద్భుతమైన స్పీచ్ చెప్పారు. వింటుంటే నాకే ఒక డ్రీం లాగా ఉంది. దేశంలో ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో జరుగుతున్నది కాబట్టి వారు అట్లా ఆశించారు. తప్పులేదు. అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశాన్ని ఎక్కువ కాలం పాలించిందని మనకు తెలుసు. ఆ రోజుల్లో గ్రామ పంచాయతీల పరిస్థితి ఏమిటి? విషయాన్ని ఇటు తిప్పి చెప్పొచ్చు, అటు తిప్పి చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి గ్రామాలనుగాని, పట్టణాలను గాని ఒక క్రమ పద్ధతిలో ప్లాన్ చేసుకున్న విధానం లేదు. It is a fact. ఒక సిస్టమేటిగ్గా, సైంటిఫిక్‌గా బడ్జెట్ రూపకల్పనగాని, స్పష్టమైన విధివిధానాలు గాని లేవు. దాని వలన చాలా అరాచకాలు జరిగి, మురికి కూపాలుగా ఉండేవి. ఇప్పుడు మంత్రిగారు పట్టణ ప్రాంతాల గురించి ఒక గంటసేపు చెప్పారు. ఏమేం చేశాం, ఎన్ని అవార్డులొచ్చాయి అనేది చెప్పారు. చాలా కృషి చేస్తే గ్రామ పంచాయతీలకు అవార్డులొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం బోలెడన్ని అవార్డులు, పదుల సంఖ్యలో, డజన్ల సంఖ్యలో ఆ అవార్డులన్నీ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో ఉన్నాయి. షీల్డులు, సర్టిఫికెట్లు అంతటా ఉన్నాయి. అన్నం ఉడికిందో, లేదో చూడాలంటే అన్నం మొత్తం పిసకవలసిన అవసరం లేదు. ఒక్క మెతుకు పట్టుకుంటే చాలు. సింప్టమాటిక్‌గా తెలుస్తుంది. వైఖరి, ప్రభుత్వం యొక్క దృక్పథం తెలియజేస్తుంది.

భట్టిగారు గ్రామజ్యోతి, మన ఊరు, మన ప్రణాళిక గురించి చెప్పారు. నేను ఇంతకుముందు మనవి చేసినట్లు గతంలో ప్రణాళికాబద్ధంగా బడ్జెట్‌గాని, ఆ బడ్జెట్‌ని ఎలా ఖర్చు పెట్టాలనిగాని, దానికి సంబంధించిన విధి విధానాలు లేవు. ఆ రోజు నేనొక స్లోగన్ కూడా ఇచ్చాను- Plan your village. గ్రామ పంచాయతీలకుగాని, మున్సిపాలిటీలకు గాని ఆ విధానం రావాలి, ఆ అలవాటు రావాలి. పంచాయతీల్లో ఇంతకుముందు కారోబార్ అని ఒకతను ఉండేవాడు. అంతా ఆయన దయ. సిబ్బందికి జీతాలు మూడు నెలలకు ఇస్తాడో, నాలుగు నెలలకు ఇస్తాడో, ఎప్పుడిస్తాడో కూడా తెలవదు. గ్రామ పంచాయతీలకుగాని, మున్సిపాలిటీలకుగాని బడ్జెట్ ప్రిపేర్ చేయడమే కాదు, charged account అంటే విధిగా ఖర్చు పెట్టవలసిన డబ్బులు. గ్రామ పంచాయతీ చట్టంలోగాని, మున్సిపల్ చట్టంలోగాని మేము ఈ charged account అనేది ఏర్పాటు చేశాము. First charge goes to the Salaries of the workers. మున్సిపాలిటీలో ఇతరత్రా డబ్బులు ఉన్నా, లేకపోయినా, గ్రామ పంచాయతీలో కూడా ఇతరత్రా డబ్బులు ఉన్నా, లేకపోయినా, వర్కర్స్‌కి ముందు జీతాలు ఇవ్వాలి. ఇంకొకటి కూడా చట్టంలో పెట్టాము. కొత్తగా గ్రామాలు మున్సిపాలిటీలో చేరితే వాస్తవానికి ప్రజలు సంతోషించాలి. ఇంకొక మెట్టు పైకెక్కుతున్నామని. కాని మన ప్రజలు బాధపడతారు. కోర్టుకి పోతారు, స్టే తెస్తారు. ఏం కారణం? పట్టణం ఆల్‌రెడీ డెవలప్ అయి ఉంటుంది, కొత్తగా చేరే గ్రామాలేమో అన్‌డెవలప్డ్ ఉంటాయి. వాటిని పట్టించుకోరు. దాని కోసమే ముప్పై శాతం నిధులు ఎక్కడ మున్సిపాలిటీలో చేరినా విధిగా newly developed areas కొరకు ఖర్చు పెట్టాలి అని చట్టంలో పెట్టాము. అవి కూడా నిర్లక్ష్యానికి గురికాకూడదని. అట్లే చెట్లు పెంచాలి, పచ్చదనాన్ని పెంచాలి అని నోటిమాట చెబితే పెంచరు. ఫస్ట్ టర్మ్‌లో నేను ఇక్కడినుండే చెప్పాను- ఐదు కోట్ల మొక్కలు పెంచి మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు ఇచ్చి, వారికి దండం పెట్టి చెప్పాము. కాని ఎవరూ వాటిని పెంచలేదు. కాని 2018లో చట్టం తెచ్చిన తరువాత అది గ్రామ పంచాయతీ చట్టం కావచ్చు, మున్సిపల్ యాక్ట్ కావచ్చు, 85 శాతం కనుక మొక్కలు బతికి ఉండకపోతే ఆ కమిషనర్ ఉద్యోగం పోతుంది, గ్రామ సెక్రటరీ ఉద్యోగం పోతుంది. వీళ్లవి మాత్రమే కాదు, కౌన్సిలర్ ఉద్యోగం పోతుంది, ప్లస్ మేయర్ అయినా, ఛైర్మన్ అయినా ఆయన ఉద్యోగం పోతుంది. అట్లనే గ్రామ సర్పంచ్ ఉద్యోగం పోతుందని చట్టంలో చెప్పాము. వాళ్లు కోర్టుకి పోయి, స్టే తీసుకురాకుండా పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ పెట్టాం. ఇలా ఎందుకు పెట్టాం అధ్యక్షా, మాకు వాళ్లమీదేమైనా కోపమా?

టార్గెట్ అచీవ్ కావాలంటే క్రమ పద్ధతిలో పనిచేయడం అవసరం. అది వాళ్లకి నేర్పాలి.

అధ్యక్షా, first time in India, ఈ భారతదేశంలోనే మొట్టమొదటి సారి కలెక్టర్, లోకల్ బాడీస్ అని పెట్టాం. ఇంతకుముందు లేదు. గతంలో కలెక్టర్, పంచాయతీ రాజ్ అని పెట్టారు. కాని ప్రత్యేకంగా ఒక ఐఎఎస్ అధికారిని, ప్రతి జిల్లాకు కలెక్టర్, లోకల్ బాడీస్, అని ఒక పోస్టు పెట్టి వాళ్లకు వాహనాలు కొనిచ్చి, జిల్లా కలెక్టరేట్‌లో వారికొక ప్రత్యేకమైన ఛాంబర్‌ని ఏర్పాటు చేసి, ఆయన ఇంకొక పని చేయవలసిన అవసరం లేకుండా, full concentrationతో ఉండేలా చేశాము. ఆయనకు multiple duties ఉండవు. ఇటు గ్రామీణ ప్రాంతాలు గాని, అటు పట్టణ ప్రాంతాలు గాని వాళ్ల బడ్జెట్ ఏర్పాటు చేయడంగాని, ఆ నిధులను ఖర్చు పెట్టడంగాని, వాళ్లని ఒకలైన్‌లో పెట్టాలి, ట్రాక్‌లో పెట్టాలి కాబట్టి మేము ఈ ప్రయత్నాలు చేస్తున్నాము. భారతదేశంలో 28 రాష్ట్రాల్లో కలెక్టర్, లోకల్ బాడీస్, అనే పదం ఎక్కడా లేదు. ఓన్లీ తెలంగాణాలోనే ఉంది. That indicates the interest. గవర్నమెంట్ యొక్క దృక్పథం , వైఖరి, గవర్నమెంట్ ఏం చెయ్యాలని కోరుకుంటుంది అన్నది తెలియజేస్తుంది. ఆ పోస్టు అందుకొరకు పెట్టాం. కొద్దిగా నియంత్రణ లేకపోతే పని జరగదు. భట్టివిక్రమార్కగారికి నేను ప్రత్యేకంగా చెబుతున్నాను. 85 శాతం సర్వైవల్ ఉండాలని చెప్పాము. Today we have the report, 90 శాతం పైబడి మొక్కలు బతికి ఉన్నాయి. మీరేదో గ్రామం చెప్పారు. అదేమిటో చెప్పండి, నిమిషాల మీద ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు చట్టరీత్యా తీసుకుంటుంది.ఆ గ్రామం గురించి లోకల్ బాడీ కలెక్టర్‌కి చెప్పి, మళ్లా అక్కడ పెట్టిస్తాం.

3.00 మ. స్వీపింగ్ రిమార్క్స్ చేయడం కాదు. మీ దృష్టిలో ఏమైనా ఉంటే చెప్పండి మనమందరం కలిస్తేనే పని జరుగుతుంది. మిమ్మల్ని మేము వేరేగా భావించడంలేదు. అక్కడ ఎటువంటి సమస్యలున్నా చెప్పండి వెంటనే అధికారుల మీద మాత్రమే కాకుండా ప్రజా ప్రతినిధుల మీద కూడా కఠిన చర్యలు తీసుకుంటాము. ఇక్కడ అరమరికలు లేవు. ఆ విధమైన సమస్యలు ఏమున్నా తెలియజేయాల్సిందిగా నేను భట్టి విక్రమార్క గారిని కోరుతున్నాను.

వారు నిధుల విషయం చెప్పారు. నిధుల విషయంలో వారికి గ్రామాల మీద ఉన్న ప్రేమ, ప్రజల మీద ఉన్న ప్రేమ గురించి కొన్ని విషయాలు చెప్పక తప్పదు. వారు మాకంటే గొప్పగా చేసుంటే, మేము వారికంటే తక్కువ చేసుంటే మమ్మల్ని అనాలి. కానీ, వాళ్లు ఏమీ చేయకుండా చేసేవాళ్లను పట్టుకుని అంటే కొంత ఇబ్బంది అవుతుంది. వాళ్ల హయాంలో జరిగిన గొప్ప నిర్వహణలో గ్రామాల్లో మంచినీళ్లు లేవు, విద్యుత్తు లేదు, వంగిపోయిన విద్యుత్తు స్థంబాలు, లూజుగా ఉండే విద్యుత్తు వైర్లు, కాలనీల్లోని గుడిసెల మీద గుంజిన విద్యుత్తు తీగలు ఇవన్నీ మేము చేశామా? ఈ స్థంబాలన్నీ ఎప్పటి నుండి ఉన్నాయి. ఆ వైర్లన్నీ ఎప్పుడు గుంజినవి? చాలా ఘోరమైన పరిస్థితి ఉండేది. ప్రతి విషయాన్ని వైనన్యాట్‌గా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు, మున్సిపల్ శాఖ మంత్రిగారితోబాటు నేనే స్వయంగా పట్టించుకుని అనేక గంటలు పరిశోధనలు చేసి ఎలక్ట్రిసిటి బోర్డు వారిని కూడా పిలిపించి, ఇది మీకు కూడా మంచిది కాదని వారికి చెప్పి పెద్ద పెద్ద ఎస్టిమేషన్స్ వేస్తే వాళ్ల దగ్గర డబ్బులు ఉండవు మేమే కొంత ముందుకు రావాలని చెప్పి ప్రయత్నాలు చేశాము.

గ్రామీణ ప్రాంతాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా 2లక్షల 33వేల కొత్త స్థంబాలను ఏర్పాటు చేశాము. 59వేల కిలో మీటర్ల మేర దళిత, గిరిజన వాడల్లో, లంబాడి తండాల్లో, ఆదివాసీ గూడేల్లో థర్డ్ వైర్ లేకుండేది. థర్డ్ వైర్ ఏర్పాటు చేయడం ద్వారా ఆ కొరత తీరింది. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి భాగంగా జరిగే పనుల్లో గౌరవ మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుంటారు. అదే విధంగా నేను కూడా సమీక్షిస్తుంటాను. ఇంకా ఏమైనా మారు మూల ప్రాంతాలు ఏమైనా మిగిలితే వాటికి కూడా అదనపు స్థంబాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ విషయంలో ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. ఒకవేళ ప్రతిపక్ష సభ్యుల్లో ఏమైనా ప్రత్యేక పరిస్థితులు ఏమైనా ఉంటే, మాకు తెలియజేయండి. వెంట వెంటనే వాటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

మాటలు కోటలు దాటతాయి, కాళ్లు తంగెళ్లు దాటవు అంటే సరిపోదు. ఇది ఎలా జరుగుతుందంటే, కాంగ్రెస్ పరిపాలనా కాలంలో గ్రామ పంచాయతీలకు పర్ క్యాపిటా, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ అలొకేట్ చేసిన దానికి రాష్ట్రప్రభుత్వం కొంత ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. కాంగ్రెస్ పార్టీ హయాంలో జారీ చేసిన జీఓ ప్రకారం పర్ క్యాపిటా వాళ్లు రూ.4 ఇచ్చారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇచ్చే పర్‌క్యాపిటా 669 రూపాయలు.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

ఇది కూడా మేము ఆర్డరే ఇచ్చాము. ఉత్తర్వు ఇవ్వలేదు. దీనిని బట్టి, వాళ్లేమి చేశారో మేమేమి చేస్తున్నామో అనేది బయట 12,769 మంది సర్పంచులు, అధికారులు, ప్రజలు కూడా వింటున్నారు. ఈ డబ్బు మేము ప్రతి నెలా విడుదల చేస్తున్నాము. వాళ్ల కాలంలో గ్రామ పంచాయతీల్లో పని చేసే వారి గోస భగవంతునికెరుక. కారోబార్ పుణ్యమా అని జిహెచ్ఎంసిలో పని చేసే వాళ్లకు నెలకు ఇచ్చే జీతం రూ.8,500. ఈరోజు జిహెచ్ఎంసి కార్మికుల జీతాలు రూ.17,000. ఈరోజు సర్పంచుల కన్నా ఎంపీటీసీల కన్నా GM$Eþ i ™þ.. Ðé ÇMì Cö $Ōé ²Eþ$$. "సఫాయన్నా నీకు సలామన్నా" అని ఒక దశలో నేను చెప్పాను.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

వాళ్లు మన తల్లిదండ్రుల కన్నా గొప్పవారు. వాళ్లను మనం గౌరవించాలి. మనం చిన్నప్పుడు చీదేసిన చీమిడి ముక్కును శుభ్రం చేసి మన తల్లిదండ్రులు ఎలా పెంచారో మనం పారేసే చెత్తను, వ్యర్థాలను అన్నింటినీ శుభ్రం చేసి గ్రామాలను పట్టణాలను శుభ్రం చేస్తున్నారు. కాబట్టి, వాళ్లకు దండం పెట్టాలి అని చెప్పాము. ఈ విధంగా చెప్పడమే కాకుండా చాలా అద్భుతంగా వాళ్లకు జీతాలను కూడా పెంచాము. గతంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ.500 నుండి రూ.4000 జీతాలు ఉండేవి. ఈరోజు అందరికీ సమానంగా ఉండే విధంగా రూ.8,500లు జీతాన్ని ఇస్తున్నాము. అంటే వాళ్లు ఈ పని చేయచ్చు, వెసులుబాటును బట్టి సొంత పని కూడా చేసుకోవచ్చు. వారికి సంబంధించి కఠినమైన నిబంధనలు ఉండవు. వాళ్లు ఊర్లో వ్యవసాయం వంటివి చేసుకోడానికి కొంత వెసులుబాటు కూడా ఇస్తారు. మున్సిపాలిటీల్లో రూ.12,000లకు తగ్గకుండా జీతాలిస్తున్నామని ఇంతకు ముందే మున్సిపల్ మంత్రిగారు చెప్పారు. గతంలో చాలా దారుణంగా ఉండేది.

సర్పంచులందరూ బాధ పడుతున్నారు, దుఃఖ పడుతున్నారని వారు మొన్న అన్నారు. ఈరోజు కూడా అన్నారు. వాళ్లెందుకు దుఃఖ పడతారండీ, మీరు వాళ్లను దుఃఖ పెట్టారు. సర్పంచుల గౌరవ వేతనాలను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వీళ్లు ఇచ్చే చాలా తక్కువ ఉండేది. అసలు వాళ్ల పేర్లే గాయబ్ అయిపోయిన పరిస్థితులు తెచ్చారు. జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్‌లకు గతంలో ఇచ్చే ఆనరోరియం రూ.7,500లుగా ఉండేది. ఇప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తుంది.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

జెడ్పిటిసి సభ్యులకు గతంలో రూ.2,250 అయితే, ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.13,000 ఇస్తోంది. మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులకు వాళ్లు ఉన్నప్పుడు రూ.1500 ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.13,000 ఇస్తోంది. ఎమ్‌పిటిసీ సభ్యులకు రూ.750 ఉండేది. ఇప్పుడు రూ.6,500 ఇస్తున్నాం. గ్రామ పంచాయితీ సర్పంచులకు రూ.1,000 ఉండేది. ఈరోజు వారికి రూ.6,500 ఇస్తున్నాం. అంటే ప్రేరణ కలిగించాలని చట్టాన్ని వాళ్ల నెత్తిన రుద్దడం కాదు. వాళ్లకు కూడా కొంచెం గౌరవ ప్రదంగా ఉండాలని చెప్పి జిల్లా పరిషత్తు ఛైర్మన్‌కి మినిస్టర్ ఆఫ్ స్టేట్ ర్యాంకు ఉంది. కానీ, జీతం రూ.7,500. వాళ్లు తిరిగే కార్లు డొక్కు కార్లు. వాళ్లకు కొత్త కార్లు కొని ఇచ్చాము. వసతులు ఏర్పాటు చేశాము. వాళ్లకు గౌరవంగా ఉంటుందని జీతాలు పెంచాము. ఇప్పుడు చెప్పిందంతా రాష్ట్రప్రభుత్వ వైఖరి.

కేంద్ర ఫైనాన్స్ కమిషన్ గురించి చెప్పే కొద్దీ చాలా దూరం పోతుంది. ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్రం వైఖరి ఏ విధంగా ఉంటుందంటే, స్లోగన్ ఉన్నట్లుగా పని ఉండాలి కదా! పని ఆ విధంగా ఉండదు. ఫైనాన్స్ కమిషన్ నుండి ఫైనాన్స్

కమిషన్‌కు లేదా పంచవర్ష ప్రణాళిక నుండి మరో పంచవర్ష ప్రణాళికకు నిధులు పెంచాలి. కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక కమిషన్ రెకమండేషన్ తీసుకుని లోకల్ బాడీస్‌కి ఇచ్చే నిధులలో 25శాతం కోత విధించారు. గతంలో మన రాష్ట్రప్రభుత్వానికి 1847 కోట్లు వస్తే, ఇప్పుడు 1360 కోట్లు వస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ వైఖరి. కేంద్ర ప్రభుత్వం నుండి స్థానిక సంస్థలను అభివృద్ధి చేయడానికి ఫైనాన్స్ కమిషన్ ద్వారా మనకు అందుతున్న సహకారం ఈ విధంగా ఉంది.

3.10 మ. గతంలో కాంగ్రెస్ హయాంలో రెండు వేల కోట్ల రూపాయల బిల్లుల బకాయిలు ఉండేవి. బోర్లు, మోటర్లు, గ్రామం నిండా చెత్త, కూలిపోయిన ఇండ్ల డెబ్రీస్, శిథిలాలు, పాడుబడ్డబావులు, బోరుబావిలో చిన్నపిల్లలు పడిపోవడం అవన్నీ టి.వి.లలో చూపించడం, ఫైర్ ఇంజన్లు పోవడం, జిల్లాలకు ఎస్పీలు, కలెక్టర్లు, మంత్రులు వెళ్లడం జరిగేవి. ఏడాదిన్నర సంవత్సరం నుంచి ఎక్కడైన పిల్లలు బోరుబావుల్లో పడుతున్నారా? మొత్తం బోరుబావులన్నీ మూసివేయించాము. ఒక్క బోరుబావి కూడా లేదు. పాడు బడ్డబావులన్నీ మూసివేయించాము. మా గ్రామం ఏ విధంగా ఉండాలంటే what we are today, what my village has to be tomorrow అనే నైపుణ్యం వారికి రావాలని plan my village, plan your village గ్రామజ్యోతి కార్యక్రమం ద్వారా వారికి శిక్షణ ఇచ్చి పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూట్‌కి, NIRDకి తెచ్చి వాళ్లకు శిక్షణను జిల్లాలలో కూడా ఇచ్చి మీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఏ విధంగా ప్లాన్ చేసుకోవాలి, ఏ విధంగా రూపుదిద్దుకోవాలి, గ్రామానికి ఉండాల్సిన ప్రాథమిక నీడ్స్ ఏమిటని వాటి నుంచి ఏ విధంగా ఓవర్‌కమ్ కావాలనే విషయాన్ని చెప్పాము. మరొక మాటను చెబుతున్నాను. కొత్తగా తండాలు ఏర్పడ్డ గ్రామపంచాయతీలలో ఇబ్బందులున్నాయని మిత్రులు రఘునందన్‌గారు చెప్పారు. గ్రామజ్యోతి నివేదికలు, మన ఊరు, మన ప్రగతి నివేదికలు వచ్చిన తర్వాత ఉన్న చట్టాన్ని జరుగుతున్న పరిస్థితులను కన్సిడరేషన్‌లోకి తీసుకుని ఒక ఇంటిగ్రేటెడ్ యాక్ట్ రావాలి, దీనికి ఒక సరైన పంథా ఉండాలనే ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందించాము.

అతి చిన్న గ్రామపంచాయతీ, ఆదాయం రాకుండా ఉండే గ్రామపంచాయతీలకు సమన్యాయం జరగాలని మొత్తం డబ్బులు తీసుకుని యూనిఫామ్‌గా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. కొన్ని గ్రామపంచాయతీలలో ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్ కట్టాలంటే, పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వాలన్నా, బిల్లులు కట్టాలంటే ఇబ్బందికాకూడదని ఐదు లక్షల ఆదాయంలోపు ఏ గ్రామ పంచాయతీలున్నాయో వాటన్నింటికి రూ.5లక్షలు ప్రతి గ్రామపంచాయతీకి ఆదాయం ఉండేట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నది. నేను చెబుతున్న ఈ మాట ఆ గ్రామ ప్రజలకు తెలుసు. టంచన్‌గా విడుదల చేస్తున్నాము. వాళ్ల ఆదాయం ఎట్లా అంటే ఫైనాన్స్ కమిషన్, రాష్ట్రప్రభుత్వం రెండు కలిపి ఇచ్చే నిధులు అదేవిధంగా ఆ గ్రామానికి వచ్చే గ్రామపంచాయతీ సొంత రాబడి ఆదాయం అంతా కలిపి గ్రామపంచాయతీ ఆదాయం అవుతుంది. విడివిడిగా చేయలేదు. బడ్జెట్ రూపకల్పన చేసేటప్పుడు కూడా మొత్తం కలిపి మీకు వచ్చే వార్షిక ప్రణాళిక చేయాలంటే ఈ సంవత్సరం ఒక గ్రామ పంచాయతీ అదాయం ఎంత, ఫైనాన్స్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం రెండు కలిపి రిలీజ్ చేసే ఆదాయం ఎంత, వెరసి సంవత్సరానికి జీతాల బిల్లు ఎంత, ట్రాక్టర్ డీజిల్ ఖర్చు ఎంత అనేది లెక్క తీసుకుని వాళ్లు బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే లైనులో పడుతున్నారు. దీనిని పటిష్టంగా నడపాలని కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. మాటలు చాలా చెప్పవచ్చు. గతంలో సుమారు 8900 గ్రామపంచాయతీలు ఉండేవి. గ్రామపంచాయతీ సెక్రటరీలు 3414మంది ఉండేవారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పాలసీగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒక చిన్న తండాను, ఆదివాస గూడెంను గ్రామపంచాయతీగా చేయడం జరిగింది. 12769 గ్రామాలుంటే 9500 కొత్త పోస్టులు మంజూరు చేసి ప్రతి గ్రామానికి గ్రామ సెక్రటరీని ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో ఎక్కడా ఈ విధంగా లేదు. పటిష్టంగా నిర్వహణ జరగాలని టాప్ టు బాటమ్

పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ చరిత్రలో లేని విధంగా అన్ని పోస్టులకు ప్రమోషన్లు ఇచ్చాము. Right from village secretary to senior secretary, MPDO, జిల్లా పంచాయతీ అధికారులు, డిఎల్‌పిఓలు, జెడ్‌పిసిఇఓల ఒక పోస్టు కూడా ఖాళీ లేకుండా వందశాతం ప్రమోషన్లు ఇచ్చాము. కొత్తగా అవసరమైన చోట పోస్టుల నియామకం చేశాము. ఇప్పుడు పూర్తి స్థాయి సిబ్బంది పని చేస్తున్నది. 33శాతం పిఆర్‌సి ఇంప్లిమెంట్ చేశాము. గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందిలో మహిళలు ఉంటారు వారి ప్రసూతి సమయంలో ఆరు నెలలు సెలవు తీసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని కారణాల వల్ల పురుషులు కూడా ఆరోగ్యం బాగాలేనప్పుడు సెలవులు తీసుకునే పరిస్థితి వస్తుంది. వారం కంటే ఎక్కువ గ్రామసెక్రటరీ పోస్టు ఖాళీ ఉండవద్దు. మళ్లీ హైదరాబాద్‌కు ఫైలు వచ్చి తర్వాత పంచాయతీ రాజ్ మంత్రిగారి వద్దకు వచ్చే దురావస్థ ఉండవద్దని జిల్లా కలెక్టర్లకే అధికారం ఇచ్చాము. వారివారి జిల్లాలలో నిరుద్యోగులు చాలా మంది ఉంటారు వారికి ఆ ఖాళీగా ఉన్న పోస్టును వెంటనే ఇవ్వండి కానీ ఖాళీగా మాత్రం పెట్టవద్దని చెప్పడం జరిగింది. ప్రస్తుతం ఆ విధంగా 980మంది పని చేస్తున్నారు. ఖాళీలు ఉన్న చోట ఒక వారంలోపే కలెక్టర్లు కొత్తగా గ్రామ సెక్రటరీలను నియమించుకుని పని చేయించుకుంటున్నారు.

గ్రామాల అభివృద్ధి ఆగవద్దు, పనులు ఆగవద్దు, అనుకున్న ప్రకారం టార్గెట్ రీచ్ కావాలని ఇటువంటి ప్రయత్నాలు చేశాము. ఇది వాస్తవంగా జరుగుతున్నది. నేను చెప్పే విషయాన్ని బయట ప్రజలు వింటున్నారు. ఇదంతా జరుగుతున్నది కాబట్టి ప్రజలు హర్షిస్తున్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగారు చెప్పింది కూడా ప్రజలు విన్నారు. మంత్రిగారు సుమారు 50ఫోటోలు చూపించారు అవన్నీ భట్టి విక్రమార్కగారికి పంపించండి. ఊర్ల పేర్లు, మున్సిపాలిటీల పేర్లు ఆ విధంగా అనేక విషయాలు మంత్రిగారు చెప్పడం జరిగింది. నేను ఆ విషయాలల్లోకి వెళ్లను కానీ ఆ వివరాలన్నీ ప్రతిపక్షాల వారికి పంపించండి వాళ్లు వెరిఫై చేసుకుంటారు. ఈ విధంగా రియలిస్టిక్‌గా పని జరుగుతున్నది. సిబ్బంది, పోస్టులు ఖాళీలు లేకుండా చూడడం, అనుకున్న విధంగా పనులు పూర్తయ్యేట్లు చేసుకుంటూ, నిధులు కూడా ఆ విధంగానే వాడుకోవడం జరుగుతుంది. ఏదైన ఒక మెండిపట్టు పడితే తప్పు పని కాదు. చెట్లు పెడితేనే అభివృద్ధికాదు అని భట్టి విక్రమార్క గారు చెప్పారు. వారు చెట్లు పెట్టలేదు అభివృద్ధి చేయలేదు. మేము రెండూ చేస్తున్నాము. వారి హయాంలో త్రాగునీరు లేకుండా ఉండేది. మోటార్లు కాలిపోతుంటే సర్పంచులు వాటి నిర్వహణ చేయలేక చాలా అవస్తలు పడే వారు. ఒక్కొక్క ఊరికి సుమారు 16 బోర్లు కాలిపోతుండేవి. శాసనసభ్యుల నియోజకవర్గ ఫండ్ ఉంటే మొత్తం బోర్ల కోసమే ఖర్చు పెట్టేవారు. శాసనసభ్యులు ఆ ఊళ్లకు వెళితే చాలు మంచి నీళ్లు అడగడం, బిందెలు అడ్డు పెట్టడం జరిగేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిందెల ప్రదర్శన బంద్ అయిపోయింది. ఎక్కడ కూడా బిందెలు అడ్డు పెట్టడం లేదు. ఎందుకంటే ఇప్పుడు ఆ అవసరం లేదు. ఈ విషయంలో భట్టి విక్రమార్కగారు హర్షిస్తారని నేను అనుకున్నాను.

రఘునందన్‌రావుగారు చాలా అద్భుతంగా మాట్లాడారు. కేంద్రప్రభుత్వం లోకల్ బాడీలకు ఇచ్చే ఫండ్స్‌ను 25శాతం కట్ చేశారు. ఈ విషయాన్ని వారు కూడా వెరిఫై చేసుకోవచ్చు. చివరకు కేంద్రప్రభుత్వం ఎక్కడకు వెళ్లిందంటే, మానిటరైజేషన్ ఆఫ్ జి.పి. ప్రాపర్టీల వరకు వెళ్లడం జరిగింది. గ్రామాలు అభివృద్ధి చేసుకోవడానికి గ్రామపంచాయతీ బిల్డింగు ఇతర ఆస్తులను కుదువ పెట్టుకోమని చెబుతున్నారు. త్రాగునీటి కోసం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకుంటే నీతి ఆయోగ్ వాళ్లు రాష్ట్రానికి వచ్చి ఆ స్కీమ్ అంతా చూశారు. చాలా అద్భుతంగా బ్రహ్మాండంగా మిషన్ భగీరథ పథకం ఉందని ప్రశంసించి కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ మిషన్ భగీరథ పథకం చాలా గొప్పగా జరుగుతుందని రెకమెండ్ చేసింది. ఈ పథకానికి రూ.24కోట్లు ఇవ్వండని కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. కేంద్రప్రభుత్వం 24పైసలు కూడా ఇవ్వలేదు. అవార్డు మాత్రం ఇచ్చారు. పార్లమెంటులో కూడా చెప్పారు. శుష్క ప్రియాలు శూన్య హస్తాలు. అదే విధంగా మోసేటన్నీ అవార్డులు మాత్రం ఇచ్చారు కానీ ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు.

కాంగ్రెస్ హాయాంలో నల్గొండ జిల్లా గతి ఏమైందో అందరం చూశాము. ఫ్లోరైడ్ సమస్యతో లక్షా యాభైవేల మంది బిడ్డల నడుములు వంగిపోయాయి. నేను కూడా జిల్లాకు వెళ్లి ఏడ్చాను. చూడు చూడు నల్లగొండ, గుండె మీద ఫ్లోరైడ్ బండ అనే పాట కూడా రాశారు. అంత దారుణమైన పరిస్థితి ఉండేది. మిషన్ భగీరథ పుణ్యమా అని నేను ఈ రోజు గర్వంగా మనవి చేస్తున్నాను. భారత ప్రభుత్వమే స్వయంలో పార్లమెంటులో ఇండియాలో ఫ్లోరైడ్‌రహిత రాష్ట్రం ఏదని అంటే తెలంగాణ రాష్ట్రమని ప్రకటించడం జరిగింది. ఇది అఛీవ్‌మెంట్ కాదా, మునుగోడులో మీ పార్టీ శాసనసభ్యుడు ఉన్నాడు. ఏమి చేసినట్లు కనపడడం లేదంటే, మేము చేసింది చెప్పాము మీకు కనపడకపోతే మేము ఏమి చేయాలి.

3.20 మ. కొంచెం భారమైనా సఫాయి కర్మాచారీల నుంచి పై ఉద్యోగుల వరకు కూడా ఉత్సాహంగా పని చేయాలి. ఇండియాలో నెంబర్‌వన్ శాలరీ ఈనాడు మా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగస్తులకు దొరుకుతుంది. మొన్న కూడా 30 శాతం పిఆర్‌సి ఇచ్చాను. వాళ్లకు అనుబంధంగా పనిచేసే ఇతరత్రా సిబ్బందికి సేమ్ పిఆర్‌సి భారతదేశంలో వర్తింపజేసిన ఒకటే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఏ రాష్ట్రంలో కూడా ఈ విధంగా ఇవ్వలేదు. చాలా విషయాలలో మనం నెంబర్‌వన్‌గా ఉన్నాం. సభ్యులు భట్టి విక్రమార్క గారు కొన్ని విషయాల గురించి ప్రస్తావించారు. మేము ఏమి పట్టించుకోవడం లేదని అన్నారు. ఇంతకుముందు మంత్రిగారు బస్తీ దవాఖానాల గురించి చెప్పారు. నేను ఆ మంత్రిగారికి కూడా చెబుతున్నాను. నగర శాసన సభ్యులు, మంత్రులు కూడా ఇక్కడే ఉన్నారు. మహమూద్ అలీగారు, తలసాని శ్రీనివాస్ యాదవ్ గార్లు ఇక్కడే ఉన్నారు. ఆరోజు నేను ఇచ్చిన టార్గెట్ 350 బస్తీ దవాఖానాలు, 300 కావు. డివిజన్‌కు రెండు చొప్పున ఏర్పాటు చేయండి, కొన్ని డివిజన్‌లలో స్లమ్స్ ఎక్కువగా ఉంటాయి. పేదలు ఎక్కువగా ఉంటారు. మూడో అవసరం పడిన దగ్గర 50 అదనంగా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయమని చెప్పాను. మొత్తంగా హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు రావాలి. అవన్నీ బస్తీ దవాఖానాలు. మొన్న కొత్తగా నిర్ణయం తీసుకున్న తర్వాత హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచాలి కాబట్టి భవిష్యత్తులో కరోన, స్వైన్ ఫ్లూ వంటి అనేక వైరస్ వ్యాధులు ప్రబలే అవకాశముంది కాబట్టి ప్రజలను కాపాడుకోవాలని పల్లె దవాఖానాలకు పోతున్నాం. నిన్నటిదాకా బస్తీ దవాఖానాలో ఉన్నాం. ఇంతకుముందు కేవలం ఎఎన్ఎం సెంటర్స్ ఉండేవి. అలా కాకుండా గ్రామ దవాఖానాలు కూడా త్వరలో మన రాష్ట్రంలో రాబోతున్నాయి. దానికోసం అన్ని ఏర్పాట్లు జరిగాయి. కొద్ది రోజులలో అవి కూడా ప్రారంభమవుతాయి. Department has taken care of all that. ఆ దవాఖానాలు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి.

నేను అంత డీప్‌గా పోను. కాంగ్రెస్ జమానాలో మందులు కొనుగోలు చేసి పేదలకు ఇవ్వడానికి పెట్టిన ఖర్చు ఎంత అనేది వైద్యశాఖకు సంబంధించి చర్చ వచ్చినప్పుడు నేను చెబుతాను. ఆరోజు మాట్లాడుకుందాం. డయాగ్నస్టిక్ సెంటర్లు ఎన్ని, డయాలసిస్ సెంటర్లు ఎన్ని, దాని మీద ప్రభుత్వం పెడుతున్న ఖర్చు ఎంత, ఎన్ని లక్షల మంది నిరుపేద రోగులు ఈరోజు దాన్ని అనుభవిస్తున్నారు. మొత్తం వివరాలు ఆ చర్చ వచ్చినప్పుడు నేను చెబుతాను. ఆ విషయం ప్రజలకు తెలుసు. అనేకమైన చర్యలు తీసుకున్నాం. పల్లె దవాఖానాలు కూడా రాబోతున్నాయని నేను తెలియజేస్తున్నాను. Village infrastructure creation కొరకు మీ పీరియడ్‌లో పట్టించుకోలేదు. ఇది వాస్తవం. ఆ పాలసీయే అసలు మీకు లేదు. ఆ దృక్పథమే లేదు. ఇజిఎస్ నిధులు, నరేగా నిధుల గురించి నేను క్లియర్‌గా చెబుతాను. అధ్యక్షా, నేను ఒక మాట కచ్చితంగా చెప్పాలి. నా బాధ్యత. నిన్నగాక మొన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక రిపోర్టు ఇచ్చింది. అది ప్రపంచానికి ఇస్తారు, మనకివ్వరు. అందరికీ ఇస్తారు. అది ఓపెన్ డాక్యుమెంట్. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ఓపెన్ చేసి ఎవరైనా చూసుకోవచ్చు. గౌరవ సభ్యులే కాదు బయట ప్రజలు గాని, యువకులు గాని ఎవరైనా నెట్‌లో చూసుకోవచ్చు. కొత్త రాష్ట్రమే అయినప్పటికీ best contributing four States లో తెలంగాణ ఒకటిగా ఎదిగింది. జాతీయ సగటు ఆదాయానికి, నేషనల్ జిడిపికి ఆదాయాన్ని సమకూర్చే నాలుగు ఉత్తమ రాష్ట్రాలలో తెలంగాణ కూడా

వచ్చింది. ఆర్‌బిఐ వాళ్లు కితాబు ఇచ్చారు. ఈ సర్టిఫికెట్ మేము ఇచ్చుకోలేదు. ఇది మన తెలంగాణ సాధిస్తున్న ప్రగతి. క్లియర్‌గా కనబడుతుంది కదా. మాకు మేము సర్టిఫై చేసుకుంటే అది వేరు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చింది.

ఆనాడు నేను ఉద్యమంలో వాదించాను. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత చాలాసార్లు చెప్పాను. తెలంగాణ ధనిక రాష్ట్రం కాబట్టే ఇవ్వాళ భారతదేశంలో ఎవ్వరూ ఇవ్వని జీతాలను ఇవ్వగలుగుతున్నాం. మన రాష్ట్రం ఏర్పడితే చాలా అద్భుతమైన పురోగతి ఉంటుంది, గొప్పగా బాగుపడతామని ఆనాడు ఉద్యమంలో నేను ఉద్యోగులకు చెప్పాను. నెంబర్‌వన్ శ్యాలరీస్ మీకు వస్తాయని చెప్పాను. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల కంటే ఎక్కువగా జీతాలు వస్తాయని చెప్పాను. ధనిక రాష్ట్రం కాబట్టే ఇవ్వాళ జీతాలు ఇస్తున్నాం. అధ్యక్షా, మన దగ్గర నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ, అక్కడి నుంచి మనకు వచ్చేవి చాలా చాలా తక్కువ. ముఖ్యమంత్రిగారు చెప్పాలని రఘునందన్‌రావు గారు అన్నారు కాబట్టి నేను ఆ మాట చెబుతున్నాను.

పన్నులు వసూలు చేసే బాధ్యతలలో కొన్ని రకాల పన్నులు కేంద్రం వసూలు చేస్తుంది, కొన్ని మనం వసూలు చేస్తాం. కేంద్రం గాని, రాష్ట్రాలు గాని ఏది ఎట్లా ఖర్చు పెట్టాలి, దేనికి ఖర్చు పెట్టాలి, ప్రాధమ్యాలు నిర్ణయించి వివిధ పద్ధతుల ద్వారా, వివిధ పద్దుల ద్వారా ఖర్చు పెట్టాలి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మనకెందుకు సర్టిఫికెట్ ఇచ్చింది అధ్యక్షా. మనం కేంద్రానికి ఎక్కువ డబ్బులు ఇస్తున్నా కాబట్టే best contributing four States లో తెలంగాణ ఒకటిగా ఉంది. ఇవ్వొద్దని మేము అనడం లేదు. కేంద్రమే ఇచ్చిందని బయట వారు అడ్డగోలుగా మాట్లాడుతూ, ఒక భ్రమ కల్పిస్తున్నారు. కేంద్రం ఇచ్చింది అంటే వాళ్లు ఇచ్చేది చాలా తక్కువ. ఆ విషయం గురించి నేను వేరే సందర్భంలో ఫిగర్స్‌తో సహా చెబుతాను. భట్టి విక్రమార్క గారూ Central devolution ద్వారా మనకు సమకూరే నిధులు ఏవైతే ఉన్నాయో, అవి అన్ని రాష్ట్రాలకు వస్తాయి. అది కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా. కేంద్రం ఉదారంగా ఇచ్చేదేమి లేదు. ఏ ప్రభుత్వమున్నా, ఎవరున్నా చచ్చుకుంటూ ఇవ్వవలసిందే. It is our right.

It is the right of the States. The share of States in Central taxes and share of Local Bodies in Finance Commission allocations is constitutional right. ఆటోమేటిగ్గా వచ్చేదే, ఎవరున్నా వస్తుంది. దానికేదో పెద్దగా యుద్ధం చేయవలసిన అవసరం లేదు. ఇక కేంద్రం నుంచి వచ్చేది ఏదైనా ఉందంటే ఒకటే ఒక aspect. CSS (Centrally Sponsored Schemes) అని ఉంటాయి. వాటి functions చాలా మందికి తెలియదు. అధ్యయనం చేయరు. అదీ బాధ. కొన్ని డిపార్ట్‌మెంట్‌లు కేంద్రానికి ఉండనే ఉండవు. వాళ్లకు ఇక్కడ పని చేసే మనుషులు ఉండరు. నేను కేంద్ర మంత్రిగా పని చేశాను కాబట్టి చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వంలో కొద్దికాలం నేను భాగస్వామిగా ఉన్నాను. ఇక్కడ వాళ్లకు డిపార్ట్‌మెంటే ఉండదు. రూరల్ డెవలప్‌మెంట్‌లో ఎవరూ ఉండరు. వాళ్లస్వయం నియంత్రణలో కొన్ని శాఖలుంటాయి. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి కేంద్ర ఉద్యోగులు ఇక్కడ ఎవరు ఉంటారు? ఇక్కడ పాఠశాలలు నడిపేది మనం. మన ఆరోగ్య శాఖలో కేంద్ర ఉద్యోగులు ఎవరు ఉంటారు, ఎవరూ ఉండరు. Just nobody, just none. దవాఖాలు, పాఠశాలలు రాష్ట్రాలే నడుపుకోవాలి. అది రాజ్యాంగం ఇచ్చినటువంటి వ్యవస్థ. ఈ విషయంలో కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అధ్యక్షా.

రాజ్యాంగంలో మూడు రకాల హక్కులు, అధికారాలను ఇచ్చారు. సెంట్రల్ పవర్స్, స్టేట్ పవర్స్, ఇద్దరూ కలిసి ఉంటే ఉమ్మడి జాబితా. ఆనాడు ఉమ్మడి జాబితాకు సంబంధించి ఎందుకో అంబేద్కర్ గారి దృష్టికి రానట్టుంది. కేంద్రం ఒకవేళ ముందుగా చట్టం తీసుకువస్తే వాళ్ల చట్టమే ప్రివేల్ అవుతుంది. కాంగ్రెస్ నుంచి మొదలు పెట్టి మొత్తం కేంద్రమే అన్ని యాక్టులను లాగేస్తున్నది. ఇందిరాగాంధీ కాలంలో వ్యవసాయం మన దగ్గరే ఉండేది. దాన్ని లాగేస్తారు. ఇంకా చాలా చాలా విషయాలున్నాయి. మొన్న కో-ఆపరేటివ్ యాక్టు తీసుకువచ్చారు. రాష్ట్ర సెక్టార్‌లో ఉన్న అనేక అధికారాలను

కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు సమానంగా లాగేశాయి. ఈ రెండు పార్టీలు రాష్ట్రాలను బతకనీయకుండా, రాష్ట్రాల స్థాయిని చాలా దిగజార్చి, రాష్ట్రాల అధికారాలను హరించడంలో దొందు దొందే. నేను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రాంతీయ పార్టీ అధ్యక్షుడిగా తప్పకుండా ఈ విషయం ప్రజలకు తెలియాలి కాబట్టి చెబుతున్నాను. ఇలా ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం ఇలా తీసుకుపోతుందని పేపర్లో అనేక వ్యాసాలు వస్తుంటాయి.

మన దగ్గర ఎంత గొప్ప ప్రజాస్వామ్యమంటే, కూలీలకు వారి అకౌంట్‌లో వేసే EGS డబ్బులు కూడా డైరెక్టుగా ఢిల్లీలో వేస్తామని చెబుతారు. ఇక్కడ ఉన్న వారంతా ఎందుకు ఉన్నట్లు? ఈ రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు, ఆ సర్పంచులు ఎందుకు, ఎంపిటిసిలు ఎందుకు? ఇంత దారుణంగా కేంద్రం ప్రవర్తిస్తూ ఉంటుంది. ఒక రాష్ట్ర శాసన సభగా, రాష్ట్ర ప్రభుత్వంగా తప్పకుండా దీన్ని మనం protest చేస్తాం. ట్యాక్సులు కూడా జిఎస్‌డిపి పేరు మీద మొత్తం తీసుకున్నారు. మళ్లీ మొన్న పెట్రోల్, డీజిల్ కూడా తీసుకుంటామని దుకాణం మొదలు పెట్టారు. మేము కాదు అధ్యక్షా, బిజెపి పాలిత రాష్ట్రాలే చాలా తీవ్రంగా వ్యతిరేకించాయి. మొన్ననే లక్నోలో సమావేశం జరిగిన్నప్పుడు ఆ సమావేశానికి మన ఆర్థిక శాఖ మంత్రి గారు వెళ్లారు. ఆ సమావేశంలో ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి లేచి, సహి బండ్‌కరో అని పెద్ద గలాటా చేస్తే, కేంద్రం తోక ముడిచింది. అవి కూడా లాగేద్దామని చూశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యొక్క హక్కులను హరించడంలో, రాష్ట్రాలను పనిచేయనీయకుండా చేయడంలో ఈ రెండు పార్టీల వ్యవహారంలో ఏం తేడా లేదు. రెండు పార్టీలు అదే పనిచేస్తాయి. ఇది కూడా ప్రజలకు తెలియాలి.

3.30 మ. అధ్యక్షా, ఈ మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రజలను ఇక్కడున్న ప్రభుత్వాలు పర్యవేక్షణ చేయకుండ ఉంటాయా? లోకబాడీ పంచాయతీరాజ్ వారు చూడరా, జిల్లా పరిషత్తు ఛైర్మన్ చూడరా? దానికి డబ్బులు ఢిల్లీలో వేస్తామని చెబుతారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దానిపేరు జవహార్‌రోజ్‌గార్ యోజన అని, బిజేపి ప్రభుత్వం వస్తే దీన్‌దయాళ్ యోజన అని పేర్లు మార్చడం జరుగుతుంది. కానీ వైఖరి మారదు. This is what exactly happening in this Country. ఇది నిజం.

అధ్యక్ష, అసంబద్ధ వైఖరి పోవాల్సిన అవసరం ఉంది. నిన్ననే తమిళనాడు ముఖ్యమంత్రిగారు స్టాలిన్ ఒక ఉత్తరం రాశారు. చాలా వివాదాలు వస్తున్నాయి. అందరం సదరు విషయం గురించి మాట్లాడాలని చెబుతున్నారు. Yes, రాష్ట్రాల హక్కుల గురించి పోరాడాల్సి వస్తే కేంద్ర ప్రభుత్వంతో తప్పకుండా పోరాడుతాం. రాష్ట్రప్రభుత్వాల యొక్కహక్కులను కాపాడుతాం. మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులలో నేను గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారికి విజ్ఞప్తి చేస్తున్నా, ప్రతి నెలా, till October we have released. మీరు చెబుతున్నది పూర్తి సత్యదూరం. అవాస్తవము. ఇక్కడ ఒక విషయం గౌరవ సభ్యులకు మరియు సభ ద్వారా ప్రజానీకానికి కూడ తెలయాలి. రోజువారిగా డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి ఆ విషయం గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారికి కూడా తెలుసు. కేంద్రం డబ్బులు ఒక త్రైమాసికానికి విడుదల చేసేటప్పుడు పది పదిహేను రోజులు ఆలస్యం జరుగుతుంటుంది. అయినా నేను ఆర్థిక శాఖకు చాలా కఠినంగా చెప్పాను. కేంద్ర ప్రభుత్వం నుంచి అలస్యం జరిగినా మన గ్రామాల అభివృద్ధి కుంటు పడకూడదు కాబట్టి, ప్రతి నెలా మీరు విడుదల చేయాలని రాష్ట్రఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన తరువాత వాటిని తిరిగి రియంబర్స్ చేసుకోవచ్చని చెప్పాము. అక్టోబరు మాసం వరకు ప్రతి నెలా 227.5 కోట్ల రుపాయలు విడుదల చేస్తున్నాము. Till October we have released. It is on record. మీరు వెబ్‌సైట్‌లో కొట్టినా మీకు కనబడుతుంది. పూర్తి వివరంగా చూసుకోవచ్చు. ఒక గ్రామ పంచాయతీలకే కాదు, అర్బన్ లోకల్ బాడీస్‌కి కూడా నెలకు 112 కోట్ల రూపాయలు టంచన్‌గా విడుదల చేస్తున్నాము. రూ.227.5కోట్లు గ్రామాలకు, రూ.112 కోట్లు అర్బన్ బాడీస్‌కు క్రమం తప్పకుండా, తు.చ తప్పకుండా విడుదల చేస్తున్నాము.

అధ్యక్షవాటిలో రాష్ట్రప్రభుత్వ బడ్జెట్ఉంటుంది. ఫైనాన్స్ కమిషన్ కేటాంపులు ఉంటాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు కలిపి విడుదల చేస్తుంటారు. దీనికివారి ఆదాయాన్ని కలుపుకొని తమ తమ వార్షిక ప్రణాళికతయారు చేసుకోవాలని సూచించాము. గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు తండాలలో ఎక్కువగా పనులు చేసుకునే అవకాశం వారికి లేదని చెప్పారు. Yes, it is fact. గౌరవ సభ్యులకు తెలిసుండాలి కాబట్టి, నేను దళిత బంధు సందర్భంలో కొంత చెప్పడం జరిగింది. తరచుగా దరఖాస్తులు వస్తుంటాయి. మా పార్టీ శాసన సభ్యులు కూడా వస్తుంటారు. మా శాసన సభ్యులు రెడ్యా నాయక్ గారు, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ సభ్యులు భూపాల్ రెడ్డిగారు చాలా మంది, గిరిజన మిత్రులు మహబూబాబాద్ శాసన సభ్యులు శంకర్ నాయక్ ఇలా అనేక మంది దరఖాస్తులు తీసుకుని వస్తారు. ఏమని అడిగితే మా తాండాకు రోడ్లు నిర్మించాలి అని చెబుతుంటారు. నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గానికి నేనే స్వయంగా 77 కోట్ల రూపాయలు మంజూరు చేశాను. ఆ తరువాత ఇంకొంత చేశాను. మళ్లా అతను మా తండా రోడ్లని వస్తున్నారు. అప్పుడు నేను ప్రధాన కార్యదర్శి గారిని, ఆర్థిక శాఖ కార్యదర్శిగారిని, పంచాయతీ రాజ్ కార్యదర్శిగారిని పిలిచి సంబంధిత మంత్రి గారిని పిలిచి ఇది పద్ధతి కాదు, దీనిని కొనసాగించడం మంచిది కాదు. గిరిజన ప్రజలు, దళిత ప్రజలు మేము నిర్లక్ష్యానికి గురి అవుతామనే భావం కలగడం ధర్మం కాదు కాబట్టి సబ్ ప్లాన్‌లో డబ్బు ఉంది. దానికి మనం ఒక చట్టం చేశాము. క్రమం తప్పకుండ ఖర్చు పెడుతున్నాం. దళిత బంధు పథకం కుటుంబాల వారిగా ఆర్థికంగా దోహదపడుతుంది. కానీ దళిత వాడలలో ఆర్థిక దరిద్రం పోవడంతోపాటు ఇన్‌ఫ్రాస్టక్చర్ దరిద్రం కూడా పోవాలి. కాబట్టి పూర్తి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయమని చెప్పాము. దళిత వాడులు, గిరిజన వాడులు, ఆదివాసి గూడాలలో ఇన్‌ఫ్రాస్టక్చర్ పూర్తి చేయడానికి ఒక రిపోర్టు తయారు చేయండి, ఒక సంవత్సరం కాకపోతే రెండు సంవత్సరాలలో పూర్తి చేసుకుందాము కానీ తయారు చేయమని చెప్పాము. దాదాపు ఆ రిపోర్టు కూడా తయారైపోయింది. దానిలో భాగంగా ఈ ఊరు, ఆ ఊరు, ఈ నియోజవర్గం, ఆ నియోజగవర్గం కాకుండా దళిత వాడలలో, గిరిజన ప్రాంతాలలో ఇన్‌ఫ్రాస్టక్చర్ క్రియేషన్ తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేస్తది. సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. So that, అక్కడ కూడా ప్రజలు న్యూనతా భావంతో ఉండవద్దు. మాకేదో జరగడం లేదు, మమ్మల్ని నిర్లక్ష్యం చేస్తున్నారు అని. అంటే అనాదిగా వారికి ఆ నిర్లక్ష్యం జరిగింది కాబట్టి వారికి ఆ భావం ఉంది అధ్యక్ష, తప్పు లేదు. తప్పకుండా వారికి న్యాయం జరగాలి, నేనే దానికి బాధ్యత వహించి చేస్తాను అని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

హైదరాబాదు నగరం గురించి గౌరవ మంత్రిగారు చెప్పారు. హైదరాబాదు ఒక అద్భుతమైన చారిత్రాత్మక నగరం. అప్పట్లో హైదరాబాదును నేనే కట్టిన అని ఒకాయన అప్పట్లో చేప్పేది. గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారు చెప్పారు, నాలుగు ఫ్యాక్టరీల పేరు చెప్పి మేమే చేశామని. ఇలా మేము కట్టామంటే మేము కట్టామని చెబుతున్నారు. ఒక నగరం యొక్క అభివృద్ధి అంటే అది చారిత్రాత్మక పరంపర. నాలుగు వందల సంవత్సరాల పైచిలుకు క్రితం కులీకుతుబ్‌షాహి తరం నుంచి మొదలు పెడితే ఇప్పటి వరకు నగరం అనేక దశలుగా, అనేక దఫాలుగా విస్తరిస్తు, విస్తరిస్తూ వస్తుంది. 'బస్తే బస్తే బస్తీంయా బంతే హై' అనే సామెత ఉంది. In India Hyderabad is not a Telangana City or National City but it is an International City. మన అదృష్టం కొద్దీ హైదరాబాదు మన రాష్ట్రంలో ఉంది. ఈ అవకాశం ఎంత మందికి ఉంది అధ్యక్ష. ఢిల్లీ దేశ రాజధాని దానిని పక్కకు పెడితే. There are only five Mega Metros in India. Those are Mumbai, Kolkata, Chennai, Bangalore and Hyderabad. గౌరవ ప్రధాన మంత్రి గారిని కలిసి నేను ఒక గంటపాటు లాస్ట్ టర్మ్‌లో చర్చించాను. వారు రిప్రజెంటేషన్ పంపమని చెబితే, పంపించాను. ఇప్పుడున్న గౌరవ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు అప్పుడు అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగారికి కూడా చెప్పాను. కారణాంతరాలు ఏమైనప్పటికీ మనము ఎవరిని

నిందించవల్సిన అవసరం లేదు. These five Cities apart from Delhi are the face of India. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. వివిధ దేశాల నుంచి వచ్చిన వారంతా హైదరాబాదులోనే దిగుతారు. ఇక్కడ అనేక కాన్ఫరెన్సులు ఇక్కడ జరుపుకుంటారు. ఈ నగరాలు మన దేశం యొక్క ముఖాన్ని చాటుతుంటాయి, వీటిని బాగు చేద్దామని చెప్పాను. అయితే వారు ఏం చేద్దామని అడిగారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి దాదాపు ముప్పై లక్షలకోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ ఐదు నగరాలను గొప్పగా చేయడానికి సంవత్సరానికి ఒక యాభై, అరవై వేల కోట్ల బడ్జెట్ ఇవ్వండి. పదివేలు కేంద్రం ఇస్తే, పదివేల కోట్లు రాష్ట్రం ఇచ్చే విధంగా కండీషన్ పెట్టండి. మొత్తంగా సంవత్సరానికి ఒక ఇరవై వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఆ నగరాలు బాగా అభివృద్ధి చెందుతాయని చెప్పాము. ఏం లేదు శూన్యం. ఆలోచనలు చాలా గొప్పగా ఉన్నాయి అన్నారు కానీ ఏం రాలేదు. రాదు కూడా. ఆశలు కూడా లేవు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, హైదరాబాదు నగరంలో నీళ్ల కొట్టుకుపోతున్నారని మాట్లాడుతున్నారు, ఎవరు కొట్టుకుపోతున్నారు? అది మేము చేశామా, ఆ పుణ్యం మీరు కట్టుకున్నారు. ఒక క్రమానుగతంగా హైదరాబాదు డ్రైనేజీ సిస్టమ్‌ను మీరు చేసి ఉంటే ఇదంతా మా మీద ఎందుకు పడేది. మేము నిన్నగాక మొన్న వచ్చాము. మీరు అంతకు ముందు బాగు చేస్తే ఎమైనా చెడగొట్టామా? అప్పుడు జరిగిన తప్పులను సవరించలేక చస్తున్నాం మేము. ఇదే శాసనసభలో నేనే చెప్పాను, నేను అవమాయకంగా ముఖ్యమంత్రిగారి ఇంటి ముందు నీళ్లు ఎందయా, అసెంబ్లీ ముందు నీళ్లు ఎందయా, జిహెచ్‌యంసీ కమిషనర్‌ను మొదటిసారి ముఖ్యమంత్రి అయిన తరువాత పది రోజులకే అడిగాను.

3.40 మ. మళ్లీ వస్తామని పోయి ఒక పది రోజుల తర్వాత రిపోర్టు తీసుకొని వచ్చారు. ఏమి సంగతంటే, రూ.15వేల కోట్లు కావాలి సార్ అన్నారు. హైదరాబాదులో ఉండే storm water drains మొత్తం చోక్ చేసి, ఇష్టమొచ్చినట్లు లేఅవుట్స్ పెట్టి, అవినీతి రాజ్యమేలి, కంప్లీట్‌గా డిస్టర్బ్ చేశారు, భయంకరమైన పరిస్థితి. దాన్ని మొత్తం సరిదిద్దాలంటే, వరదలకు కొట్టుకపోయే పరిస్థితి ఉండకూడదంటే రూ.15వేల కోట్లు పెడితే కాని కాదని అధికారులు చెప్పారు. ఒకరోజులో చేయలేము, రాష్ట్ర ప్రభుత్వానికి అంత వనరులుండవు. రకరకాల వ్యూహాలు చేసి ఆ పని చేయమని మున్సిపల్ శాఖకు ఆదేశాలు ఇచ్చాం. ఎందుకంటే హైదరాబాదు నగరం చారిత్రాత్మక కారణాల వల్ల ఒక అద్భుతమైన నగరంగా ఉంది కాబట్టి, మన రాజధాని, మనకు గర్వకారణం, భారతదేశంలో ఎక్కడా లేనటువంటి ఒక సమ్మిళితమైన కాస్మోపాలిటన్ కల్చర్ ఉంది, హైదరాబాదుకి అడాప్టబిలిటీ ఉంది, ఈ నగరాన్ని ఎంత గొప్పగా చేస్తే మన రాష్ట్ర ప్రతిష్ఠ అంత పెరుగుతుంది కాబట్టి ఆ ప్రయత్నాలలో భాగంగా వాళ్లు కార్యక్రమాలు మొదలు పెట్టారు. నాలాల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు, ఇంకా దాన్ని ముందుకు తీసుకుపోతామనే మాట మనవి చేస్తున్నాను.

హైదరాబాదు పాత నగరాన్ని ఇస్తాంబుల్ చేస్తామన్నారు కదా అని అంటున్నారు. మీకేమో కలలు కనే ధైర్యం లేకపోయే. అది కూడా అనొద్దా? ప్రజలను పాజిటివ్ లైనులో తీసుకుపోవద్దా? ఇదెక్కడి దౌర్భాగ్యం? హైదరాబాదు పాత నగరం ఇస్తాంబుల్ కావాలని కోరుకోవద్దా? తప్పా? ఇదెక్కడి దుర్మార్గం? భట్టిగారూ, phased manner లో అవుతుంది, కొంచెం వెయిట్ చేయండి. ఎందుకు చేయం, బరాబర్ చేసి చూపిస్తాం మీకు. వక్రీకరణ చేయడం దుర్మార్గమైన విషయం అధ్యక్షా. నేను కరీంనగర్ పట్టణ పర్యటనకు పోయినపుడు కరీంనగర్‌ని డల్లాస్ చేస్తానని చెప్పలే. కరీంనగర్ పట్టణ పర్యటన చేసిన తర్వాత నేను ఎగ్జాక్ట్‌గా చెప్పిందేమంటే, ఆ మంత్రిగారు వగైరా కూర్చుంటే, సార్ మాకు ఒక రోప్ వే ప్రాజెక్టు కావాలని మంత్రి గంగుల కమలాకర్ గారు అడిగారు. వారు ప్రస్తుతం సభలో లేరు. మానేరు నది లోయర్ మానేరు డ్యాము తర్వాత కూడా గోదావరిలో మంథని దగ్గర కలిసే లోపు 90 కిలోమీటర్లు ఉంటుంది. సిరీస్ ఆఫ్ చెక్‌డ్యాములు కట్టండి, షేక్ హ్యాండ్ చెక్‌డ్యాములు ఉండాలి, క్రింద కూడా చెక్ డ్యాములు రెడీ అయితే చిన్న బోట్లు పోయే వే మనం పెట్టుకున్నట్లయితే, ఆ రోప్ వే బ్రిడ్జ్ వచ్చినట్లయితే, లండన్ నగరంలో ఎలా

అయితే థేమ్స్ నది మీద బ్రిడ్జ్ కనిపిస్తుందో, ఏదైతే ఇంగ్లీష్ సినిమాలలో చూపిస్తారో, మీ కరీంనగర్ కూడా అలా అవుతుందని చెప్పాను. ఇది తప్పా? డల్లాస్ అమెరికాలో ఉంటుంది, నేను చెప్పింది లండన్ గురించి. డల్లాస్ చేస్తామని మేము డొల్ల కబుర్లు చెబుతామా? ఆ రకమైన డ్రీమ్ తప్పా? ప్రజల పార్టిసిపేషన్, ఒక మంచి పాజిటివ్ యాటిట్యూడ్ క్రియేట్ చేయడం తప్పా? ఆ బ్రిడ్జ్ ఇప్పుడు అయిపోతోంది. నేను ఏదైతే రోప్ వే బ్రిడ్జ్ చెప్పానో దానికి రూ.336 కోట్లు మంజూరు చేశాం, అది almost completion కి వచ్చింది. ఆ నది నిండా నీళ్లుంటాయి. మంచి వర్షాలు కురుస్తున్నాయి, కాళేశ్వరం లింకైన తర్వాత ప్రాణహిత నీళ్లు వస్తాయి, తమరికి తెలిసిన విషయమే. ఎప్పుడు అవసరమనుకుంటే అప్పుడు బటన్ నొక్కితే నీళ్లు వస్తాయి. ఫ్రెష్‌వాటర్‌తో లోయర్ మానేరు డ్యాము కానీ, మిడ్ మానేరు డ్యాము కానీ, అప్పర్ మానేరు డ్యాము కానీ ఆ ఎంటైర్ మానేరు సిరీస్ right from upper Maneru to Manthani … live గా, జీవధారగా ఉంటుంది. చాలా సుందరంగా ఉంటుంది. ఆ బ్యాంక్స్, ఆ చెట్లు, ఆ రోప్‌వే బ్రిడ్జ్ వస్తే థేమ్స్ రివర్ కంటె మనం తక్కువ ఉండమని చెప్పాం, అది తప్పా? మీరు చేస్తామన్నారు, చేయలేదంటే ఎలా? శాసనసభలో జరిగే చర్చ ఎంత ఔన్నత్యంగా ఉండాలి, ఎంత హుందాగా ఉండాలి? ఇది ఈ రాష్ట్రంలో పరిస్థితి. భట్టి విక్రమార్క గారు, మిగతా సభ్యులు గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించాలి, గతం కంటె ఇప్పుడు మన పల్లెలు బాగుపడ్డాయా లేదా? నేను చెప్పేది లక్షలాది ప్రజలు వింటున్నారు, తప్పయితే వాళ్లే నిర్ణయం తీసుకుంటారు. వినకపోతే యుట్యూబ్‌లో, సోషల్ మీడియాలో చూస్తారు, వింటారు. నేను అసెంబ్లీలో మాట్లాడితే ఒకడు యుట్యూబ్‌లో లోడ్ చేసి చూపించాడు. ఎక్కడెక్కడ ఉన్న వాళ్లో వింటున్నారు. గ్రామాలు ఇప్పుడు మంచి రూపం తీసుకుంటున్నాయి. నేను హృదయపూర్వకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సర్పంచులందరినీ అభినందిస్తున్నాను. ఇప్పుడు మంచి పని జరుగుతోంది. పాజిటివ్ డైరెక్షన్‌లో జరుగుతోంది. ఈరోజు గిరిజన బిడ్డలు వాళ్ల పని వాళ్లు చేసుకుంటున్నారు, ఉన్నంతలో రోజూ చెత్త తీస్తున్నారు, శుభ్రంగా పెడుతున్నారు. ఆదిలాబాదులో అంటురోగాలు పోయాయి, విషజ్వరాలు పోయాయి. మంత్రి దయాకర్‌రావు దగ్గర ఇంత ఫైలుంది. అంతకు ముందు విరోచన వ్యాధులు, డయోరియా వ్యాధులుండేవి. వాటి గురించి చెప్పడానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఫైలు పెట్టుకున్నాడు. మిషన్ భగీరథ వల్ల కమ్యూనికబుల్ డిసీజెస్ తగ్గిపోయాయి, మంచిదే కదా, సంతోషం కదా. ఒక మంచి పనిని మంచి అంటే ఇంకా మంచి జరుగుతుంది, చేసే వాళ్లకు ఉత్సాహం వస్తుంది. ఈరోజు ప్రతి ఒక్కరూ పని చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మున్సిపల్ శాఖాధికారులు పని చేస్తున్నారు. చక్కటి ఫలితాలు వస్తున్నాయి, మార్పులు కనబడుతున్నాయి. ఇంకా పెరగాలి, ఇంకా చాలా జరగాలి. హైదరాబాదుకి అంతర్జాతీయ సిటీ అటెయిన్‌మెంటు వచ్చింది, ఆ లెవల్‌లో ఆ పేస్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరముంది. కాబట్టి దానికి భవిష్యత్తులో ఇంకా కేటాయింపులు పెంచాలి. ఇంకా బాగా జరిగేది ఉండె. దౌర్భాగ్యం , కరోనా వచ్చి మొత్తం ప్రపంచాన్ని కుదిపేసినట్లే మన రాష్ట్రాన్ని కూడా దెబ్బకొట్టింది. ప్రత్యక్ష, పరోక్ష విధానం కలిపితే మొత్తం ఒక లక్ష కోట్ల రాష్ట్ర ఆదాయం దెబ్బతిన్నది. లేకపోతే ఇంకా అద్భుతంగా ముందుకు పోయేది. నేను మొన్న కూడా చెప్పాను, మళ్లీ మనవి చేస్తున్నాను. ఇంతకు మిస్టర్ అక్బరుద్దీన్ ఓవైసీ గారు వచ్చి అడిగితే చెప్పాను. కరోనా వల్ల మొత్తం పనులన్నీ ఆగిపోయాయి, ఏమి జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి. 90 days we are under lock-down. వచ్చే ఆదాయం పోయింది, ఇంకా ఉల్టా ఖర్చయింది. దీంట్లో నుంచి నేర్చుకున్న గుణపాఠం ఏమంటే, health infrastructure బాగా ఇంప్రూవ్ కావాలని. ప్రైవేటు, గవర్నమెంటు కలిపి మన దగ్గర ఆక్సిజన్ సప్లై ఉండే బెడ్లు వెయ్యి చిలుకు మాత్రమే ఉండేవి. ఈరోజు మొత్తం 27వేల బెడ్లను ఆక్సిజన్ సప్లై ఉన్న బెడ్లుగా చేశాం. Down the line, every bed in Telangana today is an oxygen supplying bed. 500 టన్నుల ఆక్సిజన్‌ని ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని మనమే పెట్టుకున్నాం. ఆ కరోనా టైములో మనం ఆక్సిజన్ కోసం కేంద్రాన్ని బిచ్చమెత్తుకున్నాం. But the State is

coming to a position where we can ourselves produce 500 tons of oxygen in our own State to save our people in future. These are all facts. నూటికి నూరు శాతం కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. మంచి ప్రభుత్వాలుంటే ఏమి జరుగుంది? నిధులను ఎక్కడ డైనమిక్‌గా, ఎంత గొప్పగా వినియోగించుకోవాలో తెలుస్తుంది. ఇజిఎస్ నిధుల గురించి మాట్లాడారు. తెలంగాణ ఇండియాలో లేనట్లు, ఇజిఎస్ నిధులు ఐక్యరాజ్య సమితి నుంచి వస్తున్నట్లు, మన దేశం, మనం కట్టిన పన్నులు, లోకమంతా వస్తే మనకు వస్తుంది. మీ సమయంలో మీరు వాడలేదు. మేము వాడాము, మీకు వాడరాలేదు. అంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం ఉండేది, ఆ ముఖ్యమంత్రి గారు ఈ సీట్లోంచే చెప్పారు, రూ.365 కోట్లు దుర్వినియోగం అయిందనే మాట వాస్తమని ఒప్పుకున్నారు. మేము ఆపని చేయలేదు. ఇజిఎస్ నిబంధనలకు లోబడి, చట్టాలకు లోబడి, నేను, చీఫ్ సెక్రటరీగారు స్వయంగా కూర్చొని జిల్లా కలెక్టర్లను సమావేశానికి పిలిచి, నిబంధనల ప్రకారం ఎక్కడెక్కడ వాడుకోవచ్చో సమీక్షించాం. గతంలో వాళ్లు ఆలోచన చేయలేదే. రైతులు ధాన్యం పండిస్తే వాటిని ఎక్కడ ఎండబెట్టుకోవాలో తెలియని పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఒక లక్ష కల్లాలు కట్టిస్తున్నారు పంచాయతీరాజ్ మినిస్టర్ గారు. రైతుల భూముల దగ్గరే ఇజిఎస్ గ్రాంటు, మన ఎమౌంటు కొంత కలిపి మొత్తం ఒక లక్ష కల్లాల నిర్మాణం జరుగుతోంది. చాలా వరకు అయిపోయాయి, దగ్గర పడ్డాయి. ఇజిఎస్ నిధులు వాడుతున్నాం. ఇది తప్పా? వాటిని వైకుంఠధామాల నిర్మాణానికి వాడాం, దేనికి వాడితే ఏమిటి? మన డబ్బే కదా, అది జాతి సంపదనే కదా. ఇంతకు ముందు వారికి వాడరాలేదు. ఆ నైపుణ్యం వారికి లేకుండె. ఇజిఎస్ నిధుల వినియోగంపై నేను, సియస్‌గారు మొత్తం రెవ్యూ చేసిన తర్వాత కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెట్టి వాళ్లందరికీ చెప్పిన తర్వాత ఒకటే సంవత్సరంలో అద్భుతంగా రూ.1600 కోట్ల నిధుల ఖర్చు పెరిగిపోయింది. దాంతో కేంద్ర ప్రభుత్వానికి అనుమానం వచ్చింది. ప్రధానమంత్రి నాతో అన్నారు ...

ارے آپ اتنا کیسا استعمال کرر ہے ہیں؟ میں نے کہا کہ صاحب! آپ آفیسرس کو بھیجئے۔

రూరల్ డెవలప్‌మెంటు సెక్రటరీ గారు వచ్చారు, జాయింట్ సెక్రటరీ గారు వచ్చారు, నీతి ఆయోగ్ సభ్యులు వచ్చారు. స్వయంగా కేంద్ర మంత్రులు కూడా వచ్చారు. ఒక సెక్రటరీ గారైతే, ఇక్కడ తప్పు జరిగిందనే తప్పుడు భావంలో ఉండి, ఆయన దిగిన తర్వాత ..

نہیں، آپ جہاں لے جائیں گے، میں نہیں جاؤں گا، میں اپنے آپ جاؤں گا۔ میں نے کہا کہ جاؤ۔

పోయి వచ్చి సంతోషపడి,అధికారులను, ప్రభుత్వాన్ని బాగా ప్రశంసించి పొగిడిపోయారు. వాళ్లందరూ రిపోర్టు ఇచ్చారు. వాళ్లు చెప్పింది నమ్మలేదు, నీతి ఆయోగ్ వాళ్లు వచ్చారు. వాళ్లూ సర్టిఫికేట్ ఇచ్చిపోయారు. మినిస్టర్స్ స్వయంగా వచ్చారు. వాళ్లూ సర్టిఫికేట్స్ ఇచ్చి పోయారు. కేంద్ర మంత్రి తోమర్ గారు మొత్తం చూసి సంతోషపడి....

ایسا کام پورے ملک میں ہونا چاہئے۔ یہاں بہت اچھا کام ہو رہا ہے۔

అని ప్రశంస చేసి పోయారు. అందరూ పోయి ప్రధానమంత్రి గారికి రిపోర్టు చేశారు. నెక్స్ట్ మీటింగులో నేను వెళ్లి కలిసినపుడు

اچھا کام ہو رہا ہے، بہت اچھا کام ہو رہا ہے۔

అని వారు నన్ను అభినందించారు. ఇదీ మేము చేసింది.

3.50 మ. ఇప్పుడు నరేగా నిధులు వాడుకోవడంలో Telangana stands at no.1 position in the country. రైతుల కోసం రైతులకు కళ్లాలు కడుతున్నాం, వైకుంఠధామాలు కడుతున్నాం, రైతు వేదికలు కడుతున్నాం. గత పాలకుల హయాంలో రైతు వేదికలు కాదు, కనీసం వారికి విత్తనాలు, ఎరువులు ఇవ్వలేదు గానీ వారిప్పుడు మాట్లాడుతుంటే మేం మౌనంగా వినాలా? రైతులు

పండించిన పంటల మద్ధతు ధర గురించి మాట్లాడుతారు. కరోనా సమయంలో కూడా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే జూలై మాసం వరకు కొనుగోలు చేసింది. గతానికి ఇప్పటికి ఎంత తేడా ఉందనేది అర్థమవుతున్నది. మన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చి నాతో చెబుతున్నదేమంటే సార్ మా ఒక్క గ్రామంలోనే ఇవ్వాళ ఆరు కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమయ్యాయని చెబుతున్నారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులు అకౌంట్లలో వెంటనే వేస్తున్నాం, ఇంకొక వైపు రైతుబంధు డబ్బులు కూడా వారి అకౌంట్లలో జమ అవుతున్నందుకు చాలా వరకు రైతులు వడ్డీల గురించి షావుకారు దగ్గరికి వెళ్లడం లేదు. ఎందుకంటే వారు వడ్డీకి తీసుకోవాల్సిన దుస్థితి ఇప్పుడు లేదు. ఎలాగైనా ఈ రాష్ట్రంలో బట్టకు, పొట్టకు చావు లేకుండా కావాలి, వ్యవసాయ స్థిరీకరణ జరగాలి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం కావాలని పటుబట్టి ప్రభుత్వం చేస్తే దాని ఫలితం మనకిప్పుడు కనబడుతున్నది. We see the result. మూడు కోట్ల టన్నుల వరిధాన్యాన్ని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల గురించి వట్టి డైలాగులు మాట్లాడారు తప్ప ఏం చేయలేదు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువులు, విత్తనాలను పోలీస్ స్టేషన్‌లలో పెట్టి అమ్మడం జరిగింది.

యువకులు కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారు బాయికాడ పండాలా, ఇంటి దగ్గర పండాలా అని జోకులు వేసుకునేవారు. ఇప్పుడు రాష్ట్రంలో కరెంటు బాధ లేదు. నీళ్ల బాధ లేదు. భూగర్భ జలాలకు బాధ లేదు, ఎరువుల కొరత లేదు, కల్తీ విత్తనాల బెడద లేదు. ధాన్యం అమ్ముకోవడానికి కూడా బాధ లేదు. కానీ ఇప్పుడు బాధ వచ్చేట్టు ఉన్నది. ఎందుకంటే కేంద్రం చేతులెత్తేసి ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెబుతున్నది. రైతులు ఇతర రకాల పంటలు వేసుకోవాలా ఏం చెయ్యాలనేది నవంబర్ మొదటి వారంలో ప్రకటిస్తాము. నేను మొన్న ఢిల్లీకి వెళ్లి అదే మంత్రి గారి దగ్గర రెండు రోజులు ఉన్నాను.

اچھی بات ہے، آپ جایئے راؤ صاحب۔ میں نے کہا کہ میں نہیں جاؤں گا، کل بھی رہوں گا۔ آپ افیسر کو بلایئے۔

అని మరుసటి రోజు కూడా అక్కడే ఉండి పిలిపించి మాట్లాడి చెప్పిందేమంటే ఈ పద్ధతి బాలేదు అని FCI కి కూడా చెప్పాం. దీని గురించి కేంద్ర ప్రభుత్వం కూడా MOU ఇచ్చే పద్ధతిని మార్చుకోవాలి. ఒక సంవత్సరానికి మీరు ఎంత కొనుగోలు చేస్తారనేది చెప్పండి, దాని ప్రకారం వస్తామని చెప్పాం. నా ముందే ఆ మంత్రి గారు కూడా ఛేంజ్ చెయ్యండని చెప్పారు. ఎందుకంటే సంవత్సరం టార్గెట్ ఒకేసారి ఇవ్వాలని అధికారులతో మాట్లాడారు గానీ ఎటువంటి రిజల్ట్ వస్తుందనేది మాత్రం తెలియదు. దానికోసం ఎదురు చూస్తున్నాము. దానిని బట్టి వ్యవసాయ శాఖ మంత్రిగారు వారి శాఖ నవంబర్ మొదటి వారంలో ఫలానా పంటలు మాత్రమే వేసుకోవాలని ప్రకటిస్తారు. అనవసరమైన పంటలు వేసి నష్టపోవడమెందుకని చెప్తాం. 2వేల 601 రైతు వేదికలను నిర్మించిన ప్రభుత్వం ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం.

కాంగ్రెస్ పాలనలో రైతు ఎక్కడ కూర్చుని వ్యవసాయం గురించి చర్చించుకుందామన్నా కావలసిన సౌకర్యం ఉండేది కాదు. రైతులు సమావేశాలు పెట్టుకోవడానికి సౌకర్యం ఉండేది కాదు. వ్యవసాయ శాఖ మంత్రిగారు సిగ్గు పడుకుంటూ నన్ను అడిగారు. సార్, ధాన్యం పేరుకుపోతున్నది, ఎక్కడ నిల్వ చేయాలనేది అర్థం కావడం లేదు, ధాన్యం నిల్వలను స్కూళ్లల్ల పెట్టినం, కాలేజీలల్ల పెట్టినం, రైతు వేదికలల్ల కూడా పెడతామని అడిగితే మన రైతులు పండించిన ధాన్యం, మనం కట్టుకున్న రైతు వేదికలే కాబట్టి పెట్టుకోమని నేను చెప్పాను. ఇప్పుడు కూడా కొన్ని రైతు వేదికలలో ధాన్యం నిల్వలు ఉన్నాయి. 2 వేల 600 పైచిలుకు రైతు వేదికల నిర్మాణాలను ఒక్కొక్కటి రూ.23 లక్షలతో నిర్మించడం జరిగింది. వాళ్లకు వట్టిగ తమాషాకు రైతు వేదికలు నిర్మాణం చేయించి ఇవ్వడం కాకుండా అందులో ఉపయోగించడానికి కావలసిన ఫర్నీచర్‌ను ఇచ్చి అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు దానిని కార్యాలయంగా మార్చాము. రైతులు వారి అభిప్రాయాలను షేర్ చేసుకోవడానికి మైకులు కూడా కొనిచ్చాం. కాంగ్రెస్

పాలనలో ఇవన్నీ ఎక్కడివండీ? రైతు గురించి పట్టించుకున్న నాథుడే లేడు. మేం రైతుబంధు, రైతు భీమాతోబాటు కావలసినంత ఎరువులు ఇస్తున్నాం, కల్తీ విత్తనాలకు సంబంధించి పి.డి.యాక్టును తీసుకొచ్చి కఠినంగా అణచివేస్తున్నాం. ఇటువంటివన్నీ మేం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ సభ్యులు వేం ఏమీ చెయ్యడం లేదన్నట్లుగా మాట్లాడుతారు.

4.00 సా. అధ్యక్షా, గ్రామీణ రోడ్ల విషయంలో చూస్తే, కాంగ్రెస్ హయాములో 2004 నుండి 2014 వరకు రూ.3,618కోట్లు ఖర్చు చేసి పది సంవత్సరాల్లో 13,835కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు వేయడం జరిగింది. అంటే మెటలింగ్ చేయడం కావచ్చు, బీట్ చేయడం కావచ్చు. ఇవన్నీ ఆడిటెడ్ అకౌంట్స్. ఏడు సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8,536కోట్లు ఖర్చు చేసి, 18,606 కిలోమీటర్లు టేకప్ చేయడం జరిగింది. These are audited figures, C & AG reports. అదేవిధంగా అంతర్గత సిసి రోడ్లు. తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లినా ఈ రోడ్లు కనబడుతుంటాయి. అంతకుముందు ఊరికి ఒకటి అరకొరగా ఉండేది. కానీ, ఈరోజు విరివిగా కనబడుతున్నాయి. గ్రామాలు కొంత పచ్చగా, శుభ్రంగా ఉన్నాయంటే ఇది కూడా ఒక కారణం. 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాల్లో వాళ్లు రూ.369కోట్లు ఖర్చు చేసి నిర్మించిన సిసి రోడ్లనిడివి, అంటే పొడవు 1231కిలోమీటర్లు. ఏడు సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,265కోట్లు ఖర్చు చేసి, 7,553 కిలోమీటర్లు టేకప్ చేయడం జరిగింది. This is subject to audit. These are audited accounts. This kind of work is being turned out. అధ్యక్షా, ఇట్లనే గ్రామ పంచాయతీలకు కూర్చిన నిధులు. 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాల్లో వాళ్లు కూర్చిన నిధులు చూసుకుంటే రూ.4,357కోట్లు. వాళ్లు కూడా ఇచ్చారు అధ్యక్షా, Rs.4 per capita వారు ఇచ్చారని నేను ఇంతకుముందు చెప్పాను. ఏడు సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం సమకూర్చింది రూ.13,767కోట్లు. నాలుగు వేల నుండి పదమూడు వేల కోట్లు, ఇది అభివృద్ధి కాదంటే, మేం ఏమి చెప్పాలి. It is a fact.

అధ్యక్షా, ఇవి గాకా, ముఖ్యమంత్రిగా నేను జిల్లాలు పర్యటించినప్పుడు అక్కడక్కడా ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లు అడుగుతుంటారు. ఒకసారి నేను కామరెడ్డి జిల్లాకు పోయాను. అక్కడ గంప గోవర్ధన్ గారు ఉండి, సార్ మీరు అక్కడక్కడ ఇచ్చారు, మా సర్పంచ్‌లు కూడా అడుగుతున్నారని అన్నారు. కలెక్టరేట్ ఇనాగరేట్ చేసినప్పుడు తమరు కూడా ఉన్నారు అప్పుడు నాతోపాటు. ఈ ఊరు, ఆ ఊరని మేము అట్లా పక్షపాతం పట్టం. అక్కడ ఏ పార్టీ వారు ఉన్నారని చూడం. ఇచ్చినప్పుడు అందరికీ సమానంగా ఇవ్వాలి. కాబట్టి, ప్రతి గ్రామానికి ఇంతా అని చెప్పి డబ్బులు ఇచ్చాం. అట్లా సూర్యాపేట జిల్లాలో, భద్రాద్రి జిల్లాలో, నల్లగొండ జిల్లాలో, సిరిసిల్ల జిల్లాలో, సిద్దిపేట జిల్లాలో అలాగే కొన్ని నియోజకవర్గాల్లో ఇవ్వడం జరిగింది. అట్ల Special Development Funds (SDF) నుండి అంటే సిఎం ఫండ్ నుండి ఇప్పటికీ రూ.949కోట్లు ఇవ్వడం జరిగింది. This is also subject to audit. నిధులు విడుదలయ్యేది రాష్ట్ర ప్రభుత్వం నుండి కాబట్టి. అట్లాగే ఎందుకో 15th Finance Commission వాళ్లు గ్రామ పంచాయతీలకు వాటా పెట్టారు. గానీ, జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు రూపాయి కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోకపోతే పట్టించుకోలేదు, మీరైనా మమ్మల్ని పట్టించుకోరా అని ఆ జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు, మండలాధ్యక్షులు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు పెద్ద గొడవ. దాంతో ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.500కోట్లు కేటాయించడం జరిగింది. వాటిని దశలవారీగా విడుదల చేస్తున్నాం. అంటే, అక్కడినుండి వచ్చిన నిధులే కాకుండా వాటికి అదనంగా, purely from the State Budget. రూపాయి కూడా కేంద్ర సహకారం లేకుండా, ఇంకొకరి సహకారం లేకుండా, ఈజిఎస్ లేకుండా సుమారు రూ.1500కోట్లు జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు వివిధ గ్రామాల అభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు. ఇది కూడా కలవదు, మీరంతా ఏమి చెప్పినా సరే, మేం చెప్పేదే చెప్తాం. అంటే అట్లా

ఉంటదా? వెరసి అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేసిన మొత్తం పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో 2004 నుండి 2014 వరకు రూ.12,173కోట్లు ఖర్చు చేస్తే, అనేక రకాల పద్దులు కలిపి ఏడు సంవత్సరాల్లో మేము పెట్టిన ఖర్చు రూ. 58,303కోట్లు. ఇది వాస్తవం. వస్తున్నట్లు కనుపడలేదు, రాష్ట్రం నిధులు ఇవ్వడం లేదు అంటే, ఇది ఇచ్చినట్లా, ఇవ్వనట్లా. కాబట్టి, నా ప్రార్థన ఏమిటంటే, గ్రామాలల్లో, పట్టణాలల్లో, హైదరాబాద్ నగరంలో మంచి వికాసం జరుగుతోంది. కొంత ప్రగతి కనబడుతోంది. మొత్తం అయిపోయిందని మేం అంటలేం. ఇంకా చాలా జరగాల్సి ఉంది. ఒక Humble beginning ప్రారంభమైంది. ఖచ్చితంగా మంచి పద్ధతిలో పోతోంది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గతంలో ఎప్పుడూ లేనివిధంగా పనిచేస్తున్నారు. అధికారులందరూ కూడా అప్రమత్తమై పని చేస్తున్నారు. అటవీ శాఖ పని చేస్తుంది. గ్రామాల్లో పెట్టిన నర్సరీలు గానీ, చెట్ల పెంపకం గానీ, సైంటిఫిక్ గైడెన్స్, కావాల్సిన టెక్నికల్ గైడెన్స్ అంతా కూడా అటవీ శాఖనే ఇస్తుంది. అందరు సింక్రనైజ్‌తో పనిచేస్తున్నారు. చక్కటి ఫలితాలు వస్తున్నాయి. దయచేసి నా విన్నపం ఏమిటంటే, మంచిని మంచిదని ఒప్పుకునే ఒక మంచి పద్ధతి శాసనసభలో రావాలి. శాసనసభ ఔన్నత్యం పెరుగుతుంది. అట్లా కాకుండా ఏమీ లేదు. ఊరికనే ఎటుపడితే అటు చెప్పగలుగుతాము. అనేది కరెక్ట్ కాదు. ఈరోజు అన్ని రకాల పనులు జరుగుతున్నాయి.

నాకు తెలిసి అందరి సభ్యుల యొక్క సందేహాలను నివృత్తి చేశాను. ఆ రకంగా పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల వెలుతురులో గ్రామాలు బడ్జెట్‌లు తయారుచేయడం. విలేజెస్‌ని ప్లాన్ చేయడం, క్రమ పద్ధతిలో అభివృద్ధి చేసుకొంటూ ముందుకుపోవడం అనేది ప్రారంభమై విస్తరిస్తుంది. ఇటు పట్టణాలు, అటు గ్రామల రూపురేఖలు మారుతున్నాయి. మంచి కృషి జరుగుతోంది. వారిని మరింత ప్రోత్సహించి ఇంకా కూడా చేయాలని నేను కోరుతున్నాను. గ్రీన్ ఫండ్ ఏర్పాటు చేయడానికి మొన్ననే మనందరం కలిసి శాసనసభలో ముందుకు వచ్చాం. దానికి విపరీతంగా ప్రపంచ వ్యాప్తంగా applause వస్తా ఉంది. అది కూడా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలకు, పట్టణాలకు ఉపయోగపడుతుంది. అటువంటి మంచి పనులు చేస్తూ అందరం కలిసి ఇంకా ముందుకు పోదాం. నా దగ్గర చాలా అకౌంట్స్ ఉన్నాయి. ప్రజాప్రతినిధులకు ఇచ్చేది గానీ, సఫాయి కార్మాచారులకు ఏ రాష్ట్రంలో ఎంత ఇస్తారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఏంత ఇస్తున్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎంత ఇస్తున్నారు. ఈరోజు మనం ఏమి ఇస్తున్నాం. నా దగ్గర ఇవన్నీ లెక్కలున్నాయి. కాబట్టి, ఇంక అనవసరమైనది కాకుండా మంచిని ప్రసంశించి, మంచిని ప్రోత్సహిస్తే ఇంకింత మంచి జరుగుతది, రాష్ట్రానికి మేలు జరుగుతుంది. కాబట్టి, ఆ రకంగా పోవాలని కోరుతూ, నేను ముగించేముందు ఒక మాట చెబుతాను.

గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క గారు చెప్పింది నేను మొత్తానికే కొట్టిపారేస్తలేను. ఏ పార్టీ అయినా కానివ్వండీ, ఎక్కడైనా గౌరవ సభ్యుల దృష్టికి మొక్కలు చనిపోయిన పద్ధతి గానీ, మేం చెబుతున్న పద్ధతులు అక్కడ జరగని పద్ధతిలో గానీ ఉండవచ్చు వన్ పర్సంటేజీ, ఆఫ్ పర్సంటేజి ఎక్కడైనా జరిగితే జరగవచ్చు. నేను మొత్తానికే కొట్టివేయడం లేదు. మీ దృష్టికి వస్తే సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకురండి లేదా నేరుగా నాకు లెటర్ పంపించండి ఇమీడియట్‌గా దానిమీద చర్యలు తీసుకుంటాం. దానిని సెట్‌రైట్ చేస్తాం. వెరసి అందరం కలిసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదాం, అందుకు మీ సహకారం ఉండాలని కోరుకొంటూ, తమరు ఇంత సుదీర్ఘంగా సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

4.10
సా.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! سب سے پہلے تو میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے ہمارے مطالبہ پر موقوفہ جائیدادوں کے سلسلہ میں سی بی۔سی آئی ڈی انکوائری کا اعلان کیا۔ میں دوسری بات یہ کہوں گا کہ سی ایم صاحب اور بلدیہ کے منسٹر صاحب نے جو ترقیاتی سرگرمیاں انجام دی جارہی ہیں، ان پر تفصیل سے روشنی ڈالی، نہ صرف روشنی ڈالی بلکہ انہوں نے پوری تفصیلات کے ساتھ نوٹ بھی یہاں رکھا۔ اگر دیکھا جائے تو وہ 60 صفحات کا نوٹ ہے جس سے صاف ظاہر ہوتا ہے کہ کس طریقہ سے ترقیاتی سرگرمیاں انجام دی جارہی ہیں۔ میں اس کے لئے حکومت کو مبارکباد دیتا ہوں اس لئے کہ کافی کام ہورہا ہے۔

اس کے ساتھ ہی ساتھ میں سی ایم صاحب کی توجہ اس پر بھی ضرور لاؤں گا کہ ہماری پارٹی کی جانب سے کئے گئے مطالبہ پر آپ نے جو اعلان کیا کہ شہر کے چاروں طرف نئے سوپر اسپیشیالٹی ہاسپٹلس قائم کئے جائیں گے، ہم اس کا بھی خیر مقدم کرتے ہیں اور ہماری پارٹی کی جانب سے مکمل تعاون کا وعدہ کرتے ہیں۔ میں یہ بھی کہوں گا کہ ہم نے عثمانیہ دواخانہ کے تعلق سے بھی کہا تو سی ایم صاحب نے کہا کہ وہ میٹنگ منعقد کر رہے ہیں اور اس میٹنگ میں اس تعلق سے بھی ضرور بات چیت کریں گے۔ مگر میں پھر سے مطالبہ کروں گا کہ آپ تعمیر کے سلسلہ میں اس میں عثمانیہ دواخانہ کو بھی لے لیجئے۔ یہ ہماری پارٹی کا ایک موقف ہے جو عام ہو چکا ہے۔ اس سے پرانے شہر کے لوگوں کو بھی کافی سہولت ہوگی۔

ہماری پارٹی کی جانب سے فروٹ مارکٹ کے مسئلہ کو بھی اٹھایا گیا تھا۔ سی ایم صاحب نے دواخانوں کی بات کہی ہے۔ تو میں آپ کے ذریعہ سی ایم صاحب سے ایک ہی درخواست کرنا چاہتا ہوں کہ اگر محمود علی صاحب اور نرنجن ریڈی صاحب کو آپ بولیں گے تو فروٹ مارکٹ والوں کے ساتھ بیٹھ کر ہم ایک میٹنگ کریں گے۔ اوقاف کی دو زمینات ہیں۔ ایک انٹرنیشنل ایرپورٹ کے پاس مامڈپلی میں سروے نمبر 19 میں 16 ایکڑ زمین ہے۔ اگر فروٹ مارکٹ کو وہاں منتقل کیا جاتا ہے تو وہ تاجر وقف بورڈ کے کرایہ دار بننے کے لئے راضی ہیں۔ اسی طرح مارکٹ کی ترقی کا جو فیصد ہوتا ہے، اس کے جو بھی چارجس ہیں، وہ مارکٹ والے برداشت کر سکتے ہیں۔ اس میں سے کچھ فیصد وقف بورڈ کو بھی دے دیتے ہیں تو اس کا maintenance بھی محکمہ زراعت کی جانب سے کر سکتے ہیں۔ بہر حال اس میں کئی چیزیں ہیں۔ اگر آپ اجازت دیتے ہیں تو ایک میٹنگ منعقد کر کے اس مسئلہ کی یکسوئی کی جا سکتی ہے۔ اگر آپ اس کے لئے منظوری دیتے ہیں تو میں سمجھتا ہوں کہ اس 16 ایکڑ اوقافی زمین کا بھی تحفظ ہو جائے گا، وقف بورڈ کو بھی اس کا اچھا کرایہ آئے گا اور ان تاجروں کا بھی مسئلہ حل ہو جائے گا۔ میں یہاں پر کھڑے ہو کر ذمہ داری کے ساتھ کہتا ہوں کہ ان تاجروں کو وہاں سے خالی کروا کر دوسری جگہ لے جانے کی ذمہ داری ہماری ہے تا کہ وہاں پر ایک اچھا ہاسپٹل بنے بشرطیکہ ان کا یہ مسئلہ حل ہو جائے۔

Sir, I would also like to request once again and reiterate the demand of my Party for the comprehensive scheme for regularization of encroached lands on lines of G.O.Nos.58 and 59. Revival of Building Regularization Scheme, reopening the Layout Regularization Scheme once again, providing one time opportunity to the un-assessed property owners to get their properties assessed for property tax and one time opportunity to the owners of property under notarized transactions to get their properties registered on the lines of ‘saada bainama’ for the agricultural land transactions.

یہ بہت ہی اہم مسئلہ ہے۔ ہم نے یہ مسئلہ پہلے بھی اٹھایا تھا۔ ہم امید کرتے ہیں کہ حکومت کی جانب سے اس پر ہمدردانہ غور کیا جائے گا۔ میں یہ بھی ضرور کہوں گا کہ۔۔۔

On account of the implementation of the new Revenue Act, the Municipal and Panchayat Raj (Amendment) Act and the TS-bPASS (Telangana State Building Permission approval and Self-Certification System) Act, thousands of people are facing difficulty in registration of property transactions under Dharani portal and for obtaining building permissions under bPASS.

Notarized documents کے اس مسئلہ کو اگر آپ حل کرتے ہیں تو بہتر ہوگا۔ Building Regularization Scheme کے بارے میں میں جانتا ہوں کہ وہ مسئلہ کورٹ میں ہے۔ اگر اس کو pursue کریں گے تو ہم کو revenue بھی آئے گی اور اس سے کئی غریبوں کا فائدہ بھی ہوگا۔ اس کے ساتھ ہی ساتھ میں یہ بھی جاننا چاہتا ہوں کہ اسمارٹ سٹی پراجیکٹ جو گریٹر ورنگل میونسپل کارپوریشن اور کریم نگر میونسپل کارپوریشن میں لیا گیا تھا اور اس کے ساتھ ہی ساتھ امرت پروگرام بھی 12 municipal corporations and municipalities میں لیا گیا تھا تو اس کا status کیا ہے۔ میں یہ بھی جاننا چاہوں گا کہ مرکزی حکومت کی جانب سے ان اسکیمات کے تحت کیا کچھ فنڈس منظور ہوئے ہیں یا نہیں کیونکہ ہر وقت اس بارے میں بولا جاتا ہے۔ میں ایک اور اہم بات کی طرف توجہ دلانا چاہتا ہوں کہ ہم نے کہا کہ چارمینار پیدل راہرو پراجیکٹ کے لئے سالار جنگ میوزیم کے پاس برجس بنائے جائیں۔ سالار جنگ میوزیم کے پاس پرانے شہر کا garbage transfer station ہے جو املی بن پر بنایا گیا ہے۔ جس کے لئے ہم بار بار مطالبہ کر رہے ہیں کہ املی بن کے پاس وہ جو اسٹیشن ہے، اس کو وہاں سے منتقل کیا جائے کیونکہ اگر ہم ہا کرس کو وہاں پر لاتے ہیں تو پھر اس بدبو کی وجہ سے ان کو کافی تکلیف ہوگی۔ میں اس کے ساتھ ہی ساتھ یہ بھی ضرور جاننا چاہوں گا کہ regional ring road کا کب آغاز ہوگا اور اس پر کب سے کام شروع ہوگا۔ میں یہ بھی کہوں گا کہ۔۔۔

During the financial year, 2021, the Government has announced a 50% waiver of Annual Property Tax on residential properties due to Covid-19 pandemic. About 13.73 lakh property owners in GHMC benefitted and the GHMC lost Rs.204 crores due to this waiver. Sir, however, the Government has not compensated the GHMC for the 50 per cent tax waiver last year. On the other hand, the

Government has announced the budgetary allocation of Rs.250 crores to Hyderabad Metropolitan Water Supply and Sewerage Board for the 20 KL Free Water Scheme.

Through you Hon'ble Speaker Sir, I request the Hon'ble Chief Minister

جن خطوط پر آپ نے Hyderabad Metropolitan Water Supply and Sewerage Board کے لئے 250 کروڑ روپے دئے تھے، ویسے ہی جی ایچ ایم سی کا tax 50% جو waive کیا گیا ہے، وہ بھی رقم اگر جی ایچ ایم سی کو دیتے ہیں تو ان کی بہت مدد ہوگی۔ آپ نے مجھے جو موقع دیا ہے اور سی ایم صاحب اور منسٹر صاحب نے ریاست کی ترقی اور بلدیات کے بارے میں جو مکمل جواب دیا ہے اور جو کام جاری ہیں، میں اس کے لئے مبارکباد دیتا ہوں اور امید کرتا ہوں کہ ہم اسی طریقہ سے کام کرتے رہیں گے، بنگارو تلنگانہ کا ہمارا خواب ضرور حقیقت میں تبدیل ہوگا اور ہماری ریاست جو تیزی سے آگے بڑھ رہی ہے، ان شاء اللہ تعالیٰ پورے ملک میں نمبر ون ہوگی۔ اس کے لئے ہماری پارٹی کا مکمل تعاون آپ کے ساتھ رہا ہے اور آگے بھی رہے گا۔

SRI K. CHANDRASHEKAR RAO: I thank Mr. Akbaruddin Owaisi for the word of praise for the Government.

انہوں نے دو تین باتیں کہی ہیں اور پوچھا ہے کہ کیا امرت کے تحت مرکزی حکومت سے کچھ پیسے آئے ہیں۔ ہاں، آئے ہیں۔ ضرور آئے ہیں۔

This is a special programme taken up by the Government of India.

امرت کے تحت ہماری ریاست کے لئے 831 کروڑ روپے منظور کئے گئے۔ یہ سمارٹ سٹیز کے لئے دیا گیا۔ ورنگل کے لئے 196 کروڑ روپے اور کریم نگر کے لئے بھی 196 کروڑ روپے دئے گئے۔ ان میں مرکزی اور ریاستی حکومتوں کے فنڈس ملا کر اب تک 1753 کروڑ روپے خرچ ہوئے ہیں۔ یہ کام جاری ہے۔ میں بلدیہ کے منسٹر صاحب سے بھی گزارش کرتا ہوں کہ وہ تمام تفصیلات آپ کو لکھ کر بھیج دیں۔

دوسری چیز یہ ہے کہ آپ نے جی او نمبر 58 کا ذکر کیا جو ریاست تلنگانہ بننے کے بعد جاری کیا گیا۔ وہ غریب جو کئی اضلاع اور دور دراز مقامات سے نقلِ مکانی کرکے ہمارے پاس آتے ہیں، ان کی بڑی بری حالت ہوتی ہے۔ اس کو دیکھتے ہوئے ہم نے اس جی او کو لایا۔ اس کا cut off date دیا۔ آپ لوگوں کے کہنے پر اس میں توسیع بھی کی اور مزید دو چار مرتبہ توسیع کی۔ اکبر صاحب! کسی بھی چیز کی ایک حد ہوتی ہے۔ اسی لئے بار بار ہم اس کام کو کرتے جائیں تو illegal occupations بڑھتے جائیں گے۔ یہ اچھی بات نہیں ہے۔ اس صورت میں شہر کا جو expansion ہوگا وہ ایک unscientific mode میں ہو جائے گا۔ یہ بھی ٹھیک نہیں ہے۔ میں آپ سے کہتا ہوں کہ آپ شہر حیدرآباد کے لوگ ہیں جیسا کہ ہمارے محمود علی صاحب ہیں، سرینواس یادو صاحب ہیں، یہاں کے ایم پی صاحب ہیں اور ہمارے ارکانِ اسمبلی بھی ہیں۔ آپ سب لوگ مل کر بیٹھئے اور ایک نتیجہ پر پہنچئے کہ کس حد تک اس کو دینا ہے، کیا ہے۔ ہماری ہمدردی غریبوں کے ساتھ ہے، ایسا نہیں کہ نہیں ہے، لیکن اس کا ایک embargo بھی ہونا چاہئے۔

Stop it there for one time.

4.20 సా. **శ్రీ ఎం. రఘునందన్ రావు:-** అధ్యక్షా, తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి నేను చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే గచ్చిబౌలిలో నిర్మించిన టిమ్స్ ఆసుపత్రి స్టేడియంకి లెఫ్ట్ సైడ్ ఉంటుంది. దాని పక్కన కొంత ఓపెన్ స్పేస్ ఉంటుంది. 15 రోజుల క్రితం మరొక ఐదు ఎకరాలు టిమ్స్ కోసం కావాలని చెప్పి, గచ్చిబౌలి స్టేడియం సెంటర్‌లో ఒక ఐదెకరాలు డీమార్కింగ్ చేశారు. ఈ విధంగా చేయడం వల్ల అక్కడున్న వాలీబాల్ స్టేడియం, అథ్లెటిక్ స్టేడియం డిస్టర్బ్ అవుతున్నాయి. ఒక వేళ టిమ్స్‌కి స్థలం కావాలంటే ఈ ఐదెకరాలు స్టేడియం మధ్యలో తీసుకోకుండా, గచ్చిబౌలి స్టేడియంలో ఏదో ఒక చివర అయితే ఈస్ట్ వైపు, లేదా వెస్ట్ వైపు, ఒక కార్నర్‌లో తీసుకుంటే మిగతా స్టేడియం అంతా ఉపయోగంలో ఉంటుంది. మధ్యలో ఆసుపత్రి కొరకు స్థలాన్ని తీసుకోవడం వల్ల స్టేడియం రెండు ముక్కలవుతుంది. దాని వల్ల స్టేడియం డిస్టర్బ్ అవుతుంది. కాబట్టి సెంటర్‌లో డీమార్కింగ్ చేసిన ఐదెకరాలని ఏదో ఒక కార్నర్‌కి షిఫ్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. టిమ్స్ ఆసుపత్రి కొరకు స్థలాన్ని తీసుకోవడం మాకు అభ్యంతరమేమీ లేదు కాని, స్టేడియం డిస్ట్రబ్ కాకుండా చూడాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, యాక్చువల్లీ టిమ్స్ అంటే తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్. తెలంగాణకి ప్రిస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్ తేవాలని మా ఆలోచన. మనందరం కూడా, శాసన సభ్యులైనా, తమరైనా, ఇంకొకరైనా, generally we go to NIMS. కారణం ఏమిటంటే అదొక స్పెషల్ ఇన్‌స్టిట్యూట్, అక్కడ మంచి వైద్యం జరుగుతుందని.

అంతకంటే ఇంకా ఉన్నతమైన స్థాయిలో దీనిని నిర్మిస్తున్నాము. నిమ్స్ కూడా ఈ మధ్య బాగా చేస్తున్నాము. నిమ్స్‌కి కూడా ఈ మధ్య ఎర్రమంజిల్ కాలనీ నుండి మరింత స్థలం కేటాయించాము. డబ్బులు కూడా ఇస్తున్నాము. దానితో పాటు టిమ్స్ క్రింద నాలుగు ఆసుపత్రులు వచ్చాయి. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనే బ్యానర్ క్రింద, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ క్రింద ఈ ప్రత్యేకమైన హాస్పిటల్స్ వస్తాయి. చాలా అధునాతనంగా వస్తాయి. ఐదెకరాల గురించి రఘునందన్‌రావు గారు చెప్పారు. ముందు నేను చెప్పింది ఏమిటంటే అక్కడ డాక్టర్ల క్వార్టర్స్, స్టాఫ్ క్వార్టర్స్ అన్నీ సమగ్రంగా రావాలి, ఒక ఇంటిగ్రేటెడ్ యూనిట్ ఉండాలి, పీస్‌మీల్ పీస్‌మీల్‌గా ఉండొద్దని చెప్పాను. దానికి మొత్తం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి చెప్పి పది ఎకరాలు ఒకసారి, మరొకసారి ఐదెకరాలు ఇచ్చారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఒకవేళ స్టేడియం మధ్యలో వస్తే, నేను గౌరవ ఆర్ అండ్ బి మినిస్టర్‌గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు పర్సనల్‌గా ఇన్‌స్పెక్షన్ చేయండి, అట్లాంటి ఇబ్బంది రాకుండా, స్టేడియం రెండు ముక్కలు కాకుండా తప్పకుండా చర్యలు తీసుకుందాం. ఎందుకంటే ఈ ఇన్‌స్టిట్యూట్ ఉండాలి, స్టేడియం కూడా చక్కగా ఉండాలి. కాబట్టి అది డిస్టర్బ్ కాకుండా చూస్తామని సభాముఖంగా మీకు హామీ ఇస్తున్నాను. ఇమ్మీడియట్‌గా ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు ఇన్‌స్పెక్షన్ చేస్తారు. మీరు చెప్పిన సమస్య ఉంటే దానిని పరిష్కరిస్తారు. వేరే పక్కన జాగా తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్:- పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి పైన జరిగిన షార్ట్ డిస్కషన్ గురించి వివరాలతో కూడిన సమాచారం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు మున్సిపల్ శాఖ మంత్రిగారికి సభ తరపున ధన్యవాదాలు, అభినందనలు.

Now, I will take up the Government Bills for consideration and passing. I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for taking into consideration the Indian Stamp (Telangana Amendment) Bill, 2021 (L.A.Bill No.11 of 2021)

SRI VEMULA PRASHANTH REDDY (HON'BLE MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Indian Stamp (Telangana Amendment) Bill, 2021 (L.A.Bill No.11 of 2021), be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, I request the Minister for Legislative Affairs to explain the aims and objectives and salient features of the Bill.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి(బాల్కొండ):- అధ్యక్షా, ఇండియన్ స్టాంప్ యాక్ట్ 1899 చట్టంలోని సెక్షన్ 3 షెడ్యూల్ 1-a ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ కలెక్ట్ చేసే అధికారం ఉంటుంది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుండి, అంటే గత ఏడున్నర సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ స్టాంప్ డ్యూటీ రేట్లను ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదు, పెంచలేదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఈ స్టాంప్ డ్యూటీ రేట్లను సమీక్షించాలని నిర్ణయం తీసుకుని, వివిధ రాష్ట్రాల్లో ఉన్న existing Stamp duty rates గురించి సమీక్ష చేయడం జరిగింది. పొరుగు రాష్ట్రమైనటువంటి ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల్లో పరిస్థితి ఎట్లా ఉంది, ఏమిటి అని అధ్యయనం చేయడం జరిగింది.

ఈ చట్టం ప్రకారం ప్రభుత్వానికి రూరల్ ఏరియాస్‌లో ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి ఈ రేట్లను సవరించే అవకాశం చట్ట ప్రకారం ఉంది. అర్బన్ ఏరియాస్‌లో ప్రతి సంవత్సరం సవరించే అవకాశం ఉంది. అయినా సరే గౌరవ ముఖ్యమంత్రి గత ఏడున్నర సంవత్సరాలుగా ఈ రేట్లను సవరించలేదు. మనది కొత్తగా వచ్చిన రాష్ట్రం. ఇప్పుడే ప్రజల పైన భారం పడొద్దు అని ఈ ఏడున్నర సంవత్సరాలలో ఎప్పుడూ కూడా ఈ రేట్ల పై సమీక్ష చేయడం జరగలేదు. అయితే పొరుగు రాష్ట్రాల విషయం చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2015 నుండి ఇప్పటికి ఆరుసార్లు ఈ స్టాంప్ డ్యూటీ రేట్లను పెంచడం జరిగింది. ఇప్పుడు మన రాష్ట్రంలో

దీని పైన సమీక్ష చేసి, పొరుగు రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను కూడా చూసి కొన్నింటిని మార్చాలని నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం క్యాబినెట్ ఆమోదం కూడా పొంది ఉన్నాము. మరి ఇప్పుడు చట్టంలో మార్పులు చేయవలసి ఉంది కాబట్టి సభ ఆమోదం కోసం ఈ స్టాంప్ డ్యూటీ సవరణల బిల్లును ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది.

4.30 సా. కొత్త స్టాంప్ డ్యూటీ సవరణ "షెడ్యూల్ 1-ఎ" లో ఇప్పటికే ఉన్న 18 రకాల లావాదేవీలకు రేట్లు సవరణ చేయాలని, అలానే, 7 కొత్త రకాల లావాదేవీల చట్టంలో చేర్చాలని ఉంది. వివరణలోకి వెళితే 18 లావాదేవీల సవరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. వాటిలో చాలా కాలం నుండి మార్పులు జరగలేదు. సామాన్య ప్రజలకు ఈ మార్పుల వలన పెద్దగా ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ సవరణలు ఏ రకంగా ఉంటాయంటే :

ఎవరైనా డబ్బులు ఇచ్చి పుచ్చుకోవాలంటే 20పైసల రెవెన్యూ స్టాంప్ పెడతాము. గత కొన్ని సంవత్సరాలుగా అదే జరుగుతున్నది. 20పైసలుగా ఉన్న దానిని రూపాయికి చేస్తున్నాము. అఫిడవిట్ అనేది రూ.20ల స్టాంప్ పేపర్ మీద చాలా సంవత్సరాల నుండి జరుగుతున్నది. దానిని ఇప్పుడు రూ.100లకు చేస్తున్నాము. అటువంటి సవరణలు కొన్ని ఉన్నాయి. సామాన్య ప్రజానీకానికి సంబంధం లేకుండా బిజినెస్ ఔట్‌లుక్‌లో కాంట్రాక్టర్లకు, కంపెనీలకు సంబంధించినవి పాత కాలం నుండి అలానే ఉన్నాయి. ఎప్పుడో పెట్టిన వాటిని రివైజ్ చేయలేదు. వీటి మీద ఎవరూ దృష్టి సారించలేదు. ఈ విధంగా 18 రకాల లావాదేవీలను సవరణ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

అదే విధంగా మరొక 7 కొత్త లావాదేవీలను కూడా ప్రభుత్వం గుర్తించింది. పక్క రాష్ట్రాల్లో స్టడీ చేయగా వారు పెట్టుకున్న కొన్ని సవరణలు ఉన్నాయి. అవి ఏమంటే, ప్రకటనలు, మాస్ మీడియో వాళ్లు చేసుకునే అగ్రిమెంట్స్ అనేవి స్టాంప్ డ్యూటీ యాక్ట్‌లో లేవు. అందువలన వాళ్లు స్టాంప్ డ్యూటి చెల్లించకుండానే వారి కార్యకలాపాలు జరుపుకుంటున్నారు. టెలికాస్టింగ్, బ్రాడ్‌కాస్టింగ్ వంటి వాటికి సంబంధించిన అగ్రిమెంట్లు కూడా మన చట్టంలో లేవు. ఇవన్నీ పొరుగు రాష్ట్రాల చట్టంలో ఉన్నాయి. మనం ఏవైతే కొత్త సవరణలు చేస్తున్నామో అవన్నీ ఇటువంటివే.

స్టాంప్ యాక్ట్‌లో కొత్తగా నాలుగు సెక్షన్లు తీసుకురావడం జరుగుతున్నది. సెక్షన్-2లో ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ రికార్డును డాక్యుమెంటు పరిధిలోకి తేవడానికి సవరణ చేస్తున్నాము. అంటే, ఎలక్ట్రానిక్ రికార్డులు ఏవైతే ఉన్నాయో మన పాత చట్టంలో, డాక్యుమెంట్ డెప్యుటేషన్‌లో లేవు. కాబట్టి, దానిని కూడా ఇందులోకి తీసుకొస్తున్నాము.

"సెక్షన్ 29-ఎ" అని కొత్త సవరణ తీసుకువస్తున్నాము. ఇది స్టాంప్ డ్యూటీ లీకేజ్‌ను అరికట్టడానికి పనికివస్తుంది. అంటే, హౌసింగ్ లోన్స్ ఇచ్చే సంస్థలు, బ్యాంకులు, వెహికల్ లోన్స్ ఇచ్చే సంస్థలు, ఇన్సూరెన్స్ కంపెనీల వారు చేసుకునే లావాదేవీలను రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రాకుండా వారి కార్యకలాపాలను నిర్వహించుకుంటున్నారు. కాబట్టి, స్టాంప్ డ్యూటీని కట్టే బాధ్యతను వారిపైనే పెట్టడానికి చేసేదే "సెక్షన్ 29-ఎ" యొక్క ముఖ్య ఉద్దేశం.

షోకాజ్డ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, షోకాజ్డ్ లెర్నింగ్ ఇన్‌స్టిట్యూషన్స్, షోకాజ్డ్ బ్యాంకులు స్టాంపు డ్యూటీ తక్కువ కడితే వాళ్లే బాధ్యత వహించేల "సెక్షన్ 29-ఎ" సవరణను తీసుకువస్తున్నాము.

"సెక్షన్ 29-బి" గురించి చెప్పాలంటే, ఇద్దరు వ్యక్తులు ఒక స్థలాన్ని అమ్మాలని, కొనాలని ఒక మాట అనుకుని ఈరోజు దస్తావేజులు రాసుకుని, తరువాత మూడు లేక నాలుగు నెలలకు రిజిస్టర్ చేసుకోడానికి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళతాం. మన చట్టం ప్రకారం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు ఏరోజైతే వెళతామో ఆరోజు ఉన్న మార్కెటింగ్ రేటును కన్వర్జేషన్‌లోకి తీసుకోడానికి ఈ సెక్షన్ కొత్తగా ప్రవేశ పెడుతున్నాము. జనరల్‌గా ఇప్పుడు అలాగే జరుగుతున్నది. కొంత మంది ఆ విధంగా చేయడంలేదు. ఏరోజైతే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటామో ఆరోజు ఉన్న మార్కెట్ వాల్యూ పైన స్టాంప్ డ్యూటీ కలెక్ట్ చేయాలని చెప్పేదే "సెక్షన్ 29-బి"

"సెక్షన్ 73-సి" అనే సవరణను కూడా తీసుకొస్తున్నాము. ఒక వ్యక్తి కావచ్చు, ఒక కంపెనీ కావచ్చు, ఒక బ్యాంకు కావచ్చు ఎవరైనా సరే స్టాంపు డ్యూటీ కట్టదగిన డాక్యుమెంటు వారి వద్ద ఉంటే, ఉదాహరణకు స్టాంపు డ్యూటీ తక్కువ కట్టారు లేక స్టాంపు డ్యూటీ ఎగవేశారు అని ఎవరి మీదైనా కంప్లైంట్ వచ్చినప్పుడు వారి వద్ద ఉన్న డాక్యుమెంటును వెరిఫై చేయడానికి సంబంధిత అధికారికి అధికారం ఇవ్వడానికి ఈ కొత్త సెక్షన్ తీసుకువచ్చాము. సంబంధిత అధికారి దానిని వెరిఫై చేసి నిజంగానే వారు స్టాంపు డ్యూటీ తక్కువ కట్టినట్లు నిర్ధారణ అయితే వారికి ఫైన్ వేసే అధికారం కూడా సంబంధిత అధికారికి ఇవ్వడానికి ఈ కొత్త సెక్షన్ ఉపయోగపడుతుంది.

స్టాంపు డ్యూటీ బిల్లులో ఉన్న సవరణలన్నీ స్టేట్ ఇన్‌ట్రస్ట్ కోసమే చేసినవి. ఈ బిల్లు పాస్ అయిన తరువాత ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపాల్సి ఉంటుంది. కాబట్టి, సభ్యులందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని తమరి ద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రఘునందన్‌రావు:- అధ్యక్షా, ఈ బిల్లుకు చిన్న సవరణ, సూచన చేయదలచుకున్నాను. తెలంగాణ కొత్త రాష్ట్రం కాబట్టి, ఏడు సంవత్సరాలుగా సవరించలేకపోయామని మంత్రిగారే చెప్పారు. దాని వలన మా మెదక్ జిల్లాలో ప్రాజెక్టులు నిర్మితమవుతున్న చోట రైతులు కొంత నష్టపోవడం జరిగింది. 213 చట్టం ప్రకారం ప్రభుత్వ నిర్ధారిత విలువ మీద మూడు రెట్లు ఇవ్వాలని ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రతి రెండు సంవత్సరాలకొకసారి రేట్లు రివైజ్ అయి ఉంటే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ యాక్టు సవరించబడి ఉంటే, రూ.40వేలు, రూ.50వేలు ఉన్నటువంటి మా భూములు ఈపాటికి రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు రేట్లు పెరిగి రైతులకు వచ్చే నష్టపరిహారం ఇంకొంచెం మెరుగ్గా ఉండడానికి అవకాశం ఉంది. నేను తమరి ద్వారా సంబంధిత మంత్రి గారికి తెలియజేసేదేమంటే, భవిష్యత్తులో ఏడేళ్లకు, పదేళ్లకు, ఇరవై ఏళ్లకు అని కాకుండా రెగ్యులర్‌గా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి స్టాంపు డ్యూటీలను, రిజిస్ట్రేషన్ వాల్యూస్‌ని రి-కన్సిడర్ చేయడానికి చట్టంలోనే ఒక క్లాజ్ పెడితే బాగుంటుందనేది తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి ఒక సూచనను తెలియజేయదలచుకున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు చేసిన సూచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలియజేస్తూ, ఈ బిల్లును ఆమోదానికి పెట్టాల్సిందిగా తమరికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Now discussion is over. Replies are also over. The question is :

"That the Indian Stamp (Telangana Amendment) Bill, 2021 (L.A.Bill No.11 of 2021), be taken into consideration"

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title:

MR.SPEAKER:- I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 - 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The Question is :

"That Clauses 2 – 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

Clauses 2 - 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs to move the motion for passing the Bill.

SRI VEMULA PRASHANTH REDDY (HON'BLE MINISTER FOR LEGISLATIVE AFAIRS) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Indian Stamp (Telangana Amendment) Bill, 2021 (L.A.Bill No.11 of 2021), be passed."

MR.SPEAKER:- Motion Moved. The question is:

" That the Indian Stamp (Telangana Amendment) Bill, 2021 (L.A.Bill No.11 of 2021), be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

MR.SPEAKER:- The House is adjourned to meet again at 10 A.M., tomorrow i.e., the 8th day of October, 2021.

(The House then adjourned at 4.38 P.M., to meet again at 10 A.M., on 8th October, 2021)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."